07-04Pg1exHMNWJQEG:Layout 1 4/7/23 12:49 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం  fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

7-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 66, పేజీలు : 10+6 వెల : 6.50

బిజెపిలో చేరిన ఆంటోనీ కుమారుడు 13లో

విదేశీ జైళ్లలో 8437 మంది భారతీయులు

# ఫ్యామిలీ డాక్టర్ ఓ రోల్ మోడల్

## పేదల ఆరోగ్యం కోసమే ఈ వినూత్న విధానం

## ఇళ్లవద్దకే డాక్టర్ వచ్చి ఉచితంగా మందులిస్తారు..

## చిలకలూరిపేటలో పథకాన్ని ప్రారంభించిన సిఎం జగన్

## వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని ధీమా



గురువారం పల్నాడుజిల్లా లింగంగుంట్ల గ్రామంలో 'ఫ్యామిలీడాక్టర్ విధానం' ప్రారంభసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, పాల్గొన్న నాయకులు, ప్రజలు

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), ఏప్రిల్6,ప్రభాతవార్త:** ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఒక రోల్‌మోడల్‌గా నిలవబోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పల్నాడుజిల్లా చిలకలూరిపేట మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా బహిరంగసభకు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సిఎం ప్రసంగిస్తూ, పేదవాడు వైద్యంకోసం ఎటువంటి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు ముఖ్య మంత్రి తెలిపారు. ఈ రోజునుంచి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఈ పథకం అమలులో ఉంటుందన్నారు. డాక్టర్ కోసం మీరు వెళ్లవలసిన అవసరం లేదని, మీ ఇంటికే డాక్టర్ వచ్చి అన్ని పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా మందులు అందచేయడంజరుగుతుందన్నారు. వైద్య సేవలు ≫2



## వైభవంగా కోదండరాముని రథోత్సవం

## రామనామ స్మరణలతో మార్మోగిన పుర వీధులు

**ఒంటిమిట్ట, ఏప్రిల్6, ప్రభాతవార్త:** ఒంటిమిట్ట కోదండరామస్వామి వారి శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం స్వామివారు రథోత్సవం ఆంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన రథోత్సవం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. సీతారామలక్ష్మణులు సమేత కోదండ రాముల వారు రధాన్ని ఆదిష్టించి గ్రామ పుర వీధుల్లో విహరించారు. భజన బృందాల చెక్కభజనలు కోలాటలు చేస్తుండగా భక్తులు రధాన్ని లాగారు. ఆడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు పలికారు ఆత్మరదికుడు శరీరమే ఉధం బుద్ధి సారథి మనస్సు పగ్గ ఇంద్రియాలే గుర్రాలు విషయాలే వీధులు ఈ రీతిలో శరీరాన్ని రధంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని ఆత్మ ఆందుకు బిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు,ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, సిఐ పురుషోత్తంరాజు,యస్ఐ మదుసూదన్‌రావు, మండల ఆదికారులు, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం



**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి ఏర్పాట్లు చేసామని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాన్ని నేటినుంచి ప్రారంభిస్తున్నట్లు సజ్జల ఇప్పటికే ప్రకటించారు. ఇదే అంశంపై గురువారం మీడియాతో సజ్జల మాట్లాడుతూ ఏడు లక్షల మంది గృహసారధులు రాష్ట్రంలోని 1.60 కోట్లు ఇళ్లకు వెళ్తారన్నారు.తమను మా జగనన్న పంపారని చెప్పి 10 నిమిషాలు మాట్లాడతారని తెలిపారు.జగన్ ఇచ్చిన సందేశాన్ని వారికి అందించి వెళ్తారని తెలిపారు.అన్ని కులాలు, మతాలు, ఇతర రాజకీయ కుటుంబాలను కుడా కలుస్తారని తెలిపారు. గతంలోపాలన ఏవిధంగా జరిగింది, ≫2



# రేపు తిరుపతికి 'వందే భారత్'

## సికింద్రాబాద్ నుంచి స్మార్ట్‌సిటీకి సూపర్‌ఫాస్ట్ రైలు

## పచ్చజెండా ఊపనున్న ప్రధాని మోడీ

**తిరుపతి,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూపుణ్యక్షేత్రం తిరుమలకు దేశవిదేశాల నుంచి యాత్రికులు,భక్తులు నిత్యం లక్ష మందికిపైగా వస్తున్నారు. అనేక రాష్ట్రాలు, ప్రాంతాలనుంచి తిరుపతికి వచ్చే భక్తులు ఎంత త్వరగా గమ్యస్థానం చేరుకుంటే అంత సంతోషం వ్యక్తం చేస్తుంటారు. ఇందుకోసం మధ్యతరగతి వర్గాలవారికోసం రైల్వేశాఖ దేశంలోని అనేక రాష్ట్రాలనుంచి నేరుగా రైళ్లను తిరుపతి రైల్వే స్టేషన్‌కు నడుపుతోంది. ఇక్కడకు విచ్చేసే లక్షమంది యాత్రికుల్లో రైళ్లలో ప్రయాణిస్తున్నవారి సంఖ్య సరాసరి 40వేల మందివరకు ఉన్నారు. యాత్రికుల సంఖ్య,ప్రయాణీకుల రద్దీసంఖ్యను బట్టి కేంద్రప్రభుత్వం ఆధీనంలోని రైల్వేశాఖ తిరుపతికి దాదాపు 70వరకు రైళ్లను నడుపుతోంది. ఇందులో తెలుగు రాష్ట్రాలు సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్‌ల నుంచి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, పద్మావతి, రాయలసీమ, సెవెన్‌హిల్స్ రైళ్లు వారంలో అన్ని రోజులు నడుస్తున్నాయి. ఇవన్నీ సాధారణ రైళ్లు కావడంతో దాదాపు 12-14గంటలు ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇవేగాక ≫2

# భారీగా ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేసారు.వీరిలో 8 జిల్లాలకు నూతన కలెక్టర్లును నియమించారు. వీరిలో సీనియర్ ఐఎఎస్‌లకు ఇప్పటి వరకు ఉన్న బాధ్యతలకు తోడుగా కొత్త బాధ్యలు అప్పగించారు.వీరి బదిలీపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు.ఐఎఎస్ అధికారుల్లో శాఫ్ అధికారిగా హార్షవర్దన్, సౌరభ్‌గౌర్ ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రభుత్వ ప్రాతినిధ్య అధికారిగా నియమితులయ్యారు. ఆర్పీ సిసోడియా వంటి ఐఎఎస్ అధికారుల బదిల్లో కీలక బాధ్యతలను అప్పగించారు.అనంతపురం,బాపట్ల తదితర 8 జిల్లాలకు నూతనంగా,బదిలీపై కలెక్టర్లు నియమించారు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# శిశుమరణాల నియంత్రణకు చర్యలు

## వైఎస్సార్ సంపూర్ణ పోషణ్, పోషణ్ ప్లస్ పథకాలు శ్రద్ధగా అమలు చేయండి: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శిశుమరణాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది.అప్పుడే పుట్టిన పిల్లలు తగిన బరువులేకపోవడం,రక్తహీనతతో ఉండటాన్ని గుర్తించి వారి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణను ఇచ్చేందుకు చర్యలు పెట్టింది. గ్రామాల్లో తరచుగా పలువురు మహిళల్లో గుర్తిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు వైద్యసేవలుపరంగా ఖర్చుతో నిమిత్తం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఈ సమస్యకు గ్రామీణ ప్రాంతాల్లో కారకాలు గుర్తించిన అంశాలు నియంత్రిస్తున్నారు. బాలింతలు, చూలింతల్లో రక్తహీనత అనే సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధను పేడుతుంది. కీలకంగా స్త్రీల్లో అనారోగ్యంశాలను గుర్తించేందుకు చర్యలు చేపట్టింది. ఈ విషయంలో నిరంతరం వైద్యఆరోగ్యశాఖ, స్త్రీశిశుసంక్షేమశాఖ సమన్వయం చేసుకుంటూ కార్యచరణను అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీచేసారు. సమాచారశాఖ,స్త్రీశిశు సంక్షేమశాఖ అధికార యంత్రాంగాల ద్వారా అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ నవజాత శిశు మరణాల నియంత్రణ పెట్టాలని ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.రా ష్ట్రంలో తగిన పోషకాహారంలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సీఎం జగన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. సంపూర్ణపోషణ్,సంపూర్ణపోషణ్ ప్లస్ పథకాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతోపాటు గర్బిణీలు, బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే అమలులో ఉన్న వైఎస్సార్ అమృతహస్తం, మధ్యాహ్న భోజన పథకం బాలామృతం, వైయస్ఆర్ బాలసంజీవనికి అదనంగా వైఎస్సార్ పథకాలను మనం అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.వాటి కార్యచరణ మనకు అత్యవసరమన్నారు. పిల్లలు,తల్లుల సంక్షేమంమనకు ముఖ్యమన్నారు.. పిల్లలకు హెల్దీబాడీ, హెల్దీమైండ్ చాలా ముఖ్యమన్నారు.ఆ పిల్లలు,తల్లుల సంక్షేమ కోసం చాలిచాలనీ రీతిలో నిధులను ఇచ్చేవారన్నారు.మన ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. పిల్లలు,తల్లుల్లో ఆహార లేమి కారణంగా బలహీనత,రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53%మందికి రక్తహీనతఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31,9శాతం ఉన్నారన్నారు.17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు.మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు.ఇంత దుస్థితి ఉన్నప్పటికి గతంలో వున్న పాలకులు పట్టించుకోలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు.రాష్ట్రంలో.పిల్లలు,తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిసి ్ధతుల్లో వున్నారో గణాంకాలు,నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన ≫2



## శిక్షణలో అపశ్రుతి: నేవీ అధికారి మృతి

**విజయనగరం, ఏప్రిల్6 (ప్రభాత వార్త) :** మిలిటరీ ఎయిర్ క్రాఫ్ట్ శిక్షణా కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. కోల్‌కతాలో పారా గ్లైడిరగ్ శిక్షణలో జవాన్ మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేవీ అధికారి చంద గోవింద్ (31) మృతిచెందారు. విజయనగం జిల్లా చీపురుపల్లి మండలం పర్లకు చెందిన గోవింద్.. పానాఘర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో గోవింద్ పారాట్రూపర్స్ ట్రైనింగ్ టీమ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆ విధి నిర్వహణలో అసువులుబాసారు. ఈ విషాద వార్త అందరినీ కలిచివేస్తోంది. పర్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పశ్చిమ బెంగాల్లోని బంకురా జిల్లాలో శిక్షణా కార్యక్రమం జరుగుతోంది. చందక ≫2

# పవన్ ఢిల్లీ యాత్ర తాత్పర్యం?

## బిజెపి హైకమాండ్ ఇచ్చిన సందేశమేమిటి?

## ఢిల్లీకి వెళ్లినా దక్కని అపాయింట్‌మెంట్లు

## పొత్తుల మాటేమిటి?



**విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో జనసేన బిజెపి మధ్య పొత్తులు ఉన్నాయి. ఇది అధికారికం కానీ కలిసి పనిచేయడం లేదు. మీరు కలిసి రావడం లేదంటే మీరు కలిసి రావడం లేదని రెండు పార్టీలు నేతలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. తిరుపతి ఉప ఎన్నిక తర్వాత వచ్చిన అన్ని ఉప ఎన్నికల్లో రూ జనసేన పోటీ చేయాలని తాము ప్రతిపాదించామనికానీ పవన్ అంగీకరించలేదని బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి చెబుతున్నారు. రాష్ట్ర బిజెపి నేతల వ్యవహారశైలి తనకు అసలు నచ్చలేదని అసలు వారిని తాను పట్టించుకోవడం లేదన్నారు. కానీ బీజేపీ అగ్రనేతలకు తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. అందుకే ఏదైనా ఢిల్లీలో తేల్చుకుంటామనుకున్నారు. కానీ ఢిల్లీ వెళ్లిన పవన్‌కల్యాణ్‌కు రెండు రోజులు ఉన్నా ప్రధాని మోదీ కానీ...హోంమంత్రి అమిత్‌షా కానీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. దీంతో బీజేపి అధ్యక్షుడు నడ్డా ఏపి వ్యవహారాల ఇంచార్జి మురళీధరన్‌తో కలిసి చర్చలు జరిపి వచ్చేశారు. ఢిల్లీలో ఒక్కసారి కూడా పవన్‌కల్యాణ్ కలవని ప్రధాని మోడీ, బిజెపి అగ్రనేతలు తనకు ఎంతో ఆప్తులని.. పవన్‌కల్యాణ్ చాలాసార్లు చెప్పారు. నిజానికి వారు ఎప్పుడూ పవన్‌కల్యాణ్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. బిజెపి తరుపున ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీని ప్రకటించిన తర్వాత 2014లో అహ్మదాబాద్ వెళ్లి మోడీని కలిశారు. పవన్‌కల్యాణ్. అదే చివరిసారి తర్వాత ఎన్నికల ప్రచారంలో ఇటీవల విశాఖకు వచ్చినప్పుడు పవన్‌కల్యాణ్‌ను కలిశారు. కానీ ఢిల్లీ వెళ్లినప్పుడు మాత్రం ఎప్పుడూ కలవలేదు. తిరుపతి ఉప ఎన్నికలో బిజెపినే పోటీ చేసేలా ఒప్పించేందుకు ఢిల్లీ పిలిపించినప్పుడు ఓ సారి అమిత్‌షా మాట్లాడారు. అంతే తప్ప ఏపీ రాజకీయాలపై చర్చిద్దామని వచ్చిన ప్రతీ సారి పవన్ కల్యాణ్‌కు నిరాశే ఎదురయ్యింది. స్థానిక నేతలతో సమన్వయం చేసుకోవడం లేదని పవన్‌పై బిజెపి హైకమాండ్ అసంతృప్తితో ఉందా? జాతీయ నేతలు రాష్ట్రస్థాయిలో ఏ పార్టీతో అయినా పొత్తులు ఏర్పాటు చేసుకున్న తరువాత ఇక వ్యవహారాలన్నీ రాష్ట్ర స్థాయిలోనే ఉండాలని చూసుకుంటారు. రాష్ట్ర నేతలతో సమన్వయం చేసుకుని బలపడాలని అనుకుంటారు. కానీ పవన్‌కల్యాణ్ ఈ విషయంలో చొరవ చూపలేదని బీజేపీ హైకమాండ్ భావిస్తున్నట్టుగా చెబుతున్నారు. తిరుపతి ఉప ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పని చేయలేకపోయాయి. ఆ తర్వాత తాము బిజపితో పొత్తు వల్ల నష్టపోయామని కొంతమంది జనసేననేతలు మీడియాఎదుట విమర్శలు చేశారు. ఇలాంటి పరిణామాలపై హైకమాండ్ నివేదికలు వెళ్లడంతో... పవన్‌కల్యాణ్ కు నివేదికలు వెళ్ళడంతో పవన్‌విషయంలో ప్రయారిటీ ≫2

## ముగిసిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు 13లో



శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్

# అభివృద్ధికి టిడిపి బ్రాండ్ అంబాసిడర్

## జగన్ నాలుగేళ్ల పాలనలో అన్నీ గాలిమాటలే..

## బిసి సంక్షేమం కూడా టిడిపి హయాంలోనే: నారా లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం ప్రభుత్వం వేసే ప్రతి అడుగు రాష్ట్ర ప్రగతి కోసమే. మేము టిడిపి హయాంలో చేసిన అభివృద్దే.. మాకు పాదయాత్రలో ఎక్కడ చూసినా స్వాగతం ఇస్తోంది. అనంతపురం జిల్లాలో పాదయాత్ర సాగుతుంటే.. మేము తీసుకొచ్చిన కంపెనీలు, అవికల్పించిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎదురై ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ వెల్లడించారు. బిసిల సంక్షేమం టిడిపి హయాంలో జరిగిందా.. వైసీపీ హయాంలో జరిగిందా.. అన్న విషయంలో చర్చకు సిద్ధం. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రికి ఇదే నా సవాల్ అని నారా లోకేష్ వెల్లడించారు. వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో గాలిమాటలు తప్పించి అభి వృద్ధి ఏమీ లేదని, గాలిమరల విద్యుత్‌ప్రాజెక్టులు ఒక్కటైనా తెచ్చారా.. మిస్టర్ జగన్‌మోహన్‌రెడ్డి అంటూ ఆయన ఆరోపించారు. యువగళం జైత్రయాత్ర పేరుతో నారా లోకేష్ ప్రారంభించిన పాదయాత్ర గురువారం 62వరోజుపూర్తి అయింది. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజక వర్గం, కూడేరు మండలంలో పాదయాత్ర పూర్తి అయి గార్లదిన్నె మండలంలోకి చేరుకుంది. లోకేష్ మండుటెండను సైతం లెక్క చేయకుండా పాదయాత్ర కొనసాగిస్తున్నారు.దారిపొడవునా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. కూడేరులోని ≫2

07-04Pg2exHMNWJQE:Layout 1 4/7/23 12:44 AM Page 1





గురువారం జరిగిన 'ఫ్యామిలీ డాక్టర్' సభావేదికపై సిఎం జగన్‌తో మంత్రి రజని

# 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

ఇప్పుడు ఏ విధంగా జరుగుతుంది అనే అంశంపై వారి అభిప్రాయాలు తీసుకుంటారన్నారు.దేశంలో ఎవరూ చేయని కార్యక్రమం తాము చేస్తున్నామని వివరిస్తారు. మీకు ఈ నాలుగేళ్లలో ప్రభుత్వ సాయం అందితేనే తమకు ఓటేయమని జగన్ అంటున్నారన్నారు.ప్రపంచంలో ఎవ్వరు ఇలా ధైర్యంగా అడగలేదన్నారు. ఏ నెలలో ఏ సంక్షేమం అందించబోతున్నది కూడా అసెంబ్లీ సాక్షిగా సిఎం జగన్ ఇప్పటికే ప్రకటించారన్నారు. సంబంధిత క్యాలెండరును విడుదల చేసారన్నారు.అప్పట్లో జన్మభూమి కమిటీ జలగలు ప్రజల్ని పీడించాయన్నారు. అరకొర సంక్షేమ పథకాలను ఆ కమిటీ సభ్యులే దోచుకుని తిన్నారన్నారు.ఇప్పుడు లంచాలు లేకుండా లబ్ధిదారుని అర్హతే ప్రామాణికంగా సంక్షేమం అందిస్తున్నామన్నారు.గృహ సారథులు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లినప్పుడు ఐదు ప్రశ్నలు వేస్తారన్నారు.వారి నుండి జగన్ పాలనపై అభిప్రాయాలు తెలుసుకుంటారన్నారు.ఇది పూర్తిగా తమ పార్టీపరంగా జరుగుతున్న కార్యక్రమం అన్నారు.పార్టీ నుంచి ఎంపిక చేసిన కార్యకర్తలే గృహసారధులుగా ఉంటారన్నారు.ప్రజలందరికి సంక్షేమం అందాలనే లక్ష్యంతో సిఎం జగన్ పని చేస్తున్నారన్నారు.ఎన్నికల వాగ్దానాలు 95శాతం పూర్తి చేసారన్నారు. ప్రజలకు మంచి చేసేందుకు సిఎం జగన్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి పథకం అర్హులైన్న వారికి అందాలన్నదే సిఎం జగన్ అభిమతమన్నారు.తనకు అర్హత ఉన్నా సంక్షేమం అందలేదన్న లబ్దిదారులు రాష్ట్రంలో ఉండకూడదని సిఎం జగన్ ఇప్పటికే స్పష్టం చేసారు.తమ ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలకు అందుతున్నది లేనిది, ఇంకా ఎటువంటి సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయనేది తెలుసుకునేందు కోసమే మన ప్రభుత్వం గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ప్రతి ఎంఎల్ఎ, ప్రతి మంత్రి ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. ప్రతి సచివాలయ పరిధిలో గడప,గడపకు కార్యక్రమం ద్వారా గుర్తించిన పనులు చేయడానికి తక్షణ ప్రతిపాదికన నిధులు కేటాయిస్తున్నామన్నారు.ఇది ప్రభుత్వ కార్యక్రమం అన్నారు.పార్టీ పరంగానే ఆ అంశాల గురించి ప్రజాభిప్రాయాలు తెలుసుకోవడానికి,గుర్తించిన సమస్యల పరిష్కారానికి "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

# నేవీ అధికారి మృతి

గోవింద్ కోల్‌కతాలో పారాచూట్ శిక్షణకు వెళ్లారు. శిక్షణ సమయంలో హెలికాప్టర్ నుండి జారిపడిన గోవింద్ పారాచూట్ సమయానికి తెరుచుకోకపోవడంతో ప్రమాదం జరిగింది. శిక్షణలో భాగంగా గోవింద్ తన రెండు చేతులను సహచరుల సహాయంతో పట్టుకొని గాల్లో తేలియాడారు. చేతులు జారిపోవడంతో కిందకు పడిపోతున్న గోవింద్ పారాచూట్ సమయానికి తెరుచుకోక మృతిచెందారు. బుర్ద్వాన్ జిల్లాలోని పనాగఢ్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో పారాట్రూపర్స్ ట్రైనింగ్ టీమ్ కమాండో గోవింద్ విధులు నిర్వహిస్తున్నట్లు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వెల్లడించింది. తీవ్ర గాయాలతో ఉన్న కమాండో గోవింద్‌ను వెంటనే బార్ణోరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతను మరణించారని ధృవీకరించారు. నేడు స్వగ్రామానికి చందక గోవింద్ మృతదేహం చేరుకోనుంది.

# ఫ్యామిలీ డాక్టర్ ఓ రోల్ మోడల్

మీ ఇంటికే నడచివస్తున్నాయి అని తెలిపారు. పేదలు ఆసుపత్రులు, పరీక్షా కేంద్రాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో అనేకమంది వివిధ రోగాలతో మంచానికి పరిమితమైనవారు ఉన్నారన్నారు. అలాంటి వారికి ఇంటికి వెళ్లి వైద్యం అందించేందుకే ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. రానున్న రోజులలో మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని దేశంలో అన్ని రాష్ట్రాలు అవలంబించే రోజులు రానున్నాయని తెలిపారు. ఈ విధానంద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి రోగులు సంఖ్యను, వారికున్న దీర్ఘకాలిక వ్యాధులను, ఇతర జబ్బులను రికార్డు చేయడం జరుగుతుందన్నారు. ఆ రికార్డు ఆధారంగా వారికి విలేజ్ క్లినిక్‌లో ఉన్న వైద్యులచేత ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని జగన్మోహన్‌రెడ్డి వివరించారు. ఈ విలేజ్ క్లినిక్‌లలో 14రకాల పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ క్లినిక్‌లలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్యం చేసేటప్పుడు ఏదైనా సమస్య ఏర్పడితే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ డాక్టర్స్‌ను సంప్రదించే అవకాశం ఉంటుందన్నారు. ఈ క్లినిక్‌లలో అవసరమైన డాక్టర్లను, వైద్య సిబ్బందిని, ఇప్పటికే నియమించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సిలు ఉండే ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని ఇదివరకు మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. దేవుడిదయతో, ప్రజల ఆశీస్సులతో రాబందులతోను ప్రతిపక్షాలతో ఒంటరిపోరాటం చేస్తున్నానని తెలిపారు. నాకు వ్యతిరేకంగా రెండు పత్రికలు, నాలుగు టివిచానళ్లు, ఒక దత్తపుత్రుడు నిలబడినా నేను భయపడేదిలేదని, మీ ఆశీస్సులతో తిరిగి 2024లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. మంత్రి విడదలరజిని చిలకలూరిపేట నియోజకవర్గానికి కావలసిన పలు పనులను కోరిన వాటిని తీర్చవలసిన బాధ్యత నాపై ఉందన్నారు. ఎమ్మెల్యే అడిగిన మున్సిపాలిటీలో పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం అమృత్ పథకం పూర్తి కావటానికి రూ.63కోట్లు నిధులు కావలసి ఉంటుందని అడిగారని దానిని ప్రభుత్వం నుంచి ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అదేవిధంగా ముస్లిం మైనారిటీల ఖబరస్థాన్ కోసం 3ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారని, దానిని కూడా వెంటనే కేటాయించమని జిల్లా కలెక్టర్‌కు వేదికపైనుండే ఆదేశాలు జారీ చేస్తున్నానని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో అంబేద్కర్ భవన్, కాపు భవన్, బిసి భవన్‌ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు సక్రమంగా పనిచేయక శిథిలావస్థలో ఉన్నాయని వాటిని పునరుద్ధరించటానికి కావలసిన నిధులు కూడా కోరిన కోరిక మేరకు వాటికి కావలసిన నిధులను కూడా ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేస్తామన్నారు.

**నాకు రాజకీయభిక్ష పెట్టిన సిఎం జగన్: మంత్రి రజని**

మంత్రి విడదల రజిని మాట్లాడుతూ సాధారణ బిసి మహిళ అయిన తనకు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి శాసనసభ్యురాలిగా పోటీచేసే అవకాశం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కల్పించారని, అనంతరం తనకు క్యాబినెట్‌లో మంత్రి పదవి ఇవ్వటం రాజకీయంగా మీరు పెట్టిన భిక్షేనని ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా తెలిపారు. తాను బ్రతికినంతకాలం మీ ఆశయసాధనే లక్ష్యంగా, మీరు నాకు అప్పగించిన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. అదే విధంగా చిలకలూరిపేట నియోజకవర్గానికి కావలసిన పలు పనులకు నిధులను, వివిధ వర్గాలకు చెందిన భవనాలను నిర్మించాలని, ఎత్తిపోతల పథకాలు పునర్నిర్మాణానికి సహాయం కావాలని, పట్టణ మంచినీటి పథకానికి రూ 63కోట్లు నిధులు కావాలని, మంచి మనస్సుతో వాటిని ఈ వేదిక ద్వారా తెలియచేస్తారని ముఖ్యమంత్రికి తెలియచేశారు.

**సిఎం జగన్‌కు ఘనస్వాగతం**

కాగా తొలుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని హెలిప్యాడ్ వద్ద వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఆమె భర్త విడదల కుమారస్వామి, ఆమె మామ విడదల లక్ష్మీనారాయణ, మరిది విడదల గోపి స్వాగతం పలికారు. శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. తొలుత లింగంగుంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించారు. క్లినిక్, వైద్యులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. తదుపరి వారందరితో ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు. కాగా వేదికపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి అంబటి రాంబాబు, నరసరావు పేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ హెన్రి క్రిష్టినా, శాసనసభ సభ్యుడు పిన్నింటి రామకృష్ణారెడ్డి, నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శాసనమండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మర్రి రాజశేఖర్, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా ఈ సభకు నియోజకవర్గం,ఇతర నియోజకవర్గానుంచి సుమారు 15వేలమంది కార్యకర్తలు పాల్గొన్నారు.



గురువారం గుజరాత్‌లోని సలంగ్‌పురధామ్‌లో భారీ హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** కరుణామయుడైన ఏసు క్రీస్తు ప్రభువు జీవితమే త్యాగానికి చిహ్నమని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆ ప్రభువును శిలువవేసిన గుడ్‌ఫ్రైడే రోజు, ఆ తరువాత ఆయన మరణాన్ని జయించి పునరుజ్జీవించిన రోజు ఈస్టర్ అన్నారు.ఈ రెండు మానవాళి చరిత్రను మలుపుల తిప్పిన ఘట్టాలు అని సీఎం జగన్ అన్నారు.మానవాళి పట్ల ప్రేమ,నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులేని త్యాగం ఇవన్నీ తన జీవితం, బోధనల ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# శిశుమరణాల నియంత్రణకు చర్యలు

పోషక విలువలతో కూడిన ఆహారంలేకపోతే,అది పిల్లల మేదస్సు,ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు. తల్లిదండ్రులకు తగ్గట్టుగా పిల్లలు ఎదుగుదల లేకుండా ఉన్నారన్నారు.ఇవన్ని తెలిసినా కూడా ఎవ్వరు పట్టించుకోలేదన్నారు.అందుకే మన ప్రభుత్వం ముందుకు అడుగు వేసిందన్నారు. 55607 అంగన్‌వాడీల పరిధిలో పూర్తి మార్పులు చేస్తూ పీపీ-1,పీపీ-2లను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు..వైఎస్ఆర్ సంపూర్ణపోషణ పథకం,వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి అన్నారు.గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడి పాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారులపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87. 12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలో బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. ఈ అంశాలన్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనుపరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికారులు సూచించాలన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:06/04/23

| DAY - SINGAM SERIES Dr No:181 | DAY - KUIL SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.100000/- 158862 | 1st Prize Rs.100000/- 135134 |
| 2nd Prize Rs.7000/- 39649 | 2nd Prize Rs.7000/- 30026 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06930 09885 29839 32246 48848 | 03122 06102 06682 15587 49506 |
| 50727 58691 67202 79922 90946 | 71907 73176 76305 79128 93666 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0321 0824 3394 3398 5654 6660 7735 | 0290 0468 1214 1336 4943 5384 6550 |
| 8925 9497 9628 | 6930 8391 9210 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1778 2106 5687 5938 6250 6864 7157 | 0070 1085 1400 1414 6053 6302 7613 |
| 7271 8028 9331 | 8694 9452 9808 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0106 1985 3553 4815 6058 7656 8780 | 0035 2129 3766 4881 6341 8115 9215 |
| 0236 2040 3685 4842 6095 7821 8805 | 0148 2168 3827 4957 6368 8140 9229 |
| 0623 2132 3844 4933 6254 7827 8871 | 0193 2339 3905 4986 6520 8143 9301 |
| 0779 2177 3901 5088 6259 7914 9154 | 0439 2417 3906 5095 6686 8480 9372 |
| 0915 2261 4310 5115 6538 8064 9207 | 0891 2537 3988 5219 6849 8513 9428 |
| 0962 2306 4320 5192 6622 8150 9217 | 1141 2629 4075 5266 6978 8570 9687 |
| 1004 2376 4330 5258 6801 8201 9411 | 1181 2826 4086 5298 7116 8648 9811 |
| 1164 2483 4364 5469 6978 8290 9614 | 1487 2915 4103 5376 7290 8683 9849 |
| 1496 2685 4429 5490 7191 8386 9615 | 1627 3307 4104 5391 7537 8878 9930 |
| 1715 2714 4520 5516 7242 8399 9640 | 1646 3361 4175 5490 7629 8922 9995 |
| 1742 2715 4563 5526 7247 8400 | 1870 3420 4183 5979 7661 8972 |
| 1794 2763 4681 5605 7317 8412 | 1878 3481 4205 5998 7727 8992 |
| 1838 2926 4700 5718 7370 8447 | 1879 3652 4207 6113 7883 9086 |
| 1854 3055 4740 5936 7385 8598 | 1895 3677 4497 6129 7994 9099 |
| 1945 3252 4811 5987 7545 8684 | 1946 3714 4687 6255 8027 9170 |

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:06/04/23

| DAY - ROSA SERIES Dr No:181 | DAY - DEAR SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.100000/- 249386 | 1st Prize Rs.100000/- 479148 |
| 2nd Prize Rs.7000/- 41530 | 2nd Prize Rs.7000/- 89516 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00521 18420 19628 20798 28048 | 13294 38631 48182 48667 54362 |
| 30519 40058 41992 57782 82434 | 55255 57291 83692 88643 94378 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0077 0129 1406 3062 3659 4593 5278 | 0350 2268 2821 3326 3337 4349 4845 |
| 7926 8807 8823 | 5393 5840 9396 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0740 0827 4332 5592 6025 6233 7769 | 0077 0295 0670 2066 4062 6404 7264 |
| 8677 9122 9331 | 8044 8341 9117 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0107 1827 2813 5025 6347 8231 9173 | 0086 1809 3047 4343 5885 7571 9236 |
| 0195 1894 3057 5053 6433 8243 9205 | 0095 2072 3196 4421 6157 7648 9251 |
| 0250 2001 3091 5145 6509 8383 9466 | 0197 2089 3252 4434 6183 7706 9295 |
| 0316 2033 3106 5389 6919 8399 9502 | 0248 2100 3284 4601 6201 7708 9338 |
| 0631 2071 3177 5394 7083 8419 9574 | 0511 2168 3486 4772 6237 7846 9354 |
| 0764 2146 3369 5412 7256 8514 9636 | 0632 2183 3547 4825 6343 7950 9460 |
| 0814 2255 3531 5488 7370 8547 9693 | 0685 2210 3581 4933 6388 8118 9740 |
| 0990 2276 3607 5596 7488 8549 9782 | 0864 2322 3611 4938 6391 8290 9866 |
| 1003 2471 3713 5597 7539 8624 9808 | 0904 2484 3799 4955 6535 8371 9879 |
| 1110 2551 3772 5643 7603 8645 9811 | 0912 2516 3931 5152 6608 8386 9956 |
| 1304 2595 3917 5686 7703 8728 | 1486 2527 3966 5243 6657 8412 |
| 1465 2660 3958 5805 7956 8775 | 1534 2624 3967 5411 6761 8426 |
| 1563 2667 4094 5896 8017 8809 | 1592 2918 4021 5427 7123 8956 |
| 1737 2753 4511 5949 8129 8875 | 1671 2924 4137 5772 7153 9158 |
| 1819 2772 4582 6074 8153 8962 | 1769 2928 4325 5862 7163 9187 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:06/04/23

| DAY - THANGAM SERIES Dr No:181 | DAY - VAIRAM SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.100000/- 972893 | 1st Prize Rs.50000/- 662875 |
| 2nd Prize Rs.7000/- 46300 | 2nd Prize Rs.7000/- 58163 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03987 21513 23710 54072 55775 | 11796 15726 44854 52123 65994 |
| 59197 63928 68622 69220 99553 | 71189 72121 82235 82591 86778 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0431 0823 2023 4025 5101 5397 7430 | 0979 1600 2295 2484 3096 4969 5885 |
| 7748 7752 8621 | 6100 6436 6582 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2308 2409 4087 5005 5220 5574 5630 | 0091 1325 3846 4459 4910 5704 5928 |
| 6205 6473 7897 | 7919 8576 9739 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0087 1302 2465 3370 5115 6956 8882 | 0089 1726 3674 5445 6910 8252 9115 |
| 0217 1374 2486 3707 5134 7092 8919 | 0135 2145 3715 5467 6955 8308 9264 |
| 0328 1420 2508 3717 5339 7466 9090 | 0158 2239 3735 5630 6959 8322 9322 |
| 0457 1548 2530 3827 5386 7483 9411 | 0336 2393 4003 5695 7231 8404 9397 |
| 0523 1616 2597 3840 5425 7528 9461 | 0524 2776 4051 5827 7284 8549 9408 |
| 0703 1724 2686 3878 5512 7638 9491 | 0621 2827 4428 5841 7299 8645 9767 |
| 0874 1839 2723 3973 5741 7702 9610 | 0660 2924 4487 5890 7352 8652 9788 |
| 0887 1849 2864 3978 5800 8363 9616 | 0766 2933 4538 6019 7414 8657 9839 |
| 0918 1957 2918 4096 5970 8411 9814 | 0769 3045 4779 6154 7465 8691 9993 |
| 0958 2080 3044 4305 6028 8455 9931 | 0882 3129 4815 6207 7472 8724 9998 |
| 1101 2132 3057 4396 6093 8469 | 0980 3445 4839 6527 7495 8824 |
| 1112 2181 3060 4457 6302 8625 | 1240 3454 5101 6531 7655 8846 |
| 1121 2292 3071 4607 6384 8720 | 1243 3478 5223 6539 7845 8958 |
| 1147 2307 3173 4729 6392 8776 | 1516 3494 5255 6592 8126 9051 |
| 1241 2434 3324 4959 6826 8823 | 1604 3635 5376 6760 8206 9058 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:06/04/23

| DAY - NALLANERAM SERIES Dr No:181 | DAY - MANI SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.50000/- 113624 | 1st Prize Rs.50000/- 393259 |
| 2nd Prize Rs.7000/- 54840 | 2nd Prize Rs.7000/- 94777 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08409 08453 27128 37989 44197 | 40449 45604 46644 64861 73495 |
| 52893 72826 83504 87831 88155 | 75281 87964 88110 95891 98996 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0678 2557 2611 3891 4155 4491 5086 | 0945 2858 3269 4139 5082 6315 8021 |
| 5619 6049 8451 | 8134 8150 9234 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2846 3988 4276 4302 4746 6089 6512 | 1681 2169 3216 3821 3876 4094 6637 |
| 9432 9585 9936 | 8747 9084 9364 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0035 1054 3016 4475 5790 7352 8744 | 0110 1801 3243 4908 6120 7142 9160 |
| 0216 1197 3052 4512 5824 7387 8853 | 0120 1863 3477 4984 6142 7169 9191 |
| 0258 1422 3059 4524 5953 7592 8926 | 0132 1895 3569 5122 6172 7281 9247 |
| 0310 1462 3093 4574 5973 7593 8949 | 0182 2240 3581 5143 6448 7283 9328 |
| 0415 1916 3216 4587 5991 7679 9029 | 0215 2302 3697 5297 6452 7495 9367 |
| 0422 1969 3552 4814 6156 7699 9050 | 0264 2373 3777 5321 6552 7613 9369 |
| 0540 1974 3586 4868 6209 7778 9110 | 0433 2531 4053 5392 6565 7679 9408 |
| 0565 2165 3620 4960 6381 7784 9369 | 0441 2552 4070 5474 6576 7710 9556 |
| 0628 2215 4066 4993 6396 7855 9453 | 0518 2560 4076 5660 6621 7750 9580 |
| 0638 2350 4165 5048 6513 8032 9680 | 0593 2587 4218 5781 6650 7851 9721 |
| 0782 2397 4238 5074 6532 8312 | 1070 2617 4464 5836 6651 7959 |
| 0911 2423 4293 5104 6613 8376 | 1329 2677 4477 5885 6694 8512 |
| 0954 2563 4304 5116 6791 8410 | 1346 2703 4557 5936 6754 8832 |
| 0967 2649 4321 5457 6826 8438 | 1534 2788 4709 5980 6758 8835 |
| 1048 2882 4402 5617 7210 8740 | 1631 2872 4858 6096 6778 8881 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:06/04/23

| DAY - KUMARAN SERIES Dr No:181 | DAY - VISHNU SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.50000/- 549128 | 1st Prize Rs.50000/- 263673 |
| 2nd Prize Rs.7000/- 85845 | 2nd Prize Rs.7000/- 37493 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01531 03354 26453 36546 52968 | 01770 04504 07682 33120 47542 |
| 58594 68067 72497 75216 81587 | 67869 76924 86495 90263 91975 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0128 0344 1153 1445 3162 3478 4003 | 0084 1721 2802 7212 7328 7444 7747 |
| 5513 6252 7580 | 7871 8647 9507 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2747 3595 4166 5384 5425 6395 7217 | 0026 0429 0606 1149 1629 2897 3893 |
| 7322 7730 8923 | 4130 4800 6232 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1175 2562 4093 5490 6727 9075 | 0135 1139 3594 4891 6540 7757 9353 |
| 0135 1201 2592 4366 5627 6747 9104 | 0246 1365 3639 5048 6714 7834 9428 |
| 0257 1305 2751 4373 5644 6895 9195 | 0361 1528 3709 5101 6814 7977 9464 |
| 0274 1329 2884 4440 5690 6952 9208 | 0446 1941 3762 5123 6950 8067 9541 |
| 0309 1452 2890 4487 5879 7263 9218 | 0462 2354 3883 5311 7090 8151 9785 |
| 0317 1457 3164 4634 5886 7329 9340 | 0464 2420 3933 5331 7248 8184 9826 |
| 0362 1685 3466 4669 5963 7424 9672 | 0475 2491 3934 5498 7424 8229 9879 |
| 0438 1771 3570 4749 6176 7539 9775 | 0619 2524 3994 5583 7436 8317 9891 |
| 0678 1854 3670 4826 6180 8044 9865 | 0624 2589 4009 5842 7459 8484 9894 |
| 0696 2212 3735 5036 6251 8381 9984 | 0636 2609 4109 5878 7521 8538 9910 |
| 0699 2230 3816 5066 6313 8540 | 0681 2931 4193 6063 7523 8689 |
| 0732 2260 3948 5129 6410 8755 | 0812 3080 4232 6087 7566 9084 |
| 0743 2365 4011 5167 6493 8792 | 0828 3222 4238 6242 7623 9132 |
| 0811 2491 4086 5169 6532 8909 | 0873 3245 4453 6285 7689 9139 |
| 0963 2510 4092 5360 6625 9027 | 0905 3421 4766 6498 7753 9264 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:06/04/23

| SWARNALAXMI SERIES Dr No:181 | DAY - LION SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.50000/- 893939 | 1st Prize Rs.50000/- 479126 |
| 2nd Prize Rs.7000/- 14638 | 2nd Prize Rs.7000/- 57894 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17968 24715 34674 35485 46862 | 13654 25865 37967 45683 51586 |
| 57413 64553 76942 86442 90645 | 69696 79423 89524 94662 95350 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 4266 5093 5771 6000 6376 6943 7082 | 0897 1246 3404 4380 4510 4683 4736 |
| 7899 9633 9740 | 4787 5444 8048 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1196 2976 3599 7216 8576 9081 9719 | 0063 0230 0920 1328 1590 4835 5013 |
| 9776 9819 9851 | 8036 9570 9662 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1459 2384 4307 5698 7692 9339 | 0075 1415 3602 5071 6639 7991 9042 |
| 0150 1493 2419 4604 5916 7851 9341 | 0373 1555 3608 5162 6660 8108 9294 |
| 0408 1521 2573 4613 5920 7928 9351 | 0429 1774 3724 5345 6667 8114 9301 |
| 0495 1594 2879 4630 5938 7995 9427 | 0460 2121 3873 5399 6731 8153 9302 |
| 0749 1619 2990 4650 6103 8071 9545 | 0544 2130 4089 5475 6889 8159 9498 |
| 0833 1641 3064 4707 6530 8072 9577 | 0546 2176 4150 5517 6893 8386 9577 |
| 0839 1773 3128 4841 6560 8127 9713 | 0632 2369 4239 5523 6959 8396 9683 |
| 0882 2025 3260 4871 6584 8250 9862 | 0729 2416 4249 5608 7006 8431 9736 |
| 0985 2180 3349 5085 7148 8357 9867 | 0797 2475 4423 5745 7408 8482 9817 |
| 1016 2197 3572 5157 7233 8552 9952 | 0828 2621 4426 5915 7543 8520 9921 |
| 1068 2261 3641 5268 7365 8660 | 0884 2668 4576 6198 7566 8552 |
| 1070 2279 3670 5272 7385 8743 | 0895 2784 4621 6329 7682 8559 |
| 1282 2281 3975 5287 7484 8784 | 1046 3042 4709 6352 7689 8737 |
| 1371 2289 4044 5431 7517 9227 | 1293 3465 4986 6430 7724 8894 |
| 1402 2328 4293 5450 7555 9314 | 1411 3490 4992 6520 7741 8980 |

# ఢిల్లీ యాత్ర తాత్పర్యం?

తగ్గించుకున్నట్టుగా చెబుతున్నారు. పవన్‌కల్యాణ్ ఎప్పుడూ అపాయింట్‌మెంట్లు అడగరు మహా అయితే ఏడాదికోసారి అడుగుతారేమో. అదీ కూడా రాష్ట్ర రాజకీయాలపై చర్చించడానికే తాను రిక్వెస్ట్ చేస్తే ప్రధాని అపాయింట్‌మెంట్ ఇస్తారన్న నమ్మకంతో గతంలో చేనేతల్ని ఢిల్లీకి తీసుకెళ్తానని పవన్ మాటిచ్చారు కానీ అపాయింట్‌మెంట్ గగనం కావడంతో ఆ హామీని నెరవేర్చలేకపోయారు ఢిల్లీకి వెళ్తే బిజెపిలో టాప్ టు ఇద్దరూ అపాంట్‌మెంట్లు ఇవ్వకపోవడంతో రాష్ట్ర బిజెపి నేతల్ని తక్కువ చేసి..తమ దగ్గరకు వస్తే తాము ఎందుకు ప్రాధాన్యం ఇస్తామన్న సంకేతాల్ని పంపినట్లయిందన్న వాదన వినిపిస్తోంది. పవన్‌కల్యాణ్, నాదెండ్ల మనోహర్ ఢిల్లీ పర్యటన సమయంలో బిజెపి సోషల్ మీడియా టీం ఢిల్లీలోనే ఉంది పవన్ కంటే ముందే వారితో నడ్డా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలపైనా చర్చించారు తర్వాత పవన్‌తో నడ్డా భేటీ అయ్యారు ఈ రెండు సమావేశాలు తర్వాత బిజెపి నేతలకు ఓ క్లారిటీ వచ్చింది అదేమిటన్నది స్పష్టంగా చెప్పకపోయినా తాము ఎవరినో ఓడించడానికి లేదో ఎవరినో గెలిపించడానికి రాజకీయాలు చేయడంలేదని.. తామే అధికారంలోకి రావాలనుకుంటున్నామని స్పష్టత ఇచ్చారు. ఎలా చూసిన పవన్‌కల్యాణ్ విషయంలో బిజెపి హైకమాండ్ తమ అసలైన రాజకీయాన్ని ప్రారంభించిందని అంటున్నారు.

# బ్రాండ్ అంబాసిడర్

సంగమేశ్వర జోడు లింగాల స్వామి ఆలయాన్ని లోకేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సాయంత్రం గార్లదిన్నె మండలంలోని కోటంకవద్ద శింగనమల నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కూడేరు మండలంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేయగా, గార్లదిన్నె మండలంలో టిడిపి టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, మరో నేత బండారు శ్రావణి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం రోజు గార్లదిన్నెలో నిర్వహించే భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో నారా లోకేష్ మాట్లాడుతూ.. టిడిపి హయాంలో డ్రిప్ సౌకర్యం పెద్ద ఎత్తున ఇవ్వడం వల్లే ఎక్కడ చూసినా పచ్చని పొలాలు కనిపిస్తున్నాయన్నారు. డ్రిప్ పరికరాలకు ఎక్కువ సబ్సిడితోనే రైతులకు టిడిపి అందించిందన్నారు. టిడిపి గెలిచిన వెంటనే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసి ఫీజు రీయెంబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తామన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే నియోజకవర్గం వారీగా బిసిలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. టిడిపి హయాంలో అనేక బిసి కార్పోరేషన్ల ద్వారా బిసిలను ఆదుకున్నామని వైఎస్సార్సీ హయాంలో బిసిలకు ఏమి జరగలేదన్నారు. టిడిపి వల్లనే బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని, వైఎస్ జగన్ సీఎం అయ్యాక 10 శాతం తగ్గించి 16,500 పదవులను బిసిలకు దూరం చేసి రాజకీయంగా దెబ్బకొట్టారన్నారు.

**వారం - వర్జ్యం**

7-4-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
పాడ్యమి ఉ.09-59; చిత్త మ.01-23
వర్జ్యం రా.07-04 ల 08-41
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

# రేపు తిరుపతికి 'వందే భారత్'

ముంబై, కన్యాకుమారి, వారణాశి, మైసూరు, కేరళ( తిరువనంతపురం),యశ్వంత్‌పూర్,బెంగుళూరు, చెన్నై, షిర్డీ,గోవా, దేశరాజధాని నగరం ఢిల్లీ ,విశాఖపట్నం ఇలా 70వరకు తిరుపతి రైల్వేస్టేషన్‌కు రోజూ వస్తున్నాయి. యాత్రికుల రద్దీ, తిరుపతి ప్రాధాన్యతతో అంతర్జాతీయ రైల్వేస్టేషన్‌గా కోట్లాదిరూపాయలు వ్యయంతో ఆధునీకరిస్తున్నారు. ఈ సమయంలో రైల్వేశాఖ విద్యుత్‌తో మరింత వేగంగా నడిచే 'వందేభారత్ రైలు'ను రేపు సికింద్రాబాద్-తిరుపతి మధ్య నడపనుంది. ఈ తొలివందేభారత్ రైలు తిరుపతికి శనివారం మధ్యాహ్నం చేరుకోనుంది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు, చర్యలు తిరుపతి రైల్వేస్టేషన్ అధికారులు,గుంతకల్లు డివిజన్ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ రైలు కేవలం 8గంటల వ్యవధిలోనే తిరుపతి-సికింద్రాబాద్ మధ్య ప్రయాణం సాగించనుంది. దీనివల్ల చాలా డిమాండ్ యాత్రికుల నుంచి ఉంటుందనే అబిప్రాయం వ్యక్తమవుతోంది.

# వందేభారత్ తాజా వేళలు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈనెల 8న ప్రారంభించనున్న సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించిన రాకపోకల వివరాలను వెల్లడిస్తూ న్యూ ఢిల్లీలో రైల్వే బోర్డు తాజాగా గురువారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 08న, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అట్టహాసంగా జరిగే కార్యక్రమంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ రైలు వేళలు ఇలా ఉన్నాయి. ఈనెల 08న శనివారం ఉదయం 11:30 సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, చర్లపల్లి 11:45/50, నల్గొండ మధ్యాహ్నం 1:05/10, మిర్యాలగూడ 01:40/45, పిడుగురాళ్ల 02-30/35, గుంటూరు 3:35/45, తెనాలి సాయంత్రం 4:15/20, బాపట్ల 4:50/55, చీరాల 05/10/15, ఒంగోలు 05-50/55, నెల్లూరు 07:10/15, గూడూరు 07:35/40, తిరుపతికు రాత్రి 09:00 గంటలకు చేరుకుంటుంది.

**రెగ్యులర్ సర్వీసులు :**

మంగళవారం మినహా వారంలో ఆరు రోజులు మాత్రమే తిరిగే సికింద్రాబాద్- తిరుపతి- సికింద్రా బాద్ వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు. ఈ నెల 9నుంచి తిరిగే రెగ్యులర్ సర్వీసులను సంబం ధించిన రాకపోకల తాజా వేళల వివరాలను సైతం రైల్వే బోర్డు గురువారం సాయంత్రం జారీ చేసిన ఆదేశాలమేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్‌వెళ్లే నెంబర్ 20702 వందేభారత్ రైలుతిరుపతి నుంచి మధ్యాహ్నం 3:15 గంటలకు బయల్దేరి, నెల్లూరు 05:19/20, ఒంగోలు 06:29/30, గుంటూరు 07:45/50, నల్గొండ 10:09/10, సికింద్రాబాద్‌కు రాత్రి 11:45 గంటలకు చేరుకుంటుంది. అలాగే ఈ నెల 10 నుంచి సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 20701 వందేభారత్ రైలు సికింద్రాబాద్ నుంచి ఉదయం 6:00 గంటలకు బయల్దేరి నల్గొండ 7:19/20, గుంటూరు 9:45/50, ఒంగోలు 11:09/10, నెల్లూరు 12:29/30, తిరుపతికు మధ్యాహ్నం 2:30 గంటలకు చేరుకుంటుంది.

**వార్తాఫలం**

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికం.

**వృషభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**సింహం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** విద్యార్థులకు శ్రమ అధికం. వృత్తి రంగాల్లో వున్నవారికి రుణాలు లభిస్తాయి.

**తుల:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు ధన లాభం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**ధనుస్సు:** సోమరితనం దరిచేరనివ్వకండి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మకరం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కుంభం:** ప్రయాణం లాభిస్తుంది. కోర్టు వ్యవహారాలకు హాజరు కావాల్సి వస్తుంది.

**మీనం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

07-04Pg3exHMNWJQERP:Layout 1 4/7/23 12:20 AM Page 1



# నగదు రహిత వైద్యసాయం రూ.5లక్షలు చేయండి

## టిటిడి ఉద్యోగుల విజ్ఞప్తి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రాష్ట్రంలోనే మినీ సచివాలయంగా దాదాపు 7వేల మందిపైచిలుకు ఉద్యోగులతో నడుస్తున్న ప్రపంచ ప్రసిద్ధ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో వివిధ హోదాల్లో పలు విభాగాల్లో సేవలందిస్తున్న ఉద్యోగులకు నగదు రహితవైద్యసాయం పెంచాలని ఉద్యోగ సంఘాల జెఎసి పదేపదే విజ్ఞప్తి చేస్తోంది. ఇప్పటివరకు 3లక్షలు రూపాయలుగా ఉన్న ఈ సదుపాయాన్ని మరింతగా పెంచాలని ఉద్యోగులు డిమాండ్‌చేస్తున్నారు. ప్రస్తుతం తిరుపతిలో స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో టిటిడి ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు ప్రత్యేక వైద్యం సదుపాయం ఉందని, మరో కార్పొరేట్ ఆస్పత్రికి కూడా ఈ సదుపాయం వర్తింపజేయాలని పట్టుబడుతున్నారు. ఈ విషయంగా ఇప్పటికే పలుమార్లు టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన సందర్భాలు ఉన్నాయి. ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమలకు స్వామివారి దర్శనార్థం దేశంలోని అన్నిప్రాంతాలనుంచి వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకితభావంతో, సేవా భావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా పాలకమండలి, అధికారులు చొరవచూపాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

ఉద్యోగుల సేవలతోనే భక్తుల రద్దీ పెరిగినా సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకునేలా సదుపాయాలు కల్పిస్తున్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 2023-24 వార్షిక బడ్జెట్‌నూ కూడా భారీ అంచనాలతో 4,411.68కోట్ల రూపాయలతో రూపొందించి ఆమోదించిన విషయం విదితమే. ఇందులో 194.10కోట్ల రూపాయలు టిటిడి ఆస్పత్రులు, వైద్యశాలలు, స్విమ్స్,బర్డ్‌కు మందుల కొనుగోళ్లు, వైద్యపరికరాలకు కేటాయించారు. ఈ మొత్తాన్ని కూడా పెంచాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో తిరుమలకు భక్తులను అనుమతించి స్వామివారి దర్శనాలు చేయించడంలో అధికారులకు అన్ని విధాలా ఉద్యోగులు, సిబ్బంది సహకరించారనే వాదన వినిపిస్తున్నారు. మూడేళ్ల క్రిందట కరోనా సమయంలో వెయ్యిమంది వరకు ఉద్యోగులు, సిబ్బంది, అర్చకులు వైరస్ బారిన పడినపుడు వైద్యఖర్చులు ఉద్యోగులు తమ సొంత నిధుల నుంచి వెచ్చించారనేది బహిరంగంగా చెబుతున్నారు.

అప్పట్లో కొంతవరకు టిటిడి సహకరించినా వైద్యంకోసం ఉద్యోగులు తొలుత తమ జేబుల్లోంచి ఖర్చుపెట్టుకున్నారనేది ఆవేదన. టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్యం బారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్య చికిత్సలకు తిరుపతి స్విమ్స్‌ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగుళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా టిటిడి గుర్తించింది. గుర్తించిన ఆస్పత్రుల్లో ఉద్యోగుల నగదు రహిత వైద్యంకోసం స్లాబ్‌ను 3లక్షల రూపాయలు నుంచి ఐదులక్షల రూపాయలు పెంచాలనే అభిప్రాయాన్ని వెలిబుస్తున్నారు. ఈ విషయమై రానున్న పాలకమండలి సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకోగలరనే అభిప్రాయం ఉద్యోగసంఘాల్లో వ్యక్తమవుతోంది.



కుప్పంలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

## దేశంలో మోడీ, అమిత్‌షాల రహస్య అజెండా అమలు

### ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

**కుప్పం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల రహస్య అజెండాలను దేశంలో అమలు చేస్తున్నారని ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ విమర్శించారు. గురువారం కుప్పంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం డిసిసి అధ్యక్షుడు డా॥ బిఆర్ సురేష్‌బాబుతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు దన్నుగా నిలుస్తోందని ఆ పార్టీకి నిధులు ఇచ్చే వారికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ వ్యూహాలతో బిజెపి వైషమ్యాలు పెంచి దేశాన్ని విచ్ఛిన్నకరం చేయాలని చూస్తోందన్నారు. గతంలో లేని విధంగా తీవ్ర మత ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో ఫాసిస్ట్ భావాలు ప్రదర్శిస్తోందని ఆరోపించారు. దేశాన్ని అదానీ లాంటి కొంతమంది పెట్టుబడిదారుల గుప్పెట్లో పెట్టారన్నారు. అదానీకి రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు కట్టబెట్టారన్నారు. అదానీ షెల్ కంపెనీలకు 20వేల కోట్ల పెట్టుబడులు ఎలా వచ్చాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు ఇంతవరకు సమాధానం లేదన్నారు. హిడెన్ బర్గ్ సంస్థ అదానీ అక్రమాలు బయటపెట్టడంతో ఆయన సంపద 17లక్షల కోట్లకు పడిపోయిందన్నారు. అదానీ ఉత్తరాది కంపెనీలా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ పాలనలో రాజ్యాంగ బద్ధ సంస్థలు పనిచేయడం లేదన్నారు. ఇడి, సిబిఐ, ఎన్నికల కమీషన్లను చివరకు న్యాయ వ్యవస్థలను సైతం గుప్పెట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం దారుణమన్నారు. రాజ్యాంగం, దేశం, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తుందన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం చేపడ్తామన్నారు. ఈనెల 24వ విజయవాడలో భారీసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీ ప్రధాని మోడీకి మోకరిల్లిందన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజ్ వంటివి రాలేదన్నారు. సిఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబులతో ఒరిగింది ఏమీ లేదన్నారు. బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ, తెదేపా, జనసేన పార్టీలతో ప్రయోజనం లేదన్నారు. రాహుల్‌గాంధీ సస్పెన్షన్‌పై ఈ పార్టీలు కనీసం స్పందించడం లేదన్నారు. వీరికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్సీలో చేరిన నేతలను తిరిగి తాము ఆహ్వానిస్తున్నామని వైఎస్సార్సీలో బానిసలుగా ఉండవద్దని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో మైనింగ్, మట్టి మాఫియా రాజ్యమేలుతోందన్నారు. సమావేశంలో నేతలు వెంకటరమణ, రాజారాం, మురుగన్, ఇనాయతుల్లా, జయరాం, పళని, రంగప్ప, కేశవరాజు, ప్రమోద్, బాలాజీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలో గానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు నేడు శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్‌కు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## ప్రభుత్వ వాహనాలకు కొత్త రిజిస్ట్రేషన్ నంబరు!

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ వాహనాలకు కొత్త రిజిస్ట్రేషన్ నెంబరు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి రవాణాశాఖ ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసింది.ఇకపై ప్రభుత్వ వాహనాలకు ఏపీ40జి అనే కొత్త రిజిస్ట్రేషన్ నంబరు ఇచ్చేందుకు వీలుగా మోటారు వాహనాల చట్టంలో సవరణ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది.నూతనంగా ప్రభుత్వం కొనుగోలు చేసే వాహనాలకు ఇకపై ఈ సిరిస్‌తో నంబర్లుకు కేటాయించనున్నారు.వివిధ అవసరాల రీత్యా ప్రభుత్వం కొనుగోలుచేసే వాహనాలకు ఇకపై సిరీస్ నెంబర్లను కేటాయించనున్నారు. వివిధ అవసరాల రీత్యా ప్రభుత్వం కొనుగోలు చేసే వాహనాలకు ఇకపై 40 సిరిస్‌ను ఇవ్వనున్నట్లు నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొంది.2018 చివరి నుంచి ప్రైవేటు వాహనాలకు రవాణా శాఖ 39 సిరిస్‌ను జారీ చేసింది. ప్రభుత్వ,ప్రైవేటు వాహనాలకు వేరు చేసేలా ఇకపై ఈ కొత్త సీరిస్‌ను తీసుకుని వచ్చారు.దీనిపై అభ్యంతరాలు సూచనలు, సలహాలను కోరుతున్నట్లు నోటిఫికేషన్‌లో రవాణాశాఖ పేర్కొంది.

## ట్రిపుల్ ఐటీలో ప్రమాదవశాత్తు శానిటరీ కార్మికుడు మృతి

**నర్సాపురం - ప్రభాతవార్త:** నూజివీడ పట్టణంలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో శానిటరీ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్న యలమందల గ్రామానికి చెందిన ముళ్లపూడి ప్రసాదరావు (30) ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. అప్పటి వరకు క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, భోజనానికి వచ్చి కూర్చోగా, హఠాత్తుగా పడిపోవడంతో సమీపంలోని నూజివీడు ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారైలు, ఏడు నెలల బాబు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పట్టణ సీఐ ఎంవీఎస్‌ఎన్.మూర్తి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమలలో బ్రిడ్జిపై నుంచి దూకిన మతిస్థిమితంలేని వ్యక్తి

**తిరుమల, ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మతిస్థిమితంలేని వ్యక్తి తిరుమలకొండపై బ్రిడ్జిపై నుండి దూకి గాయాలకు గురైన సంఘటన గురువారం మధ్యాహ్నం లేపాక్షికూడలివద్ద జరిగింది. తెలంగాణ వాసిగా చెబుతున్న మహేష్ కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకువచ్చాడు. వెంకన్న దర్శనానంతరం లేపాక్షి కూడలి వద్ద వుండగా ఉన్నఫళంగా 20అడుగుల ఎత్తు బ్రిడ్జినుంచి క్రిందకు దూకేశాడు. దీంతో అక్కడే ఉన్న భద్రత సిబ్బంది గమనించి పట్టుకునేలాపు తీవ్రంగా గాయపడ్డాడు. భద్రత సిబ్బందికిగాయాలయ్యాయి. అశ్వనీకి తరలించారు.

## ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

### చేసిన మంచిని ప్రజలకు వివరిద్దాం

### అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను చూపుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మనం చేసిన మంచిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరిద్దామని అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై కార్పోరేటర్లు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీనేతలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 90 శాతం పైగా హామీలను అమలు పరిచామన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా మాప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. పింఛన్ల కోసం గతంలో రోజుల తరబడి ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సచివాలయ వార్డు వాలెంటీర్ వ్యవస్థ ద్వారా 1వ తేది తెల్లవారు జామునే గడప వద్దకే పింఛన్లు అందుతున్నాయన్నారు. అదే విధంగా నగరంలో రూ.600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆటోలు కూడా వెళ్లని చిన్న సందుల్లో కూడా సిమెంట్ రోడ్లు వేయించామన్నారు.

నగరం మీదుగా ఫోర్‌లైన్ రోడ్డు ఏర్పాటు చేశామని వివరించారు. మన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని సమర్ధవంతంగా తిప్పికొడదామన్నారు. మా నమ్మకం నువ్వే జగన్‌కార్యక్రమంలోభాగంగా డోర్‌టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించి గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించాలని సూచించారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్‌రెడ్డి, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జెసిఎస్ కన్వీనర్లు, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, చింతకుంట మధు, లక్ష్మన్న, పార్టీ అనుబంధ సంఘాల రీజనల్ కోఆర్డినేటర్లు రమేష్ గౌడ్, రిలాక్స్ నాగరాజు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, శ్రీదేవి, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ ఓబిరెడ్డి, మహిళా నగరాధ్యక్షురాలు కృష్ణవేణితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముత్యాలమ్మ ముగ్గు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు గురువారం మిన్నుముట్టాయి. విశేష సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేకతలుగా అమ్మవారికి అలంకారాలు జరిపారు. ఇక్కడ జాతర సంబరాలకు సంబంధించి ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చక్కటి ప్రణాళిక రూపొందించారు. ఆలయంలో జాతర సందర్భంగా 'ముత్యాలమ్మ ముగ్గు' లో అమ్మవారి రూపాన్ని ప్రతిబింబిపజేసారు. కళాకారులు అమ్మవారి రూపాన్ని కళ్ళకు కట్టినట్లు రంగులతో తీర్చి దిద్దారు.

**భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు:**

మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్దతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించారు. స్థానికంగా గ్రామదేవతగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగు బంగారంగా ముత్యాలమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. భక్తజనాల కోర్కెలను అమ్మవారు మన్నిస్తూ కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా బాసిల్లుతుంది. భక్తజన బాంధవిగా బాసిల్లుతున్న అమ్మవారి ఆలయంలో జాతర ఉత్సవాలను వైభవంగా ప్రత్యేక సాంప్రదాయ పద్దతుల్లో నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. అన్ని చోట్ల జాతర ఉత్సవం అంటే మూలవిరాట్టుకు అభిషేకం చేసి ఉత్సవ మూర్తిని మూలస్థానంలో నిలిపి జాతర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఇందుకు భిన్నంగా ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా అమ్మవారి వివిధ రూపాల్లో ముగ్గుగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించి జాతర జరపడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ కులవృత్తుల మేళవించిన విభిన్న వారసత్వపు సాంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతుంది. నేటి తరానికి సాంప్రదాయ వారసత్వపు చరిత్ర తెలియడం లేదు. నాటి ఈ సాంప్రదాయాలు నిగూఢమైన ఎన్నో విశేషాలతో కూడిన విజ్ఞానానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**నిత్యసేవలు:**

ముత్యాలమ్మ జాతర సందర్భంగా ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా గురువారం ఆలయం తరఫున నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఇక ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్‌ల పర్యవేక్షణలో పరిశీలించారు. రాత్రి అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి సప్పరంలో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవం పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో సాగింది.ఒరెండేళ్ళ తరువాత భక్తుల భాగస్వామ్యంతో జాతరను భారీ ఎత్తుననిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కొందరు భక్తులు విరాళాల రూపంలో నగలను అందించారు.

## మోక్ష సాధనకు సద్గురువులను ఆశ్రయించాలి!

### కాశీ పీఠాధిపతి దివ్యచైతన్య స్వామి



సభావేదిక మీద మాట్లాడుతున్న కాశీ రాజరాజేశ్వరి పీఠాధిపతి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 6ప్రభాతవార్త:** మానవ జన్మ మహోన్నతమైనదని ఈ జన్మలో ప్రతిక్షణం మోక్షసాధనకు సత్‌గురువుల సత్సంగమం కోసం పరితపించాలని కాశీ రాజరాజేశ్వరి మఠం పీఠాధిపతి దివ్యచైతన్య స్వాములు పిలుపు నిచ్చారు. ఇక్కడి శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న గురుదేవులు పూజ్యశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి 25వ పుణ్యారాధన, 110వ జన్మదినోత్సవం, ఆశ్రమ 73వ వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ ఏర్పాట్లను ఆశ్రమ వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి పర్యవేక్షణలో పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి అధ్యక్షతన జరుగుతున్నాయి. గురువారం ఆశ్రమ ఆవరణలోని జగద్గురు ప్రవచన వేదిక మీద దేశ నలుమూలల నుంచి వచ్చిన ఆశ్రమాధిపతులు, పీఠాధిపతుల సత్సంగమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకు సామాజిక విలువలు నశిస్తున్నాయన్నారు.దీనికి కారణం మనలో ధార్మికత లోపించటమే అన్నారు. మానవుడు తన జన్మరహస్యాన్ని తెలుసుకోలేక ఉదయం లేచి నప్పటి నుంచి నిద్రించే వరకు 'సంపాదన సంపాదన, సంపాదనం'టూ తమ కాలాన్ని వెచ్చిస్తున్నారని దాంతో తనను భగవంతుడు ఎందుకు పుట్టించాడనే సత్యాన్ని మరచి పోతున్నారన్నారు. మానవుల్లో నిగూఢంగా ఉన్న ఆధ్యాత్మిక శక్తిని తట్టి లేపటానికే ఇలాంటి సాధుసమ్మేళనాలు, సత్సంగమ సభలు ఉపయోగపడతాయని వివరించారు.

**జీవితంలో సగంనిద్రకు సరిపోతుంది: దివ్యచైతన్య**

శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు, సభల్లోభాగంగా గురువారం ఉదయం సభా కార్యక్రమాల్లో భాగంగా కాశీ రాజరాజేశ్వరి మఠం పీఠాధిపతి దివ్యచైతన్య స్వాములు హిందీలో తన అనర్గళ ఉపన్యాసం ఇచ్చారు. ఆయన మానవ జీవితం గురించి వివరిస్తూ మానవ జన్మ వందేళ్ల సుదీర్ఘమైనదని భావిస్తామన్నారు.కానీ జీవితంలో మానవుడు సగ భాగం నిదురకే సరిపోతుందన్నారు. గతంలో కేవలం రాత్రి వేళల్లోనే నిద్రించే వారని ప్రస్తుతం పగలు రేయి కూడా నిద్రపోతూ తమ జీవితరహస్యాన్ని తెలుసుకోలేక పోతున్నారన్నారు. ఇది తెలియజేసేందుకు ఇలాంటి సనాతన సభలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. బాల్యం వృద్ధాప్యంకు 25శాతం సరిపోతుందన్నారు. మిగిలిన 25శాతం కాలంలో మనం ఎంత కాలం జీవిస్తామో తెలియదు కానీ ఇహపర సుఖాల కోసం మనం పడే తాపత్రయం అంతా ఇంతా కాదన్నారు. మన జీవితానికే కాకుండా మరో ఐదారు తరాల కోసం సంపాదనలో పరుగులు తీస్తూ ఉన్నామన్నారు. గాలి బుడగ లాంటి జీవితం సత్యాన్ని మానవుడు గ్రహించేటట్లు చేసేది గురువు అన్నారు. ఆ గురు బోధనల కోసం ఆశ్రమాలను ఆశ్రయించకతప్పదన్నారు.ప్రతి క్షణాన్ని మోక్ష సాధన కోసం పరితపించాలని పరుగులు తీయాలన్నారు.భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి మహోన్నత మైనదని వివరించారు. ఆశ్రమాలు పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రాలని అక్కడ గురువు బోధనలతో మోక్షసాధనకు ప్రయత్నించాలని కాశీ మఠాధిపతి వివరించారు.ఈ సభలో స్వాముల హిందీ ప్రసంగాలను వశిష్టాశ్రమ పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి తెలుగులో అనువదించారు. సభలో కాశి గంగామహల్ పీఠాధిపతి దేవానందగిరి స్వామి, కొక్కర చేడు శ్రీశంకరానందగిరి గురు సేవారశమాధిపతి గురుచరనానందగిరి స్వామిని, తదితరులు పాల్గొని తమ ప్రసంగాలను అందించారు.



## రూ. 160 కోట్లతో జి-20 సదస్సు పనులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాకారంతో మహా విశాఖ నగరపాలక సంస్థ 160 కోట్లతో జి-20 సదస్సుకు సంబంధించి అభివృద్ధి పనులు చేపట్టినట్టు మేయర్ గొలగాని హరివెంకటకుమారి, మున్సిపల్ కమిషనర్ రాజాబాబు గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సదస్సు గతనెల 27 నుంచి 30 వరకూ బీచ్‌రోడ్డులోని రాడిసన్ బ్లూలో జరిగిన సంగతి తెలిసిందేనని వివిధ ప్రభుత్వ విభాగాలు సదస్సుకు సంబంధించి సుమారు 400 మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొంటూ సుందరీకరణ పనులకు 115.7 కోట్ల రూపాయులు వ్యయపరిచినట్టు చెప్పారు. విశాఖపట్నం, విమానాశ్రయం నుంచి భీమిలి వరకు 127 పనులకు 32.62 కోట్లు ఖర్చుచేశామని అదేవిధంగా ఫిషింగ్ హార్బర్ నుంచి పార్కు హోటల్ వరకు 8.11 కోట్లు ఇతర ముఖ్యమైన మార్గాల్లో 230 పనులకు గాను 70.72 కోట్లు ఖర్చు చేశామన్నారు. పనుల్లో ఎక్కడ నాసిరకం లేదని సదస్సులో వివిధ దేశాల ప్రతినిధిలు పాల్గొనడంతో విశాఖపట్నం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నగరాల జాబితాలో చేరిందన్నారు.

ఇప్పటికే 83.40 కోట్లతో 360 పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయ లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 50 కోట్ల విడుదల చేసిందని మిగిలిన మొత్తం త్వరలో ఇవ్వనుందని జీవీఎంసీ నోడల్‌ఏజెన్సీగా పనిచేసిందని పేర్కొన్నారు. విశాఖపట్నం గ్లోబల్ సిటీగా పురొందినట్లు తెలిపారు. తాటిచెట్లపాలెంలో 133 కుటుంబాలకు టిడ్కో ఇళ్లు ఇస్తామన్నారు. ఫుట్పాతులపై వ్యాపారాలు చేయరాదని వెండర్స్ జోన్లలో వ్యాపారాలు చేయాలని ఇందుకు సంబంధించి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 36వేలమంది భక్తులకు తుంబురుతీర్థం పుణ్యస్నానాలు

**తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఫాల్గుణ పౌర్ణమి పర్వదినం గురువారం మధ్యాహ్నం వరకు కలియుగవైకుంఠం ఏడుకొండల్లోని తుంబురు తీర్థంలో 36వేలమంది భక్తులు పుణ్యస్నానాలాచరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు. రెండురోజులు పాటు తుంబురుతీర్థానికి అనుమతించి భక్తులకు సకలసౌకర్యాలు కల్పించారు. భక్తులకు నిరంతరాయంగా అల్పాహారం, అన్న ప్రసాదాలు, పాలు,మజ్జిగ అందించారు. తిరుమల పోలీసు, టిటిడి విజిలెన్స్, అటవీశాఖ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది భక్తులకు చక్కటి సేవలందించడంతో ప్రశాంతంగా పుణ్యస్నానాలా చరించారు.

## ఆర్-5 జోన్ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన అమరావతి ప్రాంత రైతులు

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రాంత రైతులు ఆర్-5 జోన్ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రైతులు దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి (సీజెఐ) ధర్మాసనం ఎదుట న్యాయవాది దామా శేషాద్రి నాయుడు ప్రత్యేకంగా కోర్టులో ప్రస్తావించారు.ఈ పిటిషన్‌పై ఈ నెల14వ తేదిన విచారణ చేపడతామని సుప్రీం కోర్టు తెలిపింది.ఈ నెల 10న ఈ పిటిషన్‌పై విచారణకు తీసుకోవాలని రైతుల తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయమూర్తిని అభ్యర్ధించారు. అందుకే పిటిషన్‌ను ఈ నెల 14న విచారణకు తీసుకుంటామని చెప్పారు. అమరావతి రైతులు ఇప్పటికే ఆర్-5 జోన్‌పై హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. అంతకు ముందు పెండింగ్‌లో వున్న కేసు లకు ఈ పిటిషన్ జతపర్చాలని రిజిస్ట్రీ హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో ఈ పిటి షన్‌ను విచారించిన హైకోర్టు ధర్మాసనం ఇందుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జిఒపై మధ్యాంతర ఉత్తర్వులు ఇవ్వలేమని వెల్లడించింది.

రాష్ట్రంలో ఏ ప్రాంతానికిచెందిన పేదలకైనా రాజధాని అమరావతి లోని 900 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు వీలుగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేస్తూ ఆర్-5 జోన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

దీనిపైహైకోర్టులో రైతులు ఫిల్ దాఖలు చేసి, మధ్యంతర ఉత్తర్వులను కోరారు.అయితే హైకోర్టు నిరాకరించింది. ప్రభుత్వం చేపట్టే కార్యక్ర మాలపై తరచు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం సరి కాదనేరీతిలో వ్యాఖ్యానించింది. అంతే కాకుండా రాజధానిలో ఇళ్లస్థలాలు ఇంకా కేటాయిం చకుండా ఎందుకు ఫిల్ వేసారని ప్రశ్నించింది.ఈ క్రమంలో రాజధాని రైతులు సుప్రీం కోర్టులో ఫిల్ దాఖలు చేసారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
TN No: 01/2023-2024/SE(WS)/EE-III(WS)/DB-III
Dt: 06.04.2023
No. of Works = 1 Value of Work - Rs.118.80 Lakhs
Downloading Starting Date: 07.04.2023
Tender Closing Date: 21.04.2023
Further Details at http://tender.apeprocurement.gov.in
O/o EE-III(WS) Cell No.81878 97599
For Commissioner

7-4Pg4 :Layout 1 4/7/23 12:19 AM Page 1



వార్త

ప్రకృతి ఒక విధంగాను, విజ్ఞానం మరొక విధంగాను ఎప్పుడూ, ఏనాడూ పొరపాటున కూడా చెప్పవు.

-ఎడ్మండ్ బర్క్

# ఉపేక్షిస్తే ఉపద్రవమే!

కాలానుగుణంగా చోటుచేసుకుంటున్న మార్పులు అవసరాలను ఎదుర్కొని పరిష్కారాలవైపు ఎలా అడుగులు వేయాలని రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే పరిష్కారంవైపు చూస్తూనే అందులో రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలని రాజకీయ నాయకులు తపనపడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభం కాలేదు. ఏనాటి నుంచో ఉన్నా తమ వ్యూహాలు, అభిప్రాయాలు ఆనాటి రాజకీయ నేతలు తమ అంతరంగాల్లోనే దాచుకొని విశాలహృదయంతో సమస్యలను పరిష్కారంవైపు అడుగులీడుతున్నట్లు కన్పించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అధికారపక్షంలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రతిపక్ష నేతలు ప్రయత్నిస్తుంటే, అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నవారిని ఇరుకున పెట్టేందుకు ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా మత్తు పదార్థాల వ్యాపారం రోజురోజుకు శృతిమించిపోతున్నది. ఈ వ్యాపార వినియోగాన్ని ఎలా ఉపయోగించుకోవాలని ఎవరికి వారు రాజకీయ కోణంలో ప్రయత్నం చేయడం దురదృష్టకరం. వాస్తవంగా చూసినా మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదక ద్రవ్యాలు ప్రస్తుతం రెండు వేలకోట్ల టన్నుల వరకు సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనా. లక్షలాది కోట్ల వ్యాపారానికి ఎగబాకింది. ఇంకా విస్తరిస్తూనే ఉంది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అమ్మకాల జోరు పెరుగుతున్నది. డార్క్‌నెట్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాలోని ఇద్దరు సభ్యులను ఇటీవల పోలీసులు పట్టుకున్నారు. డార్క్‌నెట్ ద్వారా దేశవ్యాప్తంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఆర్డర్లు తీసుకొని క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్న విషయం వెలుగుచూసింది. పోలీసులకు దొరకకుండా విక్కర్ మీ యాప్, హోలిపాష్ లాంటి రకరకాల పేర్లతో తమ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులు ఎక్కువగా ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలడం ఆందోళన కలిగించే అంశం. కొరియర్ సంస్థలు ఖచ్చితంగా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటుచేసి కవర్లను పరిశీలించి డ్రగ్స్ ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని నిబంధనలు ఉన్నా చాలా సంస్థలు పాటించే పరిస్థితుల్లో లేవు. హైదరాబాద్ నగరాన్ని తీసుకున్నా సరాసరి రోజు పదిలక్షలకుపైగా కొరియర్లు వస్తుంటాయని, వాటన్నింటిని స్కానింగ్ చేయడం ఆచరణ సాధ్యమయ్యేపని కాదనే వాదనను కొట్టివేయలేం. హైదరాబాద్‌కో, తెలంగాణకో కాదు. నేడు ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ వ్యాపారం కొన్ని కొరియర్ల ద్వారా విస్తరిస్తున్నదనే వార్తలు వెలువడుతున్నాయి. మత్తుపదార్థాల నేరాలకు సంబంధించి ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్‌ఓడీసీ) ఇటీవల వెలువరించిన నివేదిక ప్రకారం డార్క్‌నెట్ విపణులలో తొంభైశాతంపైగా విక్రయాలు డ్రగ్స్‌కు సంబంధించినవే. ఇటీవల కాలంలో ఆకాశమార్గాన తీసుకురావడంలో కొన్ని ఇబ్బందులు ఎదురుకావడం, పెద్దఎత్తున తరలించడం సాధ్యంకాకపోవడంతో సముద్రాలు, డార్క్‌నెట్ ద్వారా మత్తుపదార్థాల అక్రమరవాణా పెరిగినట్లు అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి దాడులు నిఘా పెరిగేకొద్దీ వారి నుంచి తప్పించుకునేందుకు ఈ మత్తు పదార్థాల వ్యాపారులు రకరకాల మార్గాలను అన్వేషిస్తున్నారు. అమెరికా, నెదర్లాండ్స్, పోలాండ్, ఇజ్రాయిల్, యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాలనుంచి డ్రగ్స్‌ను కొన్ని కొరియర్ సర్వీసుల ద్వారా భారత్‌లోకి పంపుతున్నారు. వాటిని అంతసులభంగా గుర్తించకుండా గుళికలు,పూసలు, బిళ్లలుగా మార్చి పాలపొడి, పౌడర్ డబ్బాల ద్వారా తరలిస్తున్నారు. ఇతర దేశాల్లో ఎలా ఉన్నా భారత్‌లో డ్రగ్స్ వ్యాపారం వినియోగం చేస్తూ పట్టుబడినప్పుడు చేసే హడావుడి, శ్రద్ధ ఆ తర్వాత కేసులు పరిశీలించి, పరిశోధించి పటిష్టమైన సాక్ష్యాలతో కోర్టులో రుజువు చేసి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అందుకే పట్టుబడి నామమాత్రపు శిక్షలతో జైలుకు వెళ్లిన వారు బయటకు వచ్చి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. మొత్తం మీద ఈ రక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువు తున్న బాల బాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారంటే ఏ స్థాయి వరకు వచ్చిందో ఊహించు కోవచ్చు. వాస్తవంగా చూస్తే ఈ పరిస్థితి ఇంత తీవ్రం కావడానికి పొగమంచులా విస్తరించడానికి కారకులెవరు? కారణం ఏమిటి? పరిశీలిస్తే ముందుగా ఇందులో తప్పు పట్టాల్సింది, నిందించాల్సింది కేంద్ర పాలకులను, ఆ తర్వాత రాష్ట్రపాలకులనే. అధికారంలో ఏ పార్టీ ఉన్నా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు.రెండు, మూడు దశాబ్దాలుగా ఈ రక్కసి దేశంలో విస్తరి స్తుంటే నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నట్లు? అసలు ఈ మత్తుమందు నిరోధించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సంగతి దేవుడెరుగు. కనీసంరాష్ట్రాల్లో ఉన్న సంబంధిత శాఖల మధ్య పరస్పర సమన్వయం, సహకారాలలో లోపం డ్రగ్స్‌వ్యాపారులకు కలిసివస్తున్నది. అందుకే ఈ రక్కసిని కట్టడి చేసేందుకు రాష్ట్రాల సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం నడుం బిగించాలి. సాంకేతిక మార్గాలను అన్వేషించాలి. వీటన్నింటి కంటే మించి చట్టాల్లో ఉన్న లోటుపాట్లను, లొసుగులను సవరించి అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీ మూల్యం చెల్లించకతప్పదు. ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుం బిగించాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

పొరపాట్లు జీవితంలో ఒక భాగమే. విద్య,వ్యాపారం, క్రీడలు దేంట్లోనైనా మనం నేర్చుకునేది మన పొరపాట్ల నుండే.



బెత్‌డే

## ప్రజావాక్కు

### విపక్షాల ఐక్యతాయత్నాలు

వచ్చేయేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార బిజెపిని ఓడించాలన్న ఆకాంక్ష అన్ని ప్రతిపక్ష పార్టీల్లో బలంగానే కనిపిస్తోంది.అయితే ప్రతిపక్షాల ఐక్యతాయత్నాలు అన్నీ బలహీనంగాఉన్నాయి.ఇప్పటికే రాష్ట్రాలలో అనూహ్యంగా బలంపెంచుకొని సంపూర్ణ విజయం దిశగా అడుగులు వేస్తున్న బిజెపిని ఓడించాలంటే ప్రతిపక్షాలన్నీ ఏకంకాక తప్పదు అన్న అభిప్రాయం సర్వత్రా ఉంది.కానీ ఆచరణలోకి వచ్చేసరికి తమ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు మాత్రంకాంగ్రెస్‌తో ఎలాంటిసంబంధానికైనా ససేమిరా అంటున్నాయి. విపక్షాల ఐక్యత కోసం కృషి చేయకుండా ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన వ్యవహరిస్తున్నాయి. ఎనిమిది పార్టీలకు చెందిన తొమ్మిదిమంది నాయకులుకలిసి ప్రధానమంత్రికి లేఖ రాయడంతో మూడో ప్రత్యామ్నాయం కోసం కృషి మొదలైందన్న భావం మొలకెత్తింది. అయితే కాంగ్రెస్‌ను భాగస్వామ్యం చేయకుండా జరుగుతున్నమూడో ఫ్రంట్ ప్రయత్నాలు సఫలంకాలేదని గత అనుభవాలు తెలియచేస్తున్నాయి. బీహార్‌ముఖ్యమంత్రి చేస్తున్నప్రయత్నాలను మమత, అఖిలేష్, కేజ్రీవాల్‌వంటినేతలు తమవైఖరితోతుంగలోకి తొక్కుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రశ్నపత్రాల లీకేజీ

ఇది చాలా దుర్మార్గం. పదవ తరగతి పరీక్షా పేపర్ల లీక్‌కు సంబంధించిన నేరాల్లో నేరానికి పాల్పడ్డ ఉపాధ్యాయులు, ఉద్యోగుల్ని కఠినాతికఠినంగా శిక్షించాలి.భావిభారత పౌరుల జీవితాలతో ఆటలాడుకుంటూ డబ్బుకు కక్కుర్తిపడి అవినీతికిపాల్పడుతూ నేరాలుచేసే ఉద్యోగులను తక్షణం ఉద్యోగాల నుండి తొలగించడమే కాకుండా వారికి ప్రభుత్వం నుండి రావలసిన భవిష్యనిధిని ఇతర ఆర్థిక సహకారాలను ప్రభుత్వం రద్దు చేయాలి. ఇటువంటి కఠినమై నశిక్షలు అమలు కానినాడు విద్యావ్యవస్థ కుప్పకూలిపోతుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అసత్యప్రచారం

తాను చాయ్‌వాలానని గుజరాత్‌లోని ఒక రైల్వే స్టేషన్‌లో చాయ్ అమ్ముకుంటూ తిరిగానని మోడీ చెబుతుంటారు. అయితే ఆయన టీ అమ్ముతుండగా చూసిన వాళ్లెవరూ లేరు. తాను టీ అమ్మానని చెబుతున్న ప్రాంతంలో ఆ సమయంలో అసలు రైల్వేస్టేషనే లేదని వార్తలు ఉన్నాయి. ఈ విషయంలో ప్రజలకు అనుమానాలు కూడా చాలా ఉన్నాయి. కాని వారి అనుమానాలు ఎప్పటికీ నివృత్తికావు.

-నందూరి శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రజల్లో అసంతృప్తి మాటేంటి?

ఎమ్మెల్యేల్లో నేతల్లో అసంతృప్తి ఉంటే మీరు చూసుకోవాలి కదా అని ముఖ్యమంత్రి పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో అన్నారు. నేతల్లో అసంతృప్తి కంటే ప్రజల్లో వ్యతిరేకత రోజు రోజుకి పెల్లుబుకుతోంది. ఇందుకు ప్రధాన కారణం జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏవీ సరిగ్గా అమలు కాకపోవడం. యేటా జాబ్ క్యాలెండర్ అన్నారు. పాడి రైతులకు, రైతులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. విద్యుత్, మద్యం, ఇలా ప్రతి అంశం మీద చెప్పింది ఒకటి, చేస్తుంది అందుకు పూర్తిగా భిన్నం. ఇసుక దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతుంటే నంగనాచి కబుర్లు చెబుతున్నారు. పన్నులభారం పెంచి మధ్యతరగతి నడ్డివిరిచారు.రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చైనా దబాయింపు చెల్లదు

భారత్ పట్లచైనా దబాయింపు దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తోంది. ఈసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పదకొండు ఊళ్లకు తన సొంత పేర్లు తగిలించి అవి మావే అంటూ మ్యాప్‌లు తయారు చేసింది. ఈ బారసాల కార్యక్రమం ఇప్పుడే మొదలైంది కాదు. ఎప్పటినుంచో వివిధ రకాలఎత్తులతో భారత్‌కి సవాలు విసురుతూనే ఉంది. ఇరు దేశాల మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దు రేఖ,మెక్‌మహాన్ సరిహద్దుని తాను గౌరవించనని, అరుణాచల్ ప్రదేశ్ వాస్తవానికి తనదక్షిణ టిబెట్ అనిచెప్పడం దాని రివాజు. అందుకనే భారత్ ప్రముఖులు ఎవరైనా ఆ రాష్ట్ర పర్యటన చేస్తే తన అభ్యంతరం వ్యక్తం చేస్తూనే వస్తోంది. ఒకవైపు భారత్‌కి సరిహద్దులో ఇబ్బందులు సృష్టిస్తూ, మరోవైపు స్నేహహస్తం చాచడం చైనా వైఖరి. ఆ వైఖరికి తగ్గట్టుగా భారత్ దీటుగా స్పందించడం ముదావహం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చాలా గ్రహాలు ఉన్నాయి!

వైకాపా విముక్తఆంధ్రప్రదేశ్ మా ఎజెండా అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటున్నారు. నిజానికి ఒక్క వైకాపానే కాదు, మేధావుల ముసుగులో చాలా మంది అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించడం చూస్తున్నాం. అలాగే వివిధ కుల సంఘాల నేతలు కులం కార్డుతో పైరవీలు చేయడం, పెడితే పెళ్లి కూడు చందంగా తయారయ్యారు. వీరివలన ఆయా కులాల్లోని పేదలకు ఒరిగేది ఏమీలేదు.ఇటువంటి దుష్టశక్తుల వికృత చేష్టలపై ప్రజలను అప్రమత్తం చేయాలి. అప్పుడే సమాజం, రాష్ట్రం బాగుపడతాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గృహహింస నివారణకు ఏదీ మార్గం?

**అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింస ను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చునో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు.**



తండ ప్రభాకర్ గౌడ్

గృహహింస, లైంగిక వేధింపుల గురించి మాట్లాడటం చాలా కష్టమైన విషయం. కానీవీటి గురించి ఎలాగైనా మాట్లాడండి అంటారు మారిస్కాహర్గటే. ఇటీవల విడుదలైన 'ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా -2022' సర్వే ఫలితాలను గమనిస్తే గృహహింస పట్ల మన సమాజం పాటిస్తున్న ఉద్దేశపూర్వక నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పవచ్చు. సర్వే ప్రకారం 2021లో మహిళలపై దాడులకు సంబంధించి దేశంలో నమోదైన కేసుల సంఖ్య 21.22 లక్షలు. ఇందులో భర్త, అతని బంధువుల నుండి వేధింపులు కేసులు 1,36,234, అత్యాచార ఘటనలు 31,677, కిడ్నాప్‌లు 75,369, లైంగిక వేధింపులు 89,200, వరకట్న వేధింపులు 13,508, నమోదైన మొత్తం కేసులలో రాష్ట్రాల వారీగా అసోం, తెలంగాణ, ఢిల్లీలు తొలి మూడు స్థానాలలో ఉన్నాయి. ఆలుమగలకు స్వర్గసీమగా ఉండాల్సిన గృహం నిత్యహింసతో నేడు నరకానికి నకలుగా మారుతోంది. అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింసను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చునో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు. గృహహింసకు గురవుతున్న బాధితులకు భర్త, భర్తతరపు బంధువులు, కుటుంబ సభ్యులు,మాజీ భర్తలు లేదా భాగస్వాముల నుండి కష్టాలు, హింస ఎదురవుతున్నాయి. ఈ హింస అనేక రూపాలలో కనిపిస్తోంది. మొదట చిన్న చిన్న మాటల ద్వారా తిట్టడం, విమర్శించడం, తదుపరి నేరుగా గాయపరచడం, ఆరోగ్యాన్ని దెబ్బతీసేలా కొట్టడం, స్త్రీ భద్రతకు హాని కలిగించడం, శారీరక వైకల్యం ప్రాప్తించేలా కొట్టడం మానసిక వేధింపులు, లైంగిక దాడి, ఆసిడ్‌దాడులు, చేతిలో ఉన్న పరికరాలు, వస్తువులతో కొట్టడం, కాల్చడం, పరువు హత్యలు, అంతిమంగా చంపడం వరకు అనేక రూపాలలో గృహహింస కనిపిస్తుంది. రాజ్యాంగంలోని 14వ నిబంధన స్త్రీ, పురుషులు సమానులు అని చెబుతున్నా స్త్రీలపై హింస, ఆధిపత్యం తరాలుగా కొనసాగుతూనే ఉంది. దీనికి అనేక సామాజిక, చారిత్రక, సాంస్కృతిక ప్రవర్తనాపరమైన కారణాలున్నాయి. కోపం, దురుసుప్రవర్తన, ఆర్థిక ఇబ్బందులు, పేదరికం, స్త్రీ పురుష హోదాలో తేడాలు, భార్యను నియంత్రించాలనే స్వభావం, సారాయి, మద్యం, డ్రగ్స్ సేవించడం, పనిఒత్తిడి మానసిక కుంగుబాటు, వివాహేతర సంబంధాలు కుటుంబ పోషణ బాధ్యత వహించకపోవడం, భాగస్వామిపై నమ్మకం లేకపోవడం, తరాలుగా వస్తున్న పితృస్వామ్య ఆధిపత్య భావజాలం, భార్య తన మతాచారాలు పాటించలేదనే కారణం, కొడుకు కావాలనే కోరిక, వరకట్న సమస్య, పరువు హత్యలు, ఆస్తితగాదాలు, వారసత్వంపై తలెత్తే సమస్యలు, దత్తత సమస్యలు, వృద్ధాప్యంలో పోషణ సమస్య, అనారోగ్యానికై గురవడం, లాంటి అనేక కారణాల వల్ల స్త్రీలు గృహహింసకు గురవుతున్నారు. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి ప్రకారం భారతీయ మహిళల్లో మూడింట రెండువంతుల మంది గృహహింసకు గురవుతున్నారు. దేశంలోని 15 నుండి 49 సంవత్సరాల మధ్య వయస్సుగల 70 శాతం మంది వివాహిత మహిళలు భర్తల చేతిలో దెబ్బలు తినడం, లైంగిక దాడులు గురవుతున్నారు. దేశంలోని 55 శాతం మంది మహిళలు గృహహింసకు గురవుతున్నారు. 1995



నైనాసాహ్ని తాండూర్ హత్యకేసు, ఇటీవలి న్యూఢిల్లీ, శ్రద్ధావాకర్ హత్య దేశంలోని గృహహింసపై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా హక్కుకు విఘాతం కలగడంతో పాటు స్త్రీల మరణాలకు గృహహింస కారణమవుతుంది. భర్త, కుటుంబ సభ్యుల దాడులు, హింస వల్ల గాయలు కావడం, ఆస్పత్రులపాలు కావడం, వైకల్యం ప్రాప్తించడం, ఆరోగ్యం దెబ్బతినడం, పనికి వెళ్లలేకపోవడం, స్నేహితులకు దూరంకావడం, మానసిక కుంగుబాటు,హింసను మరచిపోవడానికి మద్యం, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలకు అలవాటుపడటం, అసురక్షిత, అక్రమ లైంగిక సంబంధాలకు అలవాటుపడటం వంటి ప్రభావాలు కలుగుతున్నాయి. భారతీయ శిక్షాస్మృతిలోని 498ఎ కింద గృహహింస లేదా వరకట్నం వేధింపులు మొదలగు వానిపై ఒకే నివాసంలో ఉంటున్న భర్త, భర్తతరపు బంధువులపై బాధితులు కేసు పెట్టవచ్చు. 2018లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేసులో కక్షిదారులుగా నేరారోపణలు ఎదుర్కొంటున్న భర్త తరపు బంధువులు, పెద్ద మనుషులపై భార్య కేసు వేసినట్లయితే వారు ప్రతివాయిదాకు తప్పనిసరి రానవసరం లేదు. కేసులోని ప్రధాన నిందితుడు అన్ని నడపవచ్చు. 2005 నాటి గృహ హింసా నిరోధక చట్టాన్ని గృహహింసా నిరోధించడానికి చేసిన పటిష్ట చట్టంగా చెప్పవచ్చు. 2006 నుండి అమలవుతున్న ఈ చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో ఒక రక్షిత అధికారి, ఒక కౌన్సిలర్, ఒక న్యాయవాదిని, ఒక పోలీసు అధికారిని నియమిస్తారు. గృహహింస దరఖాస్తు అందిన మూడు రోజుల్లోనే ఇరుపక్షాల వాదన తొలిసారి వినటం, 60 రోజులలో తుది తీర్పు వెలువరించేలా వేగంగా విచారణ చేపడుతున్నారు. ప్రొటెక్షన్ అధికారి మొదట కౌన్సిలింగ్ చేసి సర్దుబాటుచేసే ప్రయత్నం చేస్తారు.వినకపోతే న్యాయమూర్తికి కేసు పంపుతారు.ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌లు, సఖీ సెంటర్లు, భరోసా కేంద్రాలు, షీటీంలు,తదితర వేదికల ద్వారా గృహహింసా నిరోధానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. గృహ హింసపట్లస్త్రీలలోను, సమాజంలోను తగిన చైతన్యం లోపించింది. ఏది గృహహింస అన్న నిర్వచనం అర్థం చేసుకోవడంలో స్త్రీలకు స్పష్టత రావాల్సి ఉంది. కొద్దిపాటి హింస ఒకే, ఆమోదించతగినదే. వారసత్వంగా వస్తున్నదే. చూస్తున్నదే అన్న భావన సమాజంలో ఉంది. ఒకవేళ కొద్దిగా చదువుకొని స్వతంత్ర వ్యక్తిత్వం గల స్త్రీలు ఎదురు తిరిగి ప్రశ్నిస్తే ఇతర సమాజం ఇంటిగుట్టు బయటేసినట్టుగా తప్పుగా చూస్తున్నారు. భర్తపై కేసుపెడితే ఆనక ఇంట్లో ఉండటం కష్టం. ఇక పిల్లల పోషణ, నివాసం సమస్యగా మారుతుంది. చట్టం ప్రకారం 498ఎ కింద అదే ఇంట్లో స్త్రీ ఉండేలా జిల్లా అధికారులు ఏర్పాటుచేయాలి. కాని ఎక్కడా ఇది అమలు కావడం లేదు. కేసు నమోదు చేశాక తగిన సహాయం అందకపోవడం, కేసుల సుదీర్ఘకాలం నడవడం ఈలోగా బెదిరింపులు, హత్యలు దాడులు జరుగుతున్నాయి. గృహహింస నిరోధానికి ఇప్పుడున్న చట్టాలకు మరింత పదును పెడుతూ నూతన మార్పులు కూడా తేవాలి. స్కాండినేవియన్ దేశాలలాగ గృహహింసను పసిగట్టి, వెంటనే కేసు నమోదు చేసే ప్రత్యేక పోలీసు అధికారులను నియమించాలి. ఈ పోలీసులు ప్రతినెలలో ఒకసారైనా ప్రతి ఇంటిని సందర్శించి గృహహింస జరుగుతుందా లేదా అన్నది రూఢీ చేసుకుని రిపోర్టు తయారు చేయాలి.గట్టిగా అరుస్తూ బెదిరించడం, కేకలు వేయడం, వస్తువులు విసరడం, స్త్రీలపైహింస ఆనవాళ్లు కనిపించడం ఇరుగు పొరుగు వారు హింసా ఆనవాళ్లు చెప్పడం అనుమానాస్పద శారీరక వైకల్యం మరణాలు సంభవించడం అకస్మాత్తుగా అనారోగ్యం పాలుకావడం తదితర విషయాలను పసిగట్టి తన విచక్షణ మేరకు వెంటనే పోలీసు అధికారి కేసు నమోదు చేసేలా చట్టంలో మార్పులు చేయాలి. దీని అమలుకు ఎక్కువ సంఖ్యలో పోలీసు అధికారులను నియమించాలి.గృహహింస కేసుల్లో బెయిల్ రద్దు చేయడం, ఫాస్ట్‌ట్రాక్ మహిళా కోర్టుల ఏర్పాటు,నిర్ణీత కాలవ్యవధిలో తుది తీర్పు వెలువరించడం, ఉద్యోగినుల కోసం సెలవుదినాల్లో విచారణ చేపట్టడం, గృహహింసను గుర్తించి ఎదుర్కొనే ధైర్యం, ఆత్మవిశ్వాసం, వచ్చేలా బాలికలను చిన్ననాటి నుంచే నేర్పించడం, స్త్రీలను గౌరవించేలా అబ్బాయిలకు ఇంట్లోపాఠశాలల్లో నేర్పించడం, గృహహింసపై పాటిస్తున్న నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టి వెంటనే పోలీసులకు చెప్పేలా,ప్రశ్నించేలా ప్రజల్లో చైతన్యం వచ్చేలా ప్రచారం చేయడం చేయాలి.మీ ఇల్లు ఎంత బాగున్నా,మీరు ఎంత తెలివైనవారైనా, మీరు గృహహింసకు గురికావచ్చు.భాగస్వామి గృహహింసప్రారంభిస్తే వెంటనే నో చెప్పాలి. ప్రారంభంలోనే నిరోధించాలి. ప్రతి విషయాన్ని చర్చలద్వారా పరిష్కరించుకుందామని చెప్పాలి. సున్నితంగాఉండాలని,దుర్భాషలాడకూడదని పదేపదే చెప్పి చూడాలి.స్త్రీ, పురుషులు సమానులని నిజమైన పురుషులు స్త్రీలను బాధించరని, నిజమైన ప్రేమ ద్వేషాన్నికోరుకోదని బలమైన వాదన వినిపించాలి. నిశ్శబ్దం, సహించడం మరింత హింసకు దారితీస్తుంది. ●

# నేడు వైద్యం ఎందుకింత ఖరీదవుతోంది?

డాక్టర్ తాతా సేవకుమార్

మనదేశంలో నేడువైద్యం చాలా ఖరీదైపోయింది. అమెరికన్ డాలర్‌తో పోల్చుకుంటే ఇతర దేశాల కంటే నేటికీ మనదేశంలోనే వైద్యం చౌక అనిపించవచ్చు కానీ మనదేశ ప్రజలకు మాత్రం వైద్యం ఇప్పుడు బహుభారంగా మారిందనే చెప్పాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా వైద్యరంగం అనేది సేవా రంగమా, వ్యాపార రంగమా అని తేల్చి చెప్పడం లేదు. సందర్భానుసారంగా ఆయా రంగాలను వాడుకోవడం జరుగుతోంది. ఏదేమైనా ఆరోగ్యరంగం, దాని ఆధారిత రంగాలైన ఫార్మారంగం, ఇంజక్షన్లు సూదుల దగ్గరనుండి నేటి అత్యాధునిక ఎంఆర్ఐ స్కాన్ల వంటి యంత్రాలవరకు, కాటన్ స్వాబ్ నుండి కట్లు కట్టే గాజువస్త్రం వరకు జిఎస్‌టిలతో కలిసి చాలా ఖరీదు అయిపోతున్నాయి. గతంలో మందులపై జిఎస్టీ ఐదు శాతం మాత్రమే ఉండేది. మోడీప్రభుత్వం 12 శాతానికి పెంచింది. ఇప్పుడు మళ్లీ మందుల రేట్లు పెంచే ప్రయత్నం చేస్తుంది. సూదులు, సిరంజిలు, డయాగ్నోస్టిక్ కిట్స్, దూది మొదలైన వాటిపై 12 నుంచి 18 శాతం జిఎస్టీ వసూలు చేయడం జరుగుతుంది. గతంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్యకళాశాలలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగంలో అన్ని రాష్ట్రాల్లో వైద్యకళాశాలలు పెరిగిపోయాయి. ప్రభుత్వ వైద్య కళాశాలలలో ఫీజు ఆయారాష్ట్రాలలో సంవత్సరానికి 15 నుంచి 20వేల వరకు ఉంటే, ప్రైవేట్ వైద్య కళాశాలలో కన్వీనర్ కోటా అయిన అన్ని ఫీజులు కలిపి లక్షకుపైగానే వసూలు చేయడం జరుగుతుంది. ఇక బి కేటగిరి సీట్లు లక్షల్లో ఉంటే ఎన్నారై సీట్లకు కోట్లల్లో ఫీజులు ఉంటున్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు పొందిన వారు సరే, లక్షలకు లక్షలు కట్టి చదివిన వారు మళ్లీ వృత్తిలో ఆ లక్షలు సంపాదించుకోవాలనుకోరా? అందుకే మన దేశంలో ఎన్ని అవకాశాలు ఉంటే అన్ని అవకాశాల్ని, అక్రమమా, సక్రమమా అని చూడకుండా వినియోగించుకోక మానరు. అప్పుడు వైద్యం ఖరీదుగాక ఏమవుతుంది? లక్షలు పెట్టి చదివిన వారిని సంపాదించుకోవద్దని అనగలమా?ప్రభుత్వమే ఆలోచించాలి. ప్రైవేట్ వైద్య కళాశాల నిర్వహణ మాత్రం అంత తేలిక కాదు. ప్రైవేట్ వైద్యకళాశాలలో అవసరమైనంత మంది ఆచార్యులు దొరకటం లేదు. దొరికిన వారుకూడా ఎంతకాలం ఆ కాలేజీలో ఖచ్చితంగా పనిచేస్తారన్నదిచెప్పలేని విషయం.



ప్రస్తుతం ఎన్ఎంసి రూల్స్ కాస్త కఠినంగా ఉన్నాయి కనుక ఆ ధోరణికి కొంచెం కళ్లెం పడిందని చెప్పవచ్చు. ఐదు సంవత్సరాల్లోనే చదువుకు అయిన ఖర్చు హాస్పిటల్ ఎస్టాబ్లిష్ చేయడానికి అయిన ఖర్చు, హాస్పిటల్ పరికరాలకు అయిన ఖర్చు సంపాదించుకోవాలని ఏ వైద్యునికైనా ఉంటుంది. కాబట్టే అవకాశాలున్న ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా ఎడాపెడా సంపాదించాలనుకుంటున్నారు. వారికి కళ్లముందు పెట్టిన ఖర్చు కనబడుతోంది. కానీ రోగుల ఆర్థిక పరిస్థితి కనిపించడం లేదు. రోగులు కూడా ఏదో చిన్న ఆరోగ్యసమస్య వచ్చినా తోలుతే ఆయా స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టుల దగ్గరకే వెళ్లడం జరుగుతుంది. ఫ్యామిలీ డాక్టర్ లాగా పరీక్షలు లేకుండా, వ్యాధిని కచ్చితంగా నిర్ధారించకుండా వైద్యంచేయడం వారికి వైద్యశాఖపరంగాసాధ్యం కాదు. అందుకు అనుమానిత వ్యాధులు అన్నింటికీ పరీక్షలు తప్పనిసరి అవుతాయి. దీనినే ఎవిడెన్స్‌బేస్‌డ్ ట్రీట్మెంట్ అంటారు. పరీక్షలు చేయకుండా వ్యాధి నిర్ధారించకుండా చికిత్సచేస్తేరోగులు ఊరుకునే పరిస్థితుల్లో లేరు. వినియోగదారుల చట్టంలో వైద్యుల్ని వైద్యసేవల్ని చేర్చాక పరీక్షలు మరీ తప్పని సరి అయ్యాయి. వ్యాధి ఏదో వైద్యునికి తెలిసినా, పరీక్షల్లో నిర్ధారణ చేయకుండా వైద్యం చేయడం సాధ్యంకావడంలేదు. ఒకవేళ వైద్యులు పరీక్షలు రాయకపోయినా రోగులే తమకు ఫలానా పరీక్షలు చేయాలని అడిగిమరీ రాయించుకునే వారు లేకపోలేదు. చిన్నతలనొప్పి కూడా సిటీస్కాన్, ఎమ్మారై అడుగుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వైద్యవిద్య దగ్గర నుండి ప్రతిదీ వ్యాపారమయమైన నేపథ్యంలో వైద్యసలహా,వ్యాధినిర్ధారణ పరీక్షలు,మందులు ప్రభుత్వ విధిస్తున్న వివిధరకాల పన్నులు, క్లినిక్‌లు, హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ ఖర్చులు మొత్తం అన్నిరకాల ఖర్చులు రోగుల నుండి వైద్యులకు, వైద్య ఆధారిత అనుబంధ విభాగాలకు ప్రభుత్వానికి రావాలి. అందువల్లనే వైద్యం బాగా ఖరీదైపోయిందని చెప్పవచ్చు. ఇటీవల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వెల్నెస్, ఫ్యామిలీ ఫిజిషియన్ క్లినికల్ వల్ల కాస్త పేద ప్రజలకు లాభం చేకూర్చవచ్చు. వైద్యం ప్రతిఒక్కరికి అనివార్యం. దాన్ని సాధ్యమైనంత వరకు పేదలకు సైతం అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వైద్యవిద్య నుండి ప్రభుత్వాలు విధిస్తున్న జిఎస్టీ, ఇతర పన్నులు, విద్యుత్ రాయితీలు ఇస్తే వైద్యానికి అవుతున్న ఆర్థిక భారాన్ని కొంతవరకైనా తగ్గించవచ్చు. నేడు వైద్యానికి అవుతున్న ఖర్చులవల్ల లక్షలాది మంది దారిద్ర్య రేఖకు దిగువనకు చేరువవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా హెచ్చరిస్తోంది. తొలుత ప్రభుత్వాల వైఖరిలో మార్పురావాలి. వైద్యులు కూడా వైద్యం అంటే సామాజిక బాధ్యత అని, వ్యాపారం కాదని గుర్తించాలి. ●

# సిద్ధాంత వైరుధ్యాల నడుమ 'హిందూత్వం'

జయసూర్య

వినాయక దామోదర సావర్కార్ ప్రస్తావన భారతీయ జనతాపార్టీ దేశాధిపత్యం చేపట్టిన ప్రస్తుతంలో తరచు రాజకీయ రంగంలో చర్చనీయాంశంగా భారత ప్రజలకు ఆసక్తిదాయకమైంది. గాంధీ, సావర్కార్‌ల స్వాతంత్ర్య పోరాట చరిత్రలో సిద్ధాంత వైరుధ్యం కారణంగా కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, సావర్కార్ పట్ల ప్రతికూల, అనుకూల వైఖరిలు ప్రదర్శిస్తున్నారు. గాంధేయ వారసత్వం పుణికి పుచ్చుకొన్న రాహుల్ గాంధీ, పార్లమెంట్ సభ్యత్వం రద్దు, భారత జాతీయ కాంగ్రెస్ బిజెపి నాయకత్వంపై 'హిందుత్వ' మిషగా విరుచుకుపడుతూ సావర్కార్‌ను, తెరపైకి తెస్తోంది. గాంధీ జీవితమంతా హిందూయిజం అభిలషించినట్టే, సావర్కార్ జీవితాంతం హిందుత్వం (ప్రాతిపదికన హిందూ రాష్ట్రం (దేశం) వాంఛించారు. కేవలం హిందూమత సిద్ధాంత జీవన విధానాల ఔన్నత్య విలు వలకు ప్రాధాన్యత ఇస్తూ సత్యం, అహింస మతసహనం అన్ని మతాల సహజీవన లౌకిక, సర్వోదయం కోరుకున్నారు. మత ప్రమేయం లేని రాజ్యం, రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించారు.బ్రిటిష్ పాలనను పారద్రోలడానికి నాటి జాతి ఏకమై సంఘటి తమైంది. బ్రిటిష్ ప్రభుత్వం ద్విజాతి సిద్ధాంతం తలకెత్తుకొని, పాకిస్థాన్ ఏర్పాటు కారణంగా అఖండ భారతావనిని హిందుత్వ ప్రాతిపదికన ఒకే దేశంగా నిర్మించుకోవా లనే ఆశయంతో ఉన్న హిందుత్వ వాదానికి అవరోధమైంది. అఖండ భారత్ చీలిపోయింది. తప్పలేదు. గాంధీ, సావర్కార్‌లు ఇద్దరూ నిష్కళంక దేశభక్తులే. కాని స్వాతంత్ర్యసమర చరిత్ర పరిశీలిస్తే 1910నుంచే ఇద్దరూ పోరాటపంథాపై విభేదిస్తున్నారు. గాంధీజీ, సావర్కార్‌లు 1909 అక్టోబరు 24న లండన్‌లో ఒకే వేదికపై,మాతృదేశ విముక్తి లక్ష్యంతో కలుసుకొని భిన్న ధృవాలుగా స్వాతంత్ర్య సాధనా కార్యాచరణలు నాడే స్పష్టం చేశారు. సత్యం, అహింస గాంధీజీ ఆయుధాలుగా స్వాతంత్ర్య పోరాటానికి సారథ్యం వహించి జాతిపితగా గుర్తింపు పొందారు. వినాయక దామో దర సావర్కార్, హిందుత్వ దేశ లక్ష్య సాధన కోసం సాయుధ తిరుగుబాటు పోరాట దీప్తితో హిందుత్వపితగా అత్యంత త్యాగ, సాహస పోరాటాలకు సారథ్యం వహించారు. స్వాతంత్ర్యానంత రం కూడా హిందు రాష్ట్ర (దేశ)ఆవిర్భావ లక్ష్యంతో అవిశ్రాతంగా త్యాగశీలిగా గుర్తింపు పొందారు.గాంధీజీ రచన 'హింద్ స్వరాజ్' ను సావర్కార్ రచన '1857 స్వరాజ్య సంగ్రామం' రెండూ భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిష్ ప్రభుత్వ నిషేధానికి గురి అయినా భిన్నదృక్పథాలకు నాడే ఆజ్యం అందించాయి. బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురి అయినా దేశ విభజన వరకు ఒకే లక్ష్యసాధనలో అహింస అయినా సాయుధమైనా సుమారుగా నాలుగు దశాబ్దాలు స్వరాజ్య సాధనా లక్ష్యానికి అంకిత మయ్యాయి.స్వాతంత్ర్య వీర సావర్కార్ తొలిగా 1908లో మరాఠీలో రాసిన '1857 స్వరాజ్యం సంగ్రామం' భారత విప్లవ పోరాటానికి స్ఫూర్తిని చైతన్యాన్ని అందించింది. అమర్ షహీద్ భగత్‌సింగ్ ఆ గ్రంథాన్ని బ్రిటిష్ ప్రభుత్వం కళ్లుగప్పి సాహసం తో మళ్లీ ప్రచురింప చేసారంటే సావర్కార్ జీవన తొలిదశ స్వాతంత్ర్య సాయుధ విప్లవ వీరులను ఎంతప్రభావితం చేసిందో తెలుస్తోంది. 24ఏళ్ల వయసులో సావర్కార్ రాసిన ఆ గ్రంథం, అభినవ భారత్, గదర్, అజాద్ హింద్ ఫౌజ్ వంటి సమర యోధుల విప్లవ కరదీపికగా చరిత్ర సృష్టించింది. అండమాన్ ద్వీపాంతర వాస క్రూరశిక్షలు అనుభవించిన అజ్ఞాత పోరాట యోధుడైన వీరసావర్కార్,తాత్త్విక, సామాజిక రాజకీయ చారిత్రక సంఘర్షణలతో 24ఏళ్ల తర్వాత హిందుత్వ రాజ్యభావోద్దీపితుడై అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షునిగా 1937 నుండి ఆరేళ్లు, హిందుస్తాన్ ఆవిర్భావానికి పోరాటం కొనసాగించారు. హిందూ జాతీయ ప్రవక్తగా సంఘ సంస్కర్తగా మూఢనమ్మకాలు, అంటరానితనంపై పోరాటం చేశారు. కానీ భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం సావర్కార్ సిద్ధాం తాలను తిరస్కరించింది. స్వాతంత్ర్యానంతరం సుదీర్ఘకాలం దేశాధిపత్యం చేజిక్కించుకున్న భారత జాతీయ కాంగ్రెస్, తనదైన ఆశయాలతో దేశానికి సారథ్యం వహించింది. 1883 మే 28న జన్మించిన సావర్కార్ 1966 ఫిబ్రవరి 26న మరణించారు.ఆయన సజీవంగా ఉండగానే దేశ విభజన సృష్టించిన విషాద పరిణామాలు చూశారు.పాకిస్థాన్, చైనాల వెన్నుపోటు యుద్ధోన్మాదాన్ని తీవ్రంగా ఖండించారు. 21వ శతాబ్దం ద్వితీయ దశకంలో ప్రస్తుతభారతావని ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో పురోగమిస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా కూడా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. 83 సంవత్సరాలు జీవించి స్వాతంత్ర్యానంతర రాజకీయ స్థితిగతు లను సుమారు 19 ఏళ్లు స్వయంగా పరిశీలించే అవకాశం వినాయక దామోదర సావర్కార్ పొందారు. గాంధీజీ హిందూ యిజం, సావర్కార్ హిందుత్వం రెండింటి చారిత్రక నేపథ్యంలో రాహుల్ వెర్సస్ మోడీ రాజకీయం ఎన్నికల రణక్షేత్రంవైపు దూసుకుపోతోంది. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

## గత ప్రభుత్వంలో లాగా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగనవసరంలేదు

-దేశంలో మరెక్కడా లేనివిధంగా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రారంభం

- సీఎం చేతుల మీదుగా ప్రారంభం



7లో

ఇచ్చిన మాట ప్రకారం రెండవ నెల కూడా సొంత నగదు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తనయ కె కోటపాడులో డిప్యూటీ సీఎం నాయుడు గతంలో గడప గడపకు కార్యక్రమంలో తల్లి కూతురులు చిన్ని వరహాలమ్మ, సన్యాసమ్మలకు ఇచ్చిన హామీ ప్రకారం రెండవ నెల కూడా సొంత నగదు రూ 2750 పింఛను వరహాలమ్మకు జెడ్పీటీసీ అనురాధ అందజేశారు.
(విశాఖపట్నం-ప్రభాతవార్త)



## మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని సీఎంని చేయడమే లక్ష్యంగా కృషి చేద్దాం

సర్పంచ్ వేచలపు దొరబాబు పిలుపు



విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

లంకవానిపాలెం పింద్రంగి గ్రామంలో గృహ సారదులు, సచివాలయం కన్వీనర్లుతో సమావేశం నిర్వహించిన కె కోటపాడు మండలం కన్వీనర్ రాజేష్ లంకవానిపాలెం స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఆదేశానుసారం వారి సహకారంతో 7వ తేదీ నుంచి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా గృహ సారధులతో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమం చెపట్టాల్సి ఉన్నందున ప్రచార సామాగ్రి అందించడం జరిగింది. ఈ నేపధ్యంలో కన్వీనర్ రాజేష్ మిగతా7లో

# అధికార పార్టీలో అసమ్మతి స్వరాలు

## - రచ్చకెక్కుతున్న వైఎస్సార్ సీపీ నేతల విభేదాలు - పెరిగిపోతున్న ధిక్కార ధోరణి - క్రమశిక్షణ రాహిత్యం

విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలో చోటు చేసుకుంటున్న వర్గ విభేదాలు అధికార పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోర పరాజయం రాష్ట్ర నాయకత్వాన్ని తీవ్రంగా కృంగదీస్తుండగా, ఇప్పుడీ అసమ్మతి స్వరాలు మరింత బెంబేలెత్తిస్తున్నాయి. ఏకంగా ఎమ్మెల్యే స్థాయి నేతల మధ్య గొడవలు రచ్చకెక్కడం రాబోయే ఎన్నికల్లో పార్టీని మరింత బలహీన పరుస్తుందని అధిష్టానం ఆందోళన చెందుతుంది. ఒకవైపు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సదస్సుతో ఆ పార్టీలో జోష్ నిండుగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాత్రం అంతర్గత లుకలుకలు రోజురోజుకు పెరిగిపోతూ ముఖ్య నేతలకు సవాల్ విసురుతున్నాయి. మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అనకాపల్లిలో దాడి కుటుంబానికి మంత్రికి మధ్య మొదట్లో ఉన్న గ్యాప్ ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయింది. బుధవారం దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో జరిగిన సంఘటన పార్టీలో అగ్గి రాజేసింది. కాలేజీలో జరిగిన కార్యక్రమంలో జై జనసేన అని ఒక విద్యార్ధి అరవడం, ఎస్ఐ ఆ విద్యార్ధిని చితకబాధడం పెద్ద సీన్ సృష్టించింది. మంత్రి అమర్నాథ్ తెలిసి ఇదంతా జరిగిందని దాడి రత్నాకర్ ఆరోపణ. ఇదిలా ఉండగా బుధవారమే పాయకరావుపేటలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు వర్గీయులకు వీసం రామకృష్ణకు మధ్య జరిగిన గొడవ చినికి చినికి గాలివానగా మారి పోలీస్ స్టేషన్‌కు చేరింది. పరస్పరం కేసులు పెట్టుకోవడమే కాకుండా జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ ఆందోళన కూడా చేశారు. ఇప్పటికే విశాఖ తూర్పు నియోజకవర్గంలో పార్టీ తీవ్రమైన గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఇక్కడ వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల సమన్వయకర్తగా కొనసాగుతున్నప్పటికీ ఇదే స్థానాన్ని ఎంపి ఎంవివి సత్యనారాయణకు ఖరారు చేశారని విస్తృత ప్రచారం జరుగుతోంది. మేయర్ హరి వెంకట కుమారి భర్త గొలగాని శ్రీనివాస్ కూడా ఇదే సీటు ఆశిస్తున్నారు. యలమంచిలిలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు (కన్నబాబు రాజు) అభ్యర్థిత్వాన్ని మారుస్తున్నారన్న ప్రచారం ఆ నియోజకవర్గంలో తీవ్ర గందరగోళాన్ని రేకెత్తిస్తోంది. దక్షిణంలో తనకే టికెట్ ఖరారవుతుందని ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరాజయం పాలైన సీతంరాజు సుధాకర్ ప్రచారం చేసుకోవడంతో ఆ నియోజకవర్గం సమన్వయకర్త, వాసుపల్లి గణేష్‌కుమార్ మిగతా7లో

## మన్యంలో ఎమ్మెల్యే ధనలక్ష్మికి గిరిజన సంఘాల నిరసన సెగ

- మండుటెండలో గంటన్నర పాటు ఎమ్మెల్యే నిలదీత - పోలీసులు, గిరిజన సంఘాల నడుమ తోపులాట, ఉద్రిక్తత



విఆర్ పురం ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మన్యంలోని వి.ఆర్ పురం మండలం, రేఖపల్లిలో గురువారం జగనన్న ఆసరా పంపిణీ కార్యక్రమంలో పాల్గొడానికి వచ్చిన రంపచోడవరం ఎంఎల్ఏ నాగుపల్లి ధనలక్ష్మికి గిరిజన సంఘాల నాయకుల ద్వారా తీవ్ర నిరసన సెగ తగిలింది. బోయ, వాల్మీకి, బెంతు, ఒరియాలను ఎస్‌టిజాబితాలో చేర్చుతూ రాష్ట్ర 52 జీవోను తీసుకొని వచ్చి, అసెంబ్లీలో తీర్మానం మిగతా7లో



## జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు బీజేపీ హైకమాండ్ ఇచ్చిన సందేశం క్లియర్ అయ్యిందా!

- ఢిల్లీ పర్యటనలో అసలేం జరిగింది...? - బీజేపీ పెద్దలు ఎంతో దగ్గరన్న పవన్.....ఢిల్లీకి వెళ్లినా దక్కని అపాయింట్‌మెంట్లు...?- ఎవరినో ఓడించడానికి, ఎవరినో గెలిపించడానికి రాజకీయం చేయబోమన్న ఏపీ బీజేపీ

విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో జనసేన బీజేపీ మధ్య పొత్తులు ఉన్నాయి. ఇది అధికారికం కానీ కలిసి పనిచేయడం లేదు. మీరు కలిసి రావడం లేదంటే మీరు కలిసి రావడం లేదని రెండు పార్టీలు నేతలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. తిరుపతి ఉప ఎన్నిక తర్వాత వచ్చిన అన్ని ఉప ఎన్నికల్లో రూ జనసేన పోటీ చేయాలని తాము ప్రతిపాదించామని కానీ పవన్ కళ్యాణ్ అంగీకరించలేదని బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి చెబుతున్నారు. రాష్ట్ర బీజేపీ నేతల వ్యవహారశైలి తనకు అసలు నచ్చలేదని అసలు వారిని తాను పట్టించుకోవడం లేదన్నారు. కానీ బీజేపీ అగ్రనేతలకు తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. అందుకే ఏదైనా ఢిల్లీలో తేల్చుకుంటా మనుకున్నారు. కానీ ఢిల్లీ వెళ్లిన పవన్‌కళ్యాణ్‌కు మిగతా7లో



## ఫ్యామిలీ డాక్టర్‌తో ఇంటి వద్దకే వైద్యం

ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు





13లో

## రూ. 160 కోట్లతో జి-20 సదస్సు పనులు



విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో మహా విశాఖ నగరపాలక సంస్థ 160 కోట్లతో జి-20 సదస్సుకు సంబంధించి అభివృద్ధి పనులు చేపట్టినట్టు మేయర్ గొలగాని హరివెంకటకుమారి మిగతా7లో

## ఇండియాలో బలపడుతున్న రెండు పార్టీల ప్రజాతంత్ర వ్యవస్థ

ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, ఏప్రిల్ 6,ప్రభాతవార్త

బిజెపి 43వ వార్షికోత్సవాలు జరుగుతున్న సందర్భంగా రెండు పార్టీ వ్యవస్థపై చర్చ మొదలయ్యింది. భారత రాజకీయాల్లోరెండు ప్రధాన జాతీయ పార్టీల (బిజెపి, కాంగ్రెస్) ముఖ్యభూమిక పో షించే పరిస్తితి స్థిరపడిందని రాజకీయ పండితులు అంచనా వేస్తు న్నారు. పాతిక సంవత్సరాలుగా, అంటు 1996 మార్చి 19 నుం చి కేంద్రంలోకేవలం ఈ రెండు పార్టీలకే చెందిననాయకులు ఎబి వాజ్‌పే ఎయి, మన్మోహన్‌సింగ్, నరేంద్రమోడి మిగతా7లో

## సినీ గేయ రచయిత ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌ను అభినందించిన ఆడారి



విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ప్రముఖ సినీ గేయ రచయిత ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌కి ఆస్కార్ అవార్డు గెలుచుకున్నందుకు ఏపీఎంఎస్ఎంఈడిసి, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబోస్ ఆ పాట రాయడానికి కలిగిన స్ఫూర్తిని అవార్డు గెలుచుకున్న విధానిన్ని ఆనంద్‌కి వివరించారు. అనంతరం ఆయనను పుష్పగుచ్ఛంతోను సాలువాతోను సన్మానించారు.

# దేవరాపల్లి మండలంలో 12 కోట్లలో ఉపాధి పనులు

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



13లో



## పేదింట్లో ఉచిత ఆరోగ్య ప్రదాత జగనన్న అంటున్న ముత్తంశెట్టి



విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం గురువారం వేములవలసలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు ముఖ్య అతిధిగా ఫ్యామిలి ఫిజిషియన్ విధానం కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ మల్లికార్జున జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర భంగా మాజీ మంత్రి ,భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తండ్రి దివంగత రాజన్న ఆరోగ్య శ్రీ సృష్టికర్త అయితే ప్రతీ పేదవాడికి ఉచిత వైద్యం అందించాలని ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ఆరోగ్య విధానానికి నాంది పలకడం అని జగనన్న విప్లవాత్మక ఉచిత ఆరోగ్య సేవలు విప్లవాత్మక ఉచిత ఆరోగ్య సేవలు ఇది ఆరంభం మాత్రమేనని దీని ముఖ్య ఉద్దేశం గ్రామాలలో లేవలేని రోగులు వద్దకు వైద్యులు వెళ్ళి వైద్య ఉద్దేశం గ్రామాలలో లేవలేని రోగులు వద్దకు వైద్యులు వెళ్లి వైద్య పరీక్షలు అందజేయడం తో పాటు ఆరోగ్య సూచనలు అందిస్తారని డబ్బు లేక కార్పొరేట్ హాస్పిటల్ వైద్యం చేయించుకోలేని పేదలకు ఇది సంజీవినీ లాంటిది సాధారణంగా ఫ్యామిలీ డాక్టర్ అనే మాట సిటీల్లో బాగా ధనవంతులు ఇంట్లో మాకు మా ఫ్యామిలి డాక్టర్ అనే మాట సిటీల్లో భాగా దనవంతులు ఇంట్లో మాకు మా ఫ్యామిలి డాక్టర్ ఉన్నాడు అనే మాట వినిపించేది అలాంటి పదమే జగనన్న ఆలోచనతో ప్రారంభించిన కుటుంబం ఫ్యామిలీ డాక్టర్ విధానం ఇక ప్రతీ పేదవాడి ఇంట్లో వినిపిస్తున్నాయని అన్నారు. అనంతరం మండలంలో ఉన్న పలు సమస్యలు ను అవంతి శ్రీనివాసరావు కలెక టర్ మల్లికార్జున దృష్టిలో పెట్టడం జరిగింది ఈకార్యక్రమంలో వైద్య అధికారులు, మండల నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఒంటిమిట్ట రామయ్యకు పట్టువస్త్రాలు సమర్పించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు

-ముత్యాల తలంబ్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడి కళ్యాణం సదర్భంగా గురువారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున బుధవారం ఆలయంలో స్వామివారికి పట్టువస్త్రాలు ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ముత్యాల తలంబ్రాలు శ్రీ స్వామివారికి సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్ర మంత్రులకు టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి దంపతులు, ఈవో ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు అర్చకులు మంత్రికి తలపాగా కట్టి





పళ్లెంలో పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు ఉంచారు మంత్రి దంపతులు వీటిని ఊరుగింపుగా తీసుకుని వెళ్ళి ఆలయంలో అర్చకులకు అందించి స్వామి వారిని దర్శించుకున్నారు. మంత్రికి వేద పండితులు శేషవస్త్రం అందించి వేదశీర్వచనం చేశారు. టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సీతారాములకు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి జి శ్రీకాంత్‌రెడ్డి టీటీడీ పాలకమండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్, మారుతి ప్రసాద్ టీటీడీ జెఈవోలు సదా భార్గవి వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేద్దాం

-యుజెఎఫ్ అధ్యక్షులు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ



విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఉత్తరాం ధ్ర సమగ్ర అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేద్దాం ముఖ్యంగా ఎన్నికల సంస్కరణ కోసం ఎన్నికల సందర్భంలో ఓటింగ్లో పాల్గొనే వారిశాతం పెంచే దిశగా ఉత్తరాంధ్రలో సదస్సులు నిర్వహించేందుకు సిద్దంగా ఉన్నాయని ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ యుజెఎఫ్ అధ్యక్షులు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ తెలిపారు. గురువారం ఉదయం సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జెడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వి.లక్ష్మినారాయణతో గురువారం తన కార్యాలయంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ మర్యాదపూర్వకంగా కలిసి మిగతా7లో

## జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అవినీతి రహితంగా గడప గడపకు చేర్చడమే ధ్యేయం

: పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలందరి నమ్మకం ధైర్యం జగనన్న ఒక్కడే కంటికి రెప్పలా ప్రజల భవిష్యత్తుకి భద్రల అందిస్తూ ప్రజల ప్రేమాభిమాన్ని పొందుతున్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఆయనకు మన జీవితాలను మరింత మెరుగుపరిచేందుకు తోడ్పాడాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని మనందరి మద్దతుతో అందిద్దాం అని ఎంఎస ఎంఈడిసి, సమన వ్యయకర్త ఆడాని ఆనంద్‌కుమార్ అన్నారు. గురువారం 63వ వార్డు పీలకారామ్ మోహన్‌రెడ్డి వార్డు ప్రెసిడెంట్ సోమాధుల సరేష్ ఆధ్వర్యంలో ఏకేసి కాలనీ, ఏరియా కి సంబందించి 61వ రోజు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిగతా7లో

## విశాఖ జిల్లాలో ఐఎఎస్‌ల బదిలీ

కృష్ణా జిల్లాగా బదిలీ అయిన గ్రేటర్ కమిషనర్

జివిఎంసి కమిషనర్‌గా సీఎం సాయికాంత్ వర్మ

- పాడేరు ఐటిడిఏ పిఓగా అభిషేక్

- విశాఖ కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్‌గా ఆనంద్

- అనకాపల్లి జెసి కల్పనకుమారికి సీతంపేట ఐటిడిఏ పిఓగా బదిలీ

7లో



జివిఎంసి నూతన కమిషనర్‌గా సీఎం సాయికాంత్ వర్మ

వాకపల్లి అత్యాచార ఘటనపై తీర్పు నిచ్చిన సుప్రీంకోర్టు

వార్త 7లో

## పాడేరులో ఘనంగా అటిజమ్ దినం అవగాహన సదస్సు

పాడేరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త




ప్రపంచ అటిజమ్ దినం సందంర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం గురువారం పాడేరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షోపన్యాసంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటువంటి అవగాహన సదస్సులు మండల స్థాయిలో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. అర్హులైన వారిఅందరికీ సదరన్ సర్టిఫికేట్లు ఇప్పించడానికి అవసరమైన క్యాంప్‌లు నిర్వహించాలన్నారు. నేషనల్ ట్రస్ట్ యాక్ట్ ప్రకారం గుర్తించ బడిన వ్యాధి గ్రస్తులకు నిరామయ హెల్త్ ఇన్సూరెన్స్ లో నమోదు చేయుటకు గ్రామ సచివాఇలయాలు ద్వారా వివరాలు తీసుకోవడానికి తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. వీరు పేర్ల నమోదుకు అవసరమైన ఫీజులు కట్టడానికి కలెక్టర్ ఆధ్వర్యంలో తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్జీఓ ఆర్గనైజింగ్ నుంచి హాజరైన ది.ఎబిలిటీ పీపుల్స్ సంస్థ అధ్యక్షులు దిలీప్ పాత్రో మాట్లాడుతూ తమ సంస్థద్వారా ఇంటింటికీ తమ సిబ్బంది వెళ్లి తగు వైద్య సదుపాయాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. సధ్థ ద్వారా నిరామయ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌లో పేర్లు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనువాసు, విభిన్న ప్రతిభావంతులు ఎస్‌సి,టిజి అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవి, జిల్లా అసిస్టెంట్ ఐఈ కోఆర్డీనేటర్ కె.భాస్కరరావు, 11 మండలాల ఐఈఆర్‌పిలు, టీచర్లు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో డి-ఫారం పట్టాలు పొంది ఉన్న గిరిజన రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

### కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త



కలిగి రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాకుపోవడం వలన గిరిజనులు రైతు భరోసా పొందలేకపోతున్నారని ఈ సమస్యపై ప్రభుత్వం స్పందంచి గిరిజనులకు రైతు భరోసా అందేలా చర్యలు తీసుకోవాలని పాడేరు ఎమ్మెల్యే, అసైన్డ్ భూముల కమిటీ సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కోరారు. గురువారం విజయవాడలో రెవెన్యూ శాఖ సిసిఎల్ఎ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన అసైన్డ్ భూముల అన్యాక్రాంతమైన హక్కుల సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన కమిటీ సభ్యులు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో డి-ఫారం పట్టాలు కలిగి రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాకుపోవడం వలన గిరిజనులు రైతు భరోసా పొందలేకపోతున్నారని ఈ సమస్యపై ప్రభుత్వం స్పందంచి గిరిజనులకు రైతు భరోసా అందేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు. అలాగే రాష్ట్రంలో అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైన హక్కుల సమస్యలపై వాటిని ఏవిధంగా పరిష్కరించాలో అనేదానిపై సుధీర ్ఘంగా చర్చించినట్టు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా చూర్ణోత్సవ, వసంతోత్సవాలు

సింహచలం, ప్రభాతవార్త



శ్రీవరహలక్ష్మి నృసింహస్వామివారి వార్షిక కళ్యాణోత్సవాలలో భాగంగా గురువారం గంగధారలో స్వామివారి తిరుమంజనోత్సవం ఆగమెక్తంగా జరిగింది. సింహచలేశుని ప్రతినిధిగా కల్యాణమూర్తి గోవిందరాజస్వామి, దేవేరులు, యజ్ఞమూర్తి చక్రంపురు మాళ్‌తో పాటు ఆళ్వారులు గంగధారకు తరలివచ్చి పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజనం జరిపించుకున్నారు. ఆలమశాస్త్రానుసారం వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానచార్యులు ఇన్‌చార్జ్ ప్రధాన అర్చకులు గోడవరి శ్రీనివాసాచార్యులు, అర్చకులు తదితరలు పాల్గోన్నారు.

## 16న తొలి విడత చందనం అరగదీత

### ఏర్పాట్లు చేస్తున్న ఆలయ వర్గాలు

పెందుర్తి, ప్రభాతవార్త



దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీవరాహలక్ష్మి నృసింహస్వామివారి చందనోత్సవం (అప్పన్న నిజరూప దర్శనం) ఈనెల 23న అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి ఏటా వైశాఖ శుద్ధ తదియనాడు సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ వర్గాలు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఏడాది పొడవునా సుగంధభరిత చందనంతో కొలువుండే స్వామి ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే భక్తులకు తన నిజరూప దర్శనంగావిస్తారు. దీనినే భక్తులంతా చందనయాత్ర చందనోత్సవంగా పిలవడం జరుగుతుంది. ఆలయ ఇవో వి.త్రినాథరావు ఆధ్వర్యంలో భక్తులకు సకల సదుపాయాలు కల్పించే దిశగా ముందుకు సాగుతున్నారు. మరో వైపు ఈనెల 16న తొలి విడత చందనం అరగదీత కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఆలయ ఆర్థిక పరివారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఆలయ స్థానాచార్యులు టిపి రాజగోపాల్, ప్రధాన అర్చకులు గోడవర్తి శ్రీనివాస్ ఆచార్యులు, పురోహితులు కరి సీతారామాచార్యులు అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఆదివారం తెలుసుకున్నారు. చందనోత్సవం రోజు నిజరూప దర్శనం అనంతరం తొలి విడతగా స్వామికి మూడు మణుగుల చందనాన్ని సమర్పించనున్నారు. ఆ తరువాత వచ్చే వైశాఖ జ్యేష్ఠ, ఆషాఢ పౌర్ణమిలో మూడేసి మణుగులు చొప్పున ఏడాదిలో మొత్తం 12 మణుగులు (500కేజీలు) చందనం సమర్పించడం పురాతన చక్రవర్తి కాలం నుంచి సంప్రదాయబద్ధంగా వస్తుంది. ఈ ఏడాది చందనోత్సవానికి విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన సూచనలు చేసింది.

## బోయివాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దంటూ పంచాయితీ తీర్మానం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



బోయివాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దంటూ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయితీ సర్పంచ్ లోతా రామారావు ఆధ్వర్యంలో గురువారం పాలకవర్గ సమావేశంలో తీర్మానం చేసారు. జీవీలు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని, ఎటువంటి గిరిజన సాంప్రదాయాలను పాటించని బీసీలలో ఉన్న బోయివాల్మీకి, బెంతు ఒరియాలకు చెందిన 40 లక్షల మంది ఎస్టీ జాబితా చేర్చాలని ప్రభుత్వం జీ.ఓ. నెంబరు 52ను తీసుకుని రావడం జరిగిందని అన్నారు. దీనివల్ల 25 లక్షల మంది నిజమైన గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. జీవో నెంబరు 52ను వెనక్కి తీసుకోవాలని పాలకవర్గ తీర్మానం చేయడం జరిగిందని వార్డు సభ్యులు జర్తా రాజబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో లోదొడ్డి ఉపసర్పంచ్ బుటారి రాజబాబు, వార్డుసభ్యులు పొత్తూరి సింహాద్రి, జర్తా రాజబాబు, కె.మంగిరెడ్డి, పి.లోవరాజు, కె.రాజబాబు పాల్గొన్నారు.

## ఉపాధికల్పనలో జిల్లాలో ప్రధమస్థానంను సాధించడం హర్షణీయం..

### మరింత ప్రగతి సాధించాలి : ఎంపిడిఓ కోసు బాపన్నదొర

రాజవొమ్మంగి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాల్లో రాజవొమ్మంగి మండలం ఉపాధిహామీ పనుల కల్పనలో ప్రథమస్థానం సాధించడం హర్షణీయమని, మరింత ప్రగతి సాధించాలని రాజవొమ్మంగి ఎంపిడిఓ కోసు బాపన్నదొర అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో మండలస్థాయి ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం ఏపిఓ సురేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ 2023. 24 సం.లో మండలస్థాయి పనులను గుర్తించాలన్నారు. జీడిమామిడి తోటలు పెంపకం, ఏడువేల పనిదినాలు కల్పన, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. యాప్ ద్వారా హాజరు వేయడం, డి.మస్టర్లు, దినసరి వేతనం రూ.272లు, ప్రతీ కుటుంబానికి 100 రోజులు పనిని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాపన్నదొర, ఏపిఓ సురేశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరిలోవలో చలివేంద్రం ప్రారంభం

ఆరిలోవ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త




ఆరిలోవ ప్రాంతంలోగల నెహ్రూ నగర్‌లో గురువారం ఉపకార్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఎండాలు మరింత ఎక్కువ్వడంతో ప్రజలు ఇబ్బందులకుయ గురువుతున్నారనే ఆలోచనలో తూర్పు నియోజకవర్గం పరిధిలోగల ప్రతి వార్డులోగల ముఖ్యమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిపిల్లి రామారావు, బత్తిన వెంకటేష్, రవికుమార్, ఎం. బాల, ఉపకార్ ట్రస్ట్ సభ్యులు సుధీర్, నాగ, శివ, భాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాన్‌వెస్లీ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథి సీతంరాజు సుధాకర్



జగదాంబ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కనకల ఈశ్వర్ ఆధ్వర్యంలో రాష్ట్రక్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిధిగా బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, 29వ వార్డు కార్పొరేటర్ ఉరికూటి నారాయణరావు, సిటీ యూత్‌వింగ్ జనరల్ సెక్రటరీ గుమ్మడి చంద్రమౌళి, వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు నర్సింగరావు, వైసిపి యూత్ నాయకులు తేజ, రామకృష్ణ, నడిపూడురాజు, నాయుడు, కొండం శ్రీను, రూప, రాధాలక్ష్మి, సతీష్, శేఖర్, రమేష్, సంపత్‌భరత్ మరి కొంతమంది సీనియర్ నాయకులు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు.

ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో జరిగిన అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో తెలుగుదేశం పార్టీ తరపున పాల్గొన్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి మహమ్మద్‌నజీర్ (ప్రభాతవార్త, జగదాంబ)



## 37వ వార్డులో పేద మహిళలకు చీరల పంపిణీ

జగదాంబ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గం 37వ వార్డు రెల్లివీధి డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 37వ వార్డు కార్పొరేటర్ చెన్న, రేవతిడేవిడ్‌రాజు, కాసారపువాసు, ఆకుల యేసు ఆధ్వర్యంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్‌కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ చేతుల మీదుగా వంద మంది పేదల మహిళలకు చీరలు పంపిణి చేసారు. నా జన్మదిన వేడుకలను ఈ వార్డులో 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, రేయి రేవతిడేవిడ్‌రాజు కాసారపువాసు, ఆకుల యేసు ఆధ్వర్యంలో నా జన్మదిన వేడుకలను నిర్వహించినందుకు ఎంతో ఆనందంగా ఉందని జాన్‌వెస్లీపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఎర్రబెల్లిప్రభాకర్, వెంకటలక్ష్మి, నిమ్మకాయల ఆదిలక్ష్మి, రామచంద్రరావు, పల్లాశ్రీను, గంటశ్రీను, రెంగులరోజా, రమణి, డాక్టర్‌రమణ, గోపి, ఆనంద్, ఆర్పీలు గురులక్షిమ, సీమెన్‌శ్రీను, అనేక మంది నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## టాటా ప్లే తెలుగు క్లాసిక్స్‌తో తెలుగు సినిమా మాయాజాలాన్ని పునరుద్ధరించుకోండి

విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

టాటా ప్లే తెలుగు క్లాసిక్స్ అనేది 50నుంచి 90ల కాలం నాటి తెలుగు సినిమాలతో పాటు ప్రత్యేకంగా ఎంపిక చేసిన టీవీషోలు టాటా ప్లే చందాదారులు అందనికీ పాటలను ప్రదర్శించే ప్రత్యక ప్లాట్‌ఫారమ్ రోజుకు 15రూ. లో అందుబాటులో ఉండే ప్రకటనల రహిత సేవ. పాత తెలుగు సినిమాల మాయాజాలాన్ని మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తూ ప్రముఖ కంటెంట్ పంపిణీ, డీటీహెచ్ ప్లాట్‌పారాలలో ఒకటైన టాటా ప్లే, క్లాసిక్ చిత్రాలకు అంకితమైన ఈ ప్లాట్‌ఫారమ్ వీక్షకులను 50ల నుంచి 90కాలంనాటి తెలుగు సినిమాల కాలానికి తీసుకువెళుతూ బంగారు సినిమా పున: సృష్టిస్తుంది. ఎవర్‌గ్రీన్ ఇంగ్లీషు షోల కోసం టాటా ప్లే హిట్‌లతో పాటు హిందీ వినోదం కోసం ఇప్పటికే క్లాసిక్ టీవీ, క్లాసిక్ సినిమాలను కలిగి ఉంది ఇప్పుడు ఈ ప్రస్తుత ఆఫర్ ద్వారా తెలుగు ప్రేక్షకులను మరింత అలరించనుంది.

## రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన వైద్యాధికారిణికి సన్మానం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి డా.సుజి ఇటీవల జరిగిన నీట్ పిజి పరీక్షల్లో రాష్ట్రస్థాయి 8 వర్యాంక్ సాదించిన విషయం తెలిసిందే. గురువారం జెడ్డంగి పిహెచ్‌సిలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ చైర్మన్, యంపిపి గోము వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతిలు సంయుక్తంగా డా.సుజికి శాలువాలను కప్పి సత్కరించారు. యంపిపి మొమెంటో, పుష్పగుచ్చాలను ఇచ్చి అభినందించారు. సర్పంచ్ మురళీకృష్ణ స్వీట్లను డా.సుజి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌డియస్ చైర్మన్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ పిహెచ్‌సికి వచ్చే రోగులకు వైద్యసేవలను చేస్తూ మరొకవైపు పిజిలో రాష్ట్రస్థాయిలో ప్రతిభచాటడం చాలా కష్టమైన విషయమని అన్నారు. సొసైటీ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ మా ప్రాంతంలో పనిచేసి పిజి పరీక్షల్లో ప్రతిభచాటి వెళ్ళడం గర్వకారణంగా ఉందని, వెంటనే స్పందించి వైద్యసేవలను అందించే డా.సుజి లాంటి వైద్యులు అరుదుగా ఉంటారని అన్నారు. జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి మాట్లాడుతూ మంచి వైద్యులుగా ప్రజల్లోకి ప్రత్యేక గుర్తింపును డా.సుజి పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, ఆసుపత్రి కమిటీ చైర్మన్, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్‌రాజు, అంకం రవి, తోట దుర్గాప్రసాద్, డా.యామిని ప్రియ, సుధాకర్, కె.లక్ష్మణరావు, కె.శ్యామూల్, బి.సుకుమార్, బి.వెంకటరమణ, దుర్గ, నూకాలమ్మ, సత్యనారాయణ, నాగేశ్వరరెడ్డి, యస్.పద్ధరాజు, రమణమ్మ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఆసరా విజయవంతంపై వెలుగు ఉద్యోగులు.. మండల సమైఖ్య లీడర్లకు సన్మానం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమావేశం గురువారం మండల సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన జరిగింది. ఈనెల ఒకటో తేదీన రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన వైయస్ఆర్ ఆసరా కార్యక్రమానికి ఊహించని స్థాయిలో మహిళలను సభాస్థల ప్రాంతానికి తీసుకురావడంలో విఓలీడర్లు, విఓఏలు, వెలుగు ఉద్యోగులు, మండల సమైఖ్య లీడర్లు కృషి చేసారని యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా వెలుగు ఏపియం ఆదినారాయణ, సిసిలు, మండల సమైఖ్య లీడర్లు కొనకం వరలక్ష్మి, పూసం లింగమ్మ, సాగిన దేవి, సిబ్బంది రాజశేఖర్, విజయ్‌రాజ్‌లను యంపిపి గోము వెంకటలక్ష్మి శాలువాలను కప్పి సత్కరించారు. ఏపియంకు మొమెంటోను యంపిపి అందించి, ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలిపారు. అనంతరం మండల సమైఖ్య సమావేశంలో ఏపియం మాట్లాడుతూ మండలపరిషత్ సమావేశంలో ప్రజాప్రతినిధులు బ్యాంక్ రుణాలు మంజూరులో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు చేసారన్నారు. ఇలాంటి సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తేవాలన్నారు. రుణరికవరీలు, నూతనంగా అప్పులు మంజూరు చేసేటప్పుడు సకాలంలో చెల్లించే వారిని గుర్తించాలని ఏపియం అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల మహిళా సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి, దాట్ల వెంకటేష్‌రాజు, పూసం లింగమ్మ, సాగిన దేవి, ఏపియం ఆదినారాయణ, సిసిలు పూర్ణిమ, నిర్మల, గౌరమ్మ, నానిబాబు, సూర్యనారాయణ, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, విజయ్‌రాజ్, అనూష, పాతగొలుసుల రమేష్‌బాబు, విఓ లీడర్లు పాల్గొన్నారు.

## బి.బి.పాలెంలో ఘనంగా మరిడి మహాలక్ష్మి జాతర

మాకవరపాలెం ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలంలోని బీమబోయిన పాలెం రామన్నపాలెం జి.వెంకటాపురం పంచాయితీ పరిదిలో గ్రామాల్లో శ్రీశ్రీమరిడి మహాలక్ష్మి అమ్మవారి పండుగలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈమేరకు గురువారం మండలంలోని బి.బి.పాలెం మరిడిఅమ్మవారి అలయానికి గురువారం తెల్లవారు నుంచే భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. బి.బి.పాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్‌పాత్రో ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి జాతర అత్యంత వైభవోపేతంగా సాగింది. అమ్మవారి ధర్శినానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అమ్మవారి అలయం వద్ద తీర్ధప్రసాదాలు అందజేశారు. ఉదయం నుంచి మండుడెండలో సైతం భక్తులు బారులుతీరీ మరీ అమ్మవారిని దర్శించుకున్నారు. సాయింత్రం నిర్వహించిన పలు సాంసృతికి కార్యక్రమాలు పలువురుని అకట్టుకున్నాయి. ప్రతీ ఏడాది బీమబోయినపాలెం జరిగే అమ్మవారి జాతరలో భారీ మందు గుండు సామగ్రి పేల్చడం ప్రత్యేకతగా చెప్పవచ్చు. అమ్మవారి జాతన పురస్కరించుకొని ప్రదాన రహదారితో పాటు గ్రామంలోని అన్ని వీధిరోడ్లు సైతం విద్యుత్ వెలుగులతో ఆ ప్రాంతమంతా శోభాయమానం వెదజల్లేలా నిర్వహుకులు ప్రత్యేక శ్రద్దకనబరిచారు.

## శెట్టిపాలెం సచివాలయ పరిధిలో పింఛన్లు పంపిణీ



మాకవరపాలెం ఏప్రిల్ 6 ప్రభాతవార్త

శెట్టిపాలెం సచివాలయ పరిధిలో పింఛను లబ్ధిదారులకు ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ నగదు అందజేశారు. ఈమేరకు గురువారం మండలంలోని శెటి ్టపాలెంలో పింఛను సొమ్మును ఎంపిడిఓ చేతులమీదగా బట్వాడా చేశారు. శెటి ్టపాలెం సచివాలయ పరిదిలో పంఫిణి చేయవలసిన సొమ్మను సచివాలయ ఉద్యోగి బ్యాంక్ నుంచి తీసుకువెళుతుండగా మార్గమధ్యలో దొంగలించబడిన విషయం తెలిసిందే. దీంతో జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదుతో పాటు ఉన్నతాధికారులను తెలియజేయడం జరిగింది. దీంతో సచివాయల పరిదిలోని శెట్టిపాలెం బిబిపాలెం చింతలూరు, వెంకన్నపాలెం జెడ్,గంగవరం దుంగలవానిపాలెం గ్రామాలకు చెందిన ఫించను దారులకు సొమ్ము అందలేదు. దీంతో ఎట్టకేలకు ఈరోజు జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు ఎంపిడిఓ తన సిబ్బందితో కలిసి నేరుగా శెట్టిపాలెంలో ఫించను సొమ్మును బద్వాడా చేశారు. మిగిలిన గ్రామాల్లో అయా గ్రామాల వాంటీర్లుతో పింఛను పంపిణీ చేయించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజారావు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పి.శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్యపేట గ్రామ పంచాయితీ సమావేశంలో పలు అంశాలపై చర్చ



నక్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం రాజయ్యపేట పంచాయితీలో గురువారం సర్పంచ్ పిక్కిఅప్పలనర్స అధ ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అ ంశాలపై చర్చించారు. హెట్రోకంపెనీవారు ఇప్పటికే వేసిన పాతపైపులైన్ల ద్వారా వచ్చే విషవ్యర్ధ రసాయనిక జలాల ద్వారా మత్స్య సంపదనాశనం చెంది మత్స్యకారుల జీవనోపాధి అగమ్య గోచరంగా ఉండటంతో వలసలు పోయే పరిస్థితులు ఉన్నట్లు తెలిపారు. హెట్రోకంపెనీ కొత్తపైపులు వేసేందుకు ఎట్టిపరిస్థితులలోనూ అనుమతులు ఇవ్వరాదంటూ వినతిపత్రంద్వారా వీరు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోసలకాసులమ్మ ఎంపిటిసి పిక్కిముసలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వట్టిగడ్డ గ్రామంలో ప్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామ హెల్త్ క్లినిక్ వద్ద గురువారం ప్యామిలీ పిజీషియన్ కార్యక్రమం సర్పంచ్ ఆగూరి సుబలక్ష్మి అద్యక్షతన జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, డా.లిఖిత జెండాను ఊపి ప్రారంబించారు. ఈకార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, 0.5సం.లోపు పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులకు డా.లిఖిత, డా.నాగార్జున



వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈసందర్భంగా డా.లిఖిత మాట్లాడుతూ ఈనూతన కార్యక్రమంలో 14 రకాల పరీక్షలు, 64 రకాల మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతీ ఇంటా గృహ సందర్శన చేసి దీర్ఘకాలిక వ్యాదులుతో ఉన్నవారిని గుర్తించడానికి సర్వే చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణ, డా.లిఖిత, డా.నాగార్జున, సిహెచ్‌ఓ పద్మావతి, యంపిహెచ్ఇఓ నాగవాసు, సాగిన లక్ష్మయ్య, 104 డిఇఓ మాడా శ్రీనివాస్, లక్ష్మణ్, సన్యాసమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యక్రమాల నిర్వహణలో టాప్ 10లో క్లస్టర్ 6

### టిడిపి నేత బంటు లక్ష్మణ్‌ను అభినందించిన చంద్రబాబు

కొయ్యూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



టిడిపి నిర్వహించిన జోనల్-1 సమీక్షాసమావేశంలో బాదుడేబాదుడు, ఇదేమి ఖర్మ కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్రంలోని పాడేరునియోజకవర్గ తృతీయస్థానంలో నిలవగా, నియోజకవర్గంలోని కొయ్యూరు మండలంలోని క్లస్టర్-6 టాప్10లో నిలవడంతో స్థానికనేతలను స్వయానా పార్టీఅధినేత చంద్రబాబునాయుడు అభినందించినట్టు పార్టీవర్గాలు తెలిపాయి. ఇందులోభాగంగా మండలంలోని క్లస్టర్6లో పార్టీకార్యక్రమాల నిర్వహణ బాధ్యతమోస్తున్న టిడిపి నేత బంటు లక్ష్మణ్‌ను ఈ సంధర్భంగా చంద్రబాబు అభినదించారని తెలిపారు. మున్ముందు ఇంకా కష్టించి నెంబర్‌వన్ స్థానంలో నిలవాలని చంద్రబాబు సూచించినట్టు తెలిపారు. అభినందగ్రహీత బంటు లక్ష్మణ్‌ను ఈ సంధర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి అభినందిస్తూ, ఇదేవిధంగా కార్యకర్తలంతా పనిచేసి పార్టీని బలోపేతంచేయాలని సూచించారు. ఈ సంధర్భంగా బంటు లక్ష్మణ్ మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరితోపాటు మండల టిడిపినేతలు గొలిసింగి సత్యనారాయణ, తోటదొరబాబు, కొర్రు రామమూర్తి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓర్వలేకే మండల టిడిపి నేతల విమర్శలు

### 'అసరా'కు పెద్దఎత్తున జనాలు-ఎఎంసి చైర్మన్ రాజులమ్మ

కొయ్యూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



వైసిపిప్రభుత్వం పట్ల రోజురోజుకూ ప్రజల్లో అనూహ్యంగా పెరిగిపోతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే కొంతమంది టిడిపి నేతలు పనిగట్టుకుని విమర్శలుగుప్పిస్తున్నారని చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ ఒకప్రకటనలో తెలిపారు. బుధవారం మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి ముఖ్యఅతిధిగా నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా ప్రారంభకార్యక్రమానికి ప్రజలు, ముఖ్యంగా పెద్దఎత్తున డ్వాక్రామహిళలు స్వచ్ఛంధంగా తరలివచ్చారన్నారు. ఈ సభ ఇంతపెద్దఎత్తున విజయవంతం అవడంతో టిడిపినేతల్లో గుబులు పట్టుకుందన్నారు. ఎవరెన్ని కుట్రలుచేసినా, పన్నాగాలు పన్నినా, లేనిపోని విమర్శలుచేసిన 2024ఎన్నికల్లో మరలా రాష్ట్రంలో వైసిపిఅధికారంలోనికి రావఢం, జగన్ సిఎం కావడం ఖాయమని, అలాగే పాడేరులో కొట్టగుల్లిభాగ్యలక్ష్మి మరలా గెలిచి మంత్రికావడం ఖాయమని ఆమె ధీమావ్యక్తంచేసారు.

## అనారోగ్యంతో గ్రామవాలంటీర్ ఆకస్మిక మృతి

కొయ్యూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీ, చౌడుపల్లి గ్రామానికిచెందిన గ్రామవాలంటీర్ సాగిన చిన్నారావు గురువారం ఆకస్మికంగా మృతిచెందాడు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వాలంటీర్ సాగిన చిన్నారావు తన బంధువులు ఇంటివద్ద ఉంటూ చికిత్స పొందుతున్నారు. అయితే ఎట్టకేలకు గురువారం మృతిచెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. వాలంటీర్ మృతితో చౌడుపల్లి గ్రామంలో విషాధఛాయలు అలముకున్నాయి. కాగా వాలంటీర్ మృతి పట్ల సర్పంచ్ సాగినముత్యాలమ్మ, వార్డుమెంబర్ సాగిన సంజీవ్, మండలంలోని పలువురు గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది విచారం వ్యక్తం చేస్తున్నారు.

# గత ప్రభుత్వంలో లాగా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగనవసరంలేదు

విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వంలో లాగా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగనవసరం లేకుండా మీ ఊరిలోనే మీ వద్దనే వైద్య సేవలు అందించేలా దేశంలో మరెక్కడా లేనివిధంగా ఫ్యామిలి డాక్టర్ ప్రోగ్రామ్ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం ఉదయం ప్రారం భోత్సవం చేయడమైనది అదేవిధంగా ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డీసిసిబీ చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) అచ్చుతాపురం, మండలం కొండకర్లలో గ్రామంలో ఈ ప్రోగ్రాంను ప్రారంభోత్సవం చేయడమైనది. ఈ ప్రోగ్రాం ద్వారా గ్రామల్లో ప్రజలకు అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులు అందజేయడం జరుగుతుంది. ఈ సమయంలో ఎమ్మెల్యే వైద్యులచే బిపి పరీక్ష చేయించుకోవడం జరిగింది ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అచ్చుతాపురం మండలం ప్రజాప్రతినిధులు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు డాక్టర్లు కొండకర్ల అందలాపల్లి గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని సీఎంను చేయడమే లక్ష్యంగా కృషి చేద్దాం

5వ పేజీ తరువాయి

ఎంపీపీరెడ్డి, మోహన్, యువజన వైఎస్ఆర్ సీపీ ప్రెసిడెంట్ వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం ప్రతి ఇంటికి తీసుకెళ్లవలసిన బాధ్యత గృహ సారధులు సచివాలయ కన్వీనర్లపై ఉందని అదేవిధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి సమిష్టితో జగనన్న సైనికుల్లా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని 2024లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కలిసికట్టుగా పనిచేసి ప్రజా పరిపాలన ప్రజలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు, పిండ్రంగి సర ్పంచ్ రామలక్ష్మి, ఎంపీటీసీ గోపి తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీలో అసమ్మతి స్వరాలు

5వ పేజీ తరువాయి

డైలమాలో పడ్డారు. పెందుర్తిలో ఎమ్మెల్యే అదీప్‌రాజుకు వ్యతిరేకంగా స్థానిక నాయకులు జట్టు కడుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ నాయకుల్లో ధిక్కార ధోరణి పెరిగిపోతుండడంతో వచ్చే ఎన్నికల్లో ఎలా నెగ్గుకు రాగలమని పార్టీ సీనియర్లు తలలు పట్టుకుంటున్నారు. పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనబడుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి యోచిస్తున్న వేళ విశాఖలో పార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారడం అధిష్ఠానాన్ని ఆడకత్తెరలో పడేస్తోంది. పార్టీలో రోజురోజుకు దిగజారుతున్న క్రమశిక్షణ కార్యకర్తలను నిర్వేరపరుస్తోంది. వ్యక్తిగత వైరుధ్యాలు రాబోయే ఎన్నికలు నాటికి పార్టీని ఏ స్థాయిలో పతనం చేస్తాయోనని ఆందోళన రేకెత్తిస్తోంది.

# మన్యంలో ఎమ్మెల్యే ధనలక్ష్మికి గిరిజన సంఘాల నిరసన సెగ

5వ పేజీ తరువాయి

చేయటాన్ని నిరసిస్తు గత కొద్దిరోజులుగా గిరిజన సంఘాల నాయకులు తీర్మానంపై సంతకాలు చేసిన గిరిజన ఎంఎల్ఎ పర్యటనను వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా గురువారం ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనడానికి మండల పర్యటనకు వచ్చిన ఎంఎల్ఎ ధనలక్ష్మిని గిరిజన సంఘాల నాయకులు రేఖపల్లి జంక్షన్ రోడ్డును స్తంభింపచేసి, పర్యటనను అడ్డుకున్నారు. ఆదివాసీ గిరిజన ద్రోహి గోబ్యాక్, గోబ్యాక్ అంటూ ఆందోళనకారులు నినాదాలు చేశారు. గంటన్నరపాటు ఎంఎల్ఎని మండుటెండలో నిలబెట్టారు. అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నట్టు మీడియా ముందు ప్రకటించాలని పట్టుబట్టారు. ఎంఎల్ఎని ముందుకు కదలనీయకుండా రోడ్డుపై అడ్డంగా పడుకున్నారు. అప్పటికి ఎండకు అలిసిపోయిన ఎంఎల్ఎ ధనలక్ష్మి వెనుదిరిగి వెళ్ళి కారులో కూర్చున్నారు. దీంతో ఎటపాక సిఐ గజేంద్రకుమార్, కూనవరం ఎస్ఐ వెంకటేష్‌లు పరిస్థితి చేయిదాటిపోకుండా సమన్వయం పాటించారు. ఎంఎల్ఎని కారు నుంచి పిలుసుకొని వచ్చి మీడియా ముందు మాట్లాడించారు. 52 జివో కారణంగా నియోజక వర్గాల్లో గిరిజనులు నుండి వ్యక్తమవుతున్న వ్యతిరేకతను, ఏడుగురు గిరిజన ఎంఎల్ఏలం కలిసి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వివరిస్తామని ఆమె చెప్పారు. అయినప్పటికి ఆందోళనకారులు శాంతించకపోవడంతో, గిరిజన ప్రజా ప్రతినిధులు ఎంపిటిసి పూనెం ప్రతీప్ కుమార్, సర్పంచ్ పులి సంతోష్ కుమార్‌లను పోలీసులు ఈడ్చి వేశారు. ఈ సందర్భంగా పోలీసులు ఆందోళనా కారుల మధ్య కొద్దిసేపు తోపులాట చోటు చేసుకుంది. దీంతో సిఐ గజేంద్రకుమార్ సిఆర్‌పిఎఫ్ పోలీసు బలగాల ద్వారా తాళ్ళ సహాయంతో ఎంఎల్ఎ వాహనాన్ని ముందుకు పంపించటంతో కథ సుఖాంతమైంది.

# జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు బీజేపీ హైకమాండ్ ఇచ్చిన సందేశం క్లియర్ అయ్యిందా!

5వ పేజీ తరువాయి

రెండు రోజులు ఉన్నా ప్రధాని మోదీ కానీ...హోంమంత్రి అమిత్‌షా కానీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. దీంతో బీజేపీ అధ్యక్షుడు నడ్డా ఏపి వ్యవహారాల ఇంచార్జి మురళీధరన్‌తో కలిసి చర్చలు జరిపి వచ్చేశారు. ఢిల్లీలో ఒక్కసారి కూడా పవన్‌కళ్యాణ్ కలవని ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు తనకు ఎంతో ఆప్తులని.. పవన్‌కళ్యాణ్ చాలాసార్లు చెప్పారు. నిజానికి వారు ఎప్పుడూ పవన్‌కళ్యాణ్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. బీజేపీ తరుపున ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోదీని ప్రకటించిన తర్వాత 2014లో అహ్మదాబాద్ వెళ్లి మోదీని కలిశారు. పవన్‌కళ్యాణ్. అదే చివరిసారి తర్వాత ఎన్నికల ప్రచారంలో ఇటీవల విశాఖకు వచ్చినప్పుడు పవన్‌కళ్యాణ్‌ను కలిశారు. కానీ ఢిల్లీ వెళ్లినప్పుడు మాత్రం ఎప్పుడూ కలవలేదు. తిరుపతి ఉప ఎన్నికల్లో బీజేపీనే పోటీ చేసేలా ఒప్పించేందుకు ఢిల్లీ పిలిపించినప్పుడు ఓ సారి అమిత్‌షా మాట్లాడారు. అంతే తప్ప ఏపీ రాజకీయాలపై చర్చిద్దామని వచ్చిన ప్రతీ సారి పవన్‌కళ్యాణ కు నిరాశే ఎదురయ్యింది. స్థానిక నేతలతో సమన్వయం చేసుకోవడం లేదని పవన్‌పై బీజేపీ హైకమాండ్ అసంతృప్తితో ఉందా? జాతీయ నేతలు రాష్ట్రస్థాయిలో ఏ పార్టీతో అయినా పొత్తులు ఏరా ్పటు చేసుకున్న తరువాత ఇక వ్యవహారాలన్నీ రాష్ట్ర స్థాయిలోనే ఉండాలని చూసుకుంటారు. రాష్ట్ర నేతలతో సమన్వయం చేసుకుని బలపడాలని అనుకుంటారు. కానీ పవన్‌కళ్యాణ్ ఈ విషయంలో చొరవ చూపలేదని బీజేపీ హైకమాండ్ భావిస్తున్నట్టుగా చెబుతున్నారు. తిరుపతి ఉప ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పని చేయలేకపోయాయి. ఆ తర్వాత తాము బీజేపీతో పొత్తు వల్ల నష్టపోయామని కొంతమంది జనసేన నేతలు మీడియా ఎదుట విమర్శలు చేశారు. ఇలాంటి పరిణామాలపై హైకమాండ్ నివేదికలు వెళ్లడంతో... పవన్‌కళ్యాణ్ కు నివేదికలు వెళ్ ్లడంతో పవన్ విషయంలో ప్రయారిటీ తగ్గించుకున్నట్టుగా చెబుతున్నారు.

**పవన్‌కళ్యాణ్ తమకు అంత దగ్గర కాదని సంకేతాలు పంపారా?**

పవన్‌కళ్యాణ్ ఎప్పుడూ అపాయింట్‌మెంట్లు అడగరు మహా అయితే ఏడాదికోసారి అడుగుతారేమో. అదీ కూడా రాష్ట్ర రాజకీయాలపై చరి ్చించడానికే తాను రిక్వెస్ ్ట చేస్తే ప్రధాని అపాయింట్‌మెంట్ ఇస్తారన్న నమ్మకంతో గతంలో నేతల్ని ఢిల్లీకి తీసుకెళ్తానని పవన్ మాటిచ్చారు కానీ అపాయింట్‌మెంట్ గగనం కావడంతో ఆ హామీని నెరవేర్చలేకపోయారు ఢిల్లీకి వెళ్తే బీజేపీలో టాప్ టు ఇద్దరూ అపాంట్‌మెంట్లు ఇవ్వకపోవడంతో రాష్ట్ర బీజేపీ నేతల్ని తక్కువ చేసి..తమ దగ్గరకు వస్తే తాము ఎందుకు ప్రాధాన్యం ఇస్తామన్న సంకేతాల్ని పంపినట్లయిందన్న వాదన వినిపిస్తోంది.

**ఏపీ బీజేపీ నేతల్లోనూ ఓ స్పష్టత:**

పవన్‌కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ ఢిల్లీ పర్యటన సమయంలో ఏపీ బీజేపీ సోషల్ మీడియా టీం ఢిల్లీలోనే ఉంది పవన్ కంటే ముందే వారితో బీజేపీ నడ్డా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలపైనా చర్చించారు తర్వాత పవన్‌తో నడ్డా భేటీ అయ్యారు ఈ రెండు సమావేశాలు తర్వాత ఏపీ బీజేపీ నేతలకు ఓ క్లారిటీ వచ్చింది అదేమిటన్నది స్పష్టంగా చెప్పకపోయినా తాము ఎవరినో ఓడించడానికి లేదో ఎవరినో గెలిపించడానికి రాజకీయాలు చేయడంలేదని.. తామే అధికారంలోకి రావాలనుకుంటున్నామని స్పష్టత ఇచ్చారు. ఎలా చూసిన పవన్‌కళ్యాణ్ విషయంలో బీజేపీ హైకమాండ్ తమ అసలైన రాజకీయాన్ని ప్రారంభించిందని అంటున్నారు. పవన్ మాత్రం ఎటూ తేల్చుకోలేక స్పష్టంగా ఓ దారిని ఎంచుకోలేకపోతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# రూ. 160 కోట్లతో జి-20 సదస్సు పనులు

5వ పేజీ తరువాయి

మున్సిపల్ కమిషనర్ రాజాబాబు గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సదస్సు గతనెల 27 నుంచి 30 వరకూ బీచ్‌రోడ్డులోని రాడిసన్ బ్లూలో జరిగిన సంగతి తెలిసిందేనని వివిధ ప్రభుత్వ విభాగాలు సదస్సుకు సంబంధించి సుమారు 400 మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొంటూ సుందరీకరణ పనులకు 115.7 కోట్ల రూపాయలు వ్యయపరిచినట్లు చెప్పారు. విశాఖపట్నం, విమానాశ్రయం నుంచి భీమిలి వరకు 127 పనులకు 32.62 కోట్లు ఖర్చుచేశామని అదేవిధంగా ఫిషింగ్ హార్బర్ నుంచి పార్కు హోటల్ వరకు 8.11 కోట్లు ఇతర ముఖ్యమైన మార్గాల్లో 230 పనులకు గాను 70.72 కోట్లు ఖర్చు చేశామన్నారు. పనుల్లో ఎక్కడ నాసిరకం లేదని సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొనడంతో విశాఖపట్నం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నగరాల జాబితాలో చేరిందన్నారు. ఇప్పటికే 83.40 కోట్లతో 360 పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 50 కోట్ల విడుదల చేసిందని మిగిలిన మొత్తం త్వరలో ఇవ్వనుందని జీవీఎంసీ నోడల్ ఏజెన్సీగా పని చేసిందని పేర్కొన్నారు. విశాఖపట్నం గ్లోబల్ సిటీగా పురొందినట్లు తెలిపారు. తాటిచెట్లపాలెంలో 133 కుటుంబాలకు టిడ్కో ఇళ్లు ఇస్తామన్నారు. ఫుట్పాతులపై వ్యాపారాలు చేయరాదని వెండర్స్ జోన్లలో వ్యాపారాలు చేయాలని ఇందుకు సంబంధించి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో రెండు తన ఎక్స్‌పీరియన్స్ సెంటర్లతో పాటు 50 సెంటర్ల ప్రారంభం

విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ దేశవ్యాప్తంగా ఒకే రోజున 50 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ప్రారంభించింది. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఈ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ వినియోగదారులకు వాహనాలు తన సేవలను మరింత అందుబాటులోకి తీసుకువచ్చింది. సింహాచలం పరిధి, గోపలపట్నం, గాజువాక, కాలనీలో రెండు కొత్త ఓలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ప్రారంభించి ఈసందర్భంగా ఓలా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అన్షుల్ ఖండేల్వాల్ మాట్లాడుతూ కొనుగోలు ప్రయాణానిన మరింత లీనమయ్యే యాక్సెస్ చేయగల అనుభవంగా మార్చేందుకు మేము దేశంలోని ప్రధాన నగరాల్లో మా ఆఫ్‌లైన్ ఉనికిని దూకుడుగా విస్తరిస్తున్నాము.

# ఇండియాలో బలపడుతున్న రెండు పార్టీల ప్రజాతంత్ర వ్యవస్థ

5వ పేజీ తరువాయి

ప్రధానమంత్రి పదవి చేపట్టారు. గత ఆరు పార్లమెంట్ ఎన్నికల్లో 1996, 1999, 2004, 2009, 2014, 2019 మొదటి నాలుగుసార్లు రెండు ప్రధాన పార్టీల్లో దీనికి మెజారిటీ రాని మాట నిజమే.కాని, 1998 99లో లోక్‌సభ ఎన్నికల తర్వాత బిజెపి అగ్రనేత, అప్పటికి మాజీ ప్రధాని వాజపేయి నేతృత్వంలో ఎన్డీఎ పేరుతో రెండు సంకీర్ణప్రభుత్వాలు నడిచాయి. తర్వాత 2004, 2009 ఎన్నికల్లో లోక్‌సభలో అతిపెద్దపార్టీగా అవతరించిన కాంగ్రెస్ పార్టీకి చెందిన డాక్టర్ మన్మోహన్‌సింగ్ యుపిఏసంకీర్ణ ప్రభుత్వాలకు రెండుసార్లు నాయకత్వం వహించారు. 2014, 2019 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి వరుసగా సాధారణ మెజార్టీకి అవసరమైన సీట్లు 9282, 308) సాధించినాగాని బిజెపి నాయకుడు నరేంద్రమోడీ ప్రధానిగా సంకీర్ణప్రభుత్వాలు అధికారంలోకివచ్చాయి. మొత్తంమీద గడచిన 25 ఏళ్ళుగా ఈ రెండు జాతీయపక్షాల నేతలే ప్రధాని పదవిచేడుతున్నారు.. అనేక రాష్ట్రాల్లో బలమైన ప్రాంతీయపక్షాలు అధికారంలో ఉన్నప్పటికి పైన చెప్పిన విధంగా రెండు రాజకీయ పార్టీలే జాతీయ రాజకీయాల్లో ఆధిపత్యం సంపాదించడంతో ఇండియాలో కూడా రెండుపార్టీల వ్యవస్థ బలపడుతోందనే అభిప్రాయం రాజనీతి శాస్త్రవేత్తల్లో కలుగుతోంది.బిజెపి, కాంగ్రెస్ కాకుండా ఇతర పార్టీల నేతలు మురార్జీదేశాయి (జనతాపార్టీ), చరణ్‌సింగ్ (లోక్‌దళ్,), విపిసింగ్ (జనతాదళ్) చంద్రశేఖర్ (ఎస్జెపి), హెచ్‌డి దేవెగౌడైగి గుజ్రాల్ (ఇద్దరూ జనతాదళ్) కొద్దికాలం ప్రధాని పదవిలోఉండి సంకీర్ణసర్కార్లకు సారధ్యం వహించారు. ప్రస్తుతం వారి పార్టీలు మళ్ళీఅత్యధిక స్థానాలు గెలుచుకుని అధికారంలోకి వచ్చేస్థితిలో లేవు, వాటిలో చాలా పార్టీలు అసలు ఉనికిలో కూడా లేనట్టే అమెరికా, ఇంగ్లండ్ దేశాల్లోబలపడి, స్థిరపడినరెండు పార్టీల వ్యవస్థ.పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు ఇంగ్లండ్‌లో దాదాపు రెండేళ్ళకు పైగా రెండుప్రధాన రాజకీయపక్షాలే .ఒకదాని తర్వాత ఒకటి అధికారంలోకి వస్తున్నాయి. అంతకుముందు ఆధిపత్యం చెలాయించిన ఇలరల్ పార్టీ కనుమరుగైంది. మధర్‌ఆఫ్ ఆల్ పార్లమెంట్స్ అని పేరున్న బ్రిటిష్ పార్లమెంటు దిగువసభ హౌజ్ ఆఫ్‌కామర్స్‌లో చిన్నా చితకా పార్టీలకు కొద్దిపాటి ప్రాతినిధ్యం ఉన్నా, ఆ పార్టీల నేతలు ప్రధానమంత్రి పదవి చేపట్టే అవకాశాలు లేనేలేవు, రెండొందల సంవత్సరాలకు పైగా ప్రజాస్వామ్యం విజయవంగా నడుస్తున్న అమెరికాలో 150ఏళ్ళ ముందు నుంచే రెండు పార్టీలు రిపబ్లికన్‌పార్టీ డెమొక్రాటిక్ పార్టీలు మాత్రమే అక్కడ ఫెడరల్, వివధ రాష్ట్రాల ప్రభుత్వాలను నడుపుతున్నాయి. అక్కడ ఎన్నికల సంఘం దగ్గర నమోదైనరాజకీయపక్షాలు వందల సంఖ్యలో ఉన్నా, అధ్యక్ష ఎన్నికలు సహా అనేక రకాల ఎన్నికల్లో డజన్ల సంఖ్యలో రాజకీయపక్షాలు పోటీచేసుతన్నా, వాటి ఉనికి నామమాత్రమే.ఇండియాలో అనేక రాష్ట్రాల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉన్నమాట నిజమే. కాని అనేక చిన్నా పెద్దా రాష్ట్రాల్లో ప్రాంతీయపోఆలు ఆధిపత్యం కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో రెండు పార్టీల వ్యవస్థ నెమ్మదిగా బలపడుతోందనిరాకీయ పరిశీలకులు భావిస్తున్నారు.137ఏళ్ళక్రితం పుట్టిన కాంగ్రెస్ కిందటి రెండు పార్లమెంటు ఎన్నికల్లో వరుసగా 44,52 సీట్లు మాత్రమే గెలుచుకున్నా, ఈ పార్టీయే పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతోంది. 1951-77 మధ్య భారతీయ జనసంఘ్‌లో పనిచేసి, 1977-1980 మధ్యకాలంలో నాటి జనతాపార్టీలో అంతర్భాగంగా కొనసాగిన నాయకులు, కార్యకర్తలు 1980 ఏప్రిల్ మొదటివారంలో బిజెపిని ప్రారంభించడం ఇండియాలో రెండు పార్టీల ఆధిపత్యంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ వేళ్లానుకోవడానికి దారితీసింది.

# ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేద్దాం

5వ పేజీ తరువాయి

2023-24 రూపొందించిన మీడియా బుక్ కండైరీ అందిజేసారు. సామాజిక బాధ్యతతో అక్షర సైనికులు చేస్తున్న అక్షర సేద్యాన్ని ముఖ్యంగా వృత్తి, ప్రవృత్తి జర్నలిజంగా బతికే వర్కింగ్ జర్నలిస్టుల సహాయ సహకారాలు ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధిలో లక్ష్మీనారాయణకి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. లక్ష్మీనారాయణ ఎన్నికల సంస్కరణలు ఓటింగ్ శాతం పెంచే దిశగా ఆరు జిల్లాల్లో యుఐఎఫ్‌తో కలిసి మేము సైతం సదస్సుల నిర్వహణకు సుముకుత వ్యక్తం చేశారు. యుజెఎఫ్ చేస్తున్న కృషిని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు హరినాథ్, జనసేత సంపాదకులు శివారెడ్డి, జర్నలిస్ట్ నారాయణరావు, సీనియర్ జర్నలిస్టు వామపక్షవాది రామాంజనేయులు, యుజెఎఫ్ టీమ్ కనకరాజు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గమ్మ పండుగ మహోత్సవం

అగనంపూడి, ఏప్రిల్ 6,ప్రభాతవార్త



డెంకాడ గ్రామం గ్రామ దేవత దుర్గమ్మ పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అమ్మవారికిపసుపు కుంకుమలు సమర్పించుకున్నారు. పలు సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారు దర్శించుకున్న వారిలో ఆలయ ప్రతినిధులుదాసరి త్రినాధరావు, కరణం శ్రీనివాసరావు, ఎల్లపు పెంటారావు, కరణం పెంటారావు, ఎల్లప్ప సన్ని, ఆచంట చంద్రశేఖర్,కమిటి చైర్మన్ చిత్తగణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి మద్యం దోపిడీలో 41 వేల కోట్లు కొట్టేశారు

## మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



అనకాపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

2019 వైసిపి ఎన్నికల మేనిఫెస్టోలో కాపురాల్లో మద్యం చిచ్చుపెడుతుందని, మానవ సంబంధాలు ధ్వంసం అవుతున్నాయనీ, అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తామని,మద్యాన్ని ఫైవ్‌స్టార్ హోటల్‌కి మాత్రమేపరిమితంచేస్తామనిచెపి ్పన జగన్‌మోహన్‌రెడ్డి మద్యాన్ని ప్రధాన ఆదాయంగా చేసుకుని 41 వేల కోట్ల పేదల రక్తాన్ని పిండి దోచుకున్నారని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యఓఉడుమాజీ శాసనమండలిసభ్యుడు బుద్దనాగజగదీష్‌వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గురువారం పార్లమెంట్ కార్యాలయంలో రాష్ట్రపార్టీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగజగదీష్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే, నేషనల్,ఇంటర్నేషనల్, మద్యం బాండ్లురద్దుచేసి, తనబినామీలు, వైసిపి నేతలకుచెందిన డిస్టలరీలలో తయారైననాసిరకం మద్యం విక్రయించి వేలకోట్లు దండుకుంటున్నారని మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్‌కి అనుమతి ఇవ్వకుండా నగదులావాదేవీల్లో గోల్‌మాల్‌చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారని, రావాల్సి న ఆదాయం 26 వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కి మళ్ళిస్తున్నారని,దీనికి తోడు మద్యం డిస్టలరీల కమిషన్లరూపంలో మరో 13,500 కోట్లు మొత్తం వెరసి 41,500 కోట్లు అధికార దుర్వినియోగం చేస్తు తాడేపల్లి ప్యాలెస్‌కి చేరుతుందని నాగజగదీస్ అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో జూన్ 1వ తేదీ 2019 నుంచి మార్చి 2023 వరకు 94, 240కోట్లు విలువైన మద్యం అమ్మకాలు తెచ్చి బ్యాంకులకు మందుబాబులను కుదువపెట్టిన ఘనత భారతదేశంలో జగన్‌రెరడ్డికే దక్కుతుందన్నారు. మందుబాబులకు మద్యంరేట్లు మూడు రెట్లుపెంచి అక ్క, చెల్లిమ్మలకిచ్చే పెన్షన్ల అమ్మబడి నుండి రెండు రెట్లు లాకుక్కుంటున్నాడని వారి జీవితాన్ని దుర్భరం చేస్తున్నారని ఇటువంటి ముఖ్యమంత్రి ని దేశంలో ఎక్కడాచూడలేదని, రాష్ట్రంలో మద్యం, సార,గంజాయి, హెరాయిన్, కొకైన్,వంటి భయంకర మత్తుపదార్థాల మాఫియా రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలరేగిపోతూఎపి దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, 2019-2021 వరకు మూడేళ్ళమహిళలపై నేరాలకు సంబంధించి 52,587 కేసులు నమోదయ్యాయి. బీహార్లో మద్యపాన నియంత్రణ చేసిన మరుసటి సంవత్సరంలో గణాంకాలు పరిశీలిస్తే మహిళలపై అత్యాచారాలు రోడ్డుప్రమాదాలు, హత్యలు, దోపిడీలు గత ఏడాదికంటే 16 శాతం తగ్గాయని కేంద్రం తెలిపిందని,వచ్చేఎన్నికల్లో మద్యనిషేధం చేసి ఓటుఅడిగేదమ్ము జగన్‌రెడ్డికి ఉందా అని నాగజగదీష్ సవాల్ విసిరారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర టిఎన్టీయుసి ఉపాధ్యక్షులు ధనాల విష్ణుచౌదరి పార్లమెట్ బిసిసెల్ అధికార ప్రతినిధి కర్రిమల్లేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని మంత్రులను, ఎమ్మెల్యేలను నిలదీయండి

## మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, ఏప్రిల్ 6,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలెవ్వరూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని నమ్మడం లేదని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విద్యారుథలపై కక్షకట్టారని, అందుకే వారిప దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఏం అభివృద్ధి చేశారని ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డిని నమ్మాలని ఆయన ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డికి వైకాపా ఎమ్మెల్యేలపై నమ్మకం లేదని, అందుకే జగన్‌ఏ మా నమ్మకం అని ప్రచారం చేయించుకుంటున్నారని ఎద్దేవా చేసారు.ఈ రోజు అనకాపల్లి పట్టణం స్థానిక పార్టీకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పానిపూరి బండ్లు ప్రారంభిస్తున్న మంత్రిఅమర్‌నాథ్‌ను చూసి విద్యార్థులంతా ప్రశ్నిస్తున్నారని అందుకే వారిపై మంత్రి అమర్నాథ్ దాడులు చేయిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో జగన్మఎఆహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని ఆరోపించారు. చేసిన అభివృద్ధి ఏమిటో వైకాపా ఎమ్మెల్యేలను,మంత్రులను నిలదీయాలని అన్నారు. కొంత మంది పోలీసులు వైకాపా కార్యకర్తలు మాదిరిగా పనిచేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు విద్యాలయంఒ దూరి విద్యార్థులపై దాడులు చేయడం చాలాదారుణం అని అన్నారు. కొంతమంది పోలీసులు వైకాపా కార్యకర్తలు లాగా పనిచేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు విద్యాలయంలో దూరి విద్యార్థులపై దాడులు చేయడం చాలా దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రబిసి సాధికార కన్వీనర్ మళ్ళసురేంద్ర, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు బిఎస్ఎంకె జోగినాయుడు, 83వ వార్డు ఇన్‌చార్జి బొద్దపు ప్రసాద్, అర్బన్‌జిల్ల కార ్యదర్శి పోలారపు త్రినాథ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శిసబ్బవరపు గణేష్, పార్టీనాయకులు దాడి జగన్, ఆకుల నానాజీ, మనసాల నానాజీ, వేగి కృష్ణ, భాను చంద్ర అఖిల్, కర్రిమహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అవినీతి రహితంగా గడప గడపకు చేర్చడమే ధ్యేయం

5వ పేజీ తరువాయి

ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ వార్డు ఇంచార్జి, స్టాండింగ్ కమిటీ సభ్యులు పివి సురేష్, గుండపు నాగేశ్వరరావు, వార్డు అధ్యక్షులు సోమాదుల సురేష్, పూండీ మల్లేశ్వరరావు, రమణ, శంకరప్రసాద్, రాజు కొట్నాన రవి భానుజీ రావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లాలో ఐఎఎస్‌ల బదిలీ

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నత అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం గురువారం రాత్రి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో నలుగురు ఐఎఎస్ అధికారులను మార్పు చేస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగానే గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.రాజాబాబును కృష్ణా జిల్లా కలెక్టర్‌గా నియమించింది. వైఎస్సా ర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సీఎం సాయి కాంత్ వర్మను గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్‌గా ఓ.ఆనంద్‌ను ప్రస్తుతం పాడేరు ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ సర్వే అండ్ ల్యాండ్స్ కమిషనర్‌గా బదిలీ చేసింది. పాడేరు సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వి.అభిషేక్‌ను పాడేరు ఐటిడిఎ పిఒగా నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది. అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కల్పనా కుమారిని సీతంపేట ఐటిడిఎ పిఒగా నియమించింది. ప్రస్తుతం గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్‌గా రాజాబాబు బాధ్యతలు చేపట్టి అతి తక్కువ కాలంలోనే కృష్ణా జిల్లా కలెక్టర్‌గా బదిలీ కావడం విశేషంగా మారింది.

# వాకపల్లి అత్యాచార ఘటనపై తీర్పు నిచ్చిన సుప్రీంకోర్టు

**- వాకపల్లి విచారణలో దర్యాప్తు అధికారులు విఫలం - ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్రేహౌండ్స్ పోలీసులు నిర్దోషులు - ఎనిమిది మంది బాధిత ఆదివాసీ మహిళలు - తగిన విచారణ తర్వాత పరిహారం చెల్లించండి**

**సుమారు 17 యేళ్లగా పెండింగ్‌లో ఉన్న వాకపల్లి కేసు తుది తీర్పు**

పాడేరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త



సుమారు 17 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వాకపల్లి మహిళల అత్యాచార ఘటన ఆరోపణలపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ఎట్టికేలకు తీర్పు నిచ్చింది.సు ప్రీంకోర్టు తీర్పు సారాంశంలో వాకపల్లి సంఘటన కోసం ఏర్పాటు చేసిన ధర్యాప్తు అధికారులు జరిగిన సంఘటనపై సరైన విచారణ నిర్వహించడంలో విఫలం అయ్యారని దీంతో నిర్దోషులుగా విడుదల అయినందున బాధితులు పరిహారం కోసం అర్హులని తేల్చి చేప్పారు.సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుతో వాకపల్లి సంఘటన గత 17 యేళ్ల తర్వాత ముగిసినట్టయింది. వాకపల్లి గ్రామంలో జరిగిన సంఘటన పూర్వపరాలు ఈ విధంగా ఉన్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లా ప్రస్తుత అల్లూరిసీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయితీ ఆదివాసీ గ్రామమైన వాకపల్లి గ్రామంలో 2007 సంవత్సరం ఆగస్టు నెల 20 వతేదీ తెల్లవారు జామున మావోయిస్టుల కూబింగ్‌కు వెళ్లి 23 మంది గ్రేహౌండ్స్ పోలీసులు వెళ్లి గ్రామ సమీపంలో ఉన్న తుప్పల్లో..పసుపు తోటల్లో ఉన్న 11 మంది ఆదివాసీ మహిళలను అత్యాచారానికి పాల్పడ్డారని బాధిత మహిళలు అప్పటి పాడేరు ఎమ్మెల్యే లకే రాజారావు సహకారంతో పాడేరు సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా దీంతో అప్పట్లో ఆదివాసీ మహిళలపై గ్రేహౌండ్స్ పోలీసులు అత్యారానికి పాల్పడ్డారనే వార్త అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనం అయింది.తమపై అత్యారానికి పాల్పడిన గ్రేహౌండ్స్ పోలీసులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ మహిళా బాధితులు అప్పటి ప్రభుత్వం దృష్టికి,హోం మంత్రి దృష్టికి,జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,డిఐజి.ఐజిలను ఫిర్యాదు చేసారు.అంతేకాకుండా మానవహక్కుల కమీషన్‌కు,మహిళా సంఘాలకు



సైతం ఫిర్యాదు చేసారు.అంతేకాకుండా మహిళా సంఘాలు,స్థానిక ఎమ్మెల్యే ద్వారా హైకోర్టును సైతం బాధిత మహిళలు ఆశ్రయించారు.అప్పట్లో హైకోర్టు ఈ కేసును పాడేరు ప్రధమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టుకు బదలాయించింది.అయితే ఇక్కడా కూడా న్యాయం జరగలేదని వాకపల్లి అత్యాచార బాధితులకు న్యాయం చేయాలంటూ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ,మహిళా సంఘాలు,విద్యార్థి సంఘాలు,రాజకీయ పార్టీలు,గిరిజన సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడమే కాకుండా మన్యం బంద్‌లు,రాస్తారోకోలు..బాధిత మహిళలు పాడేరులో నిరాహారదీక్షలు..ఇలా అనేక రూపాల్లో ఏజెన్సీలో ఉద్యమాలు..ఆందోళనలు చేసారు.దీంతో మన్యం అప్పట్లో వాకపల్లి ఘటనతో అట్టుడికింది.దీంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వాకపల్లి ఘటనపై ప్రత్యేక విచారణ అధికారిని సైతం నియమించి దీనిపై విచారణ జరిపించారు.అయితే 11 ఆదివాసీ మహిళలు గ్రేహౌండ్స్ పోలీసులు అత్యారాచారం చేసారని బహిర్గతంగా చెప్పినా అప్పట్లో న్యాయం బాధిత మహిళలు గతంలో ఆరోపించారు.అంతేకాకుండా బాధిత మహిళలు హైదరాబాద్ వెళ్లి హైకోర్టును,ప్రభుత్వ ఉన్నతధికారులను కలసి ఫిర్యాదు చేసి వాకపల్లి వస్తే గ్రామానికి వచ్చిన బాధిత మహిళలను ఇళ్లల్లోకి తీసుకు వెళ్లడానికి భర్తలు అంగీకరించక పోవడంతో పెద్ద పంచాయితే జరిగింది. ఇన్ని అవమానాలు జరిగినా వాకపల్లి బాధిత మహిళలకు న్యాయం జరగపోవడంతో దీంతో సుప్రీం కోర్టును వాకపల్లి అత్యాచార బాధిత మహిళలకు న్యాయం చేయాలని పౌరహక్కుల సంఘం మహిళా సంఘాలు ఫిటిషన్ వేసారు.అప్పటికే పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న వాకపల్లి అత్యాచార సంఘటన కేసుపై సుప్రీం కోర్టు సంచలన తీర్పుగతంలో ఇచ్చింది.వాకపల్లి కేసును కొట్టేయాలని పోలీస్ శాఖ క్వాష్ ఫిటీషన్ కోర్టులో వేయగా సుప్రీంకోర్టు కొట్టివేసింది.అంతేకాకుండా 11 మంది వాకపల్లి ఆదివాసీ బాధిత మహిళలపై 23 మంది గ్రేహౌండ్స్ పోలీసులపై కేసు విచారణ చేపట్టాల్సి ఉండగా 13 మంది గ్రేహౌండ్స్ పోలీసులపై కేసు విచారణ చేసి ఆరు నెలల్లో ట్రయిల్ పూర్తి చేసి బాధిత మహిళలకు న్యాయం చేయాలని సుప్రీం కోర్టు అప్పట్లో ఆదేశించింది.కేసు జాప్యంపై న్యాయస్థానాలపై నమ్మకం పోతుందని సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.6 నెలల్లో ట్రయిల్ పూర్తి చేసి సత్వరమే బాధితులకు న్యాయం చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.ఇదిలా ఉండగా వాకపల్లి అత్యాచార ఘటనలో 23 మంది గ్రేహౌండ్స్ పోలీసులు ఉన్నట్టు ఆరోపణలు అయితే 13 మందిపై కేసు విచారణ చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.అప్పటికే సుమారు 10 సంవత్సరాలు క్రితం జరిగిన వాకపల్లి అత్యాచార సంఘటన కనుమరుగైందనే వాధన వినిపిస్తున్న పోలీస్ శాఖలో కూడా ఊరటగా ఉన్న సమయంలో సుప్రీం కోర్టు ఆదేశాలతో ఒక్క సారిగా పోలీస్‌శాఖ అప్పట్లో షాక్‌కు గురైయింది.అయితే అప్పట్లో మళ్లీ వాకపల్లి అత్యాచార సంఘటన తెరపైకి రావడంతో మళ్లీ మన్యంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చానీయంశంగా మారింది.అత్యాచారంకు పాల్పడిన పేర్లు బహిర్గతం చేయాలని అప్పట్లో తీవ్ర డిమాండ్ ఉండేది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ కేసు విచారణ ఎలా ఉంటుందో నంటూ ఆశక్తిగా అన్ని వర్గాల ప్రజలు చూస్తూ వచ్చారు.వాకపల్లి ఆదివాసీ బాధిత మహిళల్లో ఇద్దరు మహిళలు మృతి చెందారు.సుప్రీం కోర్టు ఆదేశాలతో వాకపల్లి బాధిత మహిళలకు ఏవిధంగా న్యాయం జరుగుతుంది.ఈ కేసులో గ్రేహౌండ్స్ పోలీసులపై ఏ చర్యలు ఉంటాయో నంటూ అన్ని వర్గాల ప్రజలు పోలీస్‌శాఖ యంత్రాంగం కూడా ఆసక్తిగా చూసింది.సుప్రీంకోర్టు తీర్పులో మాత్రం స్పష్టంగా వాకపల్లి సంఘటన లో ధర్యాప్తు అధికారిగా ఉన్న ఎం.శివానందరెడ్డి సరైన విచారణ నిర్వహించడంతో విఫలం అయ్యారని అప్పటి ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన అపెక్స్ కమిటీ పంపాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.అంతేకాకుండా ఈ కేసులో విచారణ అధికారులు సరిగ్గా విచారణ చేపట్టక పోవడంతో నిర్దోషులుగా విడుదల అయినందున బాధిత మహిళలు బ్రతికి ఉన్న ఎనిమిది మంది ఆదివాసీ మహిళలకు పిడబ్ల్యుఎస్ మరియు 26 పరిహారం కోసం అర్హులని తదనుగుణంగా జిల్లా న్యాయసేవలు,అధారిటీలను సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసుకు ఎనిమిది మందికి మరియు పిడబ్ల్యు 26 వరకూ నష్టపరిహారం మొత్తాన్ని తగిన విచారణ తర్వాత నిర్ణయించాలని సుప్రీంకోర్టు సూచించింది.

**వాకపల్లి మహిళలు నైతిక విజయం సాధించారు**
**జెఎసి జిల్లా కన్వీనర్ రామారావుదొర**

వాకపల్లి సంఘటనపై నేర విచారణ నిష్పక్షంగా జరిగిఉంటే దోషులకు శిక్షపడి ఉండేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టంగా పేర్కొన్నారని ఆదివాసీ ఐఖ్యపోరాట సమితి జిల్లా కన్వీనర్ రామారావు దొర ఆరోపించారు.ఆదివాసీ ఐక్యపోరాట సమితి వేధికగా మహిళలు పక్షాన నిలబడి పోరాటానికి మద్దతుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ జెఎసి ధన్యవాదాలు తెలిపింది.వాకపల్లి కేసులో సంఘటన సుధీర్ఘంగా సాగినా పైతిక విజయం సాధించామన్నారు.నేర విచారణ సరిగా జరగకపోవడం సాక్షాలను విద్వంసం చేయడంతో దోషులు తప్పించుకున్నారని ఆయన అన్నారు.వాకపల్లి కేసును సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేశామని సిబిఐ దర్యాప్తు జరిపి ఉంటే దోషులు శిక్ష పడేదన్నారు.అధికారులు ప్రభుత్వం తప్పిదాలు వలన ఈ సంఘటనలో బాధిత ఆదివాసీ మహిళలకు న్యాయం జరగలేదని రామారావుదొర ఆరోపించారు.వాకపల్లి బాధిత ఎనిమిది మంది మహిళలకు అలాఇగే మృతి చెందిన ఇద్దరు బాధిత మహిళా కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని జెఎసి తరుపున డిమాండ్ చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# డాక్టరేట్ పొందిన శీలంశెట్టి విశ్వేశ్వరరావుకు ఘన సత్కారం

గాజువాక, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



ఇటీవల సేవా రంగంలో డాక్టరేట్ పొందిన శీలంశెట్టి విశ్వేశ్వరరావును శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం ప్రతినిధులు బుధవారం షీలానగర్ అయ్యప్ప దేవాలయంలో శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురుస్వామి ఆదపాక వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా అయ్యప్ప సేవలో ఉన్న విశ్వేశ్వరరావుకు డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందని మరిన్ని అవార్డులు ఆయన అందుకొని నిండు నూరేళ్ల ఆయురారోగ్య అయిష్వైర్యాలతో తులతూగాలని కోరుకుంటున్నామన్నారు. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ డాక్టరేట్ రావడంతో తన పై మరిన్ని బాధ్యతలు పెరిగాయని అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రథమ లక్ష్యం : కలెక్టర్



హుకుంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రథమ లక్ష్యమని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం హుకుంపేట మండలం సూకూరు గ్రామ సచివాలయం వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని శాసనసభ్యులు చెట్టిపాల్గుణతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉన్నారని ఒక డాక్టర్ సచివాలయ పరిధిలో వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సచివాలయ పరిధిలో నెలకు రెండు పర్యాయాలు తప్పనిసరిగా వైద్య శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. బిపి షుగర్ ఇతర కమ్యూనికేబుల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రతిరోజు చెక్ చేసేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. గర్భిణులు బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అలాగే జిల్లాలో 34 అంబులెన్సులు అందుబాటు లో ఉన్నాయని అదే కాక చిన్నపిల్లలకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు నాటువైద్యం నాశ్రయించి ప్రాణ నష్టం తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వైద్యాధికారి టి.విశ్వేశ్వర నాయుడు, ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పిటిసి రేగమ్మత్య లింగం, సూపూరు సర్పంచ్ దనసాని సత్యవతి. హుకుంపేట సర్పంచ్ సమీట వెంకట పూర్ణిమ, 104 జిల్లా మేనేజర్ ఎస్.మురళి మరియు వైద్యాధికారి మోహన్ సాయి రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ధనలక్ష్మికి విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు వినతిపత్రం

మోతుగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



చింతూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమలకు విచ్చేసిన ఎమ్మెల్యే ధనలక్ష్మి బుధవారం పొల్లూరు గ్రామానికి వచ్చారు. ఎమ్మెల్యే ధనలక్ష్మిని సర్పంచ్ అకేటి సీత ఆధ్వర్యంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు సమస్య పై వినతిపత్రం ఇచ్చారు. ఆనాటి ప్రతిపక్ష నాయకుడు ఈనాటి ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పర్మినెంట్ చేస్తానన్నారు. లోయర్, ఉప్పర్ సీలేరు, డొంకరాయి నందు గత 20సం.లుగా పని చేస్తున్న 216 మంది కార్మికులను పర్మినెంట్ చెయ్యాలని కోరడం జరిగింది. ఈ విషయంపై ఎమ్మెల్యే ధనలక్ష్మి సానుకూలంగా స్పందించి. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పేపకాయల శ్రీను శివరామకృష్ణ మంచినీశెట్టి కృష్ణ కాంట్రాక్ట్ కార్మికులు కుమార్ కన్నబాబు అప్సర్ జబ్బార్ జోషఫ్ పాల్గొన్నారు.

## 10న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం



పీఎం పాలెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం (సిజిఆర్ఎఫ్) ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార నిమిత్తం ఈ నెల 10న ఉదయం 10.30ని.లు నుండి 1.30ని.లు వరుకు జోన్-3 డివిజన్ పరిధిలోని మధురవాడ సబ్ డివిజన్, గోపాలపట్నం సబ్ డివిజన్, పెందుర్తి సబ్ డివిజన్, ఆనందపురం సబ్ డివిజన్, భీమిలి సబ్ డివిజన్ పరిధిలోని గల వినియోగదారులు తమ సమస్యలు పరిష్కరించుకోవాల్సిందిగా కోరుతున్నామ న్నారు. ఈ సదస్సుకు చైర్‌పర్సన్, మెంబెర్స్, విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం (సిజిఆర్ఎఫ్) ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సు జోన్-3 డివిజన్ ఆఫీస్, మధురవాడ, ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ, విశాఖపట్నం నందు జరుపబడునని కావున విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశమును వినియోగించుకోవాలని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3 డివిజన్, మధురవాడ, విశాఖపట్నం తెలిపారు.

## గొరపల్లి గ్రామంలో కుటుంబ డాక్టర్ విధానం

పీఎం పాలెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం డా.వైఎస్సార్ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ (కుటుంబ డాక్టర్ విధానం) పెందుర్తి మండలం గొరపల్లి గ్రామం నందు స్థానిక ఎమ్మెల్యేగా అదీప్ రాజ్ వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల అధికారులు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కుటుంబ డాక్టర్ విధానం ద్వారా ఇంటింటికి వైద్యం పేదవారందరికి అందాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చిలకలూరిపేట నందు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ను ప్రారంభించారు. వారి యొక్క ఆదేశానుసారం ప్రజా ప్రతినిధులందరూ వారి వారి గ్రామములనందు ఈ కుటుంబ డాక్టర్ విధానం పూర్తి స్థాయిలో ప్రారంభించడం జరిగింది. ఈ మండలంలో ప్రతీ ఇంటింటికి వైద్యం అందుతుందని తెలియచేస్తున్నానన్నారు. గ్రామ ప్రజలందరూ కూడా ఈ వైఎస్సార్ క్లినిక్ నందు మంచానికే పరిమితమైనటు వంటి వ్యాధిగ్రస్తులను ఇంటి వద్దనే వైద్యం జరుగుచుందని తెలిపారు. తదుపరి గొరపల్లి గ్రామం నందు వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. డా.పూర్ణేంద్ర బాబు, డిఎల్‌టిఓ వారు మాట్లాడుతూ ఈ వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం నందు వైద్యం అందచేయడమే కాకుండా మధ్యాహ్నం నుండి డాక్టర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించుట, స్కూల్ సందర్శించి వైద్యం చేయుట, మంచానికే పరిమితమైనటువంటి వ్యాధిగ్రస్తులను ఇంటివద్దనే వైద్యం జరుగుచుందని, ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్స చేయించుకున్న వారందరికి సేవలు అందిస్తారని తెలియచేశారు. సర్పంచ్, స్థానిక జెడ్పీటీసీ, ఎంపీటీసీ ప్రజాప్రతినిధులు, జిల్లా, మండలఅధికారులు, ప్రోగ్రాం అధికారులు, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్



పాడేరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. పాడేరు ఎంపీపీ సోనారి రత్న కుమారి, వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ మినుముల సరస్వతి, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, మాజీ ఎంపీపీ సొనారి రమణమూర్తి, సర్పంచులు గబ్బాడ చిట్టిబాబు, వనుగు బసవన్న దొర, వంతాల రాంబాబు ఎంపీటీసీలు కుంతూరు నరసింహమూర్తి, సీనియర్ నాయకులు మినుముల కన్నాపాత్రుడు, సిరగం దసమూర్తి, లకే సత్యవతి పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

పాడేరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు బీజేపీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా గురువారం నిర్వహించారు. పార్టీ జెండా జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఏప్రిల్ 7వ తేది నుండి 16వ వరకు బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ 10రోజులు గ్రామంలో పర్యటించి బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు పూర్తి చేయాలని అదే విధంగా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్య, అర్హత ఉన్న వారికి పెన్షన్ అందక పోవటం, ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా కేంద్రం మంజూరు చేసిన గృహాలు ఇప్పటికి పూర్తి చేయకపోవటం తదితర ప్రజా సమస్యలు ఇంటి, ఇంటికి పర్యటన చేసి మా దృష్టిలో వచ్చిన సమస్యలు పరిష్కారం కొరకు మండల స్థాయి నుండి జిల్లా కేంద్రాల్లో దశలవారీగా ఆందోళన చేయుటకు నిర్ణయించామని రాజారావు తెలిపారు. అలాగే బోయవాల్మీకిలకు ఎస్టీ జాబితా చేర్చే విధంగా వైస్సార్సీపీ, టీడీపీ రెండు పార్టీలు కలిసి గిరిజనులకు చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతికుమారి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు తాంగుల సత్యవతి జిల్లా వైస్ ప్రెసిడెంట్ శరభ వేమనబాబు ఆరుకు, పాడేరు పార్టీ విస్తారక్ పవన్ పార్టీ సీనియర్ నాయకులు మెండ రమణ తదితరులు పాల్గొన్నారు.

### జగనన్న ప్రభుత్వంలోనే డ్వాక్రా మహిళల ముఖాల్లో చిరునవ్వులు

## రంపచోడవరం ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి



వి.ఆర్.పురం, ఏప్రిల్ 6,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వంలోనే డ్వాక్రా మహిళల మొఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని, గత టిడిపి ప్రభుత్వ హయాంలో డ్వాక్రా మహిళల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉండేదని, రంపచోడవరం ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. గురువారం రేఖపల్లి వెలుగు కార్యాలయం ఆవర్ణలో మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కారం శాంత అధ్యక్షతన జగనన్న ఆసరా పథకం మూడవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్య క్రమానికి డ్వాక్రా మహిళలు తరలి వచ్చారు. ఎంఎల్ఏ ధనలక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొని, 197 గ్రూపులకు గాను రూ.70 లక్షల 80 వేల చెక్కును డ్వాక్రా మహిళలకు అందించారు. డ్వాక్రా మహిళలతో కలిసి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. మూడు విడతలుగా 197 గ్రూపులకు గాను, ఇప్పటికి రూ.2కోట్ల 8 లక్షల డ్వాక్రా మహిళలకు అందించారు. ఈ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తుందన్నారు.

**ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ప్రజాభిమానాన్ని అడ్డుకోలేరు...**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై, వైఎస్ఆర్ పార్టీపై ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా, ప్రజాభిమానాన్ని మాత్రం ఎవరు దూరం చేయలేరని ఎంఎల్ఏ ధనలక్ష్మి అన్నారు. అంతకు ముందు ఆదివాసీ సంఘాలు నిరసన ఆ తరువాత జరిగిన జగనన్న చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మహిళల నుండి వచ్చిన స్పందన చూసి ఎంఎల్ఏ పై విధంగా స్పందించారు. ఎస్టి కమీషన్ సభ్యులు చిచ్చుడి మురళి, ఎస్ సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, ఎస్‌సి, ఎస్‌టి డివిజన్ మానిటరింగ్ సభ్యులు చిక్కాల బాలు, వెలుగు ఎపిఎం కిశోర్, వైసిపి నాయకులు బొడ్డు సత్యనారాయణ, మాదిరెడ్డి సత్తిబాబు, రేవు బాలరాజు, ముత్యాల మురళి, ముత్యాల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చాపరాతిపాలెం హత్య కేసు నిందితుడు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు



చింతపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

జీకే వీధి మండలం పెదవలస పంచాయితీ చాపరాతిపాలెం గ్రామంలో ఈ నెల 3న చోటు చేసుకున్న హత్య కేసును జికే వీధి పోలీసులు రెండు రోజులలోనే ఛేదించారు. గురువారం చింతపల్లి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో స్థానిక అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చాపరాతిపాలెం హత్య కేసు వివరాలను ఆయన వెల్లడించారు. అదనపు ఎస్పీ అందించిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హమీర్పూర్ జిల్లా కు చెందిన మేస్త్రి రామ్ భరత్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ లో ఎయిర్‌టెల్ టవర్ల నిర్మాణ కొరకు ఈ ఏడాది ఫిబ్రవరిలో 11 మందితో కూడిన బృందం మన్య ప్రాంతానికి రావడం జరిగిందన్నారు. టవర్ల నిర్మాణ పనుల్లో భాగంగా ముందుగా కొయ్యూరు మండలం చింతవానిపాలెం, బాలరేవుల వద్ద పనులు ముగించుకొని గత నెల 26న జీకే వీధి మండలం పెదవలస పంచాయితీ చాపరాతిపాలెం చేరుకున్నారన్నారు. ఈ బృందంలోని జలోఖర్ గ్రామానికి చెందిన రూపేష్ కుమార్ (19), ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, హమీర్పూర్ జిల్లా హరేత గ్రామానికి చెందిన సంతోష్ కుమార్‌ల మధ్య రూ.2వేల నగదు కోసం తగవులు పడుతున్నారని, ఈ క్రమంలో రూ.2వేలు తీశాను అని అనుమానిస్తూ, అవమానిస్తున్నాడన్న కోపంతో రూపేష్ కుమార్, సంతోష్ కుమార్‌పై కక్ష పెంచుకుని ఈ నెల 3న రాత్రి రెండు గంటల సమయంలో రూపేష్ కుమార్ వరుసకు అన్న అయిన సంతోష్ కుమార్‌ను గొడ్డలితో అతికిరాతకంగా హతమార్చిన సంఘటన పాఠకులకు తెలిసిందే అన్నారు. ఈ కేసును సీరియస్‌గా పరిగణించిన అల్లూరి జిల్లా ఎస్పీ సతీస్ కుమార్ అదేశాల మేరకు జీకే విధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, జి.కె.వీధి సబ్ ఇన్‌స్పెక్టర్ కే.అప్పలసూరిలు కేసును సవాలుగా తీసుకుని ముమ్మరంగా దర్యాప్తు చేసి పెదవలస చాపరాతిపాలెం గ్రామాల మధ్య హనుమాన్ జంక్షన్ వద్ద ఏపీఎస్పీ పార్టీతో కలిసి ముద్దాయి రూపేష్ కుమార్‌ని చాకచక్యంగా అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం చింతపల్లి కోర్టుకు తరలిస్తున్నామని అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి సీఐ అశోక్ కుమార్, ఎస్సై అప్పలసూరి పాల్గొన్నారు.

## జగనన్న మా భవిష్యత్తు గోడ పత్రికలు ఆవిష్కరణ

### పాల్గొన్న జడ్‌పిటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ పుష్పలత

చింతపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



వైకాపా అధినేత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న మా భవిష్యత్తు జగనన్న మా నమ్మకం అనే కార్యక్రమం గోడ పత్రకలు స్థానిక సర్పంచ్ దురియా పుష్పలతతో కలసి జడ్పిటిసి పోతురాజు బాలయ్య మన్యం ఆరాధ్య దైవం గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన మైనార్టీ వరదలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏ విధంగా లబ్ధిదారులకు చేరుతున్నాయో తెలుసుకునేందుకు జగనన్న మా భవిష్యత్తు జగనన్న మా నమ్మకం కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి తెలుసుకొనేందుకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. కార్యకర్త నుంచి ఎంపీటీసీలు వరకు ప్రతి ఒక్కరు ప్రతి గ్రామంలో పర్యటించి జగనన్న భవిష్యత్తు జగనన్న నమ్మకం ముఖ్య ఉద్దేశం ప్రజలకు వివరించాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ప్రభంజనం కనిపించేలా కార్యకర్తల కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే వైకాపా ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు అందిపుచ్చుకొని వినియోగించుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు చెస్తున్న అసత్యప్రచారాలను తిప్పి కొట్టాలని ఎంపీటీసీలు, సర్పంచ్ లు పార్టీ కార్యకర్తలుకు, ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఉప సర్పంచ్ షేక్ నూరు సాహెబ్, మండల కన్వీనర్ కురసా తిరుపతి, సోషల్ మీడియా కో కన్వీనర్ జల్లి రవి, వైసిపి నాయకులు కే లోవ తదితరులు పాల్గొన్నారు.

### మావోయిస్టులరా.. గిరిజనుల గొంతుకై పనిచేసి

## మన్యప్రాంత అభివృద్ధికి పనిచెయ్యండి : ఎఎస్‌పి ప్రతాప్ శివకిశోర్



చింతపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మావోయిస్టులు ఏజెన్సీ వ్యాప్తంగా వివిధ నెపాలతో గిరిజనులను హత మార్చడంతో వీధిన పడిన కుటుంబాలను ఎవరు ఆదుకుంటారని చింతపల్లి ఏఎస్‌పి ప్రతాప్ శివకిషోర్ అన్నారు. 2019లో మండలంలోని వీరవరం గ్రామానికి చెందిన గెమ్మెలి భాస్కరరావును నిషేధిత మావోయిస్టులు హతమార్చారు. దీంతో వారి కుటుంబాలు దిక్కు తోచని స్థితిలో వ్యవసాయ భూముల్ని, ఇతర ఆస్తుల్ని విడిచి పెట్టి కట్టుబట్టలతో చింతపల్లిలో తల దాచుకున్నారు. అప్పటినుండి అడపా దడపా పోలీసులు ఆ కుటుంబాలను ఆదుకుంటూ వస్తున్నారు. తాజాగా బుధవారం రాత్రి భాస్కరరావు భార్య అయిన రంభో అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా హాజరైన ఏఎస్‌పి ప్రతాప్ శివకిషోర్ రంబో మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి పోలీస్ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ వ్యాప్తంగా సుమారు 34 మంది గిరిజనులను వివిధ నెపాలతో మావోయిస్టులు హతమార్చారన్నారు. ప్రస్తుతం వారి కుటుంబాలు ఆయా గ్రామాలు వదిలి పెట్టి ఇతర ప్రాంతాల్లో తలదాచుకుంటున్నారన్నారు. ధైర్యం చేసి గ్రామానికి వెళ్లిన ఇద్దరు అమాయక గిరిజనులను సైతం మావోయిస్టులు మట్టుపెట్టారని ఆయన గుర్తు చేశారు. అమాయక గిరిజనులను చంపడంతో వారి కుటుంబ సభ్యుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. గంజాయి నిర్మూలన వంటి కార్యక్రమంలో తమ శాఖ మార్పు కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. మావోయిస్టుల చేతిలో హతమైన బాధిత కుటుంబాలకు మావోయిస్టులు ఏ విధమైన సహాయం చేయలేదన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి గిరిజనుల గొంతుకగా పనిచేసే మన్యప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి సిఐ ఆశోక్ కుమార్, ఎస్ఐ అప్పలసూరి, అన్నవరం ఎస్ఐ సాయికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొల్లాయిడ్స్‌పై అతిథి ఉపన్యాసం

అరకులోయ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాడేరు డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు పి. విజయలక్ష్మి విచ్చేసి కొల్లాయిడ్స్ అనే అంశంపై అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఇటువంటి ఉపన్యాసాల వలన విద్యార్థులకు ఉపయోగం చేకూరుతుందని డిగ్రీ కళాశాల అరకువేలి రసాయనశాస్త్ర అధ్యాపకురాలు ఎం.అనితకుమారి తెలిపారు.

## నువ్వే మా నమ్మకం జగనన్న.. ప్రతి ఇంటికి ప్రచారం...



### మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర నాయుడు

గొలుగొండ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ప్రతీ ఒక్కరికీ వివరిస్తూ నువ్వే మా నమ్మకం కార్యక్రమం విజయవంతం చేయాలని నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర నాయుడు అన్నారు. ఈనెల ఏడో తారీఖు నుంచి మొదలయ్యే నీవే మా నమ్మకం జగనన్న కార్యక్రమంపై కొంగ సింగి, ఏఎల్ పురం ఒకటి, రెండు పరిధిలో ఉన్న గృహ సారథులు గ్రామ వాలంటీర్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం పనితీరును ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. అర్హత ఒకటే కొలమానంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఈ విషయం ఆయా లబ్ధిదారులకు వారి కుటుంబాలకు తెలిసేలా గృహ సారథులు, గ్రామ వాలంటీర్లు సంయుక్తంగా పాటుపడాలన్నారు. అలాగే ప్రస్తుతం రాజకీయ పరిణామాలు దృశ్య మరొక్కసారి జగనన్న వస్తే సంక్షేమం కొనసాగుతుందని తెలపాలన్నారు. గత ప్రభుత్వం లాగా జన్మభూమి కమిటీలు కావాలో, జగనన్న కావాలో తేల్చుకోవాలని ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ఎంపీపీ గజ్జల మణికుమారి, జెడ్‌పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, జిల్లా వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచన సుజాత, సచివాలయ కన్వీనర్ కొరుప్రోలు పాణి శాంతారాం, ఎంపిటిసి చింతల బుల్లి ప్రసాద్, పత్తి రమణ, ముఖ్య నాయకులు గృహ సారధులు గ్రామ వాలంటీర్లు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## టేకు అమ్మకాల ద్వారా అధిక ఆదాయం

గొలుగొండ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



నర్సీపట్నం డివిజన్ పరిధిలో టేకు అమ్మకాల ద్వారా అధిక ఆదాయం వస్తుంది సిసిఎఫ్ ఎస్ శ్రీకాంత్ నాథ్ రెడ్డి అన్నారు. గొలుగొండ కలప డిపో టేకు వేలం పాటలో పాల్గొని వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యధిక ధర పలుకుతున్న టేకు కొనేందుకు వ్యాపారులు, వినియోగదారులు పోటీ పడుతున్నారని అన్నారు. ప్రతి నెల 6,19తేదీల్లో టేకు వేలం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రేడ్ల వారీగా వేలం పాట జరుపుతున్నామని అన్నారు. గురువారం నిర్వహించిన వేలం పాటలు నాలుగు లాట్లు అమ్మకం ద్వారా రూ.11 లక్షలు 39 వేల ఆదాయం వచ్చిందన్నారు. వెదురు సేకరణ చేపట్టినట్టు తెలిపారు. కొద్ది కొద్దిగా సేకరించిన వెదురు డిపోకు తరలిస్తున్నామని అన్నారు. డిపో ఫారెస్ట్ సుబ్బారావు పాల్గొన్నారు.

## రహదారి విభాగిని మధ్యలో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు

యలమంచిలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో వైఎస్సార్ విగ్రహం దగ్గర నుండి రైల్వే స్టేషన్ వరకు రహదారి విభాగిని మధ్యలో మొక్కలు నాటేందుకు మున్సిపాలిటీ అధికారులు సిద్ధమయ్యారు. ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ దగ్గర నుండి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు విభాగం మధ్యలో అందమైన మొక్కలు నాటి రోడ్డు ఇటువైపులా ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసేందుకు మొక్కలు నాటుతున్నామని అధికారులు తెలిపారు. గతంలో మొక్కలు నాటారు. కానీ అవి బాగా పెరిగి పెద్దవడంతో రోడ్డుకి ఇరువైపులా ప్రయాణించే వారికి ఇబ్బందికరంగా ఉండడంతో వాటిని తొలగించి వాటి ప్రదేశంలో మొక్కలు నాటేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు దొర జన్మదిన వేడుకలు



యలమంచిలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ ఎర్రయ్య దొర జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి ఎంపీపీ గోవింద్ ఆధ్వర్యంలో ఈ జన్మదినం వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఏటికొప్పాక సచివాలయంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రారంభం

యలమంచిలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



యలమంచిలి మండలం మేజర్ పంచాయితీ అయినా ఏటికొప్పాక సచివాలయంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ వింగ్ జోనల్ ఇన్‌చార్జ్ యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బోదుపు గోవింద్ మాట్లాడుతూ వైద్యం కోసం పేదలు ఇబ్బంది పడకుండా వారికి ఇంటి వద్ద మెరుగైన వైద్యం అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని దీని ద్వారా ప్రతి గ్రామంలోని ఒక మొబైల్ అనునిత్యం పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, జడ్పిటిసి సంధ్యారాణి రామ్ సర్పంచ్ ఎంపీటీసీ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి



యలమంచిలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

యమంచిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఆర్టీసీ యాజమాన్యం టెండర్ల ద్వారా గతంలో కొంతమందిని వాణిజ్య సముదాయాలు నిర్మించుకునేందుకు అనుమతులు ఇచ్చారు కానీ మున్సిపాలిటీ అధికారులు తమకు తెలియకుండా అనుమతులు మంజూరు చేశారంటూ వాటిని నిలిపివేశారు. గత కొన్నాళ్లుగా కట్టడాలు మధ్యలోనే ఆగిపోవడంతో టెండర్లు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మున్సిపల్ అధికారులు గురువారం వాణిజ్య సముదాయాలు నిర్మించే స్థలాలను పరిశీలించి రోడ్డుకు ఇబ్బంది లేకుండా తదుపరి కార్యాచరణ సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు త్వరలోనే ఆర్టీసీ అధికారులను పిలిపించి ఒక నిర్ణయానికి వస్తామని తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, కమిషనర్ కృష్ణవేణి, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త, డిఈ వీరయ్య పట్టణ వైసిపి అధ్యక్షులు దొర, మున్సిపల్ కో-ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ టిడ్కో చైర్మన్‌కు మున్సిపల్ వైస్‌చైర్మన్ వినతి

యలమంచిలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న టిడ్కో గృహాలను పరిశీలించడానికి వచ్చిన ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమారును మున్సిపల్ వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త కలిశారు. ఈ సందర్భంగా ఏపీ టిడ్కో చైర్మన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో 274 మంది సుమారు రూ.59 లక్షలు 21వేలను గృహ సముదాయాలకు చెల్లించారని కానీ వారికి గృహాలు దక్కలేదని వారు నిరుపేదలని వారి చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇప్పించవలసిందిగా టిడ్కో చైర్మన్‌ని కోరారు. ప్రస్తుతం వారి చెల్లించి ఆరు సంవత్సరాలు అయిందని వారు రోజు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని వారికి సహాయం చేయాలని కోరారు. దీనిపై చైర్మన్ స్పందిస్తూ ప్రస్తుతం విశాఖపట్నం, విజయవాడ కొన్ని ప్రాంతాలలో మంజూరు కాని వారికి చెల్లించిన నగదు మొత్తాన్ని తిరిగి ఇచ్చేఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే వీరికి కూడా తిరిగి చెల్లించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి కౌన్సిలర్ డాక్టర్ త్రినాథ్ పాల్గొన్నారు.

## టిడ్కో గృహ సముదాయాన్ని పరిశీలించిన ఏపీ టిడ్కో చైర్మన్



యలమంచిలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న టిడ్కో గృహ సముదాయాన్ని గురువారం ఏపీ టిడ్కో చైర్మన్ ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు గృహాలను అందజేస్తామని తెలిపారు. టిడ్కో గృహాల నిర్మిస్తున్న ప్రాంతంలోనే సమావేశం ఏర్పాటు చేసి జిల్లా మంత్రులు జిల్లా ఇన్‌చార్జి మంత్రి చేతుల మీదులుగా గృహాలను లబ్ధిదారులకు అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించి చిన్న చిన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు నరసింహమూర్తి, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి డిఈ వీరయ్య హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నర్సీపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి శ్రీశ్రీశ్రీ మరిడి మహాలక్ష్మీ అమ్మవారి జాతర మహోత్సవంను పురస్కరించుకొని గురువారం పెదబొడ్డేపల్లిలో జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదే విధంగా జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు అనాధలకు భోజనాలు, నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నిత్యం జనసేన పార్టీ తరపున పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ఈ రోజు పండుగ సందర్భంగా వచ్చే భక్తులకు మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను అందజేశామని, నాదెండ్ల మనోహర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అనాధలకు భోజనాలు, పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేశామన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. నాయకులు గూడెపు తాతబాబు మాట్లాడుతూ నాదెండ్ల మనోహర్ జన్మదినం, మరిడి మహాలక్ష్మీ అమ్మవారి పండుగ సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. జనసేన నాయకులు కర్రి శ్రీను, మాకిరెడ్డి వెంకటరమణ జనసైనికులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం




నర్సీపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త


భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం సీనియర్ నాయకులు కాళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం కెఎన్ఆర్ మీడియా పాయింట్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచంలో సిద్ధాంత పరంగా, నిస్వార్ధ కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ బిజెపి పార్టీ అన్నారు. ఎందరో మహానుభావులు ఈ పార్టీకోసం నిరంతరం శ్రమించి రెండు ఎంపిల నుండి పార్లమెంట్, ఉభయ సభల్లో 300 పైచిలుకు ఎంపీలు ఉన్నారన్నారు. బిజెపి పార్టీ స్థాపించిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, దీన దయాల్ పాధ్యాయ వంటి మహానుభావులు నిస్వార్ధంగా సేవ చేశారని, వారి అడుగుజాడల్లో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి, లాలకృష్ణ, అద్వానీ, ప్రధాని మోడీ వంటి చాలా మంది నేతలు దేశానికి ఆదర్శంగా నిలిచి సేవ చేస్తున్నారని తెలియజేశారు. దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిందాడ నూకేశ్వరరావు, రాకేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కూనవరంలో పీహెచ్సీని ప్రారంభించిన ఎమ్మెల్యే

కూనవరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



కూనవరంలో నూతనంగా ఏర్పాటైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పూర్తి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అలాగే నూతన భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా సీఎం జగన్ ఇక్కడ పిహెచ్‌సిని మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ పుల్లయ్య, చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి, ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పిటిసి గుజ్జా విజయ, ఎంపీటీసీ అనంతలక్ష్మి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు ఆవుల మరియాదాస్, ఎస్టి కార్పోరేషన్ డైరెక్టర్ బిచ్చుడి మురళి, మేరీ కార్పొరేషన్ డైరెక్టర్ దీకొండ గంగాధరరావు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

చోడవరం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చోడవరం మండలంలో పార్టీ ఆఫీస్ కోపరేటివ్ కాలనీలో, కొత్తూరు జంక్షన్ వద్ద జండా ఆవిష్కరణ జరిగింది.. భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమంలో అసెంబ్లీ సమన్వయకర్త కందర్ప రమణమూర్తి మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి పరిపాలన సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ సబ్ కా ప్రయాస్.. సబ్ కా విశ్వాస్ ద్వారా అభివృద్ధి పాలాలు దేశంలో ఉన్న చిట్ట చివరి పౌరుడికి కూడా అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కర్‌రావు, సీనియర్ నాయకులు శర్మ, అమర్, వరప్రసాద్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
శుక్రవారం, 07 ఏప్రిల్ 2023

# నిరుపేదల ఆపద్భాందవుడు జగనన్న

### – ఎమ్మెల్సీ రఘురాజు



**శృంగవరపుకోట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** నిరుపేదల ఆపద్భాందవుడు ముఖ్య మంత్రి జగనన్నేనని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. గురువారం రాష్ట్రంలోని పల్నాడు జిల్లాలో "ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్" పథకం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో భాగంగా మండలంలోని సంతగొడ్డ్మ పేట గ్రామంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు "ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్"పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈపథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులు ఇంటివద్దకే వచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, విలేజ్ క్లీనిక్‌లో 24 గంటల పాటు వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని క్లినిక్ పరిధిలో రెండువేల మందికి వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. మండలానికి నలుగురు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. ఒకవేళ మంచానికి పరిమితమైన రోగులపై ప్రత్యేక దృష్టి సారించి వారి ఇంటివద్దకే వైద్యులు వెళ్లి చికిత్సలు అందిస్తారని తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లో నున్న అంగన్వాడీ, పాఠశాలలను సందర్శించి పిల్లల ఆరోగ్యంపై కూడా వైద్యులు పరిశీలన చేసి అవసరమైతే వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. అలాగే గ్రామ కార్యదర్శితో కలిసి వైద్యులు గ్రామంలో పారిశుద్యంపై పర్యవేక్షణ చేస్తారన్నారు. ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను మరింత చేరువ చేసి ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్‌ఎంపీపీ సుధారాజు, సర్పంచ్ కళావతి, వార్డుమెంబర్లు, వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భూహక్కు భూ రక్ష పథకాన్ని వినియోగించుకోండి : తహశీల్దార్



**తెర్లాం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ డోల రాజేశ్వర రావు కోరారు. మండల పరిధిలోని సతివాడ గ్రామంలో గురువారం ఆయన జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా సతివాడ గ్రామ రెవెన్యూ గ్రామ పరిధిలో జరుగుతున్నటువంటి గ్రౌండ్ ట్రూతింగ్ పనులను గ్రామంలో గ్రామసభ పెట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే టీములకు తప్పకుండా రైతుల సమక్షంలోనే వారి వారి పొలాలను కొలతలు తీసుకోవాలని, అప్పగించిన పనిని ప్రభుత్వ నిబంధన మేరకు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రైతు కూడ తమ పొలాల దగ్గరకు సర్వే టీమ్ వచ్చినప్పుడు వారి ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ తీసుకునప్పుడు సర్వే టీమ్‌కు అందచేసి సహకరించాల్సిందిగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సదరు గ్రామ సర్పంచ్ వల్ల జానకిరామ్ ప్రసాద్, మండల సర్వేయర్ ఎం.వెంకటరమణ, గ్రామ రెవెన్యూ అధికారి డి.రాము, సర్వే సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

### జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై

# దిశా నిర్ధేశం చేసిన ఎమ్మెల్యే శంబంగి



**రామభద్రపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** జగనన్నే మా భవిష్యత్ ప్రచార కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు,గృహసారధులు స్థానిక నాయకులంతా చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పిలుపునిచ్చారు. బొబ్బిలి నియోజకవర్గం రామభద్రపురం మండల పార్టీ కార్యాలయంలో గురువారం మండల జెసిఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు,స్థానిక నాయకులతో ఆయన సమావేశమయ్యారు.7వ తేదీ నుండి 20వ తేదీ వరకు చేపడుతున్న జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమంపై వైఎస్ఆర్‌సీపీ నేతలకు, పార్టీ శ్రేణులకు, సచివాలయ కన్వీనర్లకు, గృహసారధులకు దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం కన్వీనర్లు గృహసారథులు,వాలంటీర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి 15 నుంచి 20 నిమిషాల పాటు కేటాయించి వారితో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ఏప్రిల్ 7వ తేదీన ప్రతి సచివాలయ పరిధిలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, స్థానిక నాయకులు కలిసి జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. జగనన్నే మాభవిష్యత్తు ప్రచార సామాగ్రిని సచివాలయ కన్వీనర్లకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, మండల జెసిఎస్ కన్వీనర్ చింతల సింహాచలం, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, పిఎసిఎస్ అధ్యక్షుడు కిర్ల చంద్రశేఖర్, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

# ఫ్యామిలీ ఆరోగ్య వాహనాన్ని ప్రారంభించిన ఎంపీపీ



**దత్తిరాజేరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకే ఫ్యామిలీ డాక్టర్ నియమించారని ఎంపీపీ సింహాద్రప్పలనాయుడు జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. మండలంలోని కె.కొత్తవలస పీహెచ్‌సి పరిధిలో గల మరడాం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ వాహనాన్ని ఎంపీపీ గురువారం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. పెదమానాపురం ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలను జడ్పీటీసీ రాజేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాలింతరాల్లో ఆరోగ్య సమస్యలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆనంద్, సతీష్, సంతోష్, రూప, స్రవంతి, హెల్త్ ఎడ్యుకేటర్ డి.వి.గిరిబాబు. వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్ నాయుడు, మంత్రి అప్పలనాయుడు సర్పంచ్ పోతల రామలక్ష్మి, గొటివాడ దాసు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడు అరెస్టు



**సాలూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** సాలూరు మండలం చంద్రప్పవలస గ్రామంలో నివాసముంటున్న అమ్మాయిని ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడుని అరెస్ట్ చేసామని రూరల్ సిఐ ధనుంజయ రావు స్థానిక విలేకరులు తెలిపారు. గురువారం ఆయన తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రప్పవలస గ్రామంలో నివాసముంటున్న ఇలా పైడిరాజు అనే యువకుడు అదే గ్రామానికి చెందిన అమ్మాయిని మూడేళ్లుగా ప్రేమించి ఇప్పుడు పెళ్లి చేసుకోనని అమ్మాయిని మోసం చేయడంతో రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు. ఆ యువకుడుపై యూఎస్ 376, 417, 420 కేసు నమోదు చేసి ప్రాథమిక విచారణ అనంతరం ఇలా పైడిరాజును అరెస్ట్ చేసామని, రిమాండ్‌కు తరలిస్తున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో రూరల్ ప్రయోగమూర్తి పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావదినోత్సవ వేడుకలు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ఒక్కటే ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలదని బిజెపి నియోజక వర్గ నాయకుడు బూర్లె శ్రీధర్ అన్నారు. శ్రీధర్ ఆద్వర్యంలో గురువారం నెల్లిమర్లలో 43వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా బైక్ ర్యాలీ జరిగింది. నెల్లిమర్లలోని పార్టీ కార్యాలయం వద్ద శ్రీధర్ పార్టీ జెండాను ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతోనే దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని దేశ ప్రజలు విశ్వసించారని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వేరాళ్లు ఏర్పాటు తీరుపై ఆర్డీఓ తనిఖీ



**మక్కువ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండలంలో సర్వే రాళ్ళు ఏర్పాటు చేస్తున్నామని ఆర్డీవో కె.హేమలత అన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వేరాళ్ళు ఏర్పాటు చేయడంలో భాగంగా ఎస్.ఆర్ పురంలో ఆర్డీవో హేమలత పాల్గొన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో మే 15 నాటికి సర్వే రాళ్ళు ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఆమె తెలియజేశారు. పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ సకాలంలో సర్వే రాళ్ల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎ.సూర్యనారాయణ, రీసర్వే డీటీ హేమలత పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వ అండ

### – రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ

### – ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రారంభించిన మంత్రి

**విజయనగరం, ఏప్రిల్6 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇంటివద్దకే వైద్య సేవలను అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మండలంలోని ద్వారపూడి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం లాంచనంగా ప్రారంభించారు. దీనిలో భాగంగా 104 సంచార వైద్యశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం రాష్ట్రంలో ఒక విప్లవాత్మక కార్యక్రమంగా అభివర్ణించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా, పేదల ఇంటివద్దకే వైద్య సేవలను అందించడం ఒక వినూత్న ప్రక్రియగా పేర్కొన్నారు.

ప్రజల బాగోగులను పట్టించుకొనే ప్రభుత్వమే పదికాలాలు నిలిచి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని 66 పిహెచ్‌సిల్లోనూ ఇద్దరు వైద్యులను నియమించామని, ఒక డాక్టర్ ఆసుపత్రిలో ఉంటే, మరో డాక్టర్ 104 వాహనంలో గ్రామాలకు వెళ్లి వైద్యం అందిస్తారని చెప్పారు. గొప్ప సదుద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తల్లితండ్రులు కూడా అప్పుడప్పుడూ పాఠశాలలకు వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఫ్యామిలీ డాక్టర్ విధానానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. ఇలాంటి గొప్ప విధానం దేశంలో ఎక్కడా లేదని చెప్పారు. దీనివల్ల ప్రజలకు ఆరోగ్య సేవలు అందడంతో పాటు, ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. ఇప్పటికే ఇంటింటికీ పింఛన్, రేషన్ పంపిణీ చేస్తున్నామని, తాజాగా ఇంటింటికీ వైద్య సేవలకు శ్రీకారం చుట్టామన్నారు. అవినీతి, లంచగొండితనం లేని ప్రభుత్వం తమదని పేర్కొన్నారు.

ఈనెల 13 నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారని, సంక్షేమ పథకాలు అందని లబ్దిదారులు నేరుగా ముఖ్యమంత్రికే ఫోన్ చేసి చెప్పుకోవచ్చని సూచించారు. కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్యుల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, ఆర్ఎంపిల దగ్గరకు వెళ్లవద్దని సూచించారు. కొందరు ఆర్ఎంపిల దగ్గరకు వెళ్లి, రోగం ముదిరిపోయాక ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం పోషకాహారాన్ని



పంపిణీ చేస్తోందని, దానిని వినియోగించుకొని రక్తహీనత నుంచి బయటపడాలని కోరారు. రక్తం పెరగాలంటే చింతపండు వాడకాన్ని, జంక్ ఫుడ్స్‌ను తగ్గించాలని, చిరుధాన్యాల వాడకాన్ని పెంచాలని సూచించారు. ఆడపిల్లలను కూడా కనీసం డిగ్రీవరకు చదివించాలని కోరారు. యుక్త వయసు యువతీ యువకులపై దృష్టిపెట్టి, వారి నడవడికను నిరంతరం గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎస్.వి.రమణకుమారి, జెడ్‌పి సిఇఓ ఎం.అశోక్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి అరుణకుమారి, ఎంపిపి మామిడి అప్పల నాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథ్, ఎంపిడిఓ గంటా వెంకటరావు, తాశీల్దార్ సి.హెచ్.బంగార్రాజు, ఎంఈఓ రాజు, నడిపేన శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి అమర్‌నాథ్‌ని బర్తరఫ్ చేయాలి



**విజయనగరంటౌన్, ఏప్రిల్6 (ప్రభాత వార్త) :** అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఐ.టి.శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్‌ని తక్షణం మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని జనసేన నాయకుడు గురాన అయ్యలు డిమాండ్ చేశారు. అమాయక విద్యార్ధుల మీద తన ప్రతాపాన్ని చూపేందుకు మంత్రి అధికారాన్ని దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. తాను వెళ్తున్న సమయంలో పవన్ కల్యాణ్‌కి మద్దతుగా విద్యార్ధులు నినాదాలు చేస్తుంటే సహించలేక ఇటువంటి దాడులకి పాల్పడేటట్లు ప్రేరేపిస్తారా అని ప్రశ్నించారు. విజయనగరంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడి కోసం ఎవరూ మాట్లాడకూడదని కొత్త చట్టం ఏమైనా అమరనాథ్ చేశారా అని ప్రశ్నించారు. ఎస్ఐ దివాకర్‌ని పంపి కళాశాలలో ఉన్న విద్యార్ధులను బయటికి తీసుకుని వచ్చి, వారిని కొట్టిస్తారా అని నిలదీశారు. ఇది చట్టపరమైన చర్యేనా అని ప్రశ్నించారు. ఇటువంటి దౌర్జన్యకర సంఘటనలకి పాల్పడడం వలన ప్రభుత్వానికే అప్రతిష్టని అన్నారు. ఐ.టి.శాఖామంత్రిగా ఆయన విధులు ఏమిటో తెలియని వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పశ్చాత్తపపడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడే వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. సభ్యతా సంస్కారం లేకుండా అధికారాన్ని చేతులోకి తీసుకుని విద్యార్ధుల మీద ప్రతాపం చూపడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఇటువంటి పోకడలకు స్వస్తి చెప్పకపోతే ప్రజాఛీత్కారాన్ని చవిచూడక తప్పదని హెచ్చరించారు.

**మంత్రి ఆదిమూలపు సురేష్ నోరు అదుపులో పెట్టుకో :**

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మంత్రి ఆదిమూలపు సురేష్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని గురాన అయ్యలు అన్నారు. జగన్మోహన్‌రెడ్డి దగ్గర మెప్పుకోసం కొందరు మంత్రులు జనసేనానిపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కులు గురించి ప్రశ్నించకుండా, ఢిల్లీలో కేంద్ర పెద్దల కాళ్లు మొక్కుతూ, వ్యబిచార రాజకీయాలు చేస్తున్న వైకాపా పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు జనసేనానిపై ఆరోపణలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. పవన్ కల్యాణ్ సొంతంగా పార్టీ పెట్టుకున్నారని, ఆయన ఎవరితో పొత్తులు పెట్టుకోవాలో తమ పార్టీ సొంత వ్యవహారమన్నారు. తమ పార్టీ పొత్తుల గురించి, పోటీ చేసే స్థానాలు గురించి వైకాపా నాయకులకు ఏం సంబంధమని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డిలా ఎవరో పెట్టిన పార్టీని తాము లాక్కోలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వైకాపా మంత్రులు, ప్రజాప్రతినిధులు చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. జనసేనపై విమర్శలు కొనసాగిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ఏపీవో



**గజపతినగరం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ఉపాధి పనులను గజపతినగరం ఏపీవో పరిశీలించారు. గజపతినగరం మండలంలోని చిట్టాయవలస గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపీఓ సి.హెచ్.రామారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పనిచేసే ప్రదేశంలో టెంట్లు, ప్రథమ చికిత్స బాక్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీరు అందుబాటులో ఉంచినట్లు గుర్తించారు. వేతనదారులు తమకు గిట్టుబాటు కూలి లభించే విధంగా పనులు చేసుకోవాలని సూచనలు చేశారు.

# ఇంటి ముందుకే వైఎస్సార్ వైద్యం : ఎంపిపి



**కొత్తవలస ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండలంలో వియ్యంపేట పరిధిలో డా.వైఎస్సార్ ఫ్యామిలీ ప్రోగ్రాంను ప్రారంభించిన ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వియ్యంపేటలో వైద్యధికారులు డాక్టర్ గోపాలకృష్ణ, డాక్టర్ సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రోగ్రామ్‌ని మండలపరిషత్ అధ్యక్షురాలు నీలంశెట్టి గోపమ్మ కొత్త వాహనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలకి,ఇంటి ముందుకే వైద్యం అందాలనే ముందుచూపుతో ఈ కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వియ్యంపేట, బలిఘట్టంలో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నెలలో ప్రతీ గ్రామానికి ఒకసారి నిర్ణీత తేదీలలో 104 వాహనాలు వచ్చి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. నెలకు సరిపడా బీపీ, షుగర్, థైరాయిడ్, పక్షవాతం, గుండె జబ్బులకి మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ తిరుపతిరావు, వియ్యంపేట సర్పంచ్ పులి బంటి రాము, దేవాడ సర్పంచ్ గంతకూర జయకుమారి, పీహెచ్‌సి సూపర్‌వైజర్స్ పద్మావతి, రాము, ఆప్తాలమిక్ అధికారి ఈశ్వరరావు, ఫార్మసిస్ట్ ఆశ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్స్ సత్యారావు, ఈశ్వరావు, ఏంఎల్‌హెచ్‌పీలు,ఏఎన్‌లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన సైనికుడు అలుముకున్న విషాదం





**గరివిడి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** దేశసేవలో తరిస్తూ నేలకొరిగిన ఆ సైనికుని మృతితో కన్నవారు కన్నీరు మున్నీరయ్యారు. కన్న నేలతల్లి కన్నీటి పర్యంతమైంది. ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పుట్టెడు దు:ఖంలో తల్లిదండ్రులు తల్లడిల్లిపోతూ చెట్టంత కొడుకుని పోగొట్టుకుని గుండెలవిశేలా విలపిస్తున్నారు. చీపురుపల్లి మండలం పర్ల గ్రామానికి చెందిన చందక గోవింద ఇండియన్ నేవీలో ఉద్యోగం చేస్తూ కోల్‌కతాలో విధి నిర్వహణలో భాగంగా ప్యారాచ్యూట్ విన్యాసాల్లో అసువులు బాశారు. ఎత్తైయిన విమానం నుంచి దిగుతూ ప్యారాచ్యూట్ తెరుచుకోకపోవడంతో నేలకొరిగి మృత్యువాత పడిన గోవింద్ వీర సైనికునిగా మిగిలిపోయారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన గోవింద్ కన్నవారికి పుట్టెడు దు:ఖం మిగిల్చి వెళ్ళిపోవడంతో ఆ కుటుంబం దిక్కులు పిక్కటిల్లేటట్లు ఏడుస్తూ దిక్కుతోచని స్థితిలో బేల చూపులు చూస్తున్నారు. తన కుమారుడు దేశ సేవలో ఎంతో సేవ చేసి కన్న ఊరికి, దేశానికి పేరు తెస్తాడన్న సమయంలో ఆకస్మికంగా మృతి చెందడం ఆ కుటుంబాన్ని దు:ఖ సాగరంలో ముంచెత్తింది. విధి వంచితమో విధాత లిఖితమో గాని విధి నిర్వహణలో ఉన్న గోవింద్‌ని ప్యారాచ్యూట్ రూపంలో మృత్యువు కాటేయడం విచారకరం. పర్లలో ప్రతీ ఇంట గోవింద్ మృతి వార్తతో విషాదం నిండింది. సహచర మిత్రులు గ్రామ పురజనులు అంతా గోవింద్ వీరమరణాన్ని జీర్ణించుకోలేే బాదాతప్త హృదయంతో కన్నీళ్లు దిగమింగుకుని గోవింద్ పార్థీవ దేహం కోసం నిరీక్షిస్తున్నారు. విధి ఏ రూపంలో ఎవరని బలి తీసుకుంటుందోనని ఆ గ్రామస్తులు తీవ్ర వేదనతో మదనపడుతున్నారు.

# సమస్యలు చెప్పండి పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే



**బొబ్బిలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** సమస్యలు చెప్పండి.. పరిష్కారం కృషి చేస్తానని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గురువారం మండలంలో నారాయనప్పవలస, కాశిం దోరవలస గ్రామాలలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, తదితర పార్టీనాయకులతో రెండు గ్రామాల్లో గడప గడపకు వైఎస్ఆర్‌పార్టీ నాయకులు పర్యటించారు. గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు వచ్చే సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఒక్కోక్క కుటుంభానికి ప్రభుత్వం నుంచి ఎన్ని సౌకర్యాలు పొందుతున్నారని ప్రతి ఇంటికి వెళ్ళి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సోదరులు వేణుగోపాలనాయుడు కూడా ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలపై వివరించి మండలస్థాయిలో మీకు చేయాల్సిన అభివృద్ధి ఏమిటి చేయాలని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మి, జెడ్పీటీసి సంకిలి శాంతకుమారి, ఎంపిడిఓ అల్లు బాస్కరరావు, తాహశీల్దార్ నమ్మి రాజారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ దేశానికే రోల్ మోడల్



**పార్వతీపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేద ప్రజలకు 24 గంటలు వైద్యం ఉచితంగా అందాలనే ఉద్దేశంతో ఏపీలో ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని ప్రవేశ పెడుతున్నట్లుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు చెప్పారు. దేశచరిత్రలోనే వైద్యసేవల విధానంలో నూతన విధానానికి శ్రీకారం చుట్టారని, ఈ భావనదేశ చరిత్రలోనే రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఎమ్మెల్యే జోగారావు ఆకాంక్షించారు. ఏపీలో 'ఫ్యామిలీ డాక్టర్' విధానాన్ని రాష్ట్ర సీఎం వైయస్ జగన్ గురువారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం వేదికగా ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. పార్వతీపురం నియోజకవర్గం స్థాయిలో నర్సిపురం గ్రామం వద్ద స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ఫ్యామిలీ డాక్టర్ సేవలు ప్రారంభం అవుతాయని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లు ఉంటాయని, ఇందులో 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను పీహెచ్‌సీలతో అనుసంధానించ బడతాయి అని చెప్పారు. వీటిలో సాధారణ వైద్య సేవలతో పాటు తల్లులు, బాలింతలకు వైద్య సేవలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాధరావు, పూడి శంకరరావు, మండల పార్టీ అధ్యక్షులు బి రమేష్, వైద్యులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అద్భుతం

**– ఎంపీపీ అంబళ్ల సుధారాణి**



**నెల్లిమర్ల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** 'ఫ్యామిలీ డాక్టర్ ' కాన్సెప్ట్ అత్యంత అద్భుతమని ఎంపీపీ అంబళ్ల సుధారాణి అన్నారు. మండలంలోని కొండగుంపాం గ్రామంలో గురువారం ఆమె ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సుధారాణి మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానంతో రోగుల ఇంటికే వైద్యులు వచ్చి సేవలు అందిస్తారని అన్నారు. ఈ విధానం దేశంలో మరెక్కడా లేదని ఆమె స్పష్టం చేశారు. నవ రత్నాల పథకాలతో దేశంలో ప్రశంసలు అందుకున్న సిఎం జగన్ ఈ పథకంతో మరింత కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయన్నారు. వైద్య సిబ్బంది సర్వే ఆధారంగా దీర్ఘ కాలిక రోగులను ముందుగానే గుర్తించడం జరుగుతుందని, ఆ రోగుల ఇళ్ల వద్దకు వైద్యులే నేరుగా వెళ్లి వైద్య సేవలు అందిస్తారని, మందులు అందజేస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు ప్రధానంగా దీర్ఘకాలిక రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధారాణితో పాటు దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, గ్రామ సర్పంచ్ పతివాడ అప్పన్న, గ్రామ పెద్దలు పతివాడ అప్పారావు, మొయిద రాంబాబు, సూరిబాబు, సన్యాసి నాయుడు, కొండవెలగాడ పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ స్వప్న గాయత్రి, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి కిరణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**తాగు నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి**


రానున్న వేసవిలో తాగు నీటి ఎద్దడి రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగునున్న క్రాష్ ప్రోగ్రామ్ వాహనాన్ని ఆమె గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న బోర్ల మరమ్మత్తు ను ఉద్దేశించి అన్ని గ్రామాలకు ఈ వాహనం వస్తుందని, ఆ సమయంలో గ్రామ పెద్దలు, యువకులు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు సిబ్బందికి సహకరించి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, ఎంపీడీఓ జి.గిరిబాల, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కుటుంబ వైద్య విధానం ఎంతో మేలు



**సంతకవిటి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండలంలో సీతారాంపురం గ్రామంలో నేడు కుటుంబ వైద్య విధానం ఎంతో మేలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన కుటుంబ వైద్య విధానం ఎంతో పేద ప్రజలకు ఎంత దోహదపడుతుందని శ్రీకాకుళం జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ జగన్మోహన్‌రావు అన్నారు. గురువారం సీతారాంపురం గ్రామంలో ఇంటింటా వైద్య విధానమైన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు చిన్నారులకు ఎంతగానో ఈ వాహనం దోహదపడుతుందని అన్నారు. మందులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ చారి, తాసిల్దార్ సులోచనరాణి, సంతకవిటి వైద్యాధికారి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాబోయ్... మాకు ఈ నీరు వద్దు!



**రాజాం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** రాజంలో సుమారుగా పది రోజుల నుంచి మంచినీటి కొళాయిలు నుంచి మురికినీరు వస్తుండడంతో నగర వాసులు ఆందోళనలు చెందుతున్నారు.మాకు ఈ నీరు వద్దు బాబోయ్ అంటూ మున్సిపాలిటీ సిబ్బందిపై విరుచుకుపడుతున్నారు. కనీసం క్లోరినేషన్ కూడా చేయని పరిస్థితిలో ఉన్న మున్సిపాలిటీ సిబ్బంది. తక్షణమే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుని క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయవలసిందిగా స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్‌కు నియామక పత్రం అందజేత



**దత్తిరాజేరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల పెదకాద ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌గా సామిరెడ్డి వెంకట్‌ని నియమిస్తూ నియామక పత్రాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, ఏపిఓ సత్యవతి చేతుల మీదగా గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో శివాజీ. ఎంపిటిసి సత్యం, గ్రామ పెద్దలు సామి రెడ్డి ఈశ్వరరావు, కుమార్ నాయుడు, తవుడు పాల్గొన్నారు.

# ఏపీజీవీబీ సేవలు పట్ల ఖాతాదారులు అసంతృప్తి



**వేపాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ వేపాడ బ్రాంచ్ పనితీరు పట్ల ఖాతాదారులు తీవ్ర అసంతృప్తిని, ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వేపాడ బ్యాంకులో తాము దాచుకున్న సొమ్మును తీసుకోవడానికి కూడా రోజుల తరబడి తిరగాల్సి వస్తుందని సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని పలువురు ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏడాదంతా కష్టపడి సంపాదించిన సొమ్మును బ్యాంకులో దాచుకుంటే భద్రంగా ఉంటాయని ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకోవచ్చు అన్న ఆలోచనతో గ్రామీణ బ్యాంకులో వేసుకున్నప్పటికీ బ్యాంకు సిబ్బంది తమ అవసరాలకు సకాలంలో ఇవ్వక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మండల కేంద్రంలో ఉన్న గ్రామీణ బ్యాంకులో 50వేల రూపాయలు తీసుకోవాలంటే సిబ్బంది నుండి క్యాష్ లేదని సమాధానం వస్తుంది తప్ప, సకాలంలో తమ అవసరాలు తీరడం లేదని వాపోయారు. తమకు క్యాష్ కావాలంటే ఉదయం 10 గంటలకే బ్యాంకు కు వచ్చి చెప్పుకోవాలని 12 గంటల తరువాత వస్తే క్యాష్ ఇవ్వలేమని సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నా అకౌంట్ లో ఉన్న సొమ్ము కోసం నా కొడుకు, నేను సోమవారం వచ్చామని క్యాష్ లేదని మరల రమ్మన్నారని ,ఈరోజు వస్తే మళ్లీ అదే సమాధానం చెబుతున్నారని పనులు మానుకుని రావాలంటే చాలా ఇబ్బంది పడుతున్నామని ఏ బ్యాంకులో కూడా ఇటువంటి పరిస్థితి లేదని ఇక్కడే చూస్తున్నామని సీతారాము అనే ఖాతాదారుడు ఆవేదన వ్యక్తం చేశారు. తాము బ్యాంకులో దాచుకున్న సొమ్ముకి రోజంతా ఉండాలంటే ఎలా అని ఖాతాదారులు ప్రశ్నిస్తున్నారు. ఉదయము పూట వ్యవసాయ పనులకు వెళ్లక పోతే తమకు పూటగడవదని ఇటువంటి పరిస్థితుల్లో కూలీలను ,వ్యవసాయదారులను ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదని, ఈ విషయంపై బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో నగదు అందేలా చర్యలు తీసుకోవాలని , నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది నైనా మార్పు చేయాలని పలువురు ఖాతాదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై బ్రాంచ్ మేనేజర్ అజిత్‌కుమార్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా రెండు రోజుల నుండి క్యాష్ తేవడానికి ప్రయత్నం చేస్తున్నామని క్యాష్ వచ్చేవరకు ఖాతాదారులు వేచి ఉండాల్సిందేనని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం విశేషం. నాలుగో తేదీన 30 లక్షలు నగదు తెప్పించామని లావాదేవీలు ఎక్కువగా జరగడం వలన క్యాష్ చాలడం లేదని, ఈరోజు 25 లక్షలు తెప్పిస్తున్నామని తెలిపారు.

# సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ

**గరివిడి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండల విద్యావనరుల కేంద్ర ప్రాంగణంలో నూతనంగా నెలకొల్పిన సావిత్రిబాయిపూలే విగ్రహాన్ని ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావులతో కలిసి జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సావిత్రిబాయిపూలేని ఉపాద్యాయ లోకం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యారంగానికి పూలే చేసిన సేవల్ని ఈ సందర్భంగా మననం చేసుకున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర గొర్లె పద్మావతి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, ఎంఇఒ పి.రామారావు, మండలంలోని ప్రదానోపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొని సావిత్రిబాయ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.

# వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**గుర్ల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** 104ద్వార ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రధాని కార్యదర్శి కె.వి. సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ అప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు సూచించారు. గురువారం ధమరసింగి, చింతపల్లి పేట గ్రామంలో 104 సేవలను ప్రాంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు 104 వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రతి రోజు 104 వాహనంతో వైద్యాధికారి అందుబాటులో ఉంటారన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ ద్వారా నెల రోజుల్లో రెండు రోజులు ఫ్యామిలీ డాక్టర్ గ్రామాల్లో ఉండి వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే 14రకాలు టేస్ట్‌లు,105 రకాలు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజారోగ్య దృష్ట్యా ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందించాలని దృడ సంకల్పంతో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్, వైస్ సర్పంచ్ గ్రామ ముఖ్య నాయకులు మండల వైద్య అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు మరింత వైద్య సేవలు



**మెంటాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** డాక్టర్ వైయస్సార్ ఫ్యామిలీ డాక్టర్ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా మెంటాడ మండలం చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల కొంపంగి గ్రామంలో వైస్ ఎంపీపీ సారిక ఈశ్వర రావు చేతుల మీదుగా 104 సంచార వాహనాన్ని ఆవిష్కరించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనే ఎక్కడా లేని విధంగా వైద్య విధానంలో అనేక మార్పులను తీసుకొచ్చి సామాన్యుడికి సైతం ఇబ్బంది లేకుండా ఉచిత వైద్య సేవలు అందించడమే కాకుండా ప్రతి ఇంటికి చక్కటి వైద్యం అందించాలని, ప్రజల వద్దకే మరిన్ని వైద్య సేవలు అందేలా డాక్టర్ వైయస్సార్ ఫ్యామిలీ డాక్టర్ పథకం నూతన శకానికి నాంది పలకాలని ఆయన కొనియాడారు. 104 వాహనం ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు జిలాని భాష, సంజయ రాణి, కొంపంగి సర్పంచ్ రమణ, మీసాల పేట సర్పంచ్ రామునాయుడు, సర్పంచ్ రాము, ఎంపీడీవో త్రివిక్రమరావు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవం



**గజపతినగరం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన గజపతి నగరంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద గజపతి నగరం నియోజకవర్గ కన్వీనర్ దేవర ఈశ్వరరావు పార్టీ పతాకాన్ని ఎగురవేశారు.పతాకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ అతిపెద్ద జాతీయ పార్టీ అని అన్నారు.భాజపా ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో సేవలు అందించింది అని దేవర గుర్తు చేశారు.ముఖ్యంగా జాతీయ రహదారుల విషయంలో తనదైన ప్రత్యేకతను చాటుకుందన్నారు .అన్ని మండలాల్లో భాజపా శక్తి కేంద్రాలు బలోపేతం చేసామని, అన్ని మండలాలలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు అందేలా చూస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరిశెట్టి ఏడుకొండలు, చలం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మన భవిష్యత్తుకు జగనన్నే భరోసా

**– ఎమ్మెల్యే కడుబండి**



**శృంగవరపుకోట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మన భవిష్యత్తుకు జగనన్నే భరోసా అని మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిగా గెలుపించుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. గురువారం మండలంలోని ధర్మవరం,ఎస్.కోటలో "జగనన్నే మాభవిష్యత్తు"కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ దేశంలోని ఏరాష్ట్రంలో లేనివిధంగా మన రాష్ట్రంలో అన్ని రంగాల ప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆయన తెలిపారు.ముఖ్యంగా విధ్య,వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధి కోసం సీఎం జగన్ ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రతీయేటా బడ్జెట్‌లో వేలాది కోట్ల రూపాయలు కేటాయించారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న జగనన్నే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోపాలపల్లిలో "ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ ఒకప్పుడు వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని మరి ప్రస్తుతం డాక్టర్లే ఇంటి వద్దకు వచ్చి వైద్య సేవలను అందించే అదృష్టం సీఎం జగన్ మనకు కల్పించారని తెలిపారు. ఇకనుంచి గ్రామీణ ప్రాంతాల్లో రోజు వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ సారధులకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి,వైస్‌ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్,ఎంపిటిసి సన్యాసప్పదు,వైసీపీ నేతలు, వైద్యులు, సచివాలయ సిబ్బంది, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో అక్రమ నిర్మాణాలు

**– చోద్యం చూస్తున్న అధికారులు**



**రాజాం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఎన్టీఆర్ కాంప్లెక్స్ ఆవరణములో గల ప్రభుత్వ భూములో అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు ఈ షాపింగ్ మాల్‌ను నిర్మాణం చేపట్టాడని స్థానికుల నుండి ఎక్కువగా గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై రెవెన్యూ అధికారులు కానీ, టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇలాంటి నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు ఇలాంటి నిర్మాణాలపై చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూములను అన్యక్రాంతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# మా గ్రామాన్ని ఆదుకోండి బాబోయ్

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఆనంద రావు**



**దత్తిరాజేరు, ఏప్రిల్6 (ప్రభాత వార్త) :** మండలంలోని షికారు గంజి మధుర గ్రామమైన ఎస్టి వలస గ్రామానికి కనీసం మౌళిక సదుపాయాలు లేక గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు ఈ గ్రామంలో సుమారు 30 కుటుంబాలు. నివసిస్తున్నారు గత 20 ఏళ్ల క్రితం సాలూరు మండలం దొంకాడ వెలగవలస పరిసర ప్రాంతం. నుండి షికారుగంజి పంచాయతీ వచ్చి పోడు వ్యవసాయ భూములు చేసుకుంటూ జీవిస్తున్నాం ఇదే ఆధారం మరి ఎక్కడ ఎటువంటి ఆస్తులు ఆధారాలు లేవు కనుకనే. తాసిల్దార్ వారు పరిశీలన చేసి మాకు అవసరమైన పోడు పట్టాలు కరెంటు రోడ్డు సదుపాయం ముఖ్యంగా కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని పై సమస్యలపై బొబ్బిలి రెవెన్యూ అధికారి వారికి విన్నవించడం జరిగిందన్నారు తెల్ల రేషన్ కార్డు కుటుంబాల వారికి కూడా గత నెల నుంచి బియ్యం కూడా ఇవ్వలేదని అన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కూడా రాలేదని తెలియజేశారు మానవ అవసరాలు దృష్టిలో పెట్టుకొని ఫారెస్ట్ వారితో మాట్లాడి జాయింట్ సర్వే చేసి.పోడు పట్టాలు మంజూరు చేయాలని తహశీల్దార్‌ను కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ



**విజయనగరం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** విజయనగరం న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించారు. డిల్లీలో న్యాయవాది హత్యను నిరసిస్తూ విధులను బహిష్కరించడం జరిగింది. నల్లబ్యాడ్జీలను ధరించి జిల్లా న్యాయస్థాన భవన సముదాయం పోర్టికో వద్ద న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయనగరం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చొక్కాపు దామోదరరావు మాట్లాడుతూ న్యాయవాద వృత్తి అత్యంత పవిత్రమైనదన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో, ప్రాథమిక హక్కుల రక్షణలో న్యాయవాదులు కీలకపాత్ర పోషిస్తారన్నారు. చట్టపరిధిలో బాధితులకు న్యాయం చేయడం న్యాయవాది వృత్తి ధర్మమన్నారు. అటువంటి న్యాయవాది పట్ల వ్యక్తిగత కారణాలతో కక్షగట్టి దాడులు చేయడం, హతమార్చడం అత్యంత హేయమన్నారు. దీనిని ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో న్యాయవాదుల రక్షణకు ప్రత్యేకంగా చట్టాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే ఫ్యామిలీ డాక్టర్



**వీరఘట్టం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** పేదలకు సత్వర వైద్యం అందించేందుకు ప్రారంభమైన ఫ్యామిలీ డాక్టర్ ఓ మహత్తర కార్యక్రమాన్ని సర్పంచ్ ఎస్.మధుసూధనరావు అన్నారు. ఆయన గురువారం మండలంలోని బిటి వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తలవరం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ దివ్యంగా కొనసాగుతుందని, అంబులెన్స్ సేవలు ఉన్నాయి. కానీ, వైద్య ఆరోగ్య సేవలు రాష్ట్రంలోని నలుమూలలకు అందట్లేదనే కొరత తీర్చడానికి ముఖ్యమంత్రి దీనికి రూపకల్పన చేశారన్నారు. పల్లెలు, ఏజెన్సీల వంటి ప్రాంతాల్లో ఇప్పటికే సరైన వైద్య సదుపాయాలు లేవు. అందుకే స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలను నేరుగా రాష్ట్రం నలుమూలలకూ విస్తరించి అందించాలనే ఉద్దేశ్యంతోనే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అని అన్నారు. నెలకు 2సార్లు గ్రామాల్లో డాక్టర్లు పర్యటించి ప్రజల ఆరోగ్యాన్ని తెలుసుకుంటారన్నారు. గ్రామాల్లో 104 అంబులెన్స్‌లు నిరంతరం అందుబాటులో ఉంటాయని అన్నారు. బిటివాడ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుగత అమృతరావు ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనులకు 8 రోజులు తిరుమలయాత్ర

**– ట్రస్ట్ చైర్మన్ జగదీష్ బాబు**



**కొత్తవలస ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండలంలో మంగళపాలెం గ్రామానికి చెందిన శ్రీ గురుదేవా చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది గిరిపుత్రులను ఎనిమిది రోజుల పాటు తిరుపతి దేవస్థానం సన్నిధికి నాలుగు బస్సుల్లో తీసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జగదీష్‌బాబు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా అరుకు, అనంతగిరి, పాడేరుతో పాటు యావత్ గిరిజనులను కూడగట్టి హిందూమత ధర్మప్రచారంలో భాగంగా వివిధ యాత్రలను వేలమంది భక్తులచే బస్సుల్లో యాత్రలను నిర్వ హించడం జరుగతుందన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం 2 వందల మంది భక్తులను బస్సుల్లో ముందుగా తిరుపతిదేవస్థానంలో పూజలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీకాళహస్తి, భద్రాచలం, విజయవాడ, అన్నవరం, సింహాచలం దేవస్థానాలు యాత్రలు సుమారు 8 రోజులు పాటు జరుగుతాయన్నారు, భక్తులతో పాటు తను దగ్గరుండి వారి సదుపాయాలను చూసుకోవడం జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ బాబు తెలిపారు. వారి సదుపాయాల కోసం తమ ట్రస్ట్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది 3 కార్లతో పాల్గొంటున్నారని తెలిపారు.

# గూడ్స్ రైలు ఢీ కొని వ్యక్తి మృతి

**దత్తిరాజేరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండలంలోని కె.కొత్తవలస సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా రాయఘడ నుంచి విశాఖపట్నం వెళుతున్న గూడ్స్ బండి ఢీకొని మరడాన రమేష్ (45) అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడిది పాచలవలస గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. గురువారం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం తెల్లవారుజామున బహిర్భూమికని పట్టాల దాటుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతుని తల్లి కొడుకు చనిపోయిన మరణ వార్త వినగానే బోరున విలపించింది. కుటుంబ సభ్యులలో విషాదఛాయలు అలుముకున్నాయి. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల సీఎం ప్రత్యేక దృష్టి



**లక్కవరపుకోట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే సదుద్దేశంతో సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ఎంపిపి గేదెల శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని మల్లివీడు గ్రామంలో ఫామిలీ డాక్టర్ ప్రోగ్రాం కి చెందిన వాహనాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల ఆరోగ్యం కాపాడడంలో సీఎం జగన్ కరోనా ఇతర విపత్కర పరిస్థితుల్లో ఎంతో ముందు చూపుతో వ్యవహరించారన్నారు. 108 ,104 వాహనాలను ఎక్కువ కొనుగోలు చేసి పల్లెల్లో పట్టణంలో ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేసారు. గ్రామాల్లో వెల్ నెస్ సెంటర్‌ల ఏర్పాటుతో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు, ఎల్ కోట పిహెచ్‌సి డాక్టర్ సామ్రాజ్య లక్ష్మి, డాక్టర్ మురళి కృష్ణ, మల్లి వీడు సర్పంచ్ అర్జున పాల్గొన్నారు.

## హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**కురుపాం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** అనారోగ్యంతో మృతి చెందిన హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సాలూరు రాధాకృష్ణ కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, పరీక్షిత్ రాజులు పరామర్శించారు. వారు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి, రాధాకృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

# ఏజెన్సీని కుదిపేస్తున్న అకాల వర్షాలు

**– జీడి, మామిడి, చింత రైతులకు అపార నష్టం**



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ ప్రాంతంలోని గత కొన్ని రోజులుగా ఈదురు గాలులు,మెరుపులు ఉరుములతో కూడిన అకాల వర్షాలు సాయంత్రం,రాత్రి సమయాల్లో కుదిపేస్తున్నాయి. దీని కారణంగా గిరిజన ప్రాంతంలోని జీడి మామిడి తో పాటు చింతపండు కూడా నేలపాలై గిరిజన రైతులకు అపార నష్టం వాటిల్లింది. రోజు వర్షంతో పాటు వీస్తున్న భారీ గాలులకు కొన్ని ప్రాంతాల్లో జీడి వృక్షాలు నేలకు ఒరిగి జీడి రైతులకు కోలుకోలేని నష్టాన్ని చూడాల్సి వస్తుందని జీడి రైతులు కన్నీరు పెడుతున్నారు. గత రెండేళ్లుగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఈ పంటలు కానరాక పోగా ఈ ఏడాది తొలి దశలో ఈ పంటలు పువ్వు, పింజ దశలో ఆశాజనకంగా కనిపించడంతో రైతన్నలు ఎంతో సంబరపడ్డారు. అయితే ఈ ఏడాది కూడా ప్రకృతి కన్నేరు చేయడంతో రైతన్నల ఆశలు నిరాశలయ్యాయి. గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఏజెన్సీ ప్రాంతంలోని సుమారు 15 వేల ఎకరాల్లో జీడి సాగు అవుతుండగా దీనిపైనే గిరిజన రైతులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మూడవ ఏట కూడా ఈ పంట చేతికి అంది వచ్చిన సమయానికి నేలపాలు కావడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు.గిరిజన ప్రాంతాల్లోనే కొన్నిచోట్లజీడి దిగుబడి అంతంత మాత్రంగా ఉన్న మార్కెట్లోని ధర ఉన్న దళారులు కారణంగా జీడికి గిట్టుబాటు ధర లేదని పలువురు గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘోరం... ఘోరం... మహాఘోరం

## - నడిరోడ్డుపై హోల్స్‌కడుతున్న రిలయన్స్‌ఫైబర్ నెట్‌వర్కు
## - ప్రమాదం అని తెలిసినా పట్టించుకోని పంచాయితీ



పాయకరావుపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఘోరం.. ఘోరం.. మహాఘోరంగా పాయకరావుపేట పంచాయితీలో ఇన్నిఘోరాలు జరుగుతున్నా పట్టించుకోరా.. అని పట్టణ ప్రజలు పంచాయితీ అవలంభిస్తున్న వైఖరి పట్ల చర్చించుకుంటున్నారు. ఒక పక్క పంచాయితీ స్థలాలు అమ్మేస్తున్నా పట్టించుకోరు. మరోపక్క పంచాయితీ స్థలాల్లో ఉన్న బోర్డులు పీకేసి పబ్లిక్‌గా పంచాయితీ స్థలాలు అమ్మకానికి సిద్ధం చేస్తున్నారు. ఇలా ఒకపక్క పంచాయితీలో జరుగు తున్న హోరాలు ప్రజలు చవిచూస్తుండగా మరోపక్క ఇటీవల రిలయన్సు కంపెనీ ఏపీఫైభర్ నెట్‌వర్కుపేరుతో పాయకరావుపేటలో అనేక సందుల్లో రోడ్లకు ప్రక్కగా ఇనుపస్తంభాలు వేశారు. ఈ స్తంభాలు కొన్నిప్రాంతాలలో ఇబ్బందికరంగా లేనప్పటికీ రోడ్డు ఇరుగ్గా ఉన్న పలు ప్రాంతాలలో ఈ స్తంభాలు వేయడం వల్ల ప్రజలు ప్రయాణాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా లక్ష్మీథియేటర్ పక్కన మొదటిబిల్డింగ్ అంతస్థు మీద ఏపీఫైబర్ పెట్‌వర్కుకు సంబంధించిన ఒక పెద్ద మిషన్ పెట్టారు. ఆ మిషన్‌కు లక్ష్మీథియేటర్ పక్కన గల రోడ్డునుంచి కనెక్షన్ ఇస్తున్నారు. ఇందులో భాగంగా అనేక పైపులు వేస్తున్నారు. ఈ పైపుల కోసం రోడ్ మార్జిన్‌నుండి సుమారు 6 అడుగుల రోడ్డుమీద ఒక మ్యాన్‌హోల్ తవ్వి దానిమీద ఐరన్ పలకలు వేశారు. ఈ మ్యాన్‌హోల్ వేసిన రోడ్డుప్రాంతం మరింత ఇరుగ్గా మారింది. దీనికి తోడు రోడ్డుమీదకు మరింత ముందుకు వచ్చి ఆరడుగుల్లో





మ్యాన్‌హోల్ కట్టి దానిద్వారా జియోకి సంబంధించిన ఫైబర్‌పైపులు మేడమీదకు ఎక్కిస్తున్నారు. అసలే ఈరోడ్డు లక్ష్మీదియేటర్ వెనుక నివసించే ప్రజలకు ఇంటి నిర్మాణాలు తదితర వాటికోసం ఈ రోడ్డుమీదగానే టన్నులు టన్నులు కొలది మెటీరియల్ లారీలమీద వెళుతుంది. అలాంటిరోడ్డుపై ఏపీఫైబర్ నెట్‌వర్కు ఇంత దారుణంగా ప్రజల ఇబ్బందులను ఆలోచించకుండా నిర్మాణాలు చేపడుతుంటే పంచాయితీ కళ్ళుమూసుకున్న కప్పలా చూస్తుంది. అనేకమంది పాలకవర్గసభ్యులు ఈరోడ్డుమీదుగా ప్రయాణిస్తూ ఉంటారు. వాళ్ళకు కూడా ఈ ప్రజల సమస్య సమస్యలా అనిపించలేదా అంటూ ప్రాంతవాసులు అంటున్నారు. అందుకే ఎవ్వరూ ఈ సమస్య గురించి పట్టించుకోవడం లేదంటున్నారు. లక్ష్మీ దియేటర్ వెనుక నివసిస్తున్న ప్రజలకు ఇదే మెయిన్‌రోడ్. అసలే 20 అడుగుల చిన్న రోడ్డు జియోఫైబర్ ఆక్రమణలతో 14 అడుగుల రోడ్డుగా మారిపోయిందని కాలనీవాసులు అంటున్నారు. వినే అమాయకులు ఎవరైనా ఉంటే శ్రీరంగనీతులు ఎన్నైనా చెప్పవచ్చు. అలా ఉంది పంచాయితీ పరిస్థితి. డబ్బులే ప్రధాన ఎజెండాగా సమస్యలు గాలికొదిలేసి పంచాయితీ అధికారి చేస్తున్న పొరపాట్లు చూసి ప్రజలు చీదరించుకుంటున్నారు. సమస్యలపై పట్టించుకోకుండా అలాగే స్పందించకపోవడంపై ప్రజలు ఒకపక్క ఆవేదన మరోకక్క ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు చేస్తున్న తప్పిదాలపై చిరుకన్ను వేస్తున్నారు. చేస్తున్న తప్పులపై అధికారులు పెద్దగా మందలించి చర్యలు తీసుకున్న సంధర్భాలు కనిపించడంలేదు. తక్షణమే పంచాయితీ అధికారులు స్పందించి లక్ష్మీథియేటర్ పక్క సందులో జియోఫైబర్ చేస్తున్న నిర్మాణాలు నిలుపుదల చేసి రోడ్డుమార్గం సంపూర్ణంగా ఉండే విధంగా చేయాలని ఆ ప్రాంతప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సిజిఆర్ఎఫ్ సదస్సులు



విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో శ్రీకాకుళం విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్లలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) చైర్‌పర్సన్ విశ్రాంతి జడ్జి బి. సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం (జోన్-3 డివిజన్, తేదీ శ్రీకాకుళం, టెక్కలి డివిజన్ లోని పలాస సబ్ డివిజన్ ఈనెల 13వ తారీఖు విజయనగరం (విజయనగరం సబ్ డివిజన్ తేది 18) రాజమహేంద్రవరం (కోరుకొండ సబ్ డివిజన్ తేది 27) ఏలూరు (నిడదవోలు డివిజన్ తేదీ 28) కార్యాలయాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే సదస్సుల్లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు హెచ్చుతగ్గులు బిల్లుల సమస్యలు కొత్త సర్వీసుల జారీలో జాప్యం పేరుమార్పిడి విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను చైర్‌పర్సన్ సిజిఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చునన్నారు. అంతేకాకుండా విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపిఈపీడీసీఎల్ కార్పొరేటర్ కార్యాలయంలో ఉన్న సిజిఆర్ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈ సదస్సుల్లో చైర్‌పర్సన్ బి సత్యనారాయణతో పాటు సిజిఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్ హరిబాబు, పి శ్రీనివాస్, డా.రాయసం సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహణ



విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పద్మనాభ మండలం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈకార్యక్రమంలో ఏపీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అప్పారావు, ముందుగాజెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ బీజేపీ నేటికీ 43వ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దని అన్నారు. భారతదేశ ప్రధాని మోధీ అనేక సంక్షేమ లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపట్టారని అర్హులైన లబ్ధిదారులకు అందేలాగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనా తరిమికొట్టటానికి అతి తక్కువ వ్యవధిలో వైద్య సదుపాయలను కల్పించి ప్రజల ప్రాణరక్షణ చేశారని అన్నారు. 150దేశాలకు పైగా వ్యాక్సిన్లు పంపిణీ చేసిన ఘనత మోదీ దే అని అన్నారు. వన్‌నేషన్ వన్ రేషన్ పథకము ద్వారా ఉచిత ఆహార దినుసులు ప్రతి కుటుంబానికి అందేలాగా పంపిణీ చేస్తున్నారని దీని ద్వారా 80కోట్ల మంది కుటుంబాలకు లబ్దిచేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులు పాలూరి కృష్ణారావు, మహంతి అప్పలరమణ, సీనియర్ నేతలు సారిక ప్రకాష్, వి పరదేశి నాయుడు, గెద్ద అప్పలనాయుడు, యువ మోర్చా అధ్యక్షుడు హంస మహేష్, విశాఖ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఏలూరి ధర్మావతి, గణేష్, గేదెల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయశాస్త్రంలో పరిశోధనలపై గీతం వర్క్‌షాప్



రుషికొండ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో న్యాయశాస్త్రంలో పరిశోధనలపై ప్రత్యేక వర్క్‌షాపను గురువారం నిర్వహించారు. ఫుల్‌బ్రైట్ స్కాలర్, ఢిల్లీలోని జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం పరిశోధకురాలు ప్రొ. మార్గరేట్ ఫిలిప్స ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కలిగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రైట్ టూ యాక్సెస్ టూ జస్టిస్ అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. ప్రపంచం అన్ని రంగాలలో పురోభివృద్ది సాధిస్తున్నా వివిధ దేశాలలో ఇప్పటికి తమకు జరిగిన అన్యాయాలను న్యాయస్థానాల దృష్టికి తీసుకువెళ్లాలన్న అవగాహన ప్రజలలో ముఖ్యంగా సమాజంలో అట్టడుగు వర్గాల వారికి లేకపోవడం విచారకరమన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే దేశంలో న్యాయాలు, చట్టాల పట్ల ప్రజలలో ఇంకా అవగాహన పెరగాల్సి ఉందని అలాగే వారి తరుపున న్యాయం కోసం పోరాడడానికి ప్రాతినిధ్యం వహించే వ్యక్తులు, సంస్థలు అవసరమని ఆమె పేర్కొన్నారు. దేశంలో న్యాయస్థానాల పట్ల, చట్టాల పట్ల అవగాహన కలిగించడానికి నల్సా వంటివి లీగల్ లిటరసీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని అలాగే న్యాయ విద్యను అభ్యసించే యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి న్యాయ సహాయ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు చట్టాలలోని సున్నితమైన అంశాలపై న్యాయ విద్యార్థులు పరిశోధనలు జరపాలని పరిష్కార మార్గాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్ అనితారావు, మాట్లాడుతూ దేశంలోని భిన్న భౌగాళిక పరిస్థితులు కారణంగా నిరక్షరాశ్యత ఆర్థిక పరిస్థితుల వల్ల మారుమూల ప్రాంతాల ప్రజలు న్యాయస్థానాలకు వెళ్ళలేని పరిస్థితులు కారణంగా నిరక్షరాశ్యత ఆర్థిక పరిస్థితుల వల్ల మారుమూల ప్రాంతాల ప్రజలు న్యాయ స్థానాలకు వెళ్ళలేని పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇది సరికాదని చట్టం ముందు అందరు సమానమే అన్న ప్రధాన న్యాయ స్థానాల స్ఫూర్తిని ఇది దెబ్బ తీస్తుందని అభిప్రాయ పడ్డారు. న్యాయ విద్యను అభ్యసించే యువత ఈ లోపాన్ని సరిదిద్ది ప్రజల తరుపున నిలవాలన్నారు. స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి నళిని, రీసెర్చి విభాగం డైరెక్టర్ ప్రొ.రాజా పి పప్పు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడు వైవి సుబ్బారెడ్డి విశాఖ రాక

విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఇంచార్జ్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి శుక్రవారం విశాఖపట్నం రానున్న నేపధ్యంలో విమానాశ్రయంకు ఉదయం 9.45 గంటలకు చేరుకుంటారు. వైసీపీ నాయకులు, వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు చేరుకోవాలని పిలుపు నిచ్చారు.

# శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మన్యుసూక్త హోమం

విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



విశాఖ నగర మెయిన్ రోడ్డు నందు వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామివార దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం 9 గంటలకు మన్యుసూక్త హోమం జరిగింది. ఈ హోమ రుసుము 516/-రూపాయలుగాను సదరు హోమం ప్రతి నెల పౌర్ణమి తిదినాడు నిర్వహించబడునని తెలిపారు. ఈ హోమం ఫలితం నరఘోషా శత్రుగోషా, రుణభాద, గ్రహగోషా నివారణ, కార్యసిద్ధి కలుగునని దేవాస్థానం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓట్ అండ్ ఓట్ కమర్షియల్ సినిమా మీటర్

## హీరో కిరణ్ అబ్బవరం



విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

నగరంలోని వుడా పార్కు రోడ్డులో గల పార్క్ హోటల్‌లో మీటర్ సినిమా చిత్ర యూనిట్ మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చిత్ర హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఇది పూర్తిగా ఓట్ అండ్ ఓట్ కమర్షియల్ సినిమా అన్నారు. ఈ సినిమా వెటకారంతో కూడిన వినోదాత్మక చిత్రం అన్నారు. తనను మొదటి చిత్రం నుంచి ఆదరిస్తున్న వైజాగ్ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు మన ఇంట్లో తండ్రి కొడుకుల మధ్య జరిగే కథే మీటర్ అన్నారు. ఇది తాను నటించిన ఏడవ చిత్రం ఈనెల ఏడో తేదీ విడుదల అవుతుందన్నారు. విభిన్న పోలీస్ కధాంశంతో ఈ చిత్రం తీశామన్నారు. చిత్ర దర్శకుడు రమేష్ కాదూరి మాట్లాడుతూ తాను దర్శకత్వం వహించిన తొలి చిత్రం అన్నారు తాను దర్శకులు బీబీ, గోపీచంద్ మలినేని వద్ద సహాయకునిగా పనిచేశాను అని అన్నారు. హీరోయిన్ అతుల్య రవి మాట్లాడుతూ తెలుగులో ఇది తన తొలి చిత్రం అన్నారు. ఇందుకోసమే తెలుగు నేర్చుకున్నాను అన్నారు. కిరణ్ వంటి హీరోతో నటించడం చాలా ఆనందంగా వుంది అన్నారు. ఆనంతరం చిత్ర యూనిట్ సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.

# తగ్గిన మందుల ధరలను అమలు చేయాలి

## ధరల పట్టికను ప్రదర్శించాలి -సీఏఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్



విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

అత్యవసర మందుల జాబితాలోని 651 మందుల ధరలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన అదేశాలను తక్షణం అమలు చేయాలని ప్రభుత్వానికి కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ (ఈఏఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ ఆదేశాలు రాష్ట ంలో అమలుకావడం లేదని ఆయన ఆరోపించారు. ఈమేరకు ప్రభుత్వానికి పంపిన వినతిపత్రాన్ని గురువారం ఆయన ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. జాతీయ ఔషధ ధరలనియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) 651మందుల ధరలపై సీలింగ్ విదించిందని, దీనివల్ల 6.73 శాతం ధరలు తగ్గుతాయిని దేశవ్యాప్తంగా రూ. 3,500 కోట్లు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ధరలు తగ్గి ప్రస్తుతం పాత ధరలు తగ్గినా ప్రస్తుతం పాత ధరలకు దుకాణదారుల విక్రయిస్తూ వినియోగదారులను దోపిడీ చేస్తున్నారని ఆయన ధ్వజ మెత్తారు. ఔషధ నియంత్రణ పరిపాలన విభాగం నిఘా ఉంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ తగ్గించిన మందుల ధరల జాబితాలో రక్తపోటు మధుమేహం, జీర్ణాశయ సమస్యలు కొలెస్ట్రాల్ గుండెపోటు, పక్షవాతం, నొప్పి నివారణల మొదలగు అత్యవసర ఔషధాలున్నాయన్నారు ఇంటిగ్రేటెడ్ ఫార్మాయస్యూటికల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐపీడీఎంఎస్) ద్వారా మందుల ధరల జాబితాను ఔషధ తయారీదారులు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి రిటైలర్ డీలర్ ఔషధ ధరలు, అనుబంద ధరల పట్టికలను వ్యాపార ప్రాంగణాల్లో బహిరంగంగా వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శించాలని కాండ్రేగుల ఆ వినతి ప్రతంలో పేర్కొన్నారు. ఈమేరకు వినతిపత్రాలను రాష్ట్రవైద్య ఆరోగ్య కుంటుంబ సంక్షేమ శాఖ, ఔషధ నియంత్రణ పరిపాలన విభాగాలకు పంపామన్నారు.

### నకిలీ మందుల దందా నియంత్రించాలి:

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో నాణ్యత లేని నకిలీ మందుల విక్రయాల దందా సాగుతుందన్నారు. హైదరాబాద్ నుంచి ఏలూరు గుంటూరు, విశాఖపట్నం, విజయవాడ, నరసరావుపేటల్లోని మెడికల్ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా నాణ్యత లేని నకిలీ మందులు సరఫరా జరుగుతున్న ప్రచారం ఉందన్నారు. గతంలో వయాగ్రా గర్భవిచ్చిత్తి, అల్ప్రాజోలం మొదలగు మందులు కర్ణాటక నుంచి మందులు దిగుమతి చేసుకుని విక్రయాలు జరిగాయన్నారు. నిత్యం వినియోగించే రక్తపోటు, జర్వం జలుబు, నొప్పులు ప్రముఖ కంపెనీల మందులకు నకిలీ మందులు మార్కెట్‌లో చలామణీ అవుతున్నాయన్నారు. ల్యాబులో పరీక్షిస్తే తప్ప నకిలీవని గుర్తించలేమన్నారు. ప్యాకింగ్, ఫాంట్ రంగు ఇలా అన్నీ అసలు మాదిరగానే కనిపిస్తాయన్నారు. ఈ మందులను తయారు చేసే కంపెనీలు 40శాతం తగ్గింపు ఇచ్చి డిస్ట్రి బ్యూటర్లకు సరఫరా చేస్తున్నారన్నారు. రక్తపోటుకు వినియోగించు ఓ కంపెనీ మాత్రల స్ట్రిప్ ధర రూ. 130 కాగా నకిలీవి రూ. 78కు వస్తుందని ప్రజలకు రూ. 130 కు అమ్ముతున్నారన్నారు. ఈ విషయమై రాష్ట్ర ఔషధ నియంత్రణ శాఖ గోప్యత పాటించకుండా విస్తృతంగా తనిఖీలు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ డిమాండ్ చేశారు.

# వైవీ సుబ్బారెడ్డికి ఘన సత్కారం

గాజువాక, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానంలో మూడు రోజుల పాటూ జరిగిన వసంతోత్సావాల్లో 69వ వార్డు వైసీపీ ఇంచార్జి, ఏపీ ఔట్ సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు కుటుంభ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం గురువారం టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్నీ మాట్లాడుతూ కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మూడు రోజులు కుటుంభంతో గడపడం తమ అదృష్టంగా బావిస్తున్నామన్నారు.

# రాఘవరెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

గాజువాక, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం పరిధి 74వ వార్డు అంభేద్కర్ కాలనీలో ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మట్లాడుతూ రాఘవ చనిపోయి మూడేళ్లు కావస్తున్న అతని పేరున ట్రస్టు ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. శిబిరంలో సుమారు 50మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు, 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీను, వినోద్, శ్రీను, ఢిల్లీరావు, ద్వారంపూడి రాఘవరెడ్డి కుటుంభ సభ్యులు, స్నేహితులు, అంభేద్కర్ కాలనీ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# కెఎఫ్‌సి కొత్త చికెన్ రోల్‌ను రూ.99 ధరలో రోల్ చేయండి

విశాఖపట్నం ఏప్రిల్ 6, ప్రభాతవార్త

జీవితం అనేది పూర్తిగా ఎంపికలను కలిగి ఉంటుంది కానీ ఆహార ప్రియలు తరచుగా చేయవలసిన ఒక కఠినమైన ఎంపిక అనేది విలాసం బడ్జెట్ మధ్య ఊగిసలాడుతూ ఉంటుంది. వారికి ఇష్టమైన ఆహారాన్ని ఆర్డర్ చేయాలా లేదా డబ్బును పొదుపు చేయాలా అనేది సమస్య ఇది అంతర్గాతంగా టాగ్-ఆఫ్-వార్ జరుగుతూ ఉంటుంది. అయితే నేను చాలా ఖర్చు చేయాలా సరే కల్నల్ సాండర్స్ మిమ్మల్నిరక్షించేందుకు సరికొత్త చికెన్ రోల్ తో ధరల భారానికి అడ్డుకట్ట చేసేందుకు ముందుకు వచ్చారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ పుట్టినరోజు సందర్భంగా విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని జాన్‌వెస్లీకి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గేదెల నాగరాజు, తూర్పు నియెజక వర్గ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి పీలా ప్రేమ్ కిరణ్ (ప్రభాతవార్త, విశాఖపట్నం)



స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వం

## -7నుంచి మా నమ్మకం నువ్వే జగన్-జగనన్నే మా భవిష్యత్ ప్రారంభం
## -ప్రతి కుటుంబాన్ని కలవనున్న సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు
## : రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్



అనకాపల్లి, ఏప్రిల్ 6,ప్రభాతవార్త

దేశంలో ఎక్కడాలేని విధంగా సిఎం జగన్మోహనరెడ్డి మన రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, వీటితోపాటు ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరేవ చేసేందుకు మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాలను శుక్రవారం నుంచి ప్రారంభిస్తున్నారని రాష్ట్రపరిశ్రమల మంత్రి అమర్నాథ్ తెలిపారు. అనకాపల్లి పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేరుగా తెలులసుకునేందుకు ఈ కార్యక్రమాలను అమలలుకొ తీసుకువస్తున్నారని చెప్పారు. వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సి నభాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహసారధులపై ఉందని అన్నారు. ఏరాజకీయ పార్టీకి లేని విధంగా సచివాలయాలు. వాటికి అనుబంధంగా కన్వీనర్లను, గృహసార ధులను నియమించి అతిపెద్ద వ్యవస్థను జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని అమర్నాథ్ చెప్పారు. వీరంతా రాష్ట్రంలో కోటి 60 లక్షలు గృహాలకు వెళ్ళి వారి కష్టసుఖాలను తెల్సుకుంటాము. జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గురించి వారికి వివరిస్తారు. గత ప్రభుత్వ పాలన, జగన్మో హనరెడ్డి ప్రభుత్వం పాలన మధ్య వ్యత్యాసాన్ని వారు ప్రజలకు వివరిస్తారని ఆయన తెలియజేశారు. కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంట్లో ఐదు నుంచి పది నిమిషాల పాటు ఉండి వారి నుండి ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకుంటారని అమర్నాథ్ చెప్పారు. ఈ ప్రతిష్టమైన వ్యవస్థతోనే 2024 ఎన్నికలకు వెళతామని జగన్మోహనరెడ్డిని మళ్లీ సిఎంగా చేసుకుంటామని ఆయన చెప్పారు. వైఎస్సార్సిపి రూపొందించిన ప్రజా మద్దతు పుస్తకాన్ని ఇంటింటికి తీసుకువెళ్ళి ఐదు ప్రశ్నలు అడిగి వాటికి సమాధానాలు తెల్సుకుంటారని అమర్నాథ్ వివరించారు. జనం నుంచి వచ్చిన మా నమ్మకం జగన్ నువ్వేనన్న నినాదాన్ని పార్టీ స్వీకరించిందని, అదేనినా దంతో ఒక స్టిక్కర్‌ని కూడా తయారుచేసిందని, ఎన్నికల కోడ్ వలన నిలిచిపోయిన డపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏడో తేదీ నుంచి తిరిగి ప్రారంభమవుతుంని, వచ్చే ఆగస్టులోగా తమ తమ పరిధిలో ఉన్న సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తిచేస్తామని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

# ఏపీలో ప్రభుత్వ వాహనాలకు కొత్త రిజిస్ట్రేషన్ నంబర్ సిరీస్..


విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఏపీలో ప్రభుత్వ వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ వాహనాలకు ఇప్పటివరకూ ఇస్తున్న వివిధ సిరీస్‌ల స్థానంలో ఇకపై ఓ కొత్త సిరీస్ ఇవ్వాలని నిర్ణయించింది. తమిళనాడు తరహాలోనే ప్రభుత్వ వాహనాలను సులువుగా గుర్తించేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏపీలో ఇకపై ప్రభుత్వ వాహనాలకు ఏపీ 40జీ సిరీస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకూ ఉన్న పాత వాహనాలు మాత్రం అవే సిరీస్ నంబర్లతో కొనసాగుతాయి. కొత్తగా కొనుగోలు చేసే వాహనాలకు మాత్రమే ఈ సిరీస్‌తో నంబర్లను కేటాయిస్తారు ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ వాహనాలు ఏపీ 18, ఏపీ 39 ఇలా వివిధ సిరీస్‌లతో కొనసాగుతున్నాయి. అలాగే ప్రభుత్వం లీజుకు తీసుకుంటున్న ప్రైవేట్ వాహనాలు సైతం వివిధ సిరీస్‌లతో కొనసాగుతున్నాయి. వీటి స్థానంలోని కొత్త సిరీస్ అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని, ప్రభుత్వం వివిధ శాఖల్లో అవసరాల కోసం నేరుగా కొనుగోలు చేసే వాహనాలకు మాత్రమే ఈ ఏపీ 40జి సిరీస్ నంబర్ కేటాయిస్తారు. ప్రభుత్వం ప్రైవేటు నుంచి లీజుకు తీసుకుని వాడుకునే వాహనాలకు మాత్రం ఇది వర్తించదు. ఈమేరకు ప్రభుత్వం తాజాగా టెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ప్రజల నుంచి అభ్యంతరాలు తీసుకునేందుకు 15 రోజుల గడువు ఇచ్చారు. ఈలోగా వచ్చే అభ్యంతరాలను పరిశీలించి నోటిఫికేషన్ తగు మార్పులు చేసి అమలు చేయబోతున్నారు. తమిళనాడులో గవర్నమెంట సిరీస్‌తో వాహనాల రిజిస్ట్రేషన్ల చేస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు. వాస్తవానికి రాష్ట్రంలో వన్ స్టేట్ వన్ సిరీస్‌నను గత టీడీపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. దీంతో అప్పటివరకూ జిల్లాల వారిగా ఉన్న పలు సిరీస్ లు రద్దుయ్యాయి. వాటి స్థానంలో కొత్తగా ఏపీ 39 సిరీష్ మాత్రమే అందుబాటులోకి వచ్చింది. దీంతో ఇప్పుడు శ్రీకాకుళంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న తిరుపతిలో చేసుకున్నా అదే సిరీస్ వర్తిస్తోంది ప్రభుత్వ వాహనాలుకు సైతం ఇదే సిరీష్ అమలు చేస్తున్నారు. కానీ ప్రభుత్వ వాహనాలు ప్రత్యేకంగా కనిపించాలన్న ఉద్దేశంతో ఈ మార్పు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన దీనంకొండ కృష్ణంరాజు


గాజువాక, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



గాజువాక కుంచమాంభ కాలనీ కూడలిలో భాజపా ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా బీజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1951లో భారతీయ జన్ సంఘ్ డాక్టర్ శ్యాంప్రసాద్ ముకర్జీ పెట్టారని, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పార్టీ విధి విధానాలు రూపొందించారని తరువాత జనతా పార్టీ గానూ, 1980లో ఎప్రిల్ 6న భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీను, పి.సంతోష్‌కుమార్, జీఎల్ నాయుడు, డి.వెంకటలక్ష్మీ, ఎ.సుజాత,వి.శ్రీనివాసరావు, శశిధరన్‌పిల్లై, గరికిన ప్రైడ్రాజ్, రోహిని, భువనేశ్వరి, కట్ట పద్మ, గీతసింగ్, సోమశేఖర్, పేర్ల అప్పారావు, రమణ, పేర్ల సత్యారావు, ములకపల్లి ప్రకాశ్, ముసలయ్య, పట్నాయక్, ఎరుకునాయుడు, వెంకటరావు, నాగేశ్వరరావు, రంజిత్, వరలహాలరావు, జీవీఎల్ నాయుడు, రాజశేఖర్, సియాద్రి అప్పలరాజు, అచ్చిబాబు, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామి జన్మదిన వేడుకలు

గాజువాక, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో షీలానగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం సాయింత్రం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురుస్వామి ఆదపాక వెంకటరమణ నేతృత్వంలో స్వామి వారికి పడి పూజ, దీపాలంకరణ నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భజన చేసి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ ప్రతీ ఏటా స్వామి జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తామని ఆ స్వామి ఆశీస్సులతో ఈ ఏడాది కూడా చక్కగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు తమటపు నాయుడు, భూలిరాజు, పొలమరశెట్టి భూలిరాజు, చిరుస్వామి, మురళీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నగరానికి వచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం మర్యాదపూర్వకంగా కలిశారు. (గాజువాక, ప్రభాతవార్త)

## యూఎఫ్ఆర్‌టిఐ నూతన కార్యవర్గం ఎన్నిక



నక్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండలంలో అడ్డురోడ్డు సమీపంలో నున్న దాల్ఫిన్ దాబా వద్ద బుధవారం సాయంత్రం యూఎఫ్ఆర్‌టిఐ కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశం అనంతరం ముఖ్య అతిధిగా పాల్గొన్న అనకాపల్లి జిల్లా కన్వీనర్ బి.వి.వి. సత్యనారాయణ, దండు గణపతి రాజుల ఆధ్వర్యంలో యూ.ఎఫ్.ఆర్.టి.ఐ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ సత్యనారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం అన్నారు. ఈ ఆయుధాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతీ గ్రామంలో నూ ఆర్.టి.ఐ కార్యకర్తలు ఉండాలనేది యూఎఫ్ఆర్‌టిఐ ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ముఖ్య సలహాదారు దండు గణపతి రాజు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005లో వచ్చిందన్నారు. నేటికి 18 సంవత్సరాలు అయినప్పటికీ ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగా హన లేకపోవడం దురదృష్టకరం అన్నారు. ప్రతీ ఒక్కరికి ఆర్.టి.ఐపై అవగాహన ఉండాలన్నారు. అనం తరం ఎస్.రాయవరం మండలం యూఎఫ్ఆర్‌టిఐ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎస్. రాయవరం మండల కన్వీనర్‌గా బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన మైలపల్లి సత్తిరాజు ను, పెట్టు గొల్లపల్లి గ్రామానికి చెందిన వాకపల్లి గోవిందమ్మ, చిన ఉప్పలం గ్రామానికి చెందిన గొలుసు శివలను కో-కన్వీనర్‌గా మరో 7 గురు సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం యూఎఫ్ఆర్ టిఐ తరపున ఎస్.రాయవరం మండలం, నక్కపల్లి మండలం ఆర్.టి.ఐ కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ కోడ బంగార్రాజు, నక్కపల్లి మండల కన్వీనర్ పొలినాటి వీరబాబు, కోన బాబూరావు, రాము బోడ కిరణ్, నరేష్ రాజా పాల్గొన్నారు.

### మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనన్న చూడడమే మన లక్ష్యంగా

## మా కుటుంబం అండగా ఉంటాం : వైకాపా నేత వీసం



నక్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండలంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ముఖ్యనాయకులంతా ఏక తాటిపై ఉంటామని పలువురు నాయకులు ప్రకటించారు. గురువారం నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద వీరంతా సమావేశామయ్యారు. ముందుగా వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదవాడి కోసం ఫ్యామిలి డాక్టర్ పథకాన్ని ప్రవేశ పెట్టిన జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సీనియర్ నాయకులు మనిరాజు జెడ్పిటిసి కాసులమ్మ మాట్లాడుతూ ఎంపిపి ఏనుగుపల్లి రత్నంపై బుధవారం జరిగిన దాడి ఘటన దురదృష్టం అన్నారు. ఇటువంటి ఘటనలు సాధారణమన్నారు. ఆమెకు మండలంలో అందరు నాయకులు ప్రజాప్రతినిధులు అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఇక నుంచి ఐకమత్యంగా పార్టీ పటిష్టతకి కృషి చేయాలన్నారు. వీసం రామ కృష్ణ మాట్లాడుతూ కార్యకర్తలని కాపాడు కోవడమే మా కుటుంబ ధ్యేయమన్నారు. మా కుటుంబాన్ని నమ్ముకున్న కార్యకర్తలకి జీవితాంతం అండగా నిలుస్తామన్నారు. ఎంపిపి రత్నం మాట్లాడుతూ ఈ సమయంలో నాకు అండగా నిలిచి కేసు నమోదు చేసేవరకు నేను చేసిన ఆందోళనకు అండగా నిలిచిన నా సోదరులందరికి రుణ పడి ఉంటానని, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్ లు ఎంపిటిసిలు మాట్లాడుతూ జగనన్నకు అండగా వీసంకి తోడుగా ఉంటామని ఆయన అడుగు జాడల్లో నడుస్తామని మీ నిర్ణయమే మాకు శిరోధార్యం అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్న ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని అందుకు గ్రామాల్లో జగనన్న పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు సర్పంచులు సురేష్ వర్మ, భార్గవ్, నేతల జయ రత్నకుమారి, వెదుళ్ల రమణ, సాదిరెడ్డి శ్రీను, కొండలరావు, పొడగట్ల వెంకటేష్, పెదాపూడి శంకర్రావు, నెల్లిపూడి సురేష్ వర్మ, కాళ్ళ శ్రీను, ఎంపిటిసిలు నిట్ల గోవిందు, గొర్ల గోవిందు, గంట తిరుపతిరావు, తోట సత్తిబాబు, కొల్నాటి బుజ్జి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొప్పిశెట్టి హరి, మాజీ ఎంపిటిసిలు దండు బాలరామ్, వీర్ల ఏసుబాబు, ఉప సర్పంచ్ చంటి, ఉపమాక్ దేవస్థానం మాజీ ఛైర్మన్ పెంకుల రాజు, మనబలా తాతరావు, అల్లాడి కొండ, బంగార్రాజు, దేశెట్టి నాగు, ముద్ద శ్రీను, ముద్దా సన్యాసిరావు, ఉప సర్పంచ్ వీసం రాజు, మాజీ సర్పంచ్ వెదుళ్ల పాపారావు, ఎల్లెటి సత్యనారాయణ, కాగిత బాబ్జి సఖీరెడ్డి రమణ సఖీరెడ్డి వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నా పనులకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదు : ఎంపీపీ రత్నం



నక్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటో కాల్‌ని సక్రమంగా అమలు చేయాలని ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు ద్వారా సీఈఓకు వినతి పత్రం చేశారు. బాబు జగజ్జీవన్‌రావు జయంతి కార్యక్రమంలో తనకు తీవ్రమైన అవమానం జరిగిందని, ఒక దళిత మహిళలుగా అవమానించారని ప్రోటోకాల్ సంబంధం లేకుండా కొంతమంది వ్యవహరించారని, అది ప్రశ్నించినందుకు దాడి చేశారంటూ ఎండిఓ ముందు ఎంపీపీ ఆవేదన వ్యక్తం చేశారు. జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో గురువారం ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు, గంటా తిరుపతిరావు ఎంపీటీసీల భర్తలు కొలనాటి బుజ్జి, గొర్ల గోవిందులు కలిసి ప్రోటోకాల్‌పై ఎంపీపీపై జరిగిన దాడి విషయమై ప్రభుత్వ పరంగా న్యాయం జరగాలంటూ వినతిపత్రం అందజేశారు. సభలోని ఈ విధంగా వివరిస్తే రేపు ఏ కార్యక్రమంలోనైనా ప్రోటోకాలను ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తారని నిబంధనలను కఠినతరం చేయాలని కోరారు. ఆ కార్యక్రమంలో జరిగిన సంఘటన దృష్టిలో ఉంచుకొని భద్రత కల్పించాలని ఎంపీటీసీలు సమక్షంలో ఆమె కోరారు. స్పందించిన ఎండిఓ ఈ విషయాన్ని సీఈవో దృష్టి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎల్లెటి సత్యనారాయణ అల్లాడ కొండబాబు గొడుగుల బంగార్రాజు తదితరులు ఉన్నారు.

## కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు లేదు

### గృహ సారథుల శిక్షణ కార్యక్రమంలో కార్యకర్తల ఆవేదన -వర్గపోరుతో బయటపడ్డ విభేదాలు



నక్కపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

పాయకరావుపేట వైసిపిలో వర్గపోరుతో తరచూ వార్తల్లో నిలుస్తుంది. ఎమ్మెల్యే అనుకూల వర్గం, వ్యతిరేక వర్గం పేరుతో రెండు గా చీలిపోయిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎప్పటికప్పుడు తమ నిరసన గళం వినిపి స్తున్నారు. వివరాల్లోకి వెళ్తే గురువారం ఎస్.రాయవరం మండలంలో జరిగిన వైసిపి సచివాలయ కన్వినర్లు, గృహసారథుల శిక్షణ కార్యక్రమంలో తమకు తగిన గుర్తింపునివ్వకుండా అన్యాయం చేస్తున్నారని పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు చింతలపూడి వెంకట్రామయ్య వద్ద తమ నిరసన తెలిపారు. నియోజకవర్గ సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబురావు వర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలకు తగిన ప్రాధాన్యతనివ్వకుండా, చిక్కాల రామారావు వర్గానికి చెందిన వారికి సచివాలయ కన్వినర్లు, గృహసారథులుగా నియమించడం ఎంతవరకు సమంజసమని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ గుంటూరు శ్రీనివాసరావు నిలదీశారు. పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసిన వారిని కాదని టీడీపీ నుండి వలస వచ్చిన వారికి, పార్టీ పెద్దలకు భజన చేస్తున్న వారికే పదవులు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసమని, ఇటువంటి కక్ష సాధింపు చర్యలు మానుకోకపోతే నియోజకవర్గంలో పార్టీ మనుగడ కష్టసాధ్యమని ఆయన పార్టీ పరిశీలకులు చింతలపూడి కారుకే అడ్డుగా నిలబడి ప్రశ్నించారు. ఈ విషయమై పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఒక సమావేశం ఏర్పాటు చేసి చర్చిద్దామని ఆయన తెలుపగా ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. స్థానిక పోలీసులు కారుకు అడ్డుగా నిలబడిన కార్యకర్తలను పక్కకు తీసుకువెళ్ళగా చింతలపూడి ముందుకు కదిలారు.

## వైసిపి ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు





నక్కపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

వైకాపా రథసారథులుగా ఉన్న పార్టీ కార్యకర్తలు ఇకపై పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే గృహసారథులుగా కష్టపడి పనిచేయాలని పాయకరావు పేట శాసన సభ్యులు గొల్ల బాబూరావు అన్నారు. గురువారం మండలంలోని గోకులపాడు గ్రామంలో గల తులసి కళ్యాణ మండపంలో జరిగిన కన్వినర్లు, గృహ సారథుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వాటి అమలు చేసే తీరును ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత సచివాలయ కన్వినర్లు, గృహసారథులదేనని ఆయన అన్నారు. ఇంత కష్టమైన సమయంలో రాష్ట్రానికి మౌలిక వసతుల కల్పనే కాకుండా, వాలంటీర్, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఒక కొత్త వ్యవస్థన్ని సృష్టించారని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు మాట్లాడుతూ వైసిపి ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మరలా జగనన్న ముఖ్యమంత్రిగా గెలిపేలా ప్రతీ ఒక్కరు కష్టపడి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు చింతలపూడి వెంకట్రామయ్య, జిల్లా వ్యవసాయ కమిటీ ఛైర్మన్ చిక్కాల రామారావు, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషా రత్నం, వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ గుంటూరు శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు పెద ఈశ్వరరావు, మాతా గురునాధరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు మంచినీళ్లు బాటిల్స్



నక్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు గురు వారం మంచినీళ్లు బాటిళ్లు పంపిణీ చేశారు. పాఠ శాలలో చదువుతున్న ఒక విద్యార్థి తండ్రి సీతం పాలెంకు చెందిన కె ఇస్సాకు అందజేశారు. ప్రిన్సి పాల్ శారద ఆధ్వర్యంలో ఈ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. వారితోపాటు శాంతరాజు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పొడగట్లను పరామర్శించిన పలు రాజకీయ ప్రముఖులు



నక్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

వైసిపి పార్టీలో ఇరు వర్గాలు మధ్య జరిగిన తోపులాటలో మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు గాయపడిన విషయం తెలుసుకున్న నియోజక వర్గానికి చెందిన పలు రాజకీయ ప్రముఖులు గురువారం పరామర్శించారు. మండలంలోని ఉద్దండ పురంలో పాపారావు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వారు కలసి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని పరామర్శిం చిన రాజకీయ ప్రముఖుల్లో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, తోట నగేష్, గెడ్డం బుజ్జి, కాంగ్రెస్ నాయకులు జగతా శ్రీనివాస్, కోసూరు శ్రీనివాసరావుతో పాటు నేతలు ఉన్నారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, అయినం పూడి చిన్న పేర్రాజు(బాబు), గంటాతిరుపతిరావు, మనబాలు తాతారావు, కొలకలూరి సురేష్ వర్మ ఉన్నారు.



## వైద్య సేవల్లో కొత్త ఒరవడి : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



నక్కపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

వైద్యరంగానికి పెద్దపీట వేస్తూ నూతన ఒరవడి సృష్టిస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. గురువారం మండలంలోని కొత్తరేవు పోలవరం గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని, ఇటువంటి విప్లవాత్మకమైన పాలన సాగిస్తున్న జగనన్నకు మనమందరం రుణపడి ఉండాలని ఆయన అన్నారు. ఈ నూతన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ క్లినిక్ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ మారుమూల గ్రామాలలో గల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్‌లో డాక్టర్ అందుబాటులో ఉంటారని ఇక ప్రతి ఒక్కరూ కూడా దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్, థైరాయిడ్, పక్షవాతం గుండెజబ్బులు, ఫిట్స్, స్త్రీల వ్యాధులు, పిల్లల గురించి ఆందోళన చెందకుండా తగిన పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకొని డాక్టర్ సలహాలు, సూచనలు పొందాలని తెలిపారు. ఎంపిడివో శ్రీరామ చంద్రమూర్తి, ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళీధర్, స్థానిక సర్పంచులు లోవరాజు, గోవింద్, వైకాపా సీనియర్ నాయకులు పెద ఈశ్వర్రావు, మాతా గురునాధరావు, పెనుగొల్లు, గొడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వి.రాజేశ్వరి, డాక్టర్ కిషోర్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ,హెల్త్ సూపర్‌వైజర్లు సాయి, ఆదినారాయణరావు, నాగరత్నం, ఇతర వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రామసభలు





నక్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండలంలోని పలు సచివాలయాల్లో సర్పంచులు అధ్యక్షతన ఆ పంచాయితీ కార్యదర్శులు నిర్వహించిన గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయి. ఇదిలా ఉండగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఈవోపీఆర్డి వెంకట్ నారాయణలు కలసి ఈ సభల నిర్వహణ చేపట్టారు. పలు సభల్లో వారు పాల్గొని 2023-24 సంవత్సరానికి గాను ప్రణాళికలను ప్రజల సమక్షంలో చర్చించారు. వారి అభిప్రాయాలను సేకరించారు అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా గ్రామాల వారిగా నిర్దేశించుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా నక్కపల్లి మండలం చిన్నతీనార్ల గ్రామం నందు ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాత పంచాయితీ భవనం శిధిలావస్థలో ఉన్నందున ఆ భవనంను డిస్మాండల్ చేసి ఆ స్థలం నందు నూతన అంగన్వాడీ భవనం నిర్మాణం చేయుటకు గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఎంఈఓ డివిడి ప్రసాద్ సర్పంచులు ఎంపిటీసీలు వీఆర్వోలు సచివాలయ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు సమక్షంలో సభల నిర్వహణ జరిగింది. ఇది ఇలా ఉండగా పెద్దతీనార్ల సచివాలయంలో సచివాలయ సిబ్బందితో చర్చించారు. రెవెన్యూ కార్యదర్శి కొప్పిశెట్టి చిట్టిబాబు పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణలో ఉన్నారు.

## నక్కపల్లి పట్టణంలో బీసీ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలి : వైకాపా నాయకులు ఎల్లేటి



నక్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజవర్గానికి కేంద్రమైన నక్కపల్లి పట్నంలో బీసీ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని మాజీ సర్పంచ్ వైకాపా బీసీ నాయకులు ఎల్లేటి సత్యనారాయణ కోరారు. గురువారం నక్కపల్లిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నక్కపల్లి మండలం ప్రధానంగా సముద్ర తీరప్రాంతం ఉన్న ప్రాంతమని బిసి వర్గాలకు చెందిన అనేకమంది అనేకమైన కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి నక్కపల్లి కేంద్రంగా ఎన్నికల నిర్వహణ జరుగుతున్న విషయం తెలిసినదేనని అటువంటిది 40సం.లు అవుతున్న నేటి కూడా ఒక సామాజిక భవనాన్ని నిర్మించకపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే మండలంలో ఉన్న బీసీ వర్గాలను దృష్టిలో ఉంచుకొని పలు కార్యక్రమాలను సభలో సమావేశాలను నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. బీసీ కమ్యూనిటీ భవనం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్, ఉత్తరాంధ్ర రీజియన్ వైకాపా కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపీ డాక్టర్ సత్యవతిలతోపాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడులను స్థానిక పార్టీ నాయకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో కలవనున్నామని ఎల్లేటి తెలిపారు. ప్రభుత్వ స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఆయనతోపాటు వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు ఉన్నారు.

## నక్కపల్లిలో రక్తదాన శిబిరం



నక్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

నక్కపల్లిలో జనసైనికులు రక్తదాన శిబిరం నిర్వహించారు. గురువారం జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ పుట్టిన రోజు సందర్భంగా జనసైనికులు రక్తదానం కార్యక్రమంలో నిర్వహించారు. నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపంలో మనోహర్ పుట్టినరోజు కానుకగా రక్తదాన శిబిరం నిర్వహించడంతో జనసైనికులు తమ వంతు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఎస్.రాయవరం మండలానికి చెందిన నక్కా శ్రీనువాసు, పిల్లి నాగేశ్వర రావు రక్తదానం చేశారు. తమ నాయకుడి పుట్టినరోజుకి రక్తదానం చేయడం ఆనందంగా వుందని జనసైనికులు తెలిపారు.

## ఘనంగా నక్కపల్లిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



నక్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లిపట్నంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండల అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా పార్టీ జెండాను గురువారం కార్యాల యం ఎదుట ఎగురవేసి మోడీ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. సంక్షేమ పథకాలకు దేశంలో ఒక చరిత్ర సృష్టించిన పార్టీ బిజెపి అని శ్రీను అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు పోలినాటి నానాజీ, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరంగం రమేష్, మండల ఉపాధ్యక్షుడు దాడిశెట్టి ఈశ్వరరావు, కొల్నాటి అప్పారావు, తిరుపతి రామారావు, మామిడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## అవంతి చేతులు మీదుగా చెక్కను అందజేత



భీమునిపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఆనందపురం మండలం, వెల్లంకి పంచాయితీకి చెందిన గొలగాని దినేష్ స్కేటింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించి త్వరలో జరగబోయే ఏషియన్ గేమ్స్‌కి ఎన్నిక అయినందున ఆయనను అభినందిస్తూ దివిస్ వారి సౌజన్యంతో అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా రూ.2లక్షల 25 వేలు చెక్కును అందజేయడం జరిగింది. క్రీడల్లో రాణించి దేశానికి నియోజకవర్గంకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అవంతి శ్రీనివాసరావు దినేష్‌కి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిన్నింటి రమణ, భీమిలి మండలం సచివాలయ కన్వినర్‌ల ఇన్‌చార్జ్ సరగడ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలు అవ్వండి...

### నక్కపల్లిలో నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు



నక్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో జనసైనికులు కురందాసు అప్పలరాజు ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరంలి ఏర్పాటు చేశారు. అనంతరం బ్లడ్ డొనేట్ చేసి, కేక్ కట్ చేసి మనోహర్ జన్మదిన శుభాకాంక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిక్కి స్వామి, ప్రసాదుల గణేష్, బాలేపల్లి ఏసుబాబు, ఉగ్గిన రాము నక్కా శ్రీనివాస్, రామకృష్ణ, పిల్లి నాగేష్, దమ్ముురాజు జనసైనికులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీతోనే గిరిజన హక్కులకు రక్షణ, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### వైసీపీ, టీడీపీ పార్టీలు గిరిజన ద్రోహులాగా మిగిలిపోతారు... గిరిజన చట్టాలపై ఎందుకింత చులకన ఈ ధోరణి మానుకోవాలి లేదంటే రాబోయే ఎన్నికలలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు : బీజేపీ అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధానకార్యదర్శి దుక్కేరి ప్రభాకరరావు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

గిరిజన ప్రజలపై గిరిజనుల కులచట్టాలపై వైసీపీ, టీడీపీ పార్టీలకు ఎందుకింత చులకన భావన ఈ విచ్ఛిన్న ధోరణిని మానుకోకపోతే రాబోయే 2024 ఎన్నికలలో గిరిజన ప్రజాగ్రహం తప్పదని గిరిజన ఎంపీ ఎమ్మెల్యేలకు బీజేపీ అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కేరి ప్రభాకరరావు హెచ్చరించారు. బోయ వాల్మీకిలను బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో మార్చి 24న చేసిన తీర్మానాన్ని గిరిజన ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని, అలాగే టీడీపీ నేత నారా లోకేష్ ఇటీవల చేపడుతున్న యువగళం పాదయాత్రలో బోయలను ఎస్టీ జాబితా చేర్చడానికి టీడీపీ పార్టీ పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ సీఎం వైస్ జగన్మోహన్ రెడ్డి, టీడీపీ నేత నారా లోకేష్, నారా చంద్రబాబునాయుడు గిరిజనులకు పూర్తి వ్యతిరేకులంటూ విమర్శించారు. 2024 ఎన్నికల్లో గిరిజన ప్రజల నిర్ణయాన్ని ఓటు రూపంలో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఆదివాసీ ప్రజలు స్వాతంత్రం కంటే ముందే అరణ్యాల్లో నివసిస్తూ ఇప్పటికే ప్రపంచానికి దూరంగా వెనుకబడి ఉండి, వారి హక్కులనే అనేకమంది వివిధ రకాలుగా కాలారాస్తున్నా గిరిజన చట్టాల్ని, గిరిజన సంపదను దోచుకుంటూ మోసం చేస్తుంటే ఊరుకునే పరిస్థితి లేదని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉన్న ప్రజలను కులాల పేర్లతో ఎందుకు రెచ్చగొడుతున్నారని బీజేపీ అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధానకార్యదర్శి దుక్కేరి.ప్రభాకరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సమస్యలను పరిష్కారం దిశగా కేంద్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని బెంతు ఒరియాలో బోయ వాల్మీకిలను, ఎస్టీ జాబితాలో చేర్పు తీర్మానాన్ని ఖండిస్తూ ప్రజల వైపు భారతీయ జనతా పార్టీ నిలబడాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు కు కోరుతూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.

## సీలేరు పంపు స్టోరేజ్ నూతన కమిటీ ఎన్నిక : అధ్యక్షునిగా గొర్లె గణేశ్వరరాజు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

దుప్పులవాడ గ్రామంలో బుధవారం నూతన పంపు స్టోరేజ్ నిర్వాసితులు 20 బాధిత గ్రామాల ప్రజలు కలిసి సమావేశం ఏర్పాటు చేసుకుని ప్రతీ గ్రామం నుండి ఇద్దరు చొప్పున ఉద్యోగ సాధన కమిటీ పేరిట నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి ముఖ్య సలహాదారుగా కోడా ఆనంద్ గౌరవ అధ్యక్షులుగా అంపురంగి బుజ్జిబాబు, సుంకరి, విష్ణుమూర్తి, పోతురాజు గోవిందరాజును ఎన్నుకున్నారు. కార్యవర్గ కమిటీ అధ్యక్షుడిగా గొర్లె, గణేశ్వరరాజు, కార్యదర్శిగా చిట్టపులి, గోపాల్, కోశాధికారిగా కిముడు, మోహన్ బాబు, ఉపాధ్యక్షుడిగా కేలేబు శ్రీను సహ కార్యదర్శిగా కవర్ల భగవాన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్‌గా కొర్ర రాంబాబు, పొత్తూరి రాంబాబు, దుమంతి దార ఈశ్వర్‌రావు, జంగం శేఖర్, గొల్లోరి గురు, జొరంగి దేవేంద్ర, కిల్లో మనోజ్, బత్తుల మార్క్, బాకురి కోటేశ్వరరావు మొదలగు వారితో మొత్తం 50 మందిని ఆదివాసి ఉద్యోగ సాధన కమిటీగా ఎన్నుకున్నారు. మైదాన ప్రాంతం నుండీ వ్యాపారపరంగా వలస వచ్చి సీలేరులో నివాసం ఉంటూ ఆర్థిక, సామాజిక, రాజకీయ బలం కలిగిన గిరిజనేతరులు ఒక ముఠాగా ఏర్పడి నిర్వాసితులు పేరిట హడావుడి చెయ్యడం తగదని బ్రతుకు తెరువు కోసం సీలేరుకు వలస వచ్చారు తప్పితే వారు నిర్వాసితులు కారని ప్రతి ఒక్కరికీ మైదాన ప్రాంతంలో సొంత ఇల్లు, సొంత ఆస్థి, ఉండి సీలేరు ప్రాజెక్ట్ నిర్వాసితులుగా ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పుడూ ఉన్న జెన్కో ప్రాజెక్ట్‌లో చుట్టు ప్రక్కల గిరిజనులకు అమాయకులు చేసి అన్ని రకాల లబ్దిపొందుతూ మరలా నూతన ప్రాజెక్ట్‌లో కూడా మైదాన ప్రాంతం నుండి వలస రాజ్యం పెంచాలని చూస్తున్న గిరిజనేతరుల పై గిరిజన సంఘాలు అన్ని తీవ్రంగా ప్రతిఘటించాలి లేకుంటే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కమిటి తీర్మానించింది. అలాగే ఏ గ్రామాలకైతే ప్రాజెక్ట్ నిర్మాణం వలన నష్టం వాటిల్లుతుందో భూమికి భూమి ఇల్లుకు ఇల్లు ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఏ ప్యాకేజీలు ఇద్దామని జెన్కో భావిస్తుందో అవి నోటి మాటలు కాకుండా వ్రాత పూర్వకంగా ఇవ్వాలని అలాగే 90% స్థానిక ఆదివాసీలకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదివాసీలకు మోసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని వారు హెచ్చరించారు. 3 పంచాయితీల నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత హాజరయ్యారు.

## గిరిజన ఎమ్మెల్యేలు బాధ్యతరహితంగా వ్యవహరిస్తున్నారు : ఆదివాసీ జెఏసి



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఆదివాసీ ఎమ్మెల్యేలు బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు మండిపడ్డారు. బోయవాల్మీకులను, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని వ్యతిరేఖించకుండా, ఎమ్మెల్యేలు ఊర్ల మీద పడి జగన్మోహన్ రెడ్డి కి పాలాభిషేకాలు చేస్తు న్నారంటే ఎంత ధైర్యం అంటూ మండిపడ్డారు. ఒకవైపు ఆదివాసీలు ఆందోళన చెంది గగ్గోలు పెడుతుంటే కనీస బాధ్యత లేకుండా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉన్న బోయలందరిని కలపాలని తీర్మానం చేశారు. తమ ప్రభుత్వం మాత్రం రాయలసీమలో నాలుగు జిల్లాలలో ఉన్న బోయలకు మాత్రమే గిరిజన జాబితాలో కలపాలని తీర్మాణం చేశామని కనీస ఆలోచన లేకుండా మాట్లాడుతూ మరో వైపు షెడ్యూల్ ప్రాంత గిరిజనులకు ఎటువంటి నష్టం జరగనివ్వమని చెబు తున్నారని ఆదివాసి జాతి ఉన్నంత వరకు వీరే అధికారంలో ఉంటారన్నట్లు కబుర్లు చెబుతున్నారని లం బాడ, ఎరుకల్ని ఎప్పుడు గిరిజన జాబితాలో కలిపారో, వారి అభివృద్ధి ఎలా ఉందో ఒక్కసారి కళ్లు తెరిచి చూడండని, బోయ వాల్మీకుల నుండి ఎక్కువ మొత్తంలో ఎడుగురు అందుకొన్నట్లు ఉన్నారని, చంద్రబాబు నాయుడు, జగన్ ఒకటేనని, గత ప్రభుత్వం హాయంలో అప్పటి ఆదివాసీ ఎమ్మెల్యేలైన గిడ్డి ఈశ్వరీ, మొడియం శ్రీనువాస్, కిడారి సర్వేశ్వర్రావు చేసిన తప్పిదమే ప్రస్తుత ఎమ్మెల్యేలు చేస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి ఎవరి అభిప్రాయాలతో పని లేకుండా ఉంటున్నారు కాబట్టి కాబట్టి రాజకీయ విమర్శలు మాని, పెద్ద అగాధం ముంచుకొస్తుంది కాబట్టి ఆదివాసీ జెఏసి నాయకులతో కూర్చొని ఈ సమస్యకు పరిష్కారం కోసం వెతకాలని లేదంటే గత ఎమ్మెల్యేలకు పట్టిన గతే ఈ ఎమ్మెల్యేలకు పడుతుందని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులే కాదు, తెదేపా, బిజెపి నాయకులు కూడా తమ అధినాయకత్వం ఎలా వ్యవహరిస్తుందో తెలుసుకోవాలని అన్నారు. జెఏసి నామకుడు, దేవరాపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, జెఏసి జిల్లా ప్రతినిధి కొర్ర నీలకంఠం పాల్గొన్నారు.

## భీమిలిలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

భీమిలి పార్టీ కార్యాలయం వద్ద బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భీమిలి అర్బన్ మండల అధ్యక్షురాలు కంటుభుక్త సునీత అధ్యక్షతన, భీమిలి నియోజకవర్గ కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగుర వేశారు. రామానాయుడు మాట్లాడుతూ 1951లో భారతీయ జన సంఘ్‌ను డా. శ్యామప్రసాద్ ముఖర్జీ స్థాపించారనీ, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పార్టీ విధి విధానాలు రూపొందించారని తరువాత 1977లో జనతా పార్టీగానూ, 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిందని అన్నారు. మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయి నేతృత్వంలో దేశంలో జాతీయ రహదారులు, పేదవారికి ఇల్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారని, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, సర్జికల్ స్ట్రైక్, రామ జన్మభూమి సమస్య పరిష్కారం, స్వచ్ఛభారత్, కిసాన్ సమ్మాన్ నిధి, అయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి అవాస్ యోజన వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటూ భారత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని అన్నారు. జిల్లా మత్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి బూర అశోక్ కుమార్, ఉపాధ్యక్షురాలు పోలుబోతు విజయ, బిజెపి నాయకులు నల్లి సత్యం, డి.సూర్య నారాయణ, అవనాపు రమణమ్మ, దొకర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం



భీమునిపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదంలో తన కాలుని పోగొట్టుకొని నిరాశ్రయురాలు అయిన లక్కవరపుకోట మండలము పిల్ల అగ్రహారం గ్రామం నివాసి పొట్నూరు గాయత్రి కుటుంబ సభ్యులుకు వైద్య ఖర్చులు నిమిత్తం తాటితూరు శ్రీ శాలివాహన(కుమ్మరి) యువజన సేవా సంఘం పెద్దల సమ క్షంలో రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. కుల పెద్దలు పొట్నూరు ఎర్రిబాబు, ఊశెట్టి అప్పలరాము, తాటిపూడి కొండలరావు (సంఘ వైస్ ప్రెసిడెంట్), తాటిపూడి త్రినాథ్ (సంఘ సెక్రెటరీ), తాటిపూడి పైడిరాజు, వీరారపు కాళిదాసు (కులసంఘం సభ్యులు) పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపై అవగాహన : డా.కుప్పిలి సురేష్ బాబు



పీఎం పాలెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

కుల, మత, జాతి ప్రాంతాలు ఆర్థిక తేడాలు లేకుండా అందరికీ ఒకే విధమైన ఆరోగ్య రక్షణ నాణ్యమైన సేవలు అందించడమే తమ ధ్యేయమని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పడిన రోజున ప్రపంచ ఆరోగ్యదినం జరుపుకుంటారు. 1948 ఏప్రిల్ 7న ఐక్యరాజ్యసమితి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరిపారు. 2023 యొక్క థీమ్ ఏమనగా అందరికి ఆరోగ్యం ఈ ప్రపంచ ఆరోగ్య సంస్థ ముఖ్య ఉద్దేశం ఏమనగా మలేరియా, ఎయిడ్స్, కొవిడ్-19, వంటి ప్రాణాంతక అంటువ్యాధులకు అరికట్టడానికి నిరంతరం కృషి చేస్తుందని ప్రజలకు ఇది రక్షణ రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మంచినీటి సరఫరా, అత్యవసర సమయాల్లో ఆరోగ్యకరమైన అంశాలపై సమన్వయం, వాతావరణంలో వచ్చే మార్పులను అధిగమించడానికి దోహదం చేస్తుంది. ఈ రోజున ఆరోగ్యానికి సంబంధించి వివిధ ఆరోగ్య సంస్థలు ప్రజలకు అవగాహన కల్పించడానికి కార్యక్రమం ఏర్పాటు చేస్తుంది అయినప్పటికీ ప్రజల్లో పూర్తి అవగాహన కలిగించాలని భావనతో ఈ ప్రపంచంలో సగం జనాభా ఇప్పటికే తగిన వైద్యం అందడం లేదని, కొన్ని దేశాల్లో కనీస వైద్యం కూడా ఉండటం లేదని వైద్య సౌకర్యాలు అందడం లేదని, గర్భిణుల అవస్థలు పడుతున్నారని, చాలా దేశాల్లో ఎయిడ్స్, టీబీ, మలేరియా, వంటి వ్యాధులబారిన పడి చనిపోయారని, ప్రతివ్యక్తికి కూడు గుడ్డతో పాటు అందరికీ ఆరోగ్యం కనీస సదుపాయంగా కలిగించాలని ముఖ్యం ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యం ప్రతి మానవుడి జన్మ హక్కు. పర్యావరణం కలుషితం అయితే అది తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. మనం పీల్చే గాలి ఎంత వరకు నాణ్యమైనది ఎప్పుడైనా గమనించారా ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం దాదాపు ప్రపంచ జనాభాలో దాదాపు 99శాతం కలుషిత గాలి వలన మరణిస్తున్నారు. కాలుష్యం కారణంగా వచ్చే జబ్బులు ప్రత్యేకంగా వస్తాయి ఏమనగా ఆహార పోషణ లోపం వలన వచ్చే జబ్బులు, జీవనశైలి మార్పుల వల్ల వచ్చేవి, పుట్టుకతో వచ్చేవి, వృత్తిపరంగా వచ్చేవి, పర్యావరణ పరంగా వచ్చినవి వీటన్నింటిలో కాలుష్యం ద్వారా వచ్చే జబ్బులే ముఖ్యమైనవి. కాలుష్యం ఎక్కువగా శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు ఆస్తమా, దగ్గు, బ్రాంకైటిస్, వంటి వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా పరిశ్రమల్లో పనిచేసే వారు అనువంశిక వృత్తులు చేసే వారు ఈ కాలుష్యానికి ఎక్కువగా గురి అవుతారు తీవ్రమైన కాలుష్యం వల్ల శ్వాస ఆడకపోవడం, గుండె జబ్బులు పక్షవాతం శరీరంలో గ్లూకోజ్ లో తేడాలు, క్యాన్సర్లు, కాలేయ, ఉదర సమస్యలు, సంతాన లోపం, థైరాయిడ్ వంటి సమస్యలు చిన్న పిల్లలు జబ్బులు వస్తాయి. నివారణ - జాగ్రత్తలు ఏమనగా పర్యావరణం, కాలుష్యం కారణంగా వచ్చే జబ్బులను ఎవరి కోసం వేచి చూడకుండా మనకు మనమే జాగ్రత్తలు తీసుకోవాలి. రక్షణ మార్గదర్శకాలు పాటించాలి, పసి పిల్లల నుండి వృద్ధుల వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి, అక్కడ ఉన్న రసాయనం బట్టి రకరకాల వ్యాధులు వస్తాయని దీని కోసం ప్రజలు ప్రభుత్వం ఇతర ఇతర స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పోరాడాలని వ్యక్తిగత లేదా పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని అవసరమైతే మాస్కులు ప్రతి ఒక్కరు ధరించాలని నదుల్లో సముద్రాల్లో ప్లాస్టిక్ ఎక్కువగా పేరుకుపోవడం వలన అని మంచినీటిలో కలిసిపోయి వివిధ రకాల క్యాన్సర్లకు కారణమవుతుందని శబ్ద కాలుష్యంతో వినికిడి లోపం వస్తుందని సురక్షితమైన నీటిని తాగాలని వాహనాల నుండి వచ్చిన కాలుష్యాన్ని అదుపులో ఉంచాలని డంపింగ్ యార్డులు నిర్మించినప్పుడు ప్రజలకు ఊరికి చాలా దూరంగా నిర్మించాలని బోరింగు బావులు నిర్మించేటప్పుడు ఎటువంటి కాలుష్య పదార్థాలు, బురద నీరు ఇటువంటి కాలుష్యాలు అందులో కలవకుండా చూసుకోవాలని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటంకు సరిపడా నిద్ర చెడు అలవాట్లకు దూరంగా ఉండటం రెగ్యులర్గా హెల్త్ చెకప్ చేయించుకోవడం వ్యాయామం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటివి చేయాలని పై విధంగా సమాజ సేవలో భాగంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ విశాఖ జిల్లా సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు విపులంగా తెలిపారు. పై విధంగా సార్వజనిక ఆరోగ్యానికి డాక్టర్ సురేష్ తగిన సూచనలు తెలిపారు.

## సి.జె.ఎమ్. పన్ను బకాయిలో సిఫారసు ఎవరిది : పిట్ట సురేష్

భీమునిపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



భీమునిపట్నం జోనల్ ఆఫీస్ పరిధిలో రికార్డు స్థాయిలో ఆస్తిపన్ను బకాయిలు వసూలు చేశాం అని చెప్తున్న కార్పొరేషన్ అధికారులు మరి చిట్టివలస జూట్ మిల్ వారు సుమారు రూ.22 కోట్ల బకాయి ఉన్నప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా మిమ్మల్ని నిరోధిస్తున్నది ఎవరో బహిరంగంగా తెలపాలని చిట్టివలస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ డిమాండ్ చేశారు. జోనల్ ఆఫీస్ పరిధిలో ఆస్తి పన్ను బకాయిదారుల్లో ప్రథమ స్థానంలో ఉన్న సీజేఎమ్ వారి జోలికి ఎందుకు పోవడం లేదు. సామాన్యులు చిన్న మొత్తంలో బాకీ పడితే వారి ఇండ్లు లేదా దుకాణాలు వద్ద సచివాలయ సిబ్బంది, కార్పొరేషన్ సిబ్బంది వారిని రోడ్డుపై నిల్పోబెట్టి నానా హడావిడి చేస్తారు. అతిపెద్ద ఆస్తి పన్ను బకాయి దారుగా అవార్డు అందుకోదగిన వారి పట్ల ఉదాసీనత చూపడానికి కారణం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. లోటు బడ్జెట్‌తో ఉన్న మన ఖజానాకు సమ్మరీ ట్రైల్ కేసు (ఎస్‌టిసి) కింద 45 రోజుల్లో కోర్టు అనుమతితో ఆస్తిజప్తుకు వెళ్లగలిగే మీరు వారి బకాయి వసూలుకు ప్రయత్నించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. జూట్ మిల్ వారు అమ్ముకునే ఆస్తులకు ఎన్.ఓ.సి.లు ఇచ్చి, వారు వ్యాపారం చేసుకునేందుకు అనుమ తులు ఎలా ఇస్తున్నారు. ప్రస్తుతం సిజెఎం వారు అమ్మిన స్థలంలో జీవీఎంసీ అనుమతితో వేస్తున్న లేఔట్ స్థలా నికి పన్ను బకాయి ఉండి కూడా అనుమతులు ఇచ్చారంటే తెర వెనక ఉన్న పెద్ద నేత ఎవరో అందరికీ తెలుస్తుంది. నేతల ఒత్తిళ్లకు తలొగ్గి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చినట్లయితే తరువాత జరిగే పరిణామాలకు ఇబ్బంది పడేది అధికారులే అన్న విషయాన్ని గమనించుకోవాలని అన్నారు.

## దివిస్ ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ



భీమునిపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

బాలికల విద్యను ప్రోత్సహించేందుకు దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ సమీపంలోని ఐదు పంచాయితీలకు చెందిన 8,9,10వ తరగతి చదువుతున్న 190 మంది బాలికలకు భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులమీదుగా చిప్పాడలో జరిగిన ఒక కార్యక్రమంలో పంపిణీ చేయడం జరిగింది. శాసనసభ్యులు మాట్లాడుతూ సమీపంలోనీ వివిధ ప్రాంతాల నుంచి హై స్కూల్‌కి వచ్చే బాలికలకు ఈ సైకిల్స్ చాలా ఉపయోగపడతాయన్నారు. సమీప ప్రాంతాలలో విద్యాభివృద్ధికి దివిస్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. భీమునిపట్నం మండలంలోని 14 గ్రామ సచివాలయాలకు సుమారు రూ.14,75,000 విలువచేసే మినీ ఆర్.ఓ.ప్లాంట్లను ఆయా పంచాయితీలకు అందజేయడం జరిగింది. గ్రామాలలో మెరుగైన పారిశుధ్యం కోసం ఐదు లక్షల పదివేల విలువ చేసే బ్లీచింగ్ పౌడర్‌కు సంబంధించిన చెక్కును దివిస్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఎన్.రావు చేతులమీదుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.వెంకటరమణకు అందజేశారు. సర్పంచులు, అధికారులు, దివిస్ కన్సల్టెంట్ వరహాలరెడ్డి, సిఎస్ఆర్ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా అక్క చెల్లెమ్మలకు కొండంత భరోసా : అవంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



భీమిలి మండలం, చిప్పాడ పంచాయితీలో ఘనంగా మండల 3వ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం ఘనంగా సాదర స్వాగతాంజలి మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అవంతి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం 2022-2023సం.కు సంబంధించిన 3వ విడత వైఎస్సార్ ఆసరా భీమిలి మండలంలో 1156 స్వయం ఉపాధి సంఘాలకు గానూ 12,163 మంది లబ్ధిదారులకు రూ.9కోట్ల 29 లక్షలు 896 చెక్కును మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాదయాత్రలో భాగంగా ఏదైతే మాటిచ్చారో మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టు కొని మాట తప్పకుండా మడం తిప్పకుండా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఇది ఇప్పటికే రెండు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 78,94 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు ఇప్పటికే 2 విడతల్లో రూ.12,578 కోట్లు ఆర్థిక సాయాన్ని అందించి వారికి ఊరట నివ్వడం జరిగిందని మూడో విడతగా రూ.19,178కోట్లు అందించడం జరిగిందని, అందులో భాగంగా 4వ వార్డులో రూ.2కోట్ల 58 లక్షలు అందివ్వడం జరిగిందని డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన మహిళా రిజర్వేషన్ అమలు చేయడంతో పాటు మహిళా సాధికారత కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి అందించి మాతృమూర్తులకు బిడ్డగా ఆడపడుచులకు అన్నగా వేసే ప్రతీ అడుగులోనూ చేసే ప్రతీ ఆలోచనలోనూ మహిళా పక్షపాతి అయి సంక్షేమం సామాజిక న్యాయంతో జగనన్న ప్రభుత్వంలో మహిళలే మహారాణులు అనే రీతిలో నూతన పాలన ఒరవడులు తీసుకు వచ్చారని ఇంటికి ఇల్లాలు దీపం ఆ దీపం అనే మహిళ ఇంటిల్ల పాదికి వెలుగులు నింపాలనే వైఎస్సార్ ఆసరాని ప్రవేశ పెట్టి 3 విడతలో కూడా అందించడం జరిగిందన్నారు. డ్వాక్రా సంఘం వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించడం జరిగింది. ప్రభుత్వ అధికారులు తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీఓ వెంకటరమణ, మండల నాయకులు జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, సర్పంచ్ గాడు వెంకట నారాయణ, సూరిబాబు, సరగడ రఘునాథరెడ్డి, గాడు శ్రీను, మద్దిల వెంకటరమణ, దాట్ల పెద్ద బాబు, ఎ.ఎమ్.సి. చైర్మన్ యల్లమంచిలి సూర్యనారాయణ, ఆయా పదవుల్లో ఉన్న సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారించవచ్చు : ఎస్సై రఘురాం



ఆనందపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారించవచ్చని ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం పేర్కొన్నారు. గురువారం ఆనందపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలపై ప్లే కార్డుల ద్వారా అవగాహన కల్పించారు. ఆనందపురం మార్కెట్ ఫ్లైఓవర్ నందు హెల్మెట్ లేని వాహన దారులకు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించడం వలన ఏదైనా రోడ్ ప్రమాదం జరిగితే ప్రాణాలను కాపాడుకోవచ్చు అని, హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదన్నారు, గత సంవత్సరం హెల్మెట్ లేకపోవడం వలన 147 మంది ద్విచక్ర వాహన దారులు చనిపోయారని అందువలన ద్విచక్ర వాహన దారులు అందరూ హెల్మెట్‌ను విధిగా ధరించి, ట్రాఫిక్ రూల్స్ పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలన్నారు.

## వెల్లంకి గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఆనందపురం,ఏప్రిల్ 6 ప్రభాతవార్త

విశాఖ జిల్లా, భీమిలి నియోజకవర్గం, ఆనందపురం మండలంలో గల వెల్లంకి గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిజెపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్, వెల్లంకి శక్తి కేంద్రం ప్రముఖ్ పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి సీనియర్ నాయకులు రూపకుల విశాలాక్షి ట్రస్ట్ వ్యవస్థాపకులు, రూపకులా రవి కుమార్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీల భారతీయ జనతా పార్టీని స్థాపించారని, దేశం కోసం, ధర్మం కోసం, ప్రాణ త్యాగాలతో, కాషాయయోధులు నిర్మించిన పార్టీ అని, వ్యక్తిగత అ జెండా కంటే పార్టీ జెండా ముఖ్యం అన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు శక్తి కేంద్ర ప్రముక్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ మాట్లాడుతూ బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెల్లంకి గ్రామంలో 4 పోలింగ్ బూత్‌లలో బిజెపి బలంగా ఉందన్నారు. బిజెపి జిల్లా మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు, యోలూరి ధర్మవతి, బూత్ స్థాయి అధ్యక్షులు, బోర శ్రీను, పి.సాయి రమేష్, పి.కాంతి, పి.సాయి కిషోర్,బుత్తల రాజు, బంక సీతం నాయుడు, దుక్క అప్పల సూరి, బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పద్మనాభ మండల తెదేపా అధ్యక్షులు కోరాడ రమణకు ఘన సన్మానం

పద్మనాభం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం లో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద కోరాడ రమణను మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించాయి బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన విశాఖపట్నంలో జరిగిన జోన్ వన్ సమీక్ష సమావేశంలో ఉత్తరాంధ్రలో మొదటి పది స్థానాలలో పద్మనాభం మండలం టీడీపీ పార్టీ పూర్వ వైభవం సంతరించుకొని మండల అధ్యక్షుడు కోరాడ రమణ కృషి వాళ్ళ పనితీరులో 2వ స్థానం సాధించుట జరిగిందని తెలిపారు. పద్మనాభ మండలం టీడీపీ మండల కార్యకర్తలు, నాయ కులు కోరాడ రమణను ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. మాజీ జడ్పిటిసి కేదాము మాజీ ఎంపీపీ కేలేలా వతి మాజీ ఎంపీటీసీ ఆవాల గంగరాజు పద్మనాభం ఎంపీటీసీ కే లక్ష్మి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేవి సత్యనారాయణ మజ్జి నందేశ్ కే ఎర్రి నాయుడు రాంసింగ్ సన్యాసిరావు మాజీ సర్పంచ్ పాండ్రంకి అప్పలనాయుడు వెంకటాపురం సర్పంచ్ కె రమణ తుని వలస మాజీ సర్పంచ్ ఆర్ఏఎన్ మూర్తి గడ్డ ప్రసాదు మా చిన్నాపురం సర్పంచ్ ఈగల శ్రీరామమూర్తి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు.

## భీమిలి నియోజకవర్గం తెదేపా బీసీ సెల్ అధ్యక్షులుగా కంటుబోతు ఎర్రి నాయుడు




పద్మనాభం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాలు మేరకు అలాగే భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజాబాబు ఆదేశాలు మేరకు విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కంటుబోతు ఏర్నాయుడుకి భీమిలి నియోజకవర్గం బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం జరిగింది. భీమిలి నియోజకవర్గం పరిధి పద్మనాభం మండలం పద్మనాభం గ్రామం జంక్షన్‌లో ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు మండల ఎక్స్ జడ్పిటిసి ఆధ్వర్యంలో కంటుబోతు ఏర్నాయుడుకి దుశ్శాలువాతో సన్మానం చేసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పద్మనాభం తెలుగు దేశం పార్టీ మండల కుటుంబ సభ్యులందరూ పాల్గొని అభినందనలు తెలిపారు.

## వైద్య ఆరోగ్య రంగంలో ఫ్యామిలీ డాక్టర్ ఒక మైలురాయి

### పేదలకు మరింత చేరువగా ప్రభుత్వ వైద్యం : ప్రభుత్వ విప్ శ్రీకరణం ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానం దేశ చరిత్రలోనే వైద్య ఆరోగ్య రంగంలో ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ అన్నారు. గురువారం బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సేవలను నలుమూలల విస్తరించే ఉద్దేశ్యం, అలాగే స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలను నేరుగా అందించే ఉద్దేశ్యంతో జగన్ ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను తీసుకు వచ్చిందని, ఇప్పటికే దశల వారీగా ట్రయల్ రన్స్ నిర్వహించగా, అంతటా సూపర్ సక్సెస్ అయిందని చెప్పారు. ఇప్పుడు పూర్తి స్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు సీఎం జగన్ ప్రారంభించనున్నారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని విజయవంతం చేయాలనీ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా వైద్యాధికారులు, సిబ్బంది పనిచేసేలా కృషి చేయాలని సంబంధిత వైద్యారోగ్య సిబ్బందికి సూచించారు. పిహెచ్‌డికి కేటాయించిన వాహనాన్ని ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై ఎంఎల్ఏ ఆరా తీశారు. పిహెచ్‌సిలోని వార్డు, ఇతర గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార వేదిక గడపగడపకు మన ప్రభుత్వం

చోడవరం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే కార్యక్రమమే గడపగడపకు మన ప్రభుత్వం మని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం చోడవరం మండలం చాకిపల్లి సచివాలయం పరిధిలో గల కన్నంపాలెం గ్రామంలో నిర్వహించిన గడపగడపకుమన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సంక్షేమం ద్వారా ప్రతి ఇంటికి లభించిన సహాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించి, స్థానికంగా అత్యవసరం పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడవకు సత్యారావు, బైనా ఈశ్వరరావు స్థానిక ప్రతినిధులు అధికారులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్‌తో ఇంటి వద్దకే వైద్యం: బూడి

### పేదలందరికీ అందుబాటులో పూర్తి వైద్యం -డాక్టర్ వద్ద కుటుంబ ఆరోగ్య సమాచారం -వెల్నెస్ సెంటర్లో 24 గంటలు అందుబాటులో వైద్యం -తండ్రిని మించిన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

మాడుగుల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రతి పేదవాడికి నిత్యం ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉంటుందని ఉప ముఖ్యమంత్రి పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. గురువారం కే కోటపాడు మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో రూ.17.50 లక్షలతో నిర్మించిన విలేజ్ వెల్నెస్ సెంటర్ను మంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేదలు ఊహించడానికి కూడా లేని వైద్యాన్ని ఆరోగ్యశ్రీతో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందుబాటులోనికి తీసుకువచ్చారన్నారు. వారి కుమారుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంతకు మించి ప్రతి పేద కుటుంబానికి డాక్టర్ అందుబాటులో ఉండే విధంగా, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అమలులోనికి తీసుకువచ్చినట్లు చెప్పారు. వ్యాధిని గుర్తించడం దానిని తగ్గించేందుకు వివిధ రకాల వైద్య సేవలు అందించి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పీహెచ్సీలో ఉన్న ఇద్దరు డాక్టర్లు ఒకరు ఓపిలో, మరొకరు కేటాయించిన గ్రామానికి వెళ్లి పరీక్షలు నిర్వహించి అవ సరమైన మందులు, తగిన వైద్యం అందించడంతో పాటు ప్రతివారం ఆరోగ్యాన్ని పరీక్షిస్తారన్నారు. ముందు రోజు ఏఎన్ఎం, ఆశా సిబ్బంది సమాచారం ఇచ్చి రోగులను అందుబాటులో ఉంచడం జరుగు తుందన్నారు. ప్రభుత్వం విద్యా, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆరోగ్య రంగంలో విప్లవాత్మ కమైన మార్పులు తీసుకొచ్చి ప్రతి గ్రామాలలో డాక్టరు వైఎస్సార్ ఆరోగ్య హెల్త్ క్లినిక్‌లు నిర్మించడం జరిగిందన్నారు. పీహెచ్సీలు అన్ని వాడుకలోకి తీసుకురావడం 108, 104 వాహనాలను బలోపేతం చేయడం ఆరోగ్యశ్రీ అమలు చేయడంతో పాటు ఆరోగ్య ఆసరా కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండే విధంగా అవసరమైన వారిని గుర్తించేందుకు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ఎంతో మేలుచేస్తుందన్నారు. మండలానికి రెండు ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి ఇద్దరు డాక్టర్లతో పాటు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

#### దివ్యాంగుల సమస్య పరిష్కారం

మండలానికి చెందిన జి.రమణమ్మ నరాల బలహీనతతో బాధపడుతున్నారు, ఈ సమస్యను గుర్తించిన జెడ్పీటీసీ అనురాధ తండ్రి ఉపముఖ్యమంత్రి సమక్షంలో సదరు రమణమ్మ సమస్యను జిల్లా కలెక్టరు రవి పటాన్‌కు తెలుపగా అయన సమస్య పరిష్కారానికి వైద్యాధికారులకు ఆదేశించారు.

#### చౌడువాడ అరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం, కలెక్టర్

ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం అనంతరం చౌడువాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుతో కలిసి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌కు అవసరమైన పరికరాలను ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సిబ్బంది కలెక్టర్‌ను కోరగా ఆయన స్పందించి దానికి కావాల్సిన అత్యవసర వైద్య సేవల పరికరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య శాఖ అధికారి జ్యోతి, జడ్పిటిసి అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లి మండలంలో 12 కోట్లతో ఉపాధి పనులు

మాడుగుల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఉపాధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల సిబ్బందిని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదేశించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తారువ, ఎం.అలమండ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి అక్కునాయుడు కల్లాలకు రూ.4.70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మట్టి రోడ్డు పనులను పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. రైతుల పొలాలకు ఎటువంటి నష్టం జరగకుండా సర్వేయరు ఇచ్చిన కొలతలు ఆధారంగా మాత్రమే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. దేవరపల్లి మండలంలో ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది రూ. 12 కోట్ల వ్యయంతో జరుగుతున్న 220 పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారుల్ని ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు ఆదేశించారు. వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ, ఫీల్డ్ అసిస్టెంట్ రమణమ్మ, సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

## వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆడారి ఆనంద్ కుమార్





విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

59వ వార్డు ఎక్స్ సర్వీస్మెన్ కాలనీ, అంబేద్కర్ గ్రౌండ్ నందు 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ, సురేష్, వార్ అధ్యక్షులు రావాల సత్యనారాయణ, పారిశ్రామిక ప్రాంతం మహిళలకు వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమాన్ని భారీ బహిరంగ సభ నందు సుమారు 4 వేల మంది డ్వాక్రా అక్కచెల్లెళ్ల సమక్షంలో ఆడారి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఆనంద్ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం, మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా, వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 79లక్షల డ్వాక్రా సంఘాలకు రూ.6400 కోట్లు మొత్తం మూడు విడతలు చొప్పున మంజూరు చేసి అక్కచెల్లెమ్మల ఖాతాలకు పంపిణీ చేయడమైనదన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సుమారు రూ.34 కోట్ల 45 లక్షలు పంపిణీ చేయడం జరిగిందని గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసి కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే డ్వాక్రా సంఘాలను మభ్యపెట్టడానికి పసుపు కుంకుమగా ఒక పథకాన్ని పెట్టి మభ్యపెట్టారన్నారు. డ్వాక్రా సంఘాల అక్కచెల్లెళ్ల సహాయంతో మీ ఆశీస్సులతో రాబోవు ఎన్నికలలో నేను అభ్యర్థిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో విజయ బావుటా ఎగరవేయాలి అని తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, పార్టీ పరిశీలకుల గతంలో జగనన్న ఇచ్చిన మాట ప్రకారం 2019 ఎన్నికల మేనిఫెస్టోనే పవిత్ర మత గ్రంథంగా భావించి మహిళలకు ఆసరా, చేయూత, నవ శకం, చేదోడు, అమ్మ ఒడి విద్యా దీవెన సున్నా వడ్డీ వంటి నవరత్న పథకాలను అవినీతి రహితంగా పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికి జగనన్న చేర్చడం జరుగుతున్నదని కావున రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో మన జగనన్న తరపున పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఆడారి ఆనంద్ కుమార్‌ని ఆశీర్వదించాలని అక్క చెల్లెమ్మలను కోరడం జరిగిందని తెలిపారు. పార్టీ పరిశీలకులు ఎస్.ఎ.రెహమాన్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు అగ్ర తాంబూలం అని తెలియజేసి జగన్మోహన్ రెడ్డి చెప్పాడంటే, చేశాడంతే అని తెలిపారు. కావున రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో మరల జగనన్న ఆశీర్వదించాలని ఆయన తరపున పోటీ చేయుచున్న నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌ని అత్యధిక గెలిపించాలని అక్కచెల్లెమ్మలకు విజ్ఞప్తి చేశారు. పి రాజబాబు మున్సిపల్ కమిషనర్ జీవీఎంసీ మాట్లాడుతూ 2019 ఏప్రిల్ నెల నాటికి సుమారు రూ.27 వేల కోట్లను డ్వాక్రా సంఘాలకు అప్పటివరకు ఉన్న రుణాలు మొత్తాన్ని నాలుగు విడతల్లో వాళ్ల డ్వాక్రా సంఘాలు ఖాతాలకు జమ చేయుటకు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా ఈనాటికి మూడు వాయిదాలకు గానూ సుమారు రూ.20 వేల కోట్ల వరకు వారి ఖాతాకు ఆసరా పథకం ద్వారా మహిళలకు ఖాతాలకు జమ చేయడం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పంచకర్ల రమేష్ బాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు విశాఖపట్నం జిల్లా ఎస్ఏ రహమాన్ అబ్జర్వర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం పి రాజబాబు మున్సిపల్ కమిషనర్ జీవీఎంసీ, గాదె శ్రీధర్ రెడ్డి (మిలీనియం) ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కృప, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, పూర్ణ సురేష్, స్థానిక కార్పొరేటర్, 59వ వార్డు గుండపు నాగేశ్వర రావు కార్పొరేటర్, 40 వార్డు గులిగిందలు లావణ్య కార్పొరేటర్, 58 వార్డు కొణతాల సుధా 61వ వార్డు కార్పొరేటర్, బల్ల లక్ష్మణరావు 62వ వార్డు కార్పొరేటర్, పాపు నాయుడు, పద్మావతి ఎపిడి డ్వాక్రా, జోన్-5, కలిదిండి బద్రీనాథ్ వైఎస్ఆర్టీయుసి జిల్లా అధ్యక్షులు రేవళ్లు సత్యనారాయణ, గులిగిందల కృష్ణ, పిలక రామ్మోహన్ రెడ్డి, సోమధుల సురేష్, తోనంగి వెంకటరమణి, చుక్కా వరలక్ష్మి, షేక్ అలీమా ఖాన్, మల్ల ధనలత, పుండీ మల్లేశ్వరరావు, కే సంతోష్ కుమార్, పొట్టి మూర్తి పాల్గొన్నారు. గౌరవ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని, ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. డ్వాక్రా అక్కచెల్లెళ్లకు ఆసరా పథకం ద్వారా లబ్ధి చేకూర్చినందుకు కృతజ్ఞతగా డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెళ్లతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. భారీ ఎత్తున డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్పీలు సీఈవోలు మహిళా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమాంబ జాతర

పరవాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం కన్నూరు పంచాయితీ మామిడివానిపాలెంలో వెలసియున్న గ్రామ ప్రజల ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ దుర్గమాంబ జాతర అంగరంగ వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుండి భక్తులు అమ్మవారికి కుంకుమ పూజలు అభిషేకాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం కమిటీ పెద్దల ఆధ్వర్యంలో అమ్మవారి గుడి వద్ద ప్రత్యేక తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు. అలాగే సాయంత్రం మూడు గంటల నుంచి జోడు ఘటాలతో అమ్మవారు గ్రామ పుర వీధుల్లో డబ్బులతో కోలాటాలతో మందు గుండు సామాగ్రితో అమ్మవారి అనుపు మహోత్సవాలు కన్నుల పండుగగా జరిపించారు. అమ్మవారి జాతరలో భాగంగా కమిటీ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## విదేశీ జైళ్లలో 8437 మంది భారతీయులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** విదేశీ జైళ్లలో సుమారు 8437 మంది భారతీయ ఖైదీలు మగ్గుతున్నారని విదేశాంగశాఖ, హోంశాఖలు జాబితా రూపొందించాయి. అత్యధికంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 1966 మంది భారతీయులు ఖైదీలుగా మగ్గిపోతున్నట్లు తేలింది. వీరిలో కొందరు విచారణ ఖైదీలున్నారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలో 1362 మంది, నేపాల్‌లో 1222 మంది ఖైదీలుగా ఉన్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కేంద్ర సహాయ మంత్రి వి.మురళీధరన్ మాట్లాడుతూ తమ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారతీయ ఖైదీలు, విచారణఖైదీలు విదేశీ జైళ్లలోప్రస్తుతం 8437 మంది ఉన్నట్లు తెలిపారు. కొన్ని దేశాల్లో కఠినమై,న చట్టాలు అమలులో ఉన్నందున స్థానిక అధికారులు కూడా ఈ సమాచారాన్ని సాధించలేక పోతున్నారని అన్నారు. 31 దేశ్శాలతో భారత్ శిక్షపడిన వ్యక్తులను బదలీచేసేందుకు ఒప్పందాలుచేసుకుందని, దీనివల్ల విదేశీ జైళ్లలో ఉన్న భారతీయులు భారత్‌కు వచ్చేందుకు వీలువుతుందని, అయితే వారి శిక్షాకాలం భారత్‌లో అనుభవించాల్సి ఉంటుందన్నారు. 31 దేశాలపరంగా ఒప్పందాలుజరిగిన వాటిలో ఆస్ట్రేలియా, బహ్రెయిన్, బంగ్లాదేశ్ బోస్నియా, హెర్జెగోవినా, బ్రెజిల్, బల్గేరియా, కంబోడియా, ఈజిప్టు, ఎస్తోనియా, ఫ్రాన్స్, హాంకాంగ్, ఇరాన్, ఇజ్రాయిల్, ఇటలీ, కజకిస్తాన్, కొరియా, కువైట్, మాల్దీవులు, మారిషస్, మంగోలియా, ఖతార్, రష్యా, సౌదీ అరేబియా, సోమాలియా, స్పెయిన్, శ్రీలంక, థాయిలాండ్, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్, వియత్నాం దేశాలతో ఈ ఒప్పందాలుచేసుకున్నట్లు విదేశాంగమంత్రి వివరించారు. యూరోపియన్ కూటమిలోని దేశాలతో కూడా ఖైదీల బదలీలకు ఒప్పందంచేసుకుందని, వీటిద్వారా వారి సొంతదేశాలకు వెళ్లినప్పటికీ అక్కడ శిక్షాకాలం పూర్తిచేయాల్సి ఉంటుందని మురళీధరన్ వివరించారు.

## ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### లోక్‌సభ 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు షెడ్యూల్‌కన్నా అతి తక్కువ సమయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ముగిశాయి. ప్రతిపక్షాల ఆందోళనలతో వాయిదాల పర్వం కొనసాగింది. దాంతో, ఉభయసభల్లో ఏ అంశంపైనా చర్చ జరగకుండానే రెండో విడత సమావేశాలు ముగిశాయి. షెడ్యూల్‌కన్నా తక్కువ సమయమే పని చేశాయి. మలివిడత బడ్జెట్ సమావేశాల్లో లోక్‌సభ మొత్తంగా 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు పని చేశాయని ఓ థింక్‌ట్యాంక్ సర్వే వెల్లడించింది. పార్లమెంట్ రెండో విడత సమావేశాలు మార్చి 13న ప్రారంభమయ్యాయి. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ పరిశోధక సంస్థ ఇచ్చిన నివేదిక అంశం ఉభయసభలను కుదిపేసింది. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉభయసభల్లో ఆందోళనలకు దిగాయి. దాంతో, సభలు స్తంభించిపోయాయి. షెడ్యూల్ ప్రకారం మలివిడత లోక్‌సభ సమావేశాలు 133 గంటలు నిర్వహించాల్సి ఉండగా, కేవలం 45 గంటలు(34.28 శాతం) మాత్రమే జరిగాయి. రాజ్యసభను 130 గంటలు నిర్వహించాల్సి ఉండగా, 31 గంటలు(24 శాతం) మాత్రమే పని చేసిందని పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ డేటా తేల్చింది. లోక్‌సభలో 4.32 గంటలు, రాజ్యసభలో 1.85 గంటలు ప్రశ్నోత్తరాల కోసం కేటాయించారు. గురువారం ఉదయం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా బడ్జెట్ సమావేశాలు ముగిసినట్లు ప్రకటిస్తూ సభను నిరవధికంగా వాయిదా వేశారు. 14.45 గంటలపాటు సాధారణ బడ్జెట్‌పై చర్చించగా, 145మంది ఎంపీలు అందులో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై 13.44 గంటలపాటు చర్చించగా, 143మంది ఎంపీలు పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులను ప్రవేశపెట్టగా.. ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఆరు బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## బిజెపిలో చేరిన ఎకె ఆంటోని కుమారుడు

### ఒక్క కుటుంబంకోసం కాదు.. దేశం కోసం పనిచేస్తా -పియూష్ గోయల్ సమక్షంలో పార్టీలోచేరిన అనిల్ కె ఆంటోని

**తిరువనంతపురం, ఏప్రిల్ 6:** కాంగ్రెస్ పార్టీనుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించిన కొన్నరోజులకే కాంగ్రెస్ వృద్ధనేత, గాంధీ కుటుంబానికి విధేయుడుగా ఉన్న ఎకె ఆంటోని కుమారుడు అనిల్ ఆంటోని భారతీయ జనతా పార్టీలో చేరారు. అనిల్ ఆంటోని తండ్రియుపిఏ హయాంలో రక్షణశాఖ మంత్రిగా కూడాపనిచేసారు. కేంద్ర మంత్రులు పియూష్‌గోయాల్; వి మురళీధరన్‌ల సమక్షంలో ఆయన పార్టీలోచేరారు. గురువారం అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కూడా ధర్మాన్ని అనుసరించి వ్యవహటిస్తున్నారని, ఒక కుటుంబం కోసం కాదని, దేశం కోసం పనిచేయాలన్నదే తన ధర్మమని అనిల్ పేర్కొన్నారు. ఆంటోని తిరువనంతపురానికి వచ్చిన తర్వాత ఈ తండ్రీ కుమారులిద్దరూ వేరపడినట్లు తెలుస్తోంది. ఎకె ఆంటోని రాజ్యసభ పదవీకాలం పూర్తి కావడంతో ఆంటోని తిరువనంతపురానికి చేరుకున్నారు. బిజెపిలో చేరిన అనిల్ మాట్లా దుతూ తన రాజకీయ కెరీర్ వృద్ధికి తన తండ్రి ఎంతమాత్రం ఉప యోగపడలేదని అన్నారు. ఆంటోని కుమారుడి వైఖరికి పూర్తిగా అసంతృప్తికి గురయినట్లు తెలిపారు. అయితే అనిల్‌మేజర్ అయినందున ఏంచేయాలన్న నిర్ణయం తీసుకునే హక్కు స్వేచ్ఛ ఆతడికి ఉన్నాయన్నారు. 36 ఏళ్ల అనిల్ కె ఆంటోని నాలుగురోజులక్రితమే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలను ఢిల్లీలో కలిసి చర్చలుజరిపారు. జనవరిలోనే ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసారు. బిబిసి డాక్యుమెంటరీపై విమర్శలుచేసారు. పార్టీనుంచి రాజీనామాచేస్తూ ప్రధానిమోడీనే లక్ష్యంగాచేసుకుని ఈ డాక్యుమెంటరీ తీసారన్నారు.

# 'దసరా' విజయం ప్రేక్షకులందరిదీ'

నాని హీరోగా నటించిన తాజా చిత్రం దసరా. మార్చి 30న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుద లైంది.. బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ఈచిత్రంలో కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటించింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ వస్తోంది. ఈసందర్భంగా కరీంనగర్‌లో దసరా బ్లాక్‌బస్టర్ ధావత్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు బిఎండబ్ల్యు కారును నిర్మాత సుధాకర్ చెరుకూరి




బహూకరించారు. దసరా యూనిట్ సభ్యులందరికీ 10 గ్రాముల బంగారు కాయిన్స్‌ను కానుకగా ఇచ్చారు. హీరో నాని మాట్లాడుతూ, దసరా సినిమాను బ్లాక్‌బస్టర్ చేసిన ప్రేక్షకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు అని అన్నారు. థియేటర్లలో ఎంత పెద్దగా సెలబ్రేట్ చేసుకుంటున్నారో మేం చూశామని, మా కడుపు నిండిపోయిందన్నారు.. ఈ చిత్రం గెలుపు యూనిట్‌తోపాటు ప్రేక్షకులందరిదీ అన్నారు. ప్రేక్షకులకు మరోసారి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, దీక్షిత్ శెట్టి తదితరులు మాట్లాడారు.

# విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తమిళ చిత్రం విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్ విడుదలకు సిద్ధంగా ఉంది.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఈ విషయాన్ని ప్రముఖ నిర్మాత ఎలైడ్ కుమార్‌తో పాటు దర్శకుడు వెట్రిమారన్‌ను కలిసి తెలిపారు. గురువారం మేకర్స్ ఈసినిమా టైటిల్‌తోపాటు విడుదల తేదీని ప్రకటించారు.. తెలుగులో విడుతలై



పార్ట్1 పేరుతో రూపొందుతున్న ఈచిత్రం ఏప్రిల్ 15న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానుంది.. వెట్రిమారన్ రచన, దర్శకత్వం వహించిన చిత్రం విడుతలై పార్ట్1. ఈచిత్రం ఒక తీవ్రమైన క్రైమ్ ప్రొసీజర్ థ్రిల్లర్ అన్నారు. ఇది తిరుగుబాటు నాయకుడైన పెరుమాళ్, ఆపరేషన్ ఘోస్ట్ హంట్ కింద అతన్ని పట్టుకోవటానికి ప్రయత్నాలు చేస్తున్న పోలీసు అధికారులు చుట్టూ తిరుగుతుంది.. సూరి కుమారేశన్ పాత్రను పోషిస్తున్నారు. గౌతమ్ మీనన్, రాజీవన్ మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి 31న విడుదలై ప్రశంసలు అందుకుంది. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 15న గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగులో విడుదల కానుంది.

# 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'

బిగ్‌బెన్ సినిమాస్ బ్యానర్‌లోరాబోతున్న చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో..చైతన్యరావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు.. తాజాగా ప్రిన్స్ హెన్రీ సంగీతం అందించిన



చిత్రం నుంచి మొదటి లిరికల్ సాంగ్‌ను నటుడు ప్రియదర్శిచే విడుదల చేశారు.. కథా నేపథ్యాన్ని బట్టి 80ల్లో నాటి రెట్రోమ్యూజిక్‌ను గుర్తుచేసేలా కంపోజింగ్, ట్యూన్ కన్పిస్తున్నాయి.. ప్రియదర్శి మాట్లాడుతూ, పాట చాలా బాగుందన్నారు. మంచి టీం దొరికిందన్నారు.. ఇలాంటి కథలు ఎంచుకున్నందుకు చైతన్యకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. ఈచిత్రంమంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో చైతన్యరావు, సంగీత దర్శకుడు ప్రిన్స్ హెన్రీ, శ్రీనివాస్ మౌళి, నిర్మాత యష్ గంగినేని, దర్శకుడు చెందు ముద్దు మాట్లాడారు. త్వరలో ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోందని మేకర్స్ తెలిపారు.



# ఛాలెంజింగ్ రోల్ చేశా

రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్‌వర్మ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. ఈచిత్రం ఏప్రిల్7న (శుక్రవారం) విడుదల అవుతోంది.. ఈసందర్భంగా ఈచిత్రంలో కథానాయికల్లో ఒకరైన మేఘా ఆకాష్ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు మీకోసం.

**ఈచిత్రంలోకి ఎలా వచ్చారు?**
సుధీర్‌వర్మగారు ఈకథ చెప్పారు. కథ చాలా బాగుంది.. అయితే ఇందులో నాది సవాల్‌తో కూడిన పాత్ర..ఇది నాకు డిఫరెంట్ రోల్.. ఇలాంటి పాత్ర ఇది వరకుచేయలేదు. ఈ ఛాలెంజ్‌ను తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఒక రెండు రోజులు తర్వాత ఓకే చెప్పాను..

**మీ పాత్రలో ఉన్న ఛాలెంజ్ ఏంటి?**
ఇందులో నాది చాలా ఆసక్తికరమైన పాత్ర. కామెడీ, ఇంటెన్స్, ఇలా అన్ని వేరియేషన్స్ ఉన్న పాత్ర.. ఇందులో కొన్ని సీన్లు ఉన్నాయి.. అలాంటి సీన్లు నాకు కొత్త.. అది సవాల్‌గా అన్పించింది.. ఈ కథలో నాది కీలకమైన పాత్రే. జర్నీ చాలా సరదాగా సాగింది.

**రవితేజగో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
రవితేజగారు పెద్దస్టార్. అంత పెద్దస్టార్ అయినప్పటికీ సెట్‌లోనాకు ఏదైనా సీన్ కష్టం అన్పిస్తే.. నాకు వచ్చే వరకుఎదురుచూస్తారు. డైలాగులు ప్రాక్టీసు చేయిస్తారు. బ్రేక్‌లో అయన చెప్పే మాటలు చాలా సెన్సిబుల్‌గా ఉంటాయి.. రవితేజగారి నుంచి చాలా విషయాలునేర్చుకున్నాను. ఆయనతో వర్క్‌చేయటం గ్రేట్‌ఎక్స్‌పీరియన్స్.

**ఈ కథలో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏంటి?**
కథ అంతా చాలా కొత్తగా అన్పించింది.. స్టోరీలైన్ చాలా నచ్చింది.. చాలా డిఫరెంట్‌గా ఉంది.. ఓ పెద్ద హీరో ఈ కథను చేయటం సర్‌ప్రైజ్‌గా అన్పించింది.

**రావణాసుర గురించి ఒక్కలైన్‌లో చెప్పాలంటే?**
టైటిల్‌లో 'హీరోయిన్స్ డునాట్ ఎగ్జిస్ట్' అన్నారు కదా.. అదే ఇందులో చాలా ముఖ్యమైన పాయింట్

**రావణాసుర నుంచి ప్రేక్షకులు ఏం ఆశించవచ్చు?**
ఈచిత్రంలో చాలా ట్విస్ట్ అండ్ టర్న్లు ఉంటాయి.. ప్రతి మలుపులో ఒక సర్‌ప్రైజ్ ఉంటుంది.. ప్రేక్షకులందరూ కచ్చితంగా థ్రిల్ ఫీలవుతారు.

**ఈచిత్రంలో ఫరియా, పూజిత, అను కూడ ఉన్నారు కదా.. వారితో మీ కాంబినేషన్ ఎలా ఉంటుంది?**
నాకు ఫరియా, పూజితో కాంబినేషన్ సీన్లు ఉన్నాయి.

**సుధీర్‌వర్మతో పనిచేయటం ఎలా అన్పించింది?**
సుధీర్‌వర్మగారు చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు. తనకేం కావాలో చాలా క్లారిటీ ఉంటుంది. అయనకి ఓపిక, సహనం ఎక్కువ. మొదటిరోజు రవితేజగారితో షూట్ చేస్తున్నపుడు నాకు డైలాగులు సరిగ్గా రాలేదు.సుధీర్‌వర్మగారు నా దగ్గరికి వచ్చి కావాల్సినంత సమయం ఇచ్చి రిలాక్స్ అవ్వమని చెప్పారు.. కాసేపటికి కుదురుకుని మళ్లీ నేర్చుకున్నాను. ఒక యాక్టర్‌కి చాలా కంఫర్ట్ జోన్ ఇస్తారాయన.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
విజయ్ అంటోనీగారితో ఒక సినిమా ఉంది. అలాగే మా అమ్మగారి సమర్పణలో కూడ ఒక సినిమా చేస్తున్నా.. తెలుగులోకొన్ని కథలు వింటున్నా.

# కుమార్ కాసారంపై ప్రశంసల జల్లు

నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన కుమార్ కాసారంకు చిన్నప్పటి నుంచి సినిమాలంటే మక్కువ. బిటెక్ పూర్తి చేసిన తర్వాత సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ షార్ట్ ఫిల్మ్‌లో యాక్ట్ చేయటం మొదలుపెట్టారు. అయినప్పటికీ సినిమాలపై అతని ప్రేమ ఎపుడూ తగ్గలేదు. సినిమా పరిశ్రమలో వృత్తిని



కొనసాగించటానికి తన ఉద్యోగాన్ని సైతం విడిచిపెట్టారు.. మజిలీ, ఓ బేబీ, సర్‌అండ్ కొండ వంటి సినిమాల్లో యాక్టర్‌గా నిడివి తక్కువ ఉన్నప్పటికీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నారు. మీటర్ మూవీ దర్శకుడు రమేష్ యూట్యూబ్‌లో కుమార్ కాసారం షార్ట్‌ఫిల్మ్‌ను చూసి ఇంప్రెస్ అయి మీటర్ మూవీలో మంచి పాత్ర లభించింది. అంతేకాదు హీరో కిరణ్ అబ్బవరం మీర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో వీరిద్దరి షార్ట్‌ఫిల్మ్ జర్నీని గుర్తుచూస్తే, కుమార్ కాసారం ప్రతిభ, కృషిని అందరి ముందు అభినందించటంతో కిరణ్ అబ్బవరం మీద ప్రేక్షకులకు అభిమానం మరింత రెట్టింపైంది. ఇదిలా ఉండగా కుమార్ కాసారం ఇప్పటికే ఓపెద్ద బ్యానర్‌లో హీరోగా ఓచిత్రాన్ని పూర్తిచేశారు.

మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హీరో సుశాంత్ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రం ఏప్రిల్7న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మిత అభిషేక్ నామా ఈచిత్రం విశేషాలను మీడియాతో పంచుకున్నారు.



# 'రావణాసుర'లో రవితేజను చూసి ప్రేక్షకులు షాక్ అవుతారు

**రావణాసుర కర్త, కర్మ, క్రియ మీరే అని అందరూ చెబుతున్నారు?**
లేదండీ.. అంతా హీరో రవితేజగారిది.. ఆయనే కథని ఫైనల్ చేసి నన్ను పిలిచి సినిమా చేయమని చెప్పారు.. రవితేజగారు కూడ ఇందులో ఒక నిర్మాత.

**శ్రీకాంత్ ఈ కథ మీకు చెబుతన్నపుడు మీకు ఎక్సయిటింగ్‌గాఅన్పించిన అంశాలు ఏంటి?**
ఇంతవరకూ రవితేజగారు ఇలాంటి సినిమా చేయలేదు.. ఈసినిమా చూసిన తర్వాత రవితేజగారు ఇలా కూడ చేయగలుగుతారా;? అని ప్రేక్షకులు షాక్ అవుతారు.. కొత్త కాన్సెప్ట్. ఇది వర్క్ అవుట్ అయితే హీరోలు ఇలాంటి మరిన్ని కథలు ప్రయత్నిస్తారు.

**ఒకపుడు చిన్న సినిమాలు సొంతగా చేసు కునేవారు. ఇపుడు పెద్దసినిమాలు కూడ సొంతగావిడుదల చేసుకునే పరిస్థితి రావటానికి కారణం?**
అది నిర్మాత బట్టి ఆధారపడి ఉంటుంది.. ఈసినిమాను ప్రపంచ వ్యాప్తంగా, మనమే సొంతగా విడుదల చేస్తామనిముందే అనుకున్నాం.. లాభమైనా నష్టమైనా మనం బలంగా నమ్మిన కంటెంట్‌ను మనమే విడుదల చేద్దామని భావించాం.

**మరి ఇందులో రిస్క్ ఉంటుందా?**
ఒక కథ నచ్చి, దానిపై నమ్మకంతోనే డబ్బుపెట్టాం.. నమ్మకం ఉన్నపుడు వేరేవాళ్లకి ఇవ్వటం ఎందుకు? మేం నమ్మిన సినిమా మేమే విడుద లచేస్తున్నాం.. కథ విన్నపుడు నుంచే రావణాసురపై నమ్మకంగా ఉన్నాం.

**రవితేజకు ఈ మూవీ ఎలా ఉండబోతుంది?**
ప్రేక్షకులు థ్రిల్ అయిపోయి షాక్‌లో ఉంటారు. రవితేజగారిని ఇంతక కొత్త కోణంలో చూసే సరికి అదిరిపోయింది కదా అనే ఫ్యాక్టర్ వస్తుంది.. ఇంటర్వెల్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటుంది.. ప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియ్స్ ఇస్తుంది.

**సుశాంత్ పాత్ర గురించి?**
ఒక ఇన్నొసెంట్ ఫేస్‌తో ఫ్రెష్‌గా ఉండాలని సుశాంత్‌ను అనుకున్నాం.. ఇందులో ఆయన చాలా కొత్తగా కన్పిస్తారు.

**అభిషేక్ పిక్చర్స్ సినిమాలు పాన్‌ఇండియా రిలీజ్ అవుతుంటాయి కదా.. రావణాసుర ఎందుకు చేయలేదు?**
ఇక్కడ విడుదలైన తర్వాత ఇదే సబ్జెక్టుతో పాన్‌ఇండియా ప్లాన్ చేయాలనే ఆలోచన ఉంది.

**మీరు సుధీర్ వర్మగారు చేసిన కేశవ ఓకే అన్పించింది.. మరి రావణాసుర ఎలా ఉంటుంది?**
నిర్మాతగా నాకు కేశవ కమర్షియల్‌గా వర్కవుట్ అయ్యింది.. అయితే బ్లాక్‌బస్టర్ మిస్ అయ్యింది. రావణాసురతో బ్లాక్‌బస్టర్ వంద శాతం కొడతాం.

**రావణాసురకు సీక్వెల్ ఉంటుందా?**
ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తే సీక్వెల్ చేస్తాం. రావణాసుర కథకి ఆ అవకాశం ఉంది.

**'ప్రేమవిమానం' ఎంతవరకు వచ్చింది?**
పూర్తయింది.. నెక్స్ట్‌మంత్ విడుదల చేస్తున్నాం.

**డెవిల్ ఎపుడు?**
క్లైమాక్స్ నడుస్తుంది.. రెండు మూడు నెలల్లో విడుదల చేస్తాం.. డెవిల్ 2కూడ ఉంది.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**
2024లో దాదాపు ఏడు సినిమాలు లాంచ్ చేస్తాం.

# హనుమంతుని పాత్రలో దేవదత్త నాగే

ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జోడీగా నటించిన సినిమా ఆదిపురుష్... ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు. రామాయణ ఇతిహాసం ఆధారంగా రూపొందించారు. ప్రభాస్ రాముడిగా కన్పించనున్నారు.. ఈచిత్రం లో హనుమంతుని పాత్రలో దేవదత్త నాగే నటించారు.. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా దేవదత్త హనుమాన్ గెటప్‌లో ఉన్న లుక్‌ను విడుదల చేశారు. దీంతోపాటు రిలీజ్ చేసిన ఓ పాట ట్యూన్‌తో పాటు లిరిక్స్



అద్భుతంగా ఉన్నా యి.. ఈ పాటన చూస్తే బ్యాగ్రౌండ్‌న అదిరి పోతుందని ముందు అన్పి స్తోంది. హనుమంతుడు అంటే బలం, విధే యత మూర్తీభరించిన యోధుడు.. ఆ విషయమై హైలెట్ అయ్యేలా అదిపురుష్ మేకర్స్ శ్రీ భజరంగ భళీ పోస్టర్‌ను ఆవిష్క రించారు.. త్వరలో ప్రమోషన్స్‌ను మరింత వేగంగా స్టార్ట్ చేయనున్నారు. ఏడాది జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 9న కీరవాణి, చంద్రబోస్‌లకు సత్కారం

ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో నాటునాటు పాటకు ఆస్కార్ అందుకున్న ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గీతరచయిత చంద్రబోస్‌లను ఈనెల 9న హైదరాబాద్ శిల్పకళావేదికలో సన్మానం జరుగుతుందని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తెలిపింది.. కార్యక్రమంలో సినీ పరిశ్రమకు సంబధించిన నటీనటులు, నిర్మాతలు, దర్శకులు, రచయితలు, సాంకేతిక నిపుణులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ మేరకు గౌరవ కార్యదర్శి కెఎల్ దామోదర్ ప్రసాద్ ఒక ప్రకటన చేశారు.




# నేషనల్ థ్రిల్లర్ మూవీ 'స్పై'

కార్తికేయ2 నేషన్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత నిఖిల్ తన తర్వాతి పాన్‌ఇండియన్ మూవీ 'స్పై'తో రాబోతున్నారు.. పాపులర్ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖరరెడ్డి భారీఎత్తున నిర్మిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రాన్ని వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రం నాన్ థియేట్రికల్ రైట్స్‌ను అమెజాన్, స్టార్ నెట్‌వర్క్ కలిసి సొంతం చేసుకున్నాయి.. ఈచిత్రంలో నిఖిల్ సరసన ఐశ్వర్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది..ఆర్యన్ రాజేష్ కంబ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు. యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. ఈచిత్రానికి నిర్మాత కె.రాజశేఖరరెడ్డి కథను అందించారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.



# బీజేపీ విజయమే లక్ష్యంగా పని చేద్దాం

రణస్థలం ఏప్రిల్ 6 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలంతా పని చేయాలని ఆపార్టీ సీనియర్ నాయకులు జీరు గురునాథ్‌రెడ్డికోరారు. గురువారం ఆపార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మండలంలోని నారువ గ్రామంలో పార్టీ జెండానుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పాలన అందిస్తుందని అలాబేడుగు బలహీన వర్గాల అభ్యున్నతికీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. బీజేపీ ఎచ్చెర్ల కన్వీనర్ నడుకుదిటఈశ్వరరావు (ఎన్ఇఆర్) నాయకత్వంతో మనమంతా పార్టీ బలోపేతానికి కృషి చేసి ఎచ్చెర్లలో పార్టీ విజయం సాధించేలా సైనికులాపని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీరు సూరప్పన్న, కొల్లి రాము, నిద్రబంగి రాము, నిద్రబంగి శ్రీరాములు,సరగడ సత్యవతి, కురిమిన అప్పలరామయ్యతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు ప్రచారంలో పాల్గొనాలి

రణస్థలం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి చేపట్టనున్న జగనన్నే మా భవిష్యత్తు ప్రచారకార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య సూచన మేరకు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు జిల్లాల వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు పాల్గొవాలని ఆయా మూడు జిల్లాల వైసీపీ విద్యార్థి విభాగంజోనల్ ఇన్‌చార్జ్ వడ్డాది పాణీకుమార్ సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దుతవారి అభ్యున్నతికీ చేస్తున్న కృషిని మరియు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు ఆవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# 'ఒక గ్రామంలో వైద్యుడు నెల రోజుల్లో రెండుసార్లు సందర్శిస్తారు'

ఆమదాలవలస, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గడప వద్దకే వైద్యసేవలు అందించనున్నామని ఆంధ్రప్రదేశ్ శాసనసభా పతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. నియోజకవర్గ కార్యక్రమాన్ని ఆమదాలవలస మండలం కలుగులవలస గ్రామంలో గురువారం స్పీకర్ తమ్మినేని సీతారాం చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పల్నాడు జిల్లా చలకలూరిపేట మండలంలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రారంభించారన్నారు. ఒక నెలలో ఓ గ్రామ పరిధిలో రెండు పర్యాయాలు సందర్శించి ప్రతి గడపకు వైద్యసేవలు అందిస్తారని అన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లో 14 రకాల టెస్ట్‌లు మరియు 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కోసం ఈ నాలుగేళ్లలో 49 వేల వైద్య సిబ్బంది నియమించారన్నారు. గ్రామాల్లో నివశిస్తున్న ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం బాధ్యత తీసుకుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ఆయన అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 21 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైల్ రన్ చేశారని అది విజయవంతమైందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ కరోనా కాలం నుంచి మనం చాలా పాఠాలు నేర్చుకున్నామని దాని పర్యావసానమే ఈ రోజుల ప్రతి 2000 జనాభాకు ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుచేసి వైద్యసిబ్బందిని నియమించి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ బొడ్డేపల్లి మీనాక్షి, రాష్ట్ర యువజన విభాగా ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటిసి బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ, స్థానిక నాయకులు డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మండల సచివాలయ కోఆర్డినేటర్ నిరంజన్‌బాబు, తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్దే వైకాపా ధ్యేయం

ఆమదాలవలస, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నని గెలిపించుకోవడం అందరి బాధ్యత అని మండల వైకాపా అధ్యక్షుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఈ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించవల్సిన బాధ్యత పార్టీ తరపున సచివాలయ కన్వీనర్లతో పాటు గృహసారధులు, తొలిసారి ప్రజలతో మమేకం కావడానికి, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి గృహసారధి వారికి కేటాయించిన క్లస్టర్లలో ప్రతిరోజూ 10 నుంచి 15 గృహాలను సందర్శించాలన్నారు. ఈ నెల 7 నుంచి 16వ తేదీ వరకు జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమాన్ని ప్రజలంతా కలిసికట్టుగా విజయవంతం చేయాలని శ్రీరామ్మూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ దొడ్డేపల్లి నిరంజన్‌బాబు, మొండేటి కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం ప్రారంభోత్సవం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం గోవిందపురం సచివాలయంలో డిజిపురం హెచ్‌సి డాక్టర్ అజయ్‌కుమార్ సారథ్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం గురువారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి ప్రారంభించారు. అలాగే నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, నక్క భీమారావు, ఎస్.అన్నపూర్ణ, ఈఓ ప్రసాదరావు, హెల్త్ ఎడ్యుకేటర్ ఈశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎస్.ఢిల్లేశ్వరరావు, హెచ్‌వీ కామేశ్వరి, పార్వతి, శాంతికుమారి, మాదిని కళ్యాణి, మానస, జయలక్ష్మి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకంను ప్రారంభించిన ఎంపీపీ

సోంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



సోంపేట మండలం బెంకిలి గ్రామపంచాయతీ పరిధిలో బలరాంసాగర్‌లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంను ప్రారంభోత్సవం చేసిన ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు, సర్పంచ్ ప్రతినిధి పిరియా ధర్మేంద్ర, జింకిభద్ర సర్పంచ్ ప్రతినిధి తామాడ శేఖర్, తట్ట షణ్ముఖరావు, కోట రాజు, మద్దు వాసు, జింకిభద్ర వైస్ సర్పంచ్ సాహుకారి జాని, ఎన్ని అజయ్, ఈరోతు రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కుమారి, వాలంటీర్లు, ఉపాధిహామీ మహిళలు పాల్గొన్నారు.

# విలేజ్ హెల్త్ క్లినిక్ కాన్సెప్ట్‌లో ఎంపీపీ

సోంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



సోంపేట పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో జరిగిన డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసుతో పాటు సర్పంచ్ నగిరి ప్రభావతి, జెడ్పీటిసి సభ్యులు తడక యశోద జోగారావు, వైస్‌సర్పంచ్ మల్లా వెంకటరమణ, కొర్లాం పిహెచ్‌సి డాక్టర్ వందిత, హెల్త్ ఎడ్యుకేటర్ శివ, 104 సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రంగా ఖండిస్తున్నాం

మందస, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ఉద్దాన ఆత్మీయ కుటుంబ సభ్యుడైన కుత్తుమ లక్ష్మణ్‌పై చేసిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము. మన ఉద్దానం ప్రాంతాల్లో ఇలాంటి భౌతిక దాడులకు దూరంగా ఉండాలని యువతి యువకులకు కోరుకుంటున్నాము. మాకున్న సమాచారం మేరకు మొన్న జరిగిన భూతగాదా గొడవలు గత 50 సంవత్సరాల నుంచి నలుగుతుంది. దీనిపై చాలా మంది పెద్దలు ఇది వరకు చాలా సందర్భంలో మీటింగ్‌లు ఏర్పాటు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. కాబటి ఇరువర్గాల కుటుంబ సభ్యులకు చట్టప్రకారం న్యాయం చేయాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ అప్పలరాజు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వైఎస్సార్ హార్టీకల్చర్ యూనివర్శిటీ మెంబర్ లక్ష్మణ్ తెలిపారు. రాజకీయ స్వలాభం కోసం సంబంధం లేని విషయాలన్ని మంత్రి డాక్టర్ అప్పలరాజుపై విమర్శలు చేయడానికి మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. బుధవారం సాయంత్రం ఆసుపత్రిలో మిత్రుడికి పరామర్శించిన వారిలో మడియా రామకృష్ణ దున్న హరికృష్ణ, అడతాల కుమారస్వామి, బొడ్డు చిన్నారావు, బత్తిని లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

హిరమండలం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ప్రభుత్వోద్యోగం అంటే నెల జీతం మాత్రమే కాదని, ఉద్యోగి పదవీ విరమణ చేసిన తర్వాత ప్రభుత్వం నుంచి రావల్సిన ప్రయోజనాలు సమయానికి అందక చాలా మంది విశ్రాంత ఉద్యోగులు సతమతమవుతున్నారని మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోర్ను సింహాచలం పేర్కొన్నారు. స్థానిక ప్రైవేటు కళ్యాణమండపంలో మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పదవీ విరమణ చేసిన నాడే ఉద్యోగికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహిస్తూ వారికి ఎంత మొత్తం అందుతుందో చెక్కు రూపంలో ఇచ్చేవారని గుర్తు చేశారు. ప్రస్తుత రోజుల్లో చెల్లింపునకు గడువంటూ లేకుండా పోయిందని ఆయన వాపోయారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగికి ప్రతినెల 1వ తేదీన ఫించను చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం 10మంది పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిగ్రస్తునికి రూ.20వేలు ఆర్థిక సహాయం

పాతపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్‌లో గురువారం క్యాన్సర్‌తో బాధ పడుతున్న బైదలాపురం గ్రామానికి సమీపాన ఉన్న సవరగూడ గ్రామానికి చెందిన సవర ప్రకాష్ అనే వ్యక్తి పరిస్థితిని తెలుసుకుని క్యాన్సర్ చికిత్స కోసం మందులు, పౌష్టికాహారం కోసం స్కూల్ విద్యార్థులు, ప్రిన్సిపాల్ కలిసి 20వేలు ఆర్థికసాయం చేయడం జరిగింది.

# సులభ్ కాంప్లెక్స్ పనులు పరిశీలన

పాతపట్నం, ఏ ప్రిల్ 6 ప్రభాతవార్త



పాతపట్నం గ్రామపంచాయతీలో అనకాపల్లి లక్ష్మీ నరసింహాసేవా సంస్థ వారి ఆర్థిక సహాయంతో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ఆదేశాల మేరకు పాతపట్నం వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న పాతపట్నం సులభ్ కాంప్లెక్స్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శుక్రవారం సులభ్‌కాంప్లెక్స్ నిర్మాణం పనులు స్లాబు వేస్తున్న సందర్భంగా వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావు, ఈఓ కూర్మారావు, వార్డు మెంబర్లు, టంకాల సుధాకర్, మజ్జి వరదరాజు, వైసీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, సిర్ల ప్రభాకరరావు, లక్ష్మినరసింహ ట్రస్ట్ సభ్యులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణ సామాజిక భవనానికి నిధులు మంజూరు చేయండి

కవిటి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలంలో గల నాయీబ్రాహ్మణ సామాజిక భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సంఘ ప్రతినిధులు ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్‌ను కోరారు. కవిటి ఎంపీపీ ప్రతినిధి మండల పార్టీ అధ్యక్షులు కడియాల పద్మ ప్రకాష్‌కు నాయిబ్రాహ్మణ సంఘం కవిటి మండలం సామాజిక భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులూ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పూడి లక్ష్మణరావు, లచ్చయ్య మరియు లీగల్‌సెల్ ప్రెసిడెంట్ పులకల శ్రీరాములు, వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, వ్యవసాయ సలహా మండలి ప్రెసిడెంట్ దువ్వు కృష్ణారెడ్డి, ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ వై.నీలయ్య, జెసీస్ ప్రెసిడెంట్ యుగంధర్, కోఆప్షన్ మెంబర్ పాండవ చంద్రశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి ముగ్గురికి గాయాలు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలంలోని జర్జంగి చల్లపేట రోడ్డులో రేగులపాడు గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగుపేట గ్రామానికి చెందిన గొయ్యాన గంగయ్య (53) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గంగయ్య కుమారుడు మోహనరావు ఇంటి వద్ద తన భార్యతో గొడవ పడి చల్లపేట వైపు వెళ్లిపోయాడని అక్కడికి వెతకడానికి సహాయంగా కొర్రాయి కృష్ణారావు, రావుల హరిశ్చంద్ర, మృతుడుకొయ్యన గంగయ్యలు ఆటోలో బయలుదేరి వెళ్లి చల్లపేట కూడలిలో మద్యం దుఖాణం వద్ద ఉన్న తన కుమారుడు మోహనరావును ఆటోలో ఎక్కించుకుని తీసుకు వస్తుండగా ఆటో డ్రైవర్ హరిశ్చంద్ర అజాగ్రత్త వలన ఎదురుగా వస్తున్న వాహనం లైటింగ్ కళ్లపై పడి ఆటో అదుపు తప్పి పక్కన ఉన్న చెట్టుకు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఆటో నుంచి తుళ్లిపడ్డ గంగయ్య అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన వారంతా తీవ్రంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ ఆలీ తెలిపారు.

# ప్రజల కోసమా... సొంతానికా?

కోటబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ప్రస్తుత ప్రభుత్వంలో గ్రామాల్లో మౌలికసదుపాయాల కల్పనలో భాగంగా వీధుల్లో సిమెంట్ రోడ్లు, పారిశుధ్యం మెరుగుకు మురికి కాలువల నిర్మాణం, చెత్తను తొలగించడం తదితర కార్యక్రమాలు చేపడుతుంది. అయితే దానికి భిన్నంగా కొత్తపేట గ్రామంలో సాక్షాత్తు ఆ పంచాయతీ సర్పంచ్ కుటుంబ సభ్యులు ప్రయోజనాల కోసం తన సొంత స్థలంలో సిమెంట్‌రోడ్డు నిర్మించడం అందరికీ ఆశ్చర్యంలోకి ముంచింది. ఈ నిర్మాణం ప్రజల కోసమా, సొంతానికా అన్న చందంలా ఉంది. సిమెంట్ రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో వాళ్ల గృహాలు తప్పా ఇతర గృహాలు లేవు. ఈ విషయమై సంబంధిత పంచాయతీరాజ్ సిబ్బందికి వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి ద్వారా పంచాయతీ తీర్మానం వచ్చిందని సుమారు లక్షా 5వేల రూపాయలు అంచనాల విలువ ఉందని వారు తెలిపారు. అలాగే గ్రామంలో మురికి కాలువలునిర్మిస్తామని, రెండు నెలలుగా కాలువలు తవ్వి ఇంత వరకు సిమెంట్ నిర్మాణం చేపట్టలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలి

గార, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసే బాధ్యత సర్పంచ్‌లు, వాలంటీర్లు, కార్యకర్తలకు ఉందని ఎంపిపి గొండు రఘురాం అన్నారు. గురువారం తూలుగు సర్పంచ్ కొయ్యాన నాగభూషణరావు ఇంటి వద్ద జరిగిన నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం ఈ నెల 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగిన నేపథ్యంలో ప్రతీ వలంటీర్ రోజుకు 15 ఇళ్లను సందర్శించి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చే నవరత్నాల గూర్చి తెలియజేయాలని ఆయన అన్నారు. ఈనాడు ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని అన్నారు. అందువలన ప్రతి వలంటీర్, సర్పంచ్ ఎంపిటిసిలు వాటి గూర్చి వివరించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ పీస శ్రీహరి, గొండు కృష్ణమూర్తి, పీస గోపి, ముంజేటి కృష్ణమూర్తి, మార్పు పృద్వీరాజ్, అరవల రామకృష్ణ తదితరలు పాల్గొని గోడపత్రికను ఆవిష్కరించారు.

# ప్రతి ఇంటికి వైద్యమే లక్ష్యం

బూర్జ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ప్రతి ఇంటికి ఫ్యామిలీ వైద్యం అందించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఫ్యామిలీ వైద్యం పథకాలు అమలు చేశారని ఎంపీపీ కర్నేన దీప అన్నారు. గురువారం ప్రతి ఇంట ఫ్యామిలీ వైద్యం అనే పథకాన్ని ఎపిపేట సచివాలయం వద్ద ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లా డుతూ మండలంలో ప్రతి ఇంటికి వైద్యం అందించేందుకు పూర్తి చర్య చేపడుతున్నారని ప్రజలకు ఎటువంటి వ్యాధి సంభవించినా ఇక నుంచి పట్టణ ప్రాంతాలకు వెళ్లవల్సిన అవసరం లేదని పల్లెలోనే ఆ వ్యాధులు నివా రించేందుకు పిహెచ్‌సి వైద్యులు గ్రామానికి వచ్చి 24 గంటలు విలేజ్ హెల్త్ క్లీనిక్ ద్వారా వైద్యం అందించేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమణారావు, బూర్జ పిహెచ్‌సి అధికారులు డాక్టర్ పావని, డాక్టర్ రాజశేఖర్, డిసిఎంఎస్ మెంబర్ జల్లు బలరాం నాయుడు, పైలెట్ అసిరి నాయుడు, ఎఎన్ఎం ఆమని, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ గృహసారధులకు కిట్లు పంపిణీ

బూర్జ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలంలోని ఉప్పెనవలస, తోటవాడ, అన్నంపేట, కొరగాం,ఎపిపేట, మామిడివలస, పెద్దపేట గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గృహసారధులకు వాలంటీర్లుకు, సచివాలయం వాలంటీర్లుకు జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంపై గురువారం నాయకులు అవగాహన కల్పించారు. అనంతరం వాటికి అవసరమైన కిట్లును ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, జెడ్పీటిసి బెజ్జపురం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సాసీపీ మండల పార్టీ అధ్యక్షులు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడు మూరు సూర్యారావు, కరణం కృష్ణంనాయుడు, ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, కోపరేటివ్ సొసైటీ అధ్య క్షుడు బగాది నారాయణమూర్తి, కరనేని నాగేశ్వరరావు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగేళ్లలో జగన్మోహన్‌రెడ్డి మద్యం దోపిడీ రూ.41వేల కోట్లు

మందస, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



పలాస నియోజకవర్గం మందస మండలం బైరిసారంగపురం గ్రామంలో ఈ రోజు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మాట తప్పడు, మడమ తిప్పడు అనేది ఏ విధంగా ఉంటుందనేది అనేక సందర్భాల్లో చూశాం. మద్యం విషయంలో,ఎన్నికల ముందు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారనేది మనం చూశాం. తన సొంత ఆదాయం పెంచుకోవడం కోసం ఎన్నికల ముందు సంపూర్ణంగా మద్యం నిషేదం చేస్తామని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వేళ మాట తప్పి మడమ తిప్పి తన అనుయాయులతో చేయిస్తూ ఈ రాష్ట్రంలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 41 వేల కోట్ల రూపాయలు దోచుకోవడం జరిగింది. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మామీ మరల అందులోనే మద్యం నిషేదం చేసి మరల ఓటు అడుగుతామని స్పష్టం చెప్పడం జరిగింది. 2024లో మరి ఏ విధంగా ఓటు అడుగుతారని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నారు. నాడు మద్యం నిషేదమని మామీ ఇచ్చి ఈ వేల ఏవైతే ఇంటర్నేషనల్ బ్రాండ్స్ అన్ని కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానం లేకుండా చేసి తన సొంత బ్రాండ్లు జె-బ్రాండ్స్ తయారీ చేసి వాటి ద్వారా 41వేల కోట్లు ఆర్జించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హత్యలు గానీ, మహిళలను ఇబ్బందులు పెట్టడం గాని, హత్యాచారాలు, హత్యలు పెరిగాయని సాక్షాత్తు కేంద్ర హోంశాఖమంత్రి పార్లమెంట్‌లో తెలిపిన సంగతిని కూడా మనం చూశాం. దాదాపుగా 58వేల నేరాలు మహిళలపై జరిగాయనేది కేంద్ర మంత్రి ఇచ్చిన సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువతను నిర్వీర్యం చేసే పరిస్థితి ఉంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పోయాయి. మళ్లీ చంద్రబాబునాయుడును గెలిపిస్తేనే ఈ రాష్ట్రానికి దశ దిశ ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షిరిడీసాయిబాబా ఆలయం 8వ వార్షికోత్సవం

సారవకోట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

తొగిరి గ్రామంలో ఉన్న షిరిడిసాయిబాబా ఆలయం 8వ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మట్ట తాతబాబు ఆధ్వర్యంలో భారీ అన్నదానం ప్రసాదించారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అనేక మంది పాల్గొన్నారు. కళింగపట్నం, గార, ఇతర ప్రదేశాల నుంచి ఆధ్యాత్మిక గురువులు వచ్చి దైవ ప్రవచనాలు ప్రసంగించారు. గ్రామంలో తిరువీధి, ఊరేగింపు, భజనలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# అన్ని శాఖల సమన్వయంతో సంబరాలు విజయవంతం చేద్దాం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో గ్రామదేవత స్వేచ్ఛావతి సంబరాలు విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. ఈ మేరకు కౌన్సిల్ హాల్ ఆవరణలో మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఎలక్ట్రికల్, ఫైర్‌సేఫ్టీ, వైద్యశాఖ తదితర విభాగాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 17 నుంచి మే 15 వరకు నెల రోజుల పాటు గ్రామదేవత సంబరాలు నిర్వహిస్తున్న దృష్ట్యా మొబైల్ టాయ్‌లెట్ల ఏర్పాటు, మంచినీటి సదుపాయం, పారిశుధ్య నిర్వహణ, అదనపు సిబ్బంది నియామకం, స్టాల్స్ ఏర్పాటు, తదితర అంశాలను మున్సిపల్ శాఖపర్యవేక్షిస్తుందని కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. టౌన్ ఎస్సై గోవిందరావు మాట్లాడుతూ అమ్మవారి కమిటీ నుంచి వాలంటీర్లును ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, శాంతిభద్రతలు, రధాల బందోబస్తు, ఇతర అన్ని అంశాలను జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తామని చెప్పారు. తహశీల్దార్ గురు ప్రసాద్ తమ శాఖ పరిధిలో ఉన్నంత మేరకు సంబరాల ప్రశాంత నిర్వహణకు కృషి చేస్తామన్నారు. ఎలక్ట్రికల్ ఎఇ గోవిందరావు మాట్లాడుతూ విద్యుత్అదనపు సిబ్బందిని వినియోగిస్తామని, విద్యుత్ అవాంతరాలు జరగకుండా, ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షిస్తామని చెప్పారు. ఫైర్ అధికారి సూర్యారావు మాట్లాడుతూ తమకు ఔట్‌పోస్ట్ కేటాయిస్తే వలంటీర్లును అప్పగిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి అగ్నిప్రమాదాలుసంభవించినప్పుడు చిన్న చిన్న వాహనాలు, అధునాతన సాంకేతిక రసాయనాలతో కూడిన ఫైర్ సేఫ్టీ వినియోగాన్ని అందుబాటులో ఉంచుతామని చెప్పారు. మెడికల్ ఆఫీసర్ పి.దేవేంద్రరెడ్డి మాట్లాడుతూ మందులు అందుబాటులో ఉంచుతామని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని, నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాభాల స్వర్ణమణి, తదితరులు పాల్గొన్నారు.

# రెండు రైల్వే అండర్ పాసెజ్‌ల నిర్మాణానికి తక్షణచర్యలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



స్థానిక రత్తకన్న ఎల్‌సి గేట్ వద్ద మరియు జగనన్న కాలనీ బాహుదా అండర్‌పాసెజ్ వద్ద రెండు అండర్‌పాసెజ్‌ల నిర్మాణానికి ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దారోడ్డు డివిజనల్ రైల్వే మేనేజర్ రింకేష్‌రాయ్ హామీ ఇచ్చినట్లు సీడ్‌ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. స్థానిక జెడ్‌ఆర్‌యుసిసి సభ్యులు కట్టా సూర్యప్రకాశరావుతో కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ తీర్మానం మేరకు రైల్వే రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని కోరగా నాలుగు నెలల్లో అనుమతులు తీసుకుని రైల్వే మరియు రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త సహకారంతో బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అప్రోచ్‌రోడ్డు, లాండింగ్ పాయింట్లును కూడా గుర్తించి ప్రస్తుతం ఉన్న నివాసాలకు ఇబ్బంది లేకుండా ఇంజనీరింగ్ అధికారుల నివేదిక మేరకు పనులు ప్రారంభించేందుకు కార్యాచరణ చేపడుతున్నట్లు చెప్పారు. రెండు నెలల్లో రెండు వైపులా అండర్‌పాసెజ్‌ల నిర్మాణం చేపడతామని అండర్ పాసెజ్‌లతో పాటు బ్రిడ్జి కూడా ఉంటుందని చెప్పారు. అలాగే కొన్ని రైళ్లను హాల్టుకల్పించాలని కోరినట్లు చెప్పారు. బరంపురం నుంచి విశాఖపట్నం వెళ్లే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ ఉదయం 4 గంటలకు బయలుదేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అమృత్‌భారత్ పథకంలో ఇచ్ఛాపురంస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.

# ఘనంగా బిజెపి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌లోని పార్టీ జెండా వద్ద జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు జి.సాయికామేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. 1980 నుంచి అటల్ బిహారీవాజ్‌పేయి, ఎల్‌కెఅ ధ్వాని సారధ్యంలో పార్టీ అభివృద్ధి చెందిందని, భారతీయ జనసంఘ్ నుంచి వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ నేతృత్వంలో ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో బిజెపి పని చేస్తుందని చెప్పారు. రామమందిరం నిర్మాణం ఆర్టికల్ 370 రద్దు, పెద్దనోట్లరద్దు, జిఎస్‌టి, వందే భారత్ రైళ్లు, స్వచ్ఛభారత్ వంటి పథకాలతో పాటు బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ రాబోయే రోజుల్లో నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాలిన ఢిల్లీ, బాబూరావు, విశ్వనాథం, లక్ష్మి, ధర్మరాజు, కేశవ, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్, ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించి మంత్రి

మందస, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



తహశీల్దార్ పాపారావు, ఎంపీడీఓ తిరుమలరావులతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు. ప్రగతిభవన్ పలాసలో మందసమ మండలానికి చెందిన వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు. అలాగే మొన్న పలాస మున్సిపాలిటీ కార్యాలయంలోజరిగిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో భాగంగా మందస మండలానికి సంబంధించి వచ్చిన వినతులు పరిష్కారం గురించి చర్చించడం జరిగింది.

# నేడు పాతపట్నంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాతపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

పాతపట్నంలోని శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పాతపట్నం విద్యుత్‌శాఖ ఇన్‌చార్జ్ ఎఇ రమేష్ తెలిపారు. పాతపట్నం ప్రధానరహదారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు అత్యవసర మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

# మహిళా సాధికారితే జగనన్న ధ్యేయం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



డ్వాక్రామహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంపీపీ రోణంకి ఉమా అన్నారు. గురువారం మండలంలోని మహాసాహెబ్‌పేట పంచాయతీ పరిధి కమలనాభపురంలో ఏర్పాటు చేసిన గ్రామస్థాయి ఆసరా అవగాహన మరియుచెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమెపాల్గొని మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో అక్కచెల్లెళ్ల జీవితాల్లో వెలుగులు నింపడానికే డాక్టర్ వైఎస్సార్ ఆసరా పథకం తీసుకు వచ్చారన్నారు. అలాగే మనవూరికి మన ఇంటి వద్దకే వైద్యులు వచ్చి వైద్యం చేసే ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ఈరోజు నుంచి ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. ఈ ప్రోగ్రాం ద్వారా ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మా నమ్మకం నీవే జగనన్న పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, స్థానిక సర్పంచ్ ఎస్.ధనలక్ష్మి, సీనియర్ వైసీపీ నాయకులు అన్నెపు రామారావు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, కొత్తపల్లి ఎంపిటిసి సర్పంచ్ ప్రతినిధులు పంకురాము, బొమ్మాళి రాము, రామేశ్వరం సర్పంచ్ వెలమన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి ఆలయం వద్ద ఉత్తర నక్షత్ర పూజలు

సారవకోట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



కోదడ్డ పనస గ్రామం సమీపాన చిన్న కొండపై పుట్టలో వెలసిన అయ్యప్పస్వామి ఆలయం వద్ద ఉత్తర నక్షత్ర పూజ ఉత్సవాలు బుధవారం నిజామాబాద్‌నుంచి బ్రహ్మశ్రీ బల్యాపల్లి సుబ్బారావు గురుస్వామిచే వైభవంగా నిర్వహించారు. తులసీపేట వారిచే భజన గీతాలాపన నిర్వహించారు. ఇదే గ్రామస్తులచే కోలాటం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలు ఆలయ కమిటీ సేవా సంఘం పొన్నాన సింహాచలం, మాజీ సర్పంచ్ బోధ ధర్మారావు, గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటారు.

# విధులు నిర్వహణ సక్రమంగా ఉండాలి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది విధుల నిర్వహణ సక్రమంగా ఉండాలని డిఎల్‌డిఓ అలివేలు మంగమ్మ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, సచివాలయ ఉద్యోగుల విధుల గురించి డిడిఓల బాధ్యతలు గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎంపీడిఓ నిశ్చల కూడా ఉన్నారు.

RAVOOF & VAZIR KHAN'S MEMORIAL COLLEGE OF EDUCATION
(Recognized by NCTE & Govt. of A.P., Affiliated to Dr.B.R.Ambedkar University, Srikakulam)
Indira Nagar Colony, Srikakulam- 532001
B.Ed. మేనేజ్‌మెంట్ సీట్లు & స్పాట్ అడ్మిషన్లు 2022-23
25% మేనేజ్‌మెంట్ సీట్లు : మేథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ సైన్స్, ఇంగ్లీషు మెథడాలజీలో ప్రవేశం కొరకు డిగ్రీ / పోస్టుగ్రాడ్యుయేషన్‌లో మొత్తం 50% మార్కులు OC, 45 % మార్కులు పొందిన BC, SC, ST అభ్యర్థులు అర్హులు.
స్పాట్ అడ్మిషన్లు : APSCHE & Ed.CET 2022 నిబంధనల ప్రకారం Ed.CET ర్యాంక్ ఉండేవారు గాని, ర్యాంకులేని విద్యార్థులు గాని స్పాట్ అడ్మిషన్‌కు అర్హులు. అర్హతగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో తేది 10-04-2023 లోపు ఉ॥ 10 గం॥లకు కాలేజికి వచ్చి ప్రవేశం పొందలరు.
Cell : 9440252876, 9246610374 -ప్రిన్సిపాల్ / కరస్పాండెంట్

# లక్నోకు నాపై ఎంతోనమ్మకం.. ఎంతోకొంత ఇచ్చేయాలి.. మార్క్‌వుడ్



**ముంబయి:** ఇంగ్లండ్ బౌలర్ మార్క్‌వుడ్ ఐపిఎల్ కొత్తసీజన్‌లో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకూ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో 8వికెట్లు తీసాడు. ఢిల్లీకేపిటల్స్‌తోమ ్యాచ్‌లో 14పరుగులకే 5వికెట్లుతీసి సత్తాచూపించాడు. ఇక సిఎస్కేతో మ్యాచ్‌లో లక్నో ఓడిపోయినప్పటికీ మార్క్‌వుడ్ విఫలం కాలేదు. సిఎస్కేమ్యాచ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈసారి పర్పుల్ క్యాప్‌రేసులో తానున్నట్లు స్పష్టంచేసాడు. మార్క్‌వుడ్ అడుగు ఐపిఎల్‌లో నాలుగేళ్లక్రితమే వేసాడు. అప్పట్లో సిఎస్కేతరపున ఒకే ఒక్కమ్యాచ్ ఆడిన మార్క్‌వుడ్ నాలుగు ఓవర్లువేసి 49 పరుగులిచ్చి ఒక్కవికెట్‌కూడా తీయలేదు. తర్వాత ఐపిఎల్‌లో రాలేదు. 2022లో లక్నో సూపర్‌జెయింట్‌స రూ.7.5 కోట్లకు కొనుగోలుచేసింది. మోచేతి గాయంతో గత ఏడాది సీజన్‌కు దూరం అయిన మార్క్‌వుడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు కూడా దూరం కావాల్సి వచ్చింది. ఈ ఏడాది మినీ వేలానికి ముందు మార్క్‌వుడ్‌ను లక్నో రిటైన్‌చేసుకుంది. శుక్రవారం ఆరెంజ్ ఆర్మీతో మ్యాచ్‌కు సిద్ధం అవుతున్నాడు. లక్నో నాకు బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గతేడాది ఒక్క మ్యాచ్ ఆడకపోయినా లక్నోజట్టు నాపై నమ్మకంతో రిటైన్‌చేసుకుంది. అందుకే వారినమ్మకాన్ని తిరిగి ఇచ్చేయాల్సిన బాధ్యత ఉంది. ఈసారిజట్టులో ఆటను ఎంతోప్రేమిస్తున్నా. కెప్టెన్‌రాహుల్‌నాకు మంచి మద్దతిస్తున్నాడు. జట్టుమేనేజ్‌మెంట్‌కూడా నారోల్ విషయంలో క్లియర్‌గా ఉంది. వారు నానుంచి ఏది ఆశిస్తున్నారో అది ఇచ్చేస్తా అని చెప్పాడు.

# మార్‌క్రమ్‌రాకతో ఆరెంజ్ ఆర్మీకి పెరిగిన ధీమా

**న్యూఢిల్లీ:** రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన తొలిమ్యాచ్‌లో ఓడిన సన్‌రైజర్స్ శుక్రవారం రెండోమ్యాచ్ లక్నోసూపర్‌ఝెయింట్స్‌తో తలపడుతోంది.నెదర్లాండ్స్‌తో వన్డేసిరీస్‌కారణంగా దక్షిణాఫ్రికా క్రికెటర్ ఐడెన్ మర్‌క్రమ్ తొలిమ్యాచ్‌లో లేడు. దీనితో భువనేశ్వర్‌కుమార్ కెప్టెన్సీ నిర్వహించాడు. 72 పరుగుల భారీ తేడాతో ఓడింది. కానీ రెండోమ్యాచ్‌కు కెప్టెన్ మార్‌క్రమ్‌తోపాటు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మార్కో జాన్సెన్, హెన్రిక్ క్లాసెన్ సన్‌రైజర్స్ జట్టులోచేరారు. దీంతో ఆరెంజ్ ఆర్మీ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగా మారింది. 2021 సీజన్‌లో చివరిస్థానంలోనిలిచిన సన్‌రైజర్స్ గత సీజన్‌లో పదిజట్లు ఆడగా ఎనిమిదోస్థానంలో నిలిచింది. దీనితో జట్టులో చాలా మార్పులుచేసిన యాజమాన్యం దక్షిణాఫ్రికా స్టార్‌మర్‌క్రమ్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. బ్రియాన్‌లారా శిక్షణలో ఆజట్టు ఈసారి మెరుగైన ఫలితాలు ఆశిస్తోంది. లక్నోతో మ్యాచ్‌లో ఫరూకీ స్థానంలో జాన్సెన్‌ను ఆడించాలనిచూస్తోంది. రాయల్స్‌తోమ్యాచ్‌లో స్పిన్నర్లు ఆదిల్‌రషీద్, వాసింగ్టన్‌సుందర్‌లు కూడా ఆకట్టుకోలేకపోయారు. ఇక బ్యాటింగ్‌లో మయాంక్ అగర్వాల్‌పర్వాలేదనిపించగా అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠిలు విఫలం అయ్యారు. జట్టులో గ్లెన్‌ఫిలిప్స్, హ్యారీబ్రూక్‌లాంటి ప్రతిభావంతులున్నారు. మార్‌క్రమ్ అద్భుత ఫామ్‌లోఉన్నాడు. రాణిస్తే ఇక ఆరెంజ్ ఆర్మీకి తిరుగే ఉండదు.



గురువారం హైదరాబాద్‌లో ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్‌ను అభినందిస్తున్న సిఎస్, డిజిపి

# ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌ను అభినందించిన సిఎస్, డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ షిప్ 50కిలోల విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకుని రికార్డు సృష్టించిన నిఖత్ జరీన్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్‌లు దుశ్వాలువా, పుష్పగుచ్చాలతో అభినందించారు. గురువారం బిఆర్‌కెఆర్ భవన్‌లో సిఎస్ శాంతికుమారిని ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రపంచ చాంపియన్‌షిప్ సాధించిన భారతదేశంతో పాటు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచపటంలో నిలిపిన నిఃత్ జరీప్‌ను సిఎస్ శాంతికుమారి అభినందించారున.

ఈ విజయంతో ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్‌ను ఒకటి కంటే ఎక్కువ సార్లు గెలుచుకున్న రెండవ భారతీయ బాక్సర్‌గా నిఖత్ జరీన్ చరిత్ర సృష్టించిందని, నేటి యువ క్రీడాకారులను జరీన్ ఆదర్శవంతంగా నిలిచిందని, డిజిపి అంజనీకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడలు,యువజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఎస్సీ అభివృద్ధి కార్యదర్శి రాహుల్‌బొజ్జలు పాల్గొన్నారు.




# రాయల్స్ స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ అరుదైన రికార్డు

**గువాహతి:** రాజస్థాన్ రాయల్స్ స్పిన్నర్ యుజ్వేందర్‌చాహల్ అరుదైన రికార్డు అందుకున్నాడు. పంజాబ్‌కింగ్స్‌తో గౌహతివేదికగా బుధవారంజరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసిన చాహల్ మిడిలార్డర్ బ్యాటర్ జితేష్‌శర్మ 27 పరుగులతో వికెట్‌తీసాడు. ఐపిఎల్ కెరీర్‌లో చాహల్‌కి ఇది 171 వికెట్. 2013నుంచి ఐపిఎల్‌లో ఆడుతున్న చాహల్ ఇప్పటివరకూ 133 మ్యాచ్‌లు ఆడాడు.16 ఏళ్ల ఐపిఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన రెండోబౌలర్‌గా నిలిచాడు. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుండగా ,చెన్నై సూపర్‌కింగ్స్ మాజీ బైలర్ డ్వేన్‌బ్రావో 183 వికెట్లతోటాప్‌లో ఉన్నాడు. ఆతడు 161 మ్యాచ్‌లు ఆడాడు. ఈరికార్డులో ముంబయి ఇండియన్స్‌మాజీ ఫాస్ట్‌బౌలర్ లసిత్‌మలింగ 170 వికెట్లతో రెండోస్థానంలో ఉండగా ఈరోజు ఆతడిని నెట్టివేసి చాహల్ ఆప్లేస్‌కు చేరాడు. నాలుగోస్థానంలో అమిత్‌మిశ్రా 166 వికెట్లతో ఉండగా ఐదోస్థానంలో రాజస్థాన్ రాయల్స్ టీమ్ మరో స్పిన్నర్ అశ్విన్ 158 వికెట్లతో నిలిచాడు. ఐపిఎల్‌లోమొదట ముంబయి ఇండియన్స్‌కు ఆడిన చాహల్ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరికి మారాడు. ప్రస్తుతంరాజస్థాన్‌రాయల్స్ టీమ్‌లో ఉన్నాడు. బుధవారం పంజాబ్‌కింగ్స్తఓమ్యాచ్‌లో నాలుగు ఓవర్లువేసి ఏకంగా 50 పరుగులు ఇచ్చాడు. చాహల్‌ను టార్గెట్‌చేసిన కెప్టెన్ శిఖర్‌దావన్ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో మూడుబౌండరీలు కొట్టేసి 16 పరుగులురాబట్టాడు.

# చీరకట్టులో తళుక్కుమన్న హార్మన్‌ప్రీత్‌కౌర్

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ పెళ్లిచేసుకోబోతుందా అంటే అవునన్న సంకేతాలే వస్తున్నాయి. సోషల్‌మీడియా వేదికగా ఆమె షేర్‌చేసిన ఫోటో ఇపుడు షేక్‌చేస్తోంది. టీమిండియా జెర్సీలోనే కనిపించే హార్మన్‌ప్రీత్ తాజాగా భారతీయ సాంప్రదాయ దుస్తులైన చీరకట్టులో తళుక్కుమంది. దీనిపైనెట్టింట పోస్టులు వెల్లువెత్తాయి.కొందరు మళయాళ అమ్మాయిలా ఉందని,మరికొందరు అచ్చతెలుగు అమ్మాయి అని అంటే మరికొందరు కౌర్ పెళ్లిచూపులకోసమే ఈ చీర కట్టిందని త్వరలో వైవాహిక జీవితంలోకి వస్తుందని అన్నారు. వరుడు ఎవరు మేడమ్ అంటూ కొందరు పోస్టులు పెట్టారు. హార్మన్‌ప్రీత్‌కౌర్ చీరకట్టుకు సంబంధించిన ఫోటో నెట్టింట వైరల్ అయింది. ఇటీవల ముగిసిన మహిళల ప్రీమియర్ లీగ్ అరంగేట్రసీజన్‌ను కౌర్‌సారథ్యంలోనిముంబయి ఇండియన్స్‌జట్టు గెలిచిన సంగతి తెలిసిందే.





# ఈడెన్ గార్డెన్స్‌లో షారూక్ సందడి

**కోల్‌కత్తా:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ చాలా రోజుల తర్వాత కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సందడిచేసాడు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మధ్య అక్కడ జరుగుతున్న మ్యాచ్ చూసేందుకు కోల్‌కత్తా టీమ్ ఓనర్ షారూక్‌ఖాన్ స్టేడియానికి వచ్చాడు. ఐపిఎల్ 2019 సీజన్‌లోచివరిగా ఈడెన్‌గార్డెన్స్‌కి వచ్చిన షారూఖ్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఆడిన అన్ని మ్యాచ్‌లను వీక్షించాడు. ఇటీవల విడుదలయిన పఠాన్‌మూవీ గ్రాండ్ సక్సెస్‌కూడా అందుకుంది. సినిమా వెయ్యికోట్లకుపైగా వసూలుచేసినట్లు సినీపండితుల అంచనా. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ గత శనివారం పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏడుపరుగుల తేడాతో పరాజయం చవిచూసింది. వర్షం కారణంగా డక్వర్త్‌లూయిస్‌పద్ధతిలో మ్యాచ్‌విజేతను నిర్ణయించారు.

# దినేష్‌కార్తీక్ మెరుపులకు కెప్టెన్ ఫిదా




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో భాగంగా ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్ కార్తీక్ ఆరంభంలో మరోసారి మెరిసాడు. కెకెఆర్‌తో మ్యాచ్‌లో కెప్టెన్ నితీష్‌రాణా ఔట్ విషయంలో దినేశ్ కార్తీక్‌చూపించిన స్మార్ట్ నెస్‌కు అభిమానులు ఫిదాఅయ్యారు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్ మైకేల్ బ్రాస్‌వెల్ వేసాడు. ఓవర్ తొలిబంతిని నితీష్ రాణా రివర్స్ స్వీప్‌కు యత్నించాడు. అయితే బంతి గ్లోవ్స్‌కు తాకి కీపర్ కార్తీక్‌చేతుల్లో పడింది. అయితేబ్రాస్‌వెల్ ఎల్బీకి అప్పీలుచేసాడు. ఇక్కడే కార్తీక్ తన తెలివిని ఉపయోగించాడు. ఎల్బీకి కాకుండా క్యాచ్ అప్పీల్‌కోసం రివ్యూకువెళ్లాడు. రిప్లేలో బంతి గ్లోవ్స్‌ను తాకినట్లు తేలింది. దీనితో అంపైర్‌నితీష్‌రాణా ఔట్ అయినట్లుప్రకటించాడు. రివ్యూ రంగా కార్తీక్‌స్మార్ట్‌గా వ్యవహరించడంతో అభినందనలు అందుకున్నాడు. అభిమానులు కూడా కీపింగ్‌లో అనుభవం ఆమాత్రం ఉంటుందంటూ నీ నమ్మకానికి ఫిదా అయ్యాం అంటూ పోస్టులు ఎట్టారు.

# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యథాతథం

## ఇకపై యుపిఐ ద్వారా క్రెడిట్ లైన్ నిధులనూ వాడుకోవచ్చు..

**ముంబై, ఏప్రిల్ 6:** డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే దిశగా ఆర్‌బిఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. యుపిఐ వినియోగాన్ని ముందస్తుగా మంజూరు చేసిన క్రెడిట్ లైన్‌కు కూడా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమీక్ష నిర్ణయాలను ప్రకటిస్తూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం యుపిఐ లావాదేవీలు బ్యాంకుల్లో ఉండే డిపాజిట్ ఖాతాల మధ్యనే జరుగుతున్నాయి. కొన్నిసార్లు వాలెట్ల వంటి ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్ల ద్వారా కూడా యుపిఐ లావాదేవీలు సాధ్యమవుతున్నాయి. ఇప్పుడు యుపిఐ వినియోగాన్ని డిపాజిట్ ఖాతాలతో పాటు క్రెడిట్ లైన్‌లోని నిధుల బదలీలకు కూడా విస్తరిస్తున్నాం. మరో రకంగా చెప్పాలంటే బ్యాంకులు ఇచ్చే క్రెడిట్ లైన్ల ద్వారా కూడా లావాదేవీలు




జరపడానికి యుపిఐ నెట్‌వర్క్ వీలు కల్పిస్తుంది అని ఆర్‌బిఐ తెలిపింది. దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలను త్వరలోనే జారీచేస్తామని వెల్లడించింది. బ్యాంకుల వద్ద ముందస్తుగా మంజూరైన క్రెడిట్ లైన్‌లను యుపిఐ ద్వారా యాక్సెస్ చేయడానికి ఆర్‌బిఐ అనుమతినివ్వడం కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తుంది. కస్టమర్లు రుణాలను తీసుకునే విధానంలో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. మరింత సమర్థ డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థ ఏర్పాటు దిశగా ఇది కీలక అడుగు అని బ్యాంకింగ్ అండ్ పేమెంట్స్ విభాగాధిపతి రాజశ్రీ రంజన్ తెలిపారు.

**ముంబై, ఏప్రిల్ 6:** మెజారిటీ నిపుణుల అంచనాలకు భిన్నంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేట్ల పెంపు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. రెపోరేటులో ఎలాంటి మార్పు చేయకుండా 6.50 శాతం వద్ద యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఎస్‌డిఎఫ్ రేటు 6.25 శాతం, ఎంఎస్‌ఎఫ్ రేటు 6.75శాతం, బ్యాంకు రేటు 6.75శాతం కొనసాగుతాయని తెలిపారు. ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. ఈ నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీల ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. 2023-24లో ఇదే తొలి ద్రవ్య



పరపతి విధాన సమీక్ష. ఈ నెల 3వ తేదీన ఎంపిసి సమీక్షా సమావేశం ప్రారంభమైంది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడమే లక్ష్యంగా ఆర్‌బిఐ గత యేడాది మే నెల నుంచి కీలక వడ్డీరేట్లను పెంచుతూ వస్తోంది. ఇప్పటి వరకు రెపోరేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. 2023 ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.44 శాతంగా నమోదైంది. అంతకుముందు నెల ఇది 6.52 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణం లక్షిత పరిధి అయిన ఆరు శాతానికిపైనే స్థిరంగా నమోదవుతున్న నేపథ్యంలో వడ్డీరేట్ల పెంపు ఆర్‌బిఐకి ఇప్పటి వరకు అనివార్యమైంది. 2023 ఆశాజనకంగా ప్రారంభమైందని శక్తికాంత దాస్ అన్నారు. సరఫరా వ్యవస్థలు మెరుగయ్యాయని, ఆర్థిక కార్యకలాపాలు పుంజుకున్నాయని చెప్పారు. ఫైనాన్షియల్ మార్కెట్లు ఆశాజనకంగా ముందుకు సాగాయన్నారు. కానీ, మార్చి నెలలో పరిస్థితులు నాటకీయంగా అనూహ్య మలుపు తీసుకున్నాయని తెలిపారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో బ్యాంకింగ్ రంగంలో వచ్చిన కుదుపు గందరగోళ పరిస్థితుల్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థల స్థిరత్వంపై అనుమానాలు తెరపైకి వచ్చాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. ఇటీవలి నెలల్లో ద్రవ్యోల్బణం కొంతవరకు అదుపులోకి వచ్చినప్పటికీ ఇప్పటికీ లక్షిత పరిధి కంటే అవలే ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రేట్ల పెంపు విషయంలో ఆయా కేంద్ర బ్యాంకులు కొంత నెమ్మదించినట్లు తెలిపారు. కానీ పెంపు నుంచి ఇంకా పూర్తిగా విరమించలేదని గుర్తు చేశారు.

# విఆర్‌ఎస్‌ను తీసుకొచ్చిన హీరో మోటోకార్ప్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దేశీయ అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరోమోటోకార్ప్ తన ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ (విఆర్‌ఎస్) పథకాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పెంచడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత వాహన మార్కెట్లో మరిన్ని లక్ష్యాలను చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. మరింత సమర్థవంతంగా, భవిష్యత్తు టెక్నాలజీ కోసం సిద్ధమవ్వాలనే ఉద్దేశ్యంతో విఆర్‌ఎస్ తీసుకొచ్చామని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ విఆర్ ఎస్ పథకం ద్వారా ఉద్యోగులకు ఒకేసారి పదవీ విరమణ మొత్తాన్ని అందచేయడంతో పాటు,




వేరియబుల్ పే, బహుమతులు, హెల్త్ కవరేజ్, పునరావాస సాయం, భవిష్యత్తులో వేరే ఉద్యోగాలను పొందేందుకు అవసరమైన సహకారం సహా ఇతర ప్రయోజనాలను అందిస్తామని కంపెనీ వివరించింది. కాగా హీరోమోటో కార్ప్ ఇదివరకు 2019 లో తన ఉద్యోగులకు విఆర్‌ఎస్ పథకాన్ని ప్రకటించిన విషయం విదితమే.

# పిఎఫ్ విత్ డ్రా చేస్తే.. ట్యాక్స్ చెల్లించాల్సిందే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దాదాపు ఉద్యోగులందరికీ పిఎఫ్ ఖాతా ఉంటుంది. అయితే అత్యవసర సమయాల్లో చాలా మంది పిఎఫ్ నుంచి డబ్బు విత్‌డ్రా చేసుకుంటారు. అయితే డబ్బు విత్‌డ్రా చేసుకుంటే టాక్స్ కట్ అవుతుంది. అయితే ప్రస్తుతం ఉన్న టాక్స్‌ను తగ్గిస్తూ కేంద్ర బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్నాయి. డబ్బు విత్‌డ్రా చేస్తే విధించే టిడిఎస్‌ను 10శాతానికి తగ్గించారు. పాన్ కార్డు లేని వారు విత్ డ్రా చేసే డబ్బుపై టాక్స్ 20 శాతానికి తగ్గించారు. నిబంధనల ప్రకారం ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు ఇపిఎఫ్ డబ్బులు డ్రా చేస్తే 10 శాతం టిడిఎస్ చెల్లించాలి. అందుకే డబ్బులు డ్రా చేసే ముందు తప్పనిసరిగా పాన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. లేకపోతే కొత్త నిబంధనల ప్రకారం 20 శాతం టిడిఎస్ చెల్లించాల్సిందే. ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50వేలలోపు విత్‌డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే పాన్ కార్డు లేదా ఫామ్ 15జి లేదా 15హెచ్ సబ్మిట్ చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. పాన్‌కార్డు పిఎఫ్ పోర్టల్ అప్ డేట్ చేయకపోతే, ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50 వేలు మించి డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిందే. ఫిక్స్‌డ్‌డిపాజిట్‌వడ్డీ, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్లు, ఇతర ఆదాయాలకు ముందుగానే టిడిఎస్ వసూలు చేసినట్లు, ఇపిఎఫ్ విత్‌డ్రాయల్స్‌కు కూడా టిడిఎస్ చెల్లించాలని నిబంధనలు ఉన్నాయి. అయితే మీరు టిడిఎస్ చెల్లిస్తే, ఐటి రిటర్న్ ఫైల్ చేసేటప్పుడు టిడిఎస్‌నుతిరిగి పొందవచ్చు.




# డన్జో 30% ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, ఏప్రిల్ 6:** నిత్యావసరాల డెలివరీ కంపెనీ అయిన డన్జో మరోసారి ఉద్యోగులను తొలగించేందుకు నిర్ణయించింది. ఉద్యోగులలో 30శాతం మందిపై తొలగింపు ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఉద్యోగుల తొలగింపులు కంపెనీలో ఇంజినీరింగ్ ఉద్యోగులను ప్రభావితం చేశాయని కంపెనీకి చెందిన ఓ అధికారి తెలిపారు. ఇందులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు, లీడ్, కొంత మంది డైరెక్టర్ స్థాయి వ్యక్తులు కూడా ఉన్నట్లు తెలిసింది. సంస్థ వ్యాప్త కాల్‌లో సిబ్బందికి తొలగింపులను నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. ఖర్చులను తగ్గించుకోవడానికి, కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి లేఆఫ్‌లు చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. దీని పోటీదారులైన జెప్టో, స్విగ్గీ మొదలైన కంపెనీ పోటీదారులు కూడా ఉద్యోగులను తొలగించాయి. ఈ యేడాది జనవరిలో డన్జో కంపెనీ ఖర్చులను తగ్గించుకునేందుకు 3శాతం మంది సిబ్బందిని తొలగించింది. రెగ్యులేటరీ ఫైలింగ్‌ల ప్రకారం, 2022 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు రూ.464కోట్లకు చేరుకున్నాయి. ఇది 2021 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నష్టాల కంటే రెండు రెట్లు ఎక్కువగా ఉంది. 2021లో కంపెనీనష్టం రూ.229 కోట్లుగా ఉంది. 2022లోస్టార్టప్ మొత్తం ఖర్చులు రూ.531.7కోట్లుగా ఉండగా,




నిర్వహణ ఆదాయం రూ.54.3కోట్లకు చేరింది. కంపెనీల ప్రకటనల ప్రచార వ్యయం ఎక్కువగా ఉంది. ఇది దాదాపు 6రెట్లు పెరిగి రూ.11కోట్ల నుంచి రూ.64.4 కోట్లకు చేరుకుంది. డన్జో కంపెనీకి గూగుల్‌తో పాటు రిలయన్స్ కూడా మద్దతు ఇస్తున్నాయి. కంపెనీలో గూగుల్ వాటా దాదాపు 20శాతం కాగా రిలయన్స్ కంపెనీలో 25.8శాతం వాటాను కలిగిఉంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన ప్రకటన తర్వాత లాభాల్లోకి మళ్లాయి. ఇంట్రాడే గరిష్టాల వద్ద అమ్మకాల సెగతో ఓ దశలో ఫ్లాట్‌గా మారాయి. తిరిగి కొనుగోళ్ల అండతో పుంజుకొని ఎట్టకేలకు ఆఖరికి లాభాలతో ముగిసాయి. కీలక వడ్డీరేట్లను ఆర్‌బిఐ యథాతథంగా ఉండంచ సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు దిగ్గజ కంపెనీల షేర్లు కూడా రాణించడం, ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ మన సూచీలు



మాత్రంలాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 143.66 పాయింట్లు లాభపడి 59,832.97 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.10 పాయింట్లు లాభపడి 17,599.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, మారుతిసుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా, టైటాన్, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎంఅండ్ఎం ఓజా పేరిట 40 ట్రాక్టర్ మోడళ్లను తీసుకొస్తామని ప్రకటించింది. దీంతో ఈషేరు 1.43శాతం పుంజుకొని రూ.1,171.95 వద్ద నిలిచింది. రూ.2,285 కోట్ల విలువ చేసే ప్రాజెక్టులకు సంబంధించి అశోకా బిల్డ్‌కాన్‌కు లెటర్ ఆఫ్ అవార్డ్స్ లభించాయి. దీంతో కంపెనీ షేరు 9.05శాతం పెరిగి 83.15 రూపాయల వద్ద నిలిచింది. గతంలో ఓరియెంట్ ఎలక్ట్రిక్ ఎండి, సిఇఓగా వ్యవహరించిన రాకేశ్ ఖన్నా, సింగర్ ఇండియా ఎండి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో ఈ సంస్థ షేరు గురువారం 10శాతం పుంజుకొని 80.82రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.